
వారాంతం గత వారంరోజుల పై విహంగ వీక్షణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
fb.com/vaartha Digital
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
29-6-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 148 పేజీలు: 16 వెల: 8.00

కెనడా, అమెరికా మధ్య వాణిజ్యం బంద్!
పాక్‌లో ఆత్మాహుతి దాడి, 16మంది సైనికులు మృతి
5లో



శనివారం శుభాంశు శుక్లాతో సంభాషిస్తున్న ప్రధాని మోడీ

# సరిహద్దుల్లేని వసుధైక ప్రపంచం

16 ఉషోదయాలు,16 సూర్యాస్తమయాలు చూశాం

ప్రధాని మోడీతో శుభాంశు శుక్లా

మాతృభూమికి దూరంగా ఉన్నా కోట్లాది భారతీయుల హృదయాల్లో మీరున్నారు: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జూన్ 28:** మాతృభూమికి మీరు దూరంగా ఉన్నా మీరు 140 కోట్ల మంది భారతీయుల హృదయాల్లో నిలిచి ఉన్నారని రోదసిలో ఉన్న వ్యోమగామి శుభాంశు శుక్లాతో మాట్లాడుతూ ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. మీపేరులోనే ముందు శుభం ఉందని, మీ రోదసీ యాత్ర >>2

# 2026 జనవరికి క్వాంటం వ్యాలీ రెడీ



20లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా యువతకు నైపుణ్యశిక్షణ

175 నియోజకవర్గాల్లో 1164 జాబ్ మేళాలు, 61,991 ఉద్యోగాలు

రాష్ట్రవ్యాప్తంగా 19,15,771 బంగారు కుటుంబాలు గుర్తింపు

ఇప్పటికి 87,395 కుటుంబాలు దత్తత: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్28.ప్రభాతవార్తప్రతినిధి:** పేదరిక నిర్మూలన కీలకంగానే రాష్ట్రంలో సంక్షేమపథకాలు, సంస్కరణలను అమలు చేస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.ప్రతి రంగంలో కృతిమ మేథ(ఏఐ),ఐటి, ఇతర సాంకేతికంశాలను వినియోగించడం వెనుక రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయిలో ముందంజన ఉంచాలనే సత్సంకల్పమన్నారు.రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన ప్రతి అంశంలోను సుదీర్ఘ కసరత్తు ఉంటుందన్నారు.అంతిమంగా అవి ప్రజలకు అత్యంత ప్రయోజనకరంగా ఉంటాయన్న తరువాతే అమలు చేస్తామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న,అందుబాటులోకి తీసుకుని వస్తున్న వివిధ పథకాలపై సీఎం చంద్రబాబు ప్రభుత్వ ఉన్నతాధికారులతో వర్చువల్‌గా మాట్లాడారు. వివిధ పథకాల అమలుపై కీలక మార్గదర్శకాలు జారీ చేసారు.యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రధాన లక్ష్యంగా ష్ట్రంలో నైపుణ్య శిక్షణ అందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. టెక్నాలజీలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉన్నత విద్యలో తీసుకురావాల్సిన కొత్త కోర్సులపై అధ్యయనం చేయాల్సిందిగా సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి రాష్ట్రంలోనూ, దేశంలోనూ, ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలు ఎక్కడ ఉన్నాయో తెలుసుకుని నైపుణ్యం పోర్టల్‌లో పొందుపరచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే యువతను కూడా నైపుణ్యం పోర్టల్ లో నమోదు చేయించటం ద్వారా ఎక్కడెక్కడ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయనే సమాచారం ఎప్పటికప్పుడు వారికి అందేలా చూడాలన్నారు. యువత తమ వివరాలు నమోదు చేయగానే ఆటోమేటిక్‌గా వారి రెజ్యూమ్ రూపొందేలా పోర్టల్‌ను డిజైన్ చేయాలని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలో రూ.9.5 లక్షల కోట్ల మేర పెట్టుబడులకు ఒప్పందం చేసుకున్నామని వీటి ద్వారా 8.5 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని అన్నారు. ఈ పెట్టుబడులకు అనుగుణంగా ఉద్యోగాలు సాధించేలా యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఐటీ కోర్సులు చేసిన విద్యార్థుల నైపుణ్యాలను కూడా అంచనా వేయాలన్నారు. తద్వారా ఆయా సంస్థల అవసరాలు గుర్తించి నైపుణ్యం కలిగిన మానవ వనరుల్ని తక్షణం అందించేందుకు ఆస్కారం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

పీ4 విధానంలో మేలు చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 19,15,771 బంగారు కుటుంబాలను గుర్తించగా వారిలో ఇప్పటి వరకు 87,395 కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకున్నారని అధికారులు వివరించారు. సమాజంలో చాలామంది ఏదో ఒక రూపంలో పేదలకుసాయం చేసేందుకు ఆసక్తిగా >>2

# 1న బిజెపి రాష్ట్ర అధ్యక్షుని ఎంపిక

నేడు నోటిఫికేషన్ విడుదల

**విజయవాడ జులై 28 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ఏపీ రాష్ట్ర అధ్యక్షుని నియామకానికి ముహూర్తం ఖరారు అయ్యింది. ఏపీ,టీజీ రాష్ట్రాలకు ఒకే రోజు అధిష్ఠానం అధ్యక్షులను ప్రకటించనుంది. భారాతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారు. జులై 1న ఎన్నికల నిర్వహిస్తారు. ఈ మేరకు పార్టీ ప్రకటన విడుదల చేసింది. భారతీయ జనతా పార్టీ ఏపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. మూడు రోజుల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తిచేయాలని అధిష్ఠానం నిర్ణయించింది. పార్టీ రాష్ట్ర ఎన్నికల అధికారి, రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించి ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. జులై 1వ తేదీన పార్టీ నూతన అధ్యక్ష ఎన్నిక ప్రక్రియ పూర్తవుతుందని చెప్పారు.

30వ తేదీన నామినేషన్ స్వీకరణ అదే రోజు సాయంత్రం లోపు ఉపసంహరణ ఉంటుందని తెలిపారు.



శనివారం మచిలీపట్నంలో జరిగిన సభలో ప్రసంగిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

# పట్టణాలు, నగరాలకు ఇక మహర్దశ

రూ.165 కోట్లతో మచిలీపట్నంలో మురుగునీటి వ్యవస్థ అభివృద్ధి: మంత్రి కొల్లు రవీంద్ర

**విజమవాడ,జూన్ 28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పట్టణాలు, నగరాలకు మహర్దశ వస్తుందని ఏపీ గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.పరిపూర్ణ అభివృది సీఎం చంద్రబాబు నేతృత్వం కార్యచరణ అమలు జరుగుతుందని పేర్కొన్నారు.ఇందులో భాగంగా మురుగునీటి పారుదల వ్యవస్థను పటిష్టంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.నూతన రహదారుల నిర్మాణం,నిర్వహణ జరుగుతుందన్నారు.మచిలీపట్నం నగరంలో 165 కోట్ల రూపాయల ఖర్చుతో ఒక కార్యాచరణ ప్రణాళిక ప్రకారం మురుగునీటి వ్యవస్థను మెరుగుపరిచి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని శనివారం మధ్యాహ్నం నగరంలోని మునిసిపల్ కార్యాలయం పక్కనే 17వ డివిజన్లో 35.16 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న మురుగునీటి కాలువ నిర్మాణ పనుల కు మంత్రి శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి >>2



# ఇక ఆర్టీసిలో అన్నీ 'ఇవి' బస్సులే

ప్రతి బస్సులో జిపిఎస్ తప్పనిసరి: సిఎం చంద్రబాబు

**విజయవాడ, జూన్ 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకంలోని మరో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం తుది కసరత్తు చేస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఈ ఏడాది ఆగస్ట్ 15 నుంచి కల్పించే అంశంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో అధికారులతో చర్చించారు. పథకం అమలుతో పెరిగే ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సులు సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని ఇందుకు కొత్త బస్సులు కొనడం గానీ, అవసరమైతే అద్దెకు తీసుకోవడం గానీ చేయాలని సీఎం సూచించారు. ఇకపై ఆర్టీసీలో ప్రవేశపెట్టేవన్నీ ఈవీ ఏసీ బస్సులే ఉండాలని, ఇప్పుడున్న బస్సులను కూడా ఈవీలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని చెప్పారు. అలాగే, ప్రతీ బస్సుకు జీపీఎస్ తప్పనిసరిగా అమర్చాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. కొత్త పథకం >>2

# రూ.265 కోట్లతో ఉద్దానం ఫేజ్-2 మంచినీటి పథకం

శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



శనివారం జరిగిన సభలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం, జూన్ 28 ప్రభాతవార్త ప్రతినిధి:** పాతపట్నం నియోజకవర్గ ప్రజలకు మంచి నీరు అందించేందుకు మరో అడుగు పడింది. నియోజకవర్గంలోని బూరగాం గ్రామంలో రూ.265 కోట్ల వ్యయంతో ఏర్పాటు కానున్న ఉద్దానం పేజ్-2 మంచినీటి పథకానికి శనివారం శంకుస్థాపన జరిగింది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం ఈ కార్యక్రమంలో పాల్గొని భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ పాతపట్నం ప్రజలు అనేక దశాబ్దాలుగా మంచినీటి కొరతతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో తాగునీటి సమస్య పరిష్కారానికి ఈ ప్రాజెక్టు ప్రధాన పరిష్కారంగా మారనుంది అని ఆయనన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, అధికారులు, మండల స్థాయి ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**కొత్తూరు కేజీబీవీ అదనపు గదులకు శంకుస్థాపన**

జిల్లాలోని కొత్తూరు మండలంలోని వసప గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో రూ.2 కోట్ల 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అదనపు గదులకు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "బాలికల విద్యను ప్రోత్సహించేందుకు, నాణ్యత కలిగిన భవన వసతులు కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి >>2



# క్లైమాక్స్‌కు చేరిన 'నకిలీ నెయ్యి'!

రూ.146 కోట్లకు పైగా విలువైన నకిలీ ఇన్వాయిస్‌ల రూపకల్పన

'సుప్రీం'విచారణలో వీడనున్న చిక్కుముడి

**తిరుమల,జూన్ 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదాల తయారీకి స్వచ్ఛమైన ఆవునెయ్యి బదులు నకిలీనెయ్యి సరఫరా చేసిన సంచలన కేసులో సిబిఐ సిట్ అధికారులు చిక్కుముడి వీడించారు. ఈ నకిలీ నెయ్యి సరఫరాలో తొలినుండి సిట్ అధికారులు లోతుగా అన్ని కోణాల్లో దర్యాప్తు మొదలుపెట్టారు.సిబిఐ సిట్ అధికారులు కావడంతో ఈ కేసులో దేవునిపై విశ్వాసంతో ఎక్కడా కూడా ప్రలోభాలకు, ఒత్తిళ్ళకు తలొగ్గే అవకాశం లేకుండా వారిపనివారు చేసుకుని వెళ్ళడంతో డెయిరీల వ్యాపారం చేసిన ఐదుగురు కీలక నిందితులు తమిళనాడు ఏఆర్ డెయిరీ ఎండి రాజశేఖరన్, నెయ్యిసరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌లోని పరాగ్‌డెయిరీ,ప్రీమియర్ అగ్రిఫుడ్స్,అల్ఫామిల్క్‌ఫుడ్స్, ఉత్తరాఖండ్ రూర్కె బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు ఆశిశ్ అగర్వాల్, విపిన్‌జైన్, పొమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక)సిఇఒ అపూర్వ వినయ్‌కాంత్ చావ్డా, తోబాటు టిటిడి ఉద్యోగులు, డెయిరీల సిబ్బంది మొత్తం 15మందిని సిట్ అధికారులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించిన విషయం విదితమే. ఇంకా ఈ కేసులో కోల్‌కత్తాకు చెందిన ఓ ప్రధాన వ్యాపారి జ్యోతిష, మాజీ ఛైర్మన్ పిఎ అప్పన్నను సిట్ >>2





శనివారం న్యూఢిల్లీలో 'అంబేద్కర్ కే సందేశ్' పుస్తకావిష్కరణలో ప్రసంగిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# అయేషా మీరా తల్లిదండ్రుల పిటిషనపై హైకోర్టులో విచారణ

## సీబీఐ నివేదిక ఇప్పించాలని కోరిన తల్లిదండ్రులు: తదుపరి విచారణ వచ్చే శుక్రవారానికి వాయిదా

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆయేషా మీరా హత్య కేసులో సీబీఐ దర్యాప్తు నివేదిక కోరుతూ ఆమె తల్లిదండ్రులు దాఖలు చేసిన అనుబంధ పిటిషన్‌పై హైకోర్టు నిన్న విచారణ జరిపింది. పిటిషనర్ల తరపు న్యాయవాది పిచ్చుక శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ సీబీఐ తుది నివేదికను పొందేందుకు హతురాలి తల్లిదండ్రులు అర్హులన్నారు. నివేదికను అందజేసేలా సీబీఐని ఆదేశించాలని కోరారు. సీబీఐ కోర్టులో ఉన్న నివేదికను తీసుకోవచ్చు కదా అని న్యాయస్థానం పేర్కొంది. ఇప్పటి వరకు 18ఏళ్లుగా కోర్టుల చుట్టూ తిరిగామని, మళ్లీ నివేదిక కోసం కోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని పిటిషనర్ కోర్టుకు తెలిపారు. సీబీఐ దాఖలు చేసిన కౌంటర్ ఫైలులో చేరకపోవడంతో న్యాయస్థానం విచారణను వచ్చే శుక్రవారం (జులై 4)కి వాయిదా వేసింది. ఆయేషా మీరా రీ పోస్టు మార్టం రిపోర్టులు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని కోర్టు దృష్టికి పిటిషనర్ తీసుకురావడంతో ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి నిన్న ఉత్తర్వులు ఇచ్చారు. కాగా, సీబీఐ తుది నివేదికను ఇటీవలే హైకోర్టుకు అందజేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయేషా మీరా తల్లిదండ్రులు షంషాద్ బేగం, ఇక్బాల్ బాషా మీడియాతో మాట్లాడుతూ తమ కుమార్తె హత్య కేసులో సీబీఐ దర్యాప్తు విఫలమైందన్న అనుమానం కలుగుతోందన్నారు. ఇప్పటి వరకూ ఎలాంటి నివేదిక తమకు ఇవ్వలేదని అందుకే అనుమానం కలుగుతోందన్నారు. ఇప్పుడు తమకు న్యాయం జరగాలంటే సీఎం చంద్రబాబు ఈ కేసును ప్రత్యేకంగా తీసుకోవాలని వారు కోరారు.

### అన్నదాతా సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద

# 47.77 లక్షల రైతు కుటుంబాల గుర్తింపు

### వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** అన్నదాతా సుఖీభవపీఎం కిసాన్ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 47.77 లక్షల రైతు కుటుంబాలను అర్హులుగా గుర్తించామని వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు తెలిపారు. గ్రామ/వార్డు సచివాలయాల సర్వే ఆధారంగా 98 మందికి ఈకేవైసీ పూర్తయిందని తెలిపారు. ఈ ప్రక్రియ ఇంకా 61,000 మందికి పూర్తి చేయాల్సి ఉందని ఢిల్లీరావు వివరించారు. సొంతభూమి కలిగిన డీ.పట్టాదారులు, ఎసైన్డ్, ఈనాం భూముల రైతులను కూడా అర్హులుగా గుర్తించామని ఢిల్లీరావు పేర్కొన్నారు. భూమిలేని ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఇతర వర్గాల కౌలు రైతులు గుర్తింపు కార్డు పొందడంతోపాటు ఈపంటలో పేరు నమోదు చేసుకోవాలని ఢిల్లీరావు సూచించారు. అర్హత ప్రకారం అందరికి లబ్ధి చేకూరుస్తామని అక్టోబరు, 2026 జనవరి నెలల్లో 2 విడతలుగా కౌలు రైతులకు అన్నదాతా సుఖీభవపీఎం కిసాన్ మొత్తాన్ని అందిస్తామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తన వాటా నిధులు విడుదల చేయగానే రాష్ట్రం ప్రభుత్వం కూడా రైతుల ఖాతాలో నిధులు జమ చేసేందుకు సిద్ధంగా ఉందని ఢిల్లీరావు అన్నారు. వెబ్‌ల్యాండ్‌లో ఆధార్ జత కాకున్నా, తప్పుగా జోడించినా, చనిపోయిన ఖాతాలు, నోషనల్ ఖాతాలు కలిగిన రైతులు రెవెన్యూ అధికారులను వద్దకు వెళ్లి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. అనంతరం వారికి కూడా ఈ సుఖీభవ పథకం వర్తింపజేస్తామని తెలిపారు. రైతుల అభ్యర్థనలు స్వీకరించేందుకు త్వరలో అన్నదాతా సుఖీభవ పోర్టల్ అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు.

## ప్రసార,ప్రచురణ మాధ్యమాల కార్యాలయాలపై దాడులు సరికాదు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసార, ప్రచురణ మాధ్యమాల కార్యాలయాలపై దాడులు సరికాదని ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రజల వాణిని విన్పించే మీడియా సంస్థ కార్యాలయాలపై దాడు సరికాదని చంద్రబాబు "ఎక్స్" వేదికలో ఖండించారు. ఇందుకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. హైదారాబాద్ ఒక మీడియా కార్యాలయంపై జరిగిన దాడికి బాధ్యులపై తెలంగాణా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. డీప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మానవవనరులశాఖా మంత్రి నారా లోకేష్‌లు తమ ఎక్స్ ఖాతాల్లో ఈ అంశాన్ని ఖండించారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని వారు కోరారు. దాడికి గురైన మీడియా కార్యాలయ యాజమాన్యానికి పవన్‌కల్యాణ్, లోకేష్ తమ సంఘీభావాన్ని తెలిపారు.



# 'ధర్మ చక్రవర్తి' ప్రధాని మోడీ

## జైన ఆచార్యుల నుంచి బిరుదు ప్రదానం

**న్యూఢిల్లీ,జూన్ 28:** జైన సన్యాసి ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహరాజ్ శతాబ్ది ఉత్సవాలు సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి 'ధర్మ చక్రవర్తి' బిరుదును శనివారంనాడు ప్రదానం చేశారు. ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహరాజ్‌కు ఏడాది పొడవునా నిర్వహించే జాతీయ నివాళికి నాంది పలుకుతూ ఈ శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. జైన నేత ఆధ్యాత్మిక, పండిత వారసత్వాన్ని స్మరించుకునేందుకు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, ఢిల్లీలోని భగవాన్ మహావీర్ అహింసా భారత్ ట్రస్టు సహకారంతో ఈ శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ధర్మ చక్రవర్తి బిరుదును ప్రధాని స్వీకరిస్తూ, తనను తాను ఈ బిరుదుకు అర్హుడనని భావించడం లేదని, అయితే సాధువుల నుంచి ఏది స్వీకరించినా దానిని ప్రసాదంగా స్వీకరించాలనేది మన సంస్కృతి అని చెప్పారు. ఈ ప్రసాదాన్ని తాను వినయంగా స్వీకరిస్తూ తల్లి భారతికి అంకితమిస్తున్నానని అన్నారు. ఆచార్య విద్యానంద్‌జీ 1987 జూన్ 28న ఆచార్య బిరుదును అందుకున్నారని ప్రధాని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఇది కేవలం గౌరవం కాదని, జైన సంస్కృతిని సంయమనం, కరుణతో అనుసంధానించే పవిత్ర ధార అని అన్నారు. క్రమశిక్షణ, సన్యాసి జీవితాన్ని గుర్తుచేసే వేడుకలు ఇవని పేర్కొంటూ ఆచార్యకు నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహరాజ్ స్మారక పోస్టల్ స్టాంపును ప్రధానమంత్రి మోదీ, కేంద్ర సంస్కృతి, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ విడుదల చేశారు. దీనికి ముందు 'లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహరాజ్' పేరుతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను మోదీ, షెకావత్ సందర్శించారు. ఆచార్య ఆధ్యాత్మిక ప్రయాణంలోని కీలక ఘట్టాలను గుర్తు చేసే కుడ్యచిత్రాలను ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు.

# క్వాంటం వ్యాలీ రెడీ

>>ఉన్నారని, అలాంటి వారికి పీ4ను వేదికగా మార్చాలని సిఎం అన్నారు. మార్గదర్శకులుగా ఉండేవారిని సంప్రదించేందుకు, బంగారు కుటుంబాలను వారితో అనుసంధానం చేసేందుకు మరింత ఎక్కువ దృష్టిపెట్టాలని సిఎం సూచించారు. ఈ కార్యక్రమాన్ని నిత్యం మోనిటరింగ్ చేసేందుకు కాల్ సెంటర్‌ను ప్రభుత్వం సిద్ధం చేసింది. మార్గదర్శకులుగా ఉండాలనుకునే వారికి అసవరమైన సమాచారాన్ని, గైడెన్స్ ఇచ్చేలా వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సిఎం సూచించారు. మార్గదర్శులతో బంగారు కుటుంబాలను అనుసం ధానించిన తరవాత అంతకుముందు వారి పరిస్థితి, బంగారు కుటుంబంగా ఎంపికైన తరువాత వారి జీవన ప్రమాణాలను తెలుసుకునేందుకు సర్వేలను కూడా నిర్వహించాలని సిఎం సూచిం చారు. కార్యక్రమం అమలుపై విధిగా ఆడిటింగ్ నిర్వహించడం, మూడు నెలలకు ఒకసారి సమీక్షించడం, పి4 ప్రభావాన్ని నివేదకల ద్వారా ఎప్పటికప్పుడు మార్గదర్శకులకు కూడా అందించాలన్నారు.

పారిశ్రామిక వేత్తలు, ఎన్ఐఆర్‌లు, సెలబ్రిటీలు, ఉన్నత వర్గాల వారితో ప్రత్యేక కార్యక్రమాలు పీ4 కాన్సెప్ట్‌ను వివరించి వారిని మార్గదర్శులుగా ఉండేందుకు ఆహ్వానించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శుల భాగస్వామ్యం పెంచేందుకు టాప్ 100 కంపెనీలకు చెందిన సీఈఓలు, సివోవోలు, సీఎఫ్ఓ, ఎండిలు, చైర్మన్‌లతో నేరుగా తానే మాట్లాడి పిలుపునిస్తానని సిఎం అన్నారు. దీంతో పాటు దేశవిదేశాల్లో ఉన్న తెలుగువారితో వర్చువల్ విధా నంలో సమావేశమై కార్యక్రమ ప్రాధాన్యత, ప్రభుత్వ లక్ష్యాన్ని వివరించి మార్గదర్శులుగా ముందుకొచ్చేందుకు వారిని ఆహ్వా నిస్తానని అన్నారు. ఎన్ఆర్ఐలను పీ4 అడ్వైజర్లుగా పెట్టి ఎన్ఆర్ఐలను మార్గదర్శకులుగా చేర్చేందుకు ప్రోత్సహించాలనే ఆలోచనతో ఉన్నట్లు సిఎం తెలిపారు. ఈ జీరో పావర్టీ, పీ4 కాన్సెప్ట్‌ను ప్రమోట్ చేసేందుకు రూపొందించిన పలు లోగోలను ఇప్పటికే పరిశీలించామన్నారు. త్వరలో ఒక లోగోను ఎంపిక చేయ నున్నారు. అదే విధంగా పీ4 ను ప్రారంభించిన మార్చి 30వ తేదీని పి4 వార్షికోత్సవంగా నిర్వహించి సాధించిన విజయాలను చాటి చెప్పాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు రాజధాని అమరావతిలో ప్రఖ్యాత ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి సంస్థలు క్వాంటం వ్యాలీ టెక్ పార్కును ఏర్పాటు చేయనున్నాయి. ఇందులో భాగంగా ఐబీఎం సంస్థ దేశంలోనే అతిపెద్ద క్వాంటం కంప్యూటరును అమరావతిలో ఏర్పాటు చేయనుంది. రెండు 156 క్యూబిట్ క్వాంటం సిస్టంలను ఐబీఎం ఇన్ స్టాల్ చేయనుంది. ఇక దీనికి అవసరమైన మౌలిక సదుపాయాలను ఎల్ అండ్ టీ సంస్థ ఏర్పాటు చేయనుంది. ఇక మరో సంస్థ టీసీఎస్ క్వాంటం కంప్యూటింగ్ సేవలతో పాటు హైబ్రీడ్ కంప్యూటింగ్ సొల్యూషన్స్‌ను అందించనుంది. వైద్యారోగ్యం, ఆర్థిక, ఉత్పత్తి రంగం సహా వేర్వేరు రంగాల్లో సేవలు అందించేలా ఈ క్వాంటం వ్యాలీ సిద్ధం కానుంది. 2026 జనవరి నాటికి అమరావతి క్వాంటం వ్యాలీ దేశానికి సేవలం దిస్తుందని స్పష్టం చేశారు. దీనిపై ఆయన మాట్లాడుతూ "అమరావతిలో 2026 జనవరి నాటికి భారత దేశ మొదటి క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ ప్రారంభం అవుతుంది. ఏపీతో పాటు ప్రపంచ వ్యాప్తంగా విద్య, వైద్యారోగ్యం, ఫార్మా, ఆగ్రిటెక్, మెడ్ టెక్ సంస్థలు ఈ క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ సేవలు వినియోగించుకోవచ్చు. భవిష్యత్తులో లక్షల మంది అమరావతి క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ నుంచి పనిచేసేందుకు ఆస్కారం ఉంది. స్టార్టప్ లతో పాటు విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు కూడా క్వాంటం వ్యాలీ పార్క్ ద్వారా వస్తాయి. ఏపీలో యువతకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా నైపుణ్యాలు కూడా కల్పిస్తాం. క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీ ద్వారా ఉద్యోగాలు పోతాయన్నది అపోహ మాత్రమే. నేషనల్ క్వాంటం మిషన్ లక్ష్యాలకు అనుగుణంగానే అమరావతి క్వాంటం వ్యాలీ సెంటర్ పనిచేస్తుంది. క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీ ఉద్పాదక పెంచుతుంది. తద్వారా సంపద, సమృద్ధి సాధించే అవకాశం ఉంటుంది" అని అన్నారు.

విద్యా, వైద్యం, రక్షణ రంగాలు, ఫార్మా, ఉత్పాదక రంగాలకు క్వాంటం టెక్నాలజీ ఊహించలేనంత ప్రయోజనకారి అవుతుందన్నారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో క్వాంటం కంప్యూటింగ్ పై పరిశోధనలు సాగుతున్నాయని అన్నారు. ఔషధాల పరిశోధన, ఈవీ బ్యాటరీలు, బిన్ ప్యాకింగ్, కార్గో డెలివరీ, రూట్ ఆప్టిమైజేషన్, ఇమేజ్ క్లాసిఫికేషన్ లాంటి అంశాల్లో క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీ వినియోగం చేయొచ్చని తెలిపారు. అలాగే స్టాక్ మార్కెట్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీ విస్తృత సేవలు అందిస్తోందని వివరించారు. నేషనల్ క్వాంటం మిషన్ లో భాగంగా అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటు అవుతోందని అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేస్తున్న క్వాంటం వ్యాలీ పార్క్ దేశానికి ఓ దిక్సూచిగా మారుతుందని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# 'ఇవి' బస్సులే

>> అమలుకు అదనంగా మరో 2,536 బస్సులు అవసరమని అధికారులు లెక్కలు తేల్చారు. దీనికి రూ.996 కోట్లు వ్యయం కానుందని భావిస్తున్నారు. అలాగే బస్ స్టేషన్లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణ, బస్సుల సమాచార బోర్డులు, ఇతర సౌకర్యాలను మెరుగుపరచాల్సి ఉందిని సీఎంకు అధికారులు వివరించారు. రాష్ట్రంలో మొత్తం జనాభా 5.25 కోట్లు ఉంటే అందులో మహిళలు 2.62 కోట్లు ఉన్నారు. వీరిలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సుల్లో మహిళల ప్రయాణాల సంఖ్య ప్రస్తుతం ఏడాదికి 43.06 కోట్లుగా ఉంది. అయితే ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేసిన తర్వాత ఇది 75.51 కోట్లకు పెరగొచ్చని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతి మహిళ సగటున వారానికి ఒకసారి అయినా ప్రయాణిస్తుంటారని తెలిపారు. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం మహిళల ప్రయాణాల సంఖ్య 6.85 కోట్లుగా ఉంది. పథకం అమలు తర్వాత ఈ సంఖ్య 13.39 కోట్లకు పెరగొచ్చు. మొత్తమ్మీద ఉచిత బస్సు పథకంతో మహిళలు ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణించే వీలుంది.

**57 శాతం పల్లె వెలుగు, సిటీ బస్సు సర్వీసులే:** మొత్తం బస్సుల్లో 57 శాతం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సులు ఉన్నాయి. గత ఏడాదిలో ఇవి 67.76 కోట్ల కిలో మీటర్ల దూరం ప్రయాణించాయి. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు మరో 17 శాతం ఉన్నాయి. రాష్ట్రంలో పెద్ద నగరాలు లేకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ రాయడంతో కేంద్రం రాష్ట్రానికి బస్సులు కేటాయించింది. రాష్ట్రంలో 11 మున్సిపల్ కార్పొరేషన్లకు 750 ఈవీ బస్సులను కేంద్ర ప్రభుత్వం అర్బన్ ట్రాన్స్‌పోర్టు కింద అందిస్తోంది.

## రూ.265 కోట్లతో ఉద్దానం ఫేజ్-2 మంచినీటి పథకం

>> ఉన్నాయన్నారు. ఈ గదులు విద్యార్థుల భద్రత, అభ్యాసానికి ఎంతో దోహదపడతాయి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా పశు సంవర్ధక శాఖ ద్వారా రైతులకు దాణా సబ్సిడీ కింద సహాయాన్ని పంపిణీ చేశారు. నూతనంగా అమలవుతున్న కేంద్ర సబ్సిడీ పథకాల ద్వారా రైతులకు తక్కువ ధరకే పశువుల దాణా అందుబాటులోకి రానుందని మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# పట్టణాలు, నగరాలకు ఇక మహర్దశ

>> మాట్లాడుతూ పురపాలక సంఘ కార్యాలయం పక్కనే ఉన్న రహదారి దాదాపు 10 డివిజన్లకు వెళ్లే అతి ముఖ్యమైన రహదారన్నారు. ఆ రహదారి గత పాలకుల నిర్లక్ష్యం వలన ఆక్రమణలకు గురై ప్రజల రాకపోకలకు చాలా ఇబ్బంది కలిగిందన్నారు. ముఖ్యంగా ఆడబిడ్డలు చాలా ఇబ్బందులు పడేవారన్నారు రాజు గారి సెంటర్ వద్ద భారీకేడ్లు కూడా ఏర్పాటు చేశారన్నారు తమ ప్రభుత్వం వచ్చాక ఆ బారికేడ్లను తొలగించామన్నారు. పురపాలక సంఘ కార్యాలయం పక్కన ఉన్న ఆక్రమణలను కూడా తొలగించామన్నారు. దీంతో వాటి కింద ఉన్న పెద్ద మురుగునీటి కాలువ బయటపడింది అన్నారు మురుగునీటి కాలువల పైన ఆక్రమణలు ఎక్కువగా ఉండటంతో ఎప్పుడు వర్షం కురిసిన బందరు రహదారులు మురుగునీటితో నిండి ఉంటుందనే అపోహను కల్పించామన్నారు. ఈ రహదారి 40 అడుగుల తో ఉందని రెండు వైపులా మురికినీటి కాలువలను కాంక్రీట్ తో నిర్మించి మంచి రహదారులు ఏర్పాటు చేసి మొక్కల పెంపకంతో ఆదర్శ వీధిగా తీర్చిదిద్దుతామన్నారు. మురుగునీరు సజావుగా ప్రవహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వచ్చే ఒకటిన్నర నెలలోగా మురుగునీటి కాలువ నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభిస్తామన్నారుఈ నిర్మాణం పూర్తి చేసి ప్రారంభిస్తామన్నారు ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్న బడ్జెట్ అవసరమని ఆ బడ్జెట్ను మూడు నెలల్లో అయినప్పటికీ ఇంతవరకు పురపాలక సంఘంలో ఆమోదం పొందకపోవడం విచారకరమన్నారు. గత ప్రభుత్వ కాలంలో వెనక్కు వెళ్లిన కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకం నిధులు 73 కోట్ల రూపాయలను తమ ప్రభుత్వం తిరిగి తెప్పించిందన్నారు. జెడ్పీ సెంటర్లో ఉన్న బడ్డీ కొట్టు ఆక్రమణలను తొలగించి ఆ ప్రాంతంలో 2.75 కోట్ల రూపాయల వ్యయంతో పచ్చదనం పెంపుదల చేస్తున్నామన్నారు. గత సంవత్సరం అక్టోబర్లో రాష్ట్ర ముఖ్యమంత్రి మచిలీపట్నంలో పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు నగరంలోని డంపింగ్ యార్డ్ లో ఉన్న చెత్తాచెదారాలను తొలగించేందుకు 2.25 కోట్ల రూపాయల ఖర్చుతో కంపాక్టర్లను తెప్పించి గుంటూరుకు తరలిస్తున్నామన్నారు. వచ్చే అక్టోబర్ రెండో తేదీ గాంధీ జయంతి నాటికి ఆ డంపింగ్ యార్డ్ ను స్వచ్ఛ ఆంధ్ర సుందరమైన పార్కుగా తీర్చిదిద్దుతామన్నారు. మురుగునీటి వ్యవస్థను బాగుపరిచేందుకు రు.165 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని ఆ నిధులు రాగానే సుందరీకరణ పనులు చేపడతామన్నారు. ఓడరేవు రహదారి వెడల్పు పనులు కూడా చేపడతామన్నారు. ఇటీవల ఎక్కడ చూసినా మన బందరు మసుల బీచ్ ఉత్సవాల చర్చే జరుగుతోందని, త్వరలో నగరం పర్యాటక కేంద్రంగా మారబోతోందన్నారు. ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకులు డాక్టర్ పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి భూమి కేటాయించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కోనేరు సెంటర్లో స్వాతంత్ర సమరయోధులు తోట నరసయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, డివిజన్ కార్పొరేటర్ సమతా కీర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక నాయకులు కుంచే నాని, ఇలియాస్ భాష, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



శనివారం నాగ్‌పూర్‌లో అంబేద్కర్ విగ్రహావిష్కరణకు హాజరైన సిజెఐ బి.ఆర్.గవాయ్, కేంద్రమంత్రి గడ్కరీ, ముఖ్యమంత్రి ఫడ్నవీస్

# సరిహద్దుల్లేని వసుధైక ప్రపంచం

>> కూడా ఒక కొత్తశకానికి శుభారంభం అని ప్రధానిమోడీ ప్రశంసించారు. శనివారం అంతర్జాతీయ స్పేస్‌స్టేషన్‌లో ఉన్న వ్యోమగాముల బృంద కెప్టెన్ శుభాంశు శుక్లాతోమోడీ సంభాషించారు. మోడీతో శుభాంశు మాట్లాడుతూ ఇది కేవలం నా సొంత రోదసీ యాత్రకాదని, నా మాతృభూమి నా భారత దేశ రోదసి యాత్ర అని అన్నారు. కొత్త అనుభవాలు అన్నీ కూడా ఎంతో సున్నితంగా ఉన్నాయన్నారు. గడచిన 41 ఏళ్లలో శుక్లా రోదసిలోకి వెళ్లిన రెండో భారతీయుడుగా రికార్డుకెక్కిన సంగతి తెలిసిందే. 41 ఏళ్లక్రితం 1984లో రాకేశ్ శర్మ ఎనిమిదిరోజులపాటు అంతర్జాతీయ స్పేస్‌స్టేషన్‌లో గడిపారు. కొద్దిసేప టిక్రితం ఐఎస్ఎస్ గవాక్షంనుంచి చూస్తే తాము హవాయిమీదుగా వెళుతున్నట్లు కనిపించిందని, 16 సార్లు సూర్యోద యాలు, సూర్యాస్తమయాలు కూడా వీక్షించామని శుభాంశు మోడీకి వివరించారు. మనదేశం ఎంతో వైభవంగా కనిపిస్తున్నదన్నారు. రోదసిలో ప్రతి అంశం భిన్నమైనదేనని మేం ఒక ఏడాదిపాటు శిక్షణ తీసుకున్నామని, విభిన్న వ్యవస్థలగురించి క్షుణ్ణంగా తెలుసుకున్నామని శుభాంశు చెప్పారు. ఇక్కడకు వచ్చిన తర్వాత అన్నీ మారిపోయాయని, చిన్నచిన్న అంశాలు కూడా భిన్నంగా కనిపిస్తున్నాయని అంతరిక్షంలో సాంద్రత అనేది లేదని ఇక్కడ నిద్రపోవడం ఒక సవాల్ వంటిదని ఈ వాతావరణానికి అలవాటుపడేందుకు మరికొంత సమయం పడుతుందని శుభాంశు మోడీకి వివరించారు. మీరు రోదసిలోకి వెళ్లినవెంటనే చూసిన మొదటి దృశ్యం చెప్పాలన ఇకోరిన మోడీకి తనకు భారత్ ఎంతో గొప్పగా కనిపించిందని, ఎంతో పెద్దదిగా కనిపించిందని అన్నారు. అంతరిక్షంనుంచి భూమిని చూస్తే ఎలాంటి సరిహద్దులు కనిపించవని ఏరాష్ట్రం, ఏదేశం ఉన్నట్లు కనిపించదన్నారు. మనమంతా మానవాళిలోభాగమని, పుడమితల్లి మనకు సొంతిల్లు వంటిదని మనమంతా ఈ భూమిపైనే ఉంటున్నామని శుక్లాచెప్పారు. ఐఎస్ఎస్‌లోని ప్రయోగశాలలోకి శుక్లాతోపాటు ముగ్గురు వ్యోమగాములు ప్రవేశించారు. 28 గంటలప్రయాణం తర్వాత వీరంతా ఐఎస్ఎస్‌లోకి చేరుకుని ఒకరినొకరు హత్తుకుని కరచాలనాలు చేసుకున్నారు. శుభాంశు మాట్లాడుతూ మీ ప్రేమ ఆశీస్సులతోనే మేం ఐఎస్ఎస్‌కు చేరుకున్నామని, ఇక్కడ నిలబడటం సులువుగానే ఉందని, నా తల కొంచెం భారంగా ఉండి కష్టంగా ఉందని, అయితే ఇవన్నీ స్వల్ప సమస్య లేనని కోలుకుంటున్నామని శుభాంశు ఐఎస్ఎస్‌నుంచి ప్రధానిమోడీకి హిందీలో వివరించారు. డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్ 'గ్రేస్'నుంచి నలుగురు సభ్యుల బహుళదేశాల క్రూ ఐఎస్ఎస్ పరిశోధనలకు వెళ్లినసంగతి తెలిసిందే. స్పేస్ఎక్స్ ఫాల్కన్ రాకెట్‌ఫ్లోరిడాలోని నాసా కెన్నెడీ స్పేస్ సెంటర్‌నుంచి ప్రయోగించిన సంగతి తెలిసిందే. రోదసి యాత్రలో భారత్ సరికొత్త అధ్యాయం లిఖించిందని శుభాంశు మీవల్లనే సాధ్యం అయిందని ప్రధాని అభినందించారు. శుభాంశు స్పందిస్తూ ఇకపై ప్రతిరోజూ మీతో మాట్లాడుతుంటానని చెప్పారు. నేను మువ్వన్నెల జెండాను తీసుకువచ్చానని, అలాగే 140 కోట్ల భారతీయుల ప్రేమను కూడా తెచ్చుకున్నానన్నారు. రానున్న 14 రోజులు కూడా మరింత అద్భుతంగా ఉంటాయని శుభాంశు చెప్పారు. సూక్ష్మసాంద్రత ఉన్న ప్రాంతంలో పసికందు తరహాలో నివసించేందుకు ఇపుడిపుడే అలవాటవుతున్నదని శుభాంశు తొలిరోజు తన సందేశంలో చెప్పిన సంగతి తెలిసిందే.

# క్లైమాక్స్‌కు చేరిన 'నకిలీ నెయ్యి'!

>> అధికారులు విచారణ చేసి కీలక సాక్ష్యాధారాలు రాబట్టారు. ఇప్పటికే ఈ కేసులో హైకోర్టులో సిట్ అధికారుల తరపున పిపి జయశేఖర్ బలమైన వాదనలు వినిపించారు. అసలు నెయ్యి సరఫరా చేయకుండానే సరఫరా చేసినట్లు నమ్మించడానికి ఆశిశ్ పథకం ప్రకారం వ్యవహరించారనేది ఇప్పుడు కీలక సమాచారం సుప్రీంకు చేరింది. రాజస్థాన్‌లోని బికానేర్, ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లోని రూర్కీకి ఖాళీ లారీలను తిప్పి డెయిరీ నుండి నెయ్యిసరఫరా చేసినట్లు రికార్డులు సృష్టించారని కోర్టుకు సీల్డ్‌కవర్‌లో సమర్పించారు. అదేగాక అగర్వాల్ ట్రేడింగ్ కంపెనీ, సుప్రీం ఇంక్, అగర్వాల్ సన్స్ వంటి సంస్థల పేరుతో నకిలీ ఇన్‌వాయిస్‌లు ఆశిశ్ రూపొందించి 146కోట్ల రూపాయలు విలువైన నెయ్యి కొనుగోలుచేశామని బోలేబాబా డెయిరీ డైరెక్టర్లు అధికారులను తప్పుదోవపట్టించారని వాదించారు. బోలేబాబా డెయిరీనుండి డబ్బులు ఆన్‌లైన్‌లో పంపారని, ఆ తరువాత మొత్తాన్ని హవాలా మార్గంలో ప్రధాన సూత్రధారులకే చేరిందనేది సుప్రీంకు నివేదించిన నివేదికల్లో సిట్ తెలిపింది. కీలక నిందితుడు ఆశిశ్ సెల్‌ఫోన్ కూడా ధ్వంసం చేశారనేది సిట్ తరపున న్యాయవాది తెలిపారు. వెంకన్న లడ్డూల తయారీలో కల్తీనెయ్యి

పాపానికి కారకులను గుర్తించిన సిబిఐ సిట్ అధికారులు మరిన్ని చర్యలకు కూడా సిద్ధమవుతోంది. సుప్రీంకు చేరిన ఈ నివేదికల ఆధారంగా తదుపరి దర్యాప్తు కొనసాగించనున్నారు. నకిలీనెయ్యి పాపంలో అసలు దోషులెవరనేది, సూత్రధారుల పాత్ర తేల్చే పనిలో సుప్రీంకోర్టు వెలువడించే ఆదేశాల అనుగుణంగా సిట్ బృందం నిమగ్నం కానుంది. ఇప్పటికే తిరుమల లడ్డూల తయారీలో వినియోగిస్తున్న ఆవునెయ్యిలో పందికొవ్వు, గొడ్డుకొవ్వునూనెలతోబాటు శాఖాహారపదార్థాలతో తయారుచేసిన నూనెలు కల్తీచేసి పంపిన కాంట్రాక్టర్లు, ఇక్కడ పరీక్షించి వెనక్కుపంపాల్సిన టిటిడి అధికారులు, ల్యాబ్, మార్కెటింగ్, విజిలెన్స్ ఉద్యోగులు కూడా నిందితులుగా ఉన్నారు. తిరుమలకు 2019 నుండి 2024 మేనెల వరకు నెయ్యి సరఫరాచేసేందుకు టెండర్లు పిలవడం, పాల్గొన్న సంస్థలు ఏవీ, ఎంతవరకు టెండర్లు దక్కించుకుని ఎంతకాలం సరఫరా చేశారు అనే వివరాలు రాబట్టారు. నకిలీ నెయ్యి వ్యవహారం లో గత ఏడాది జులైలో కల్తీనెయ్యి వ్యవహారం వెలుగుచూస్తే సెప్టెంబర్ 20వతేదీ వరకు ఎందుకు పోలీసులకు ఫిర్యాదు చేయలేదనే అంశం కూడా సుప్రీంకు నివేదించారు. గత ఐదు నెలలుగా సిబిఐ జాయింట్ డైరెక్టర్ వీరేశ్‌ప్రభు, డిఐజి మురలీరాంభా, పోలీసు అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపట్టారు.

## గమనిక

'వార్త' 28వ తేదీ సంచికలో ప్రచురితమైన సిఆర్‌డిఎ కమిషనర్ కె.కన్నబాబు బదలీ వార్త నిరాధారమని తెలిసింది. గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఆయన బదలీ కాలేదనీ, ప్రభుత్వం నుండి ఎలాంటి అధికారిక ఉత్తర్వులు వెలువడలేదనీ తెలియవచ్చింది. సమాచార లోపం కారణంగా అటువంటి వార్త ప్రచురితమైనందుకు చింతిస్తున్నాం.

**- ఎడిటర్**

## వారం - వర్జ్యం

తేది : 29-06-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
చవితి ఉ.9.18
ఆశ్లేష ఉ.6.35
వర్జ్యం సా.6.58-రా.8.37
దు.సా.4.55-5.47
శుభసమయం : ఉ.9.30-10.10
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. శ్రమకు తగిన ఫలితం అందుతుంది.

**వృషభం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుండును. రుణాలు తీరి ఊరటచెందుతారు.

**మిథునం:** వృత్తి-వ్యాపారాలు అభివృద్ధిచెందుతాయి. నూతన వస్తు, వస్త్రాలుకొనుగోలు చేస్తారు.

**కర్కాటకం :** ఆస్తివివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఆరోగ్యంపట్ల జాగ్రత్త అవసరం.

**సింహం:** బంధువుల నుండి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుంటారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**కన్య :** కొత్త మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. దూరప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**తుల :** సంతానం నుండి ధనలాభం పొందుతారు. పనులు విజయవంతంగా పూర్తిచేస్తారు.

**వృశ్చికం:** కళా, రాజకీయ రంగాలలోని వారికి కొంత అనుకూలంగా వుండును. సంఘంలో ఆదరణ పొందుతారు.

**ధనుస్సు:** సంతానం నూతన విద్యలపై ఆసక్తి చూపుతారు. విందు, వినోదాలు, శుభకార్యాలలో పాల్గొంటారు.

**మకరం:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**కుంభం:** మాటల చాతుర్యంతో ఎదుటివారిని ఆకట్టుకుంటారు. బంధువులను కలుస్తారు.

**మీనం :** పాతమిత్రుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. స్థలాలు కొనుగోలుచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# లారీ యజమానుల సమస్యలు పరిష్కరిస్తాం

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



లారీ యాజమానుల సంఘంసభ్యులతో మాట్లాడుతున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, చిత్రంలో ఎంపి కేశినేని చిన్ని

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** లారీ యాజమానుల సమస్యలు పూర్తి స్దాయిలో పరిష్కరిస్తామని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేసారు.ఎంపీ కేశినేని చిన్ని అధ్వర్యంలోరవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు రాష్ట్ర రవాణా,యువజన,క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసారు.వారు మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయనతో సమావేశమై తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా లారీ ఓనర్లు తమకు ఎదురవుతున్న ప్రధాన సమస్యల -క్రషర్ పరిశ్రమపై ఆధారపడి నడిచే లారీ వ్యాపార పరిస్థితులు,ఇంధనం ధరల పెరుగుదల వల్ల వ్యయ భారం,టోల్‌గేట్ల వద్ద వేధింపులు,రోడ్ గ్రాంట్లు ఆలస్యం,మరియు ఎటిఎస్ నెంబర్‌ల ఆధారంగా ఎదురవుతున్న సమస్యలను మంత్రికి విన్నవించారు. మంత్రి రాంప్రసాద్‌రెడ్డి సమస్యలను గమయనించి,వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు.రవాణా పట్టణాభివృద్ధికి అవసరమైన విధానాలను రూపొందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.లారీ యాజమానుల సంక్షేమ విషయంలోను ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు.రవాణా సందర్భాల్లో లారీ డ్రైవర్లుకు ఎటువంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# దేశ గతిని మార్చిన పివి

## - నివాళులర్పించిన చంద్రబాబు

**విజయవాడ,జూన్ 28,ప్రభాతవార్త ప్రతినిధి:** భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 104వ జయంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఘన నివాళి అర్పించారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉండగా ఆయన ప్రధానిగా భాధ్యతలు స్వీకరించారని గుర్తు చేశారు. ఆర్థిక సంస్కరణల ద్వారా దేశ గతిని మార్చిన పీవీ ఎప్పటికీ స్ఫూర్తిగానే నిలుస్తారని కొనియాడారు. తొలి తెలుగు ప్రధానిగా,ఆర్థిక సంస్కరణల రూపకర్తగా పీవీ కీర్తి గడించారు. పీవీ నరసింహారావు బహుముఖ ప్రజ్ఞాశాలి.దేశానికి, రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను ఈ సంద ర్భంగా స్మరించుకుందామన్నారు ఎపీ మంత్రి నారా లోకేష్. 'పీవీ తెలుగు ఠీవీ,నిరాడంబర జీవితానికి నిలువెత్తు నిదర్శనం.సొంత భూ ములు పంచిపెట్టి భూ సంస్కరణలను ప్రవేశపెట్టిన మహా నీయుడు. దేశ ఆర్థిక ప్రగతికి పునాది వేసిన రాజ నీతిజ్ఞుడు.పీవీని కాంగ్రెస్, భారాస పార్టీలు విస్మరించాయి. ఆయన ఐటి,టెక్నాలాజీ రంగంలో పలు సంస్కరణలకు,ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు.

# తిరుమల సమాచారం

## జోరుగా సాగుతున్న ఘాట్ రోడ్ల ఆధునీకరణ



**తిరుమల,జూన్ 28ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం కొండల్లో దట్టమైన అటవీప్రాంతాన్ని చీల్చుకుని నిర్మించిన ఘాట్‌రోడ్లను ఇప్పటి అవసరాలకు అనుగుణంగా తారురోడ్డువేసే పనులు జోరుగు సాగుతున్నాయి. ఇప్పటికే ఈ పనులు ప్రారం భించిన టిటిడి ఇంజనీరింగ్ అధికారులు భక్తులను,వాహనదారులను దర్శన సమయానికి గంటముందే తిరుపతి నుండి బయలుదేరాలని విజ్ఞప్తిచేశారు. తిరుమలకు రెండవ ఘాట్‌రోడ్డు 18 కిలోమీటర్లు ఉంది. గతంలో వర్షాలకు, రక్షణగోడల నిర్మాణం, రెయిలింగ్‌లు పటిష్ఠపరుస్తూ కొత్తవి ఏర్పాటుచేశారు. దీనివల్ల ఘాట్‌రోడ్లపై పటిష్ఠత కల్గియుంది, వాహనాలు సాఫీగా సాగేందుకు వీలుగా తారురోడ్డు పనులు జరుగుతున్నాయి . ఈ పనులు పూర్తయితే వాహనదారులకు మరింత సౌఖ్యంగా ప్రయాణం సాగుతుంది. వర్షాలు వచ్చినా రోడ్లపై నీరునిలబడకుండా క్రిందకు ప్రవహించేలా చూస్తున్నారు.

# వైద్యారోగ్యశాఖలో మరో 32 మంది బదలీ!

**విజయవాడ జులై 28 ప్రభాతవార్త ప్రతినిధి:**ఏపీ వైద్యారోగ్యశాఖలో మరో 32 మంది బదిలీ చేసారు. ప్రాంతీయ సంచాలకులుగా రాజ మహేంద్ర వరం పనిచేస్తున్న డాక్టర్ పద్మ శశిధర్ ప్రజారోగ్య విభాగం సంచాలకులు గా నియ మితులయ్యారు. ఈ నియామకాన్ని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శుక్రవారం ఆమోదించారు. జిల్లాల రాష్ట్రవ్యాప్తంగా వివిధ స్దాయిల్లో7099 మంది వైద్య సిబ్బంది బదిలీ అయిన విషయం తెలిసిందే. తక్కువ సిబ్బంది ఉన్న ఆసుపత్రుల్లో వైద్యసేవల కొనసాగింపు వైద్య విద్య బోధన అవసరాలు, పాలనా సౌలభ్యం దృష్ట్యా అదనంగా మరో 33 మంది వైద్య సిబ్బంది బదిలీలను ముఖ్యమంత్రి అనుమతి చేపట్టారు. గతేడాది పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాలకు బదిలీ అయిన వారికి ఇచ్చిన హామీ మేరకు పూర్వ స్దానాలకు బదిలీ చేశారు. అనంతపురం, బాపట్ల విజయనగరం జిల్లాల కలెక్టర్ల విన్నపంతో జిల్లాల బదిలీ అయిన ఆరుగురు వైద్యులు వారిపూర్వ స్దానాల్లోనే కొనసాగేలా అవకాశం ఇచ్చారు. విశాఖపట్నం మానసిక వైద్యశాల వైద్యులు ఎం.హైమావతి అనకాపల్లి డీఎంహెచ్‌ఓగా గుంటూరు నగరపాలక సంస్థ వైద్యాధికారి డాక్టర్ పి.అమృతం జానను ఏలూరు జిల్లా డీఎంహెచ్‌ఓగా నియమించారు.

# కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా ఎంఎస్‌ఎంఇ కేటగిరీల సవరణ

## - టెక్స్‌టైల్స్, అపెరల్, గార్మెంట్ పాలసీలో సవరణలు

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:**సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల పెట్టుబడుల ఆధారంగా కేంద్రం నిర్ణయించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఎంఎస్ఎంఈ ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ పాలసీ 4.0లో సవరణలు చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. పెట్టుబడులు,టర్నోవర్ ఆధారంగా ఎంఎస్ఎంఈలను కేటగిరీలను కేంద్రం ప్రకటించింది. 2025 ఏప్రిల్ నుంచి అమలు చేస్తోంది. కేంద్రం ప్రకటించిన నిబంధనలనే రాష్ట్రం లోనూ అమలు చేసేందుకు అనుమతించాలని పరిశ్రమల శాఖ డైరెక్టర్ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఎంఎస్ఎంఈ కేటగిరీకి సంబంధించిన 2025 మార్చి 21న కేంద్రం జారీ చేసిన గెజిట్ నిర్ధానలనే రాష్ట్రం లోని పాలసీలకు వర్తింపచేసేందుకు అనుమతించింది. అందుకు అనుగుణంగా ఎంఎస్ఎంఈ పాలసీ ద్వారా చెల్లించే ప్రోత్సాహకాల్లోనూ మార్పులు చేసింది. 2025 మార్చికి ముందు...ఈ ఏడాది ఏప్రిల్ నుంచి పెట్టుబడులు పెట్టిన వారికి సవరణ నిబంధనలు వర్తిస్తాయని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.కేంద్ర ప్రభుత్వం నూతనంగా జారీ చేసిన ఎంఎస్ఎంఈ గెజిట్ నోటిఫికేషన్ ఆధారంగా రాష్ట్రంలో ఇదివరకే తీసుకొచ్చిన టెక్స్‌టైల్స్,అపెరల్,గార్మెంట్ పాలసీలో పలు సవరణలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమల్లో పెట్టుబడి పరిమితులను,మూలధన రాయితీ,సాంకేతిక అభివృద్ధి,విద్యుత్ రాయితీ,నైపుణ్యాభివృద్ధి సహాయం,స్థానిక కొనుగోలు ప్రోత్సాహకాల్లో మార్పులు చేసింది. ప్రతి రంగానికి రెండు రకాల స్లాబులను సూచించింది. ప్రత్యేక క్యాటగిరీ పరిశ్రమలకు అదనపు ప్రోత్సాహకాలను ప్రకటించింది. మహిళలు,బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,దివ్యాంగులు, హిజ్రాలు ఏర్పాటు చేసే ఎంఎస్ఎంఈలకు ప్రత్యేక మూలధన రాయితీ వర్తిస్తుందని వెల్లడించింది.ఈ సవరణలు 2025 ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని పేర్కొంది.

# స్నేక్‌క్యాచర్ భాస్కర్‌నాయుడుకు పాముకాటు



**తిరుమల,జూన్ 28ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి పరిధిలో తిరుమల,తిరుపతిలో ఎక్కడ పాములు కనిపించినా వెంటనే గుర్తుకువచ్చేది టిటిడి అటవీశాఖ ఉద్యోగి భాస్కర్‌నాయుడు(68). ఆయన తనకున్న నైపుణ్యం,చాకచక్యంగా పాములు పట్టేవాడు. యధావిధిగా తన విధుల్లో భాగంగా తిరుమలలో నాగుపామును పట్టుకునే ప్రయత్నంలో అది తిరగబడి కాటేసింది. దీంతో ఆయన అపస్మారకస్థితిలోకి చేరుకున్నాడు. స్థానికులు గమనించి అతనిని వెంటనే తిరుమలలోని అపోలో ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అతనిని మెరుగైన వైద్యంకోసం తిరుపతికి సమీపంలోని అమర ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో వైద్యులు అతనిని ఐసియులో ఉంచి మెరుగైన వైద్యం అందిస్తున్నారు. గత మూడుదశాబ్దాలకు పైగా పాములు పట్టడంలో ఎంతో నేర్పుగా పనిచేస్తున్నాడు. అయితే నాగుపాము కాటేయడంతో ప్రస్తుతం అమర ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

# రాజధాని రైతులకు కౌలు చెల్లించాలి

## : సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు

**విజయవాడ జులై 28 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని రైతులకు కౌలు చెల్లించడంతోపాటు ప్లాట్ల అభివృద్ధికి నిధులు కేటాయించి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని కోరుతూ సీఎం చంద్రబాబుకు సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు బహిరంగ లేఖ రాశారు. రాజధాని అమ రావతి రైతుల సుదీర్ఘ పోరాటం రాష్ట్ర రాజకీయాలనే మార్చేసింది. కౌలు చెల్లించేందుకు కాలయాపన చేయకుండా తొలి ప్రాధాన్యం ఇవ్వాలి. వారికి అందించిన రెసిడెన్షియల్ కమర్షియల్ ప్లాట్ల అభివృద్ధికి నిధులు కేటాయించి, డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ లైన్లు తదితర సదుపాయాలను అభివృద్ధి చేయాలి. ఆ ప్లాటును బ్యాంకులో తనఖా పెట్టుకొని రుణం పొందే అవకాశం కల్పించాలన్నారు.

# అంటువ్యాధులు ప్రబలకూడదు,స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇవ్వాలి

## మున్సిపల్ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



మున్సిపల్ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి, జూన్ 28,ప్రభాతవార్త ప్రతినిధి:** మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలో పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలని, అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం సీఎం క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ శాఖపై చంద్రబాబు సమీక్షించారు. మున్సిపల్ శాఖ పనితీరు, మున్సిపల్ శాఖ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టుల్లో ప్రగతి, వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ల ఏర్పాటు, మున్సిపాలిటీలు, కార్పోరేషన్లల్లో మౌలిక సదుపాయాల కల్పన, మెప్మా పరిధిలో చేపడుతున్న కార్యక్రమాలు వంటి అంశాలపై చంద్రబాబు చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం కొన్ని సూచనలు చేశారు. "వర్షాకాలం వస్తోంది. దోమలు పెరుగుతాయి.. డ్రైనేజీలు పొంగి పొర్లకుండా చూసుకోండి. నీరు కలుషితం కాకూడదు.. స్వచ్ఛమైన తాగు నీరు అనేది ప్రజలకు అందివ్వాలి. అంటు వ్యాధులు ప్రబలకూడదు. దోమల వల్లే వ్యాధులు వస్తాయి. దీన్ని నివారించాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి.. కొన్ని ప్రాంతాల్లో పొల్యూషన్ వల్ల పరిసరాలు అపరిశుభ్రమవుతున్నాయి. ప్లాస్టిక్ వేస్టును ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా.. ఓ పద్దతి ప్రకారం జరిగేలా చూడాలి. ప్లాస్టిక్ వేస్ట్ కోసం ప్రత్యేకంగా పాలసీని తీసుకురండి. దీనికి అవసరమైతే సర్కులర్ ఎకానమీని కూడా అనుసంధానం చేసుకోవచ్చేమో పరిశీలించండి." అని సూచించారు. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళాభివృద్ధి జరుగుతుంది. డ్వాక్రా సంఘాల ఉత్పత్తులకు డిమాండ్ పెరిగేలా చేయాలి. వారు చేసే ఉత్పత్తులు నాణ్యతగా ఉండేలా చూడాలి. దీనికి అవసరమైన నైపుణ్య శిక్షణను డ్వాక్రా మహిళలకు నిరంతరం ఇవ్వాలి. ప్రభుత్వం చేస్తున్న కృషి వల్ల డ్వాక్రా మహిళల ఆదాయం పెరగాలి. వారి జీవన ప్రమాణాలు పెరగాలి. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని మెప్మా అధికారులు పని చేయాలి. ఈకామర్స్ వంటి ఆన్ లైన్ ప్లాట్ ఫామ్ ల ద్వారా డ్వాక్రా మహిళా ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేలా చూడాలి. మహిళా సాధికారతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుంది. ప్రజలకు సేవలు అందించడంతో పాటు.. మనం ఆయా మున్సిపాలిటీలకు ఎంత మేర ఖర్చు పెడుతున్నామనే విషయాన్ని కూడా ప్రజలకు వివరించాలి. మున్సిపాల్టీల్లో రోడ్లను పూర్తి స్థాయిలో వేయాలి." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కాలుష్యం బారిన పడి ప్రజలు ఆరోగ్యం దెబ్బతినకూడదు. నగరాలు, పట్టణాల్లో పొల్యూషన్ అనేది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అర్బన్ ప్రాంతాల్లో ఎయిర్ క్వాలిటీ పెరగాలి. డస్ట్ పొల్యూషన్ అనేదే ఉండకూడదు. స్వీపింగ్ మిషన్లతో ఎప్పటికప్పుడు రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలి. మున్సిపాల్టీలు, కార్పోరేషన్లలో స్ట్రీట్ లైటింగ్ కోసం సొంతంగా విద్యుత్ ఉత్పత్తి చేసుకునే పరిస్థితి రావాలి. దీని కోసం ఎలాంటి విధానాలు అవలంభించాలో ఆలోచించి.. ఆ మేరకు చర్యలు తీసుకోండి. అలాగే విద్యుత్ పొదుపు మీదా దృష్టి సారించండి.

# ఆచార్య యార్లగడ్డకు మిచిగాన్ గవర్నర్ ప్రశంస



**విజయవాడ, జూన్28,ప్రభాత వార్తప్రతి నిధి:** ప్రముఖ హిందీ, తెలుగు సాహితీ వేత్త, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌కు మిచిగాన్ గవర్నర్ గౌరవ గ్రెట్చెన్ విట్మర్ హృదయ పూర్వక అభినందనలు తెలి పారు. యార్లగడ్డ అమెరికా పర్యటన సందర్భంగా గవర్నర్ ప్రత్యే కంగా లేఖ రాసి, భారతీయ భాషల అభివృద్ధికి, సాంస్కృతిక బంధాల బలోపేతానికి ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు."మీరు భారతదేశం, అమెరికా మధ్య సాంస్కృతిక వారధిగా నిలిచారు. సాహిత్యం, విద్యా సేవల ద్వారా మీరు చేస్తున్న కృషి అమెరికాలో నివసిస్తున్న భారతీయులకు ప్రేరణగా నిలుస్తున్నాయి," అని గవర్నర్ లేఖలో పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ విశ్వవిద్యాలయంలో హిందీ ఆచార్యులుగా, ఆంధ్ర ప్రదేశ్ హిందీ అకాడమీ ఛైర్మన్‌గా, విశ్వ హిందీ పరిషత్ అధ్యక్షుడిగా, భారత ప్రభుత్వ హిందీ సలహా మండలిలో సభ్యుడిగా యార్లగడ్డ నిర్వ హించిన కీలక పాత్రలను గవర్నర్ గుర్తుచేశారు. "మీ సాహిత్య సేవలు, ముఖ్యంగా హిందీ, తెలుగు భాషల సౌందర్యాన్ని భావితరాలకు అందించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి," అని గవర్నర్ యార్లగడ్డ నుఅభినందించారు. ఈ సమా చారాన్ని డాక్టర్ యార్లగడ్డ స్వయంగా విడుదల చేసిన ప్రకటనలో వెల్ల డించారు. ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ సుదీర్ఘ కాలంగా భాష, సాహిత్యం, సాంస్కృతిక పరస్పర సంబంధాల కోసం కృషి చేస్తూ భారతీయ మేధస్సును ప్రపంచానికి పరి చయం చేస్తూ వస్తున్నారు. ఆయన విశ్వవ్యాప్త సాహిత్య వర్గాలకు వేదిక కల్పిస్తూ, భాషల మధ్య సాన్నిహిత్యాన్ని పెంపొందించడంలో ప్రముఖ పాత్ర వహించారు.

# తిరుమలలో ఎండిన భారీ చెట్ల కొమ్మలు తొలగింపు



**తిరుమల, జూన్ 28ప్రభాత వార్తప్రతి నిధి:** శేషాచలం కొండల్లోని తిరుమ లలో భారీ వృక్షాలు, పలు రకాల చెట్లు ఉన్నాయి.సాధారణంగా ప్రతి ఏడాది ఏప్రిల్, మే,జూన్‌లల్లో ఈ వృక్షాలు,చెట్ల కొమ్మలు వాతావరణం ఎండిపోయి విరిగిపడుతుంటాయి. జూన్,జులై మాసాలు ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంటుంది. ప్రతి ఏడాది కూడా భారీ వర్షం నమోదవుతుంది. ఇలా తిరుమల కొండపై కొన్నేళ్ల వయస్సున్న, ఎండిన చెట్లకొమ్మలు గాలికి, వర్షానికి విరిగి పడి ప్రమాదాలు, వాహనాలు దెబ్బతినడం చోటుచేసుకుంటాయి. ఈ ఏడాది ముందుగానే టిటిడి అదనపు ఇఓ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి, టిటిడి డిఎఫ్ఒ పవన్‌కుమార్‌నాయుడు కొండపై వర్షాకాలానికి ముందుగానే ఎండిన ,భారీ వృక్షాలను తొలగించే పనిచేయాలని ఆదేశించారు. గతంలో ఎంటిసి ప్రాంతంలో ,టిటిసి ప్రాంతంలో, మేదరమిట్ట ప్రాంతాల్లో భారీ వృక్షాల కొమ్మలు విరిగిపడి భక్తులకు తీవ్రగాయాలైన సంఘటనలు అనేకం ఉన్నాయి. ప్రతిరోజూ తిరుమలకు 80వేలమంది వరకు భక్తులు చేరుకుంటున్నారు. వీరిలో ఎంటిసి, టిటిసి, ఏటిసి, జిఎన్‌సి, లేపాక్షి, ఎస్ఎంసి, పాపవినాశనం మార్గం, రాంభగీచా అతిథిగృహాల ప్రాంతం, నారాయణగిరి పెద్ద ప్రాంతాల్లో వేలాదిమంది వేచియుంటున్నారు. అసలే వర్షపువాతావరణంతో తిరుమల నిలయం. అలాంటిది భారీ వృక్షాలు, ఎండిన కొమ్మలు వర్షాలకు విరిగిపడితే ప్రమాదాలు జరిగే సూచనలు లేకపోలేదు. దీంతో తాజాగా శనివారం తిరుమలేకుని ఆలయానికి చేరుకునే ప్రధాన మార్గం, రాంభగీచా అతిథిగృహాల మార్గంలోని కెకెపొష్టు వద్ద భారీగా ఎండిన కొమ్మలను అటవీశాఖ సిబ్బంది తొలగించే పనులు మొదలుపెట్టారు. ఇలా కొండంతా ఎండిన చెట్లను, కొమ్మలను తొలగించే చర్యలు తీసుకున్నారు. వర్షాలకు ముందే టిటిడి అధికారులు అలర్ట్ అయ్యారని భక్తులు చర్చించుకున్నారు.

# అందరికి శ్రీవారి ఆశీస్సులుండాలి : ప్రముఖులు



**తిరుమల, జూన్ 28 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగురాష్ట్రాల ప్రజలందరికీ శుభాలు కలగాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుమతి, కర్నాటకమంత్రి హెచ్‌కె పాటిల్, సినీనటుడు సమీర్‌హసన్ కుటుంబంతో శనివారం ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు

# నేటి నుంచి బెంగళూరు - గ్వాలియర్ మధ్య రెగ్యులర్ రైళ్లు

## తెలుగు రాష్ట్రాల నుంచి మధ్యప్రదేశ్‌కు కొత్త రైలు

**గుంతకల్లు రైల్వే, జూన్ 28,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల మీదుగా బెంగళూరు-గ్వాలియర్-బెంగళూరు మధ్య కొత్తగా ప్రవేశపెట్టిన రైలు సర్వీసులను నేటి నుంచి రెగ్యులర్ సర్వీసుగా నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. రాయలసీమ,తెలంగాణ మీదుగా నేటి నుంచి ప్రారంభం కాబోతున్న ఈ రైలు సర్వీసులకు సంబంధించి ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. బెంగళూరు నుంచి గ్వాలియర్ వెళ్లే నెంబర్ 11085వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 29న ఆదివారం మధ్యాహ్నం 3.50గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి యలహంక 4.28/30,హిందూపురం 5.38/40,ధర్మవరం 7.40/50,అనంతపురం రాత్రి 8.18/20,డోన్ 10.30/35,కర్నూలు 11.18/20, గద్వాల అర్ధరాత్రి 12.08/10,మహబూబ్ నగర్ 1.13/15,కాచిగూడ సోమవారం తెల్లవారు జామున 3.25/35,ఖాజీపేట ఉదయం 6.33/35, బెల్లంపల్లి 8.43/45,సిర్పూర్ కాగజ్ నగర్ 9.38/40,బల్హార్షా మధ్యాహ్నం 12.25/30, నాగ్‌పూర్ 3.50/55,భోపాల్ అర్ధరాత్రి 12.00/10,గ్వాలియర్‌కు మంగళ వారం ఉదయం 10.25గంటలకు చేరు కుంటుంది. తిరుగు ప్రయాణంలో గ్వాలియర్ నుంచి బెంగళూరుకు వచ్చేనెంబర్ 11086వీక్లీ ఎక్స్ ప్రెస్ జూలై 4న నుంచి ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 3.00గంటలకు గ్వాలియర్ నుంచి బయలుదేరి, భోపాల్ రాత్రి 11.10/15, నాగ్‌పూర్ శనివారం తెల్లవారుజామున 5.50/55,బల్హార్షా 9.50/55,సిర్పూర్ కాగజ్ నగర్ 10.45/47,బెల్లంపల్లి 11.08/10, ఖాజీపేట మధ్యాహ్నం 1.08/10,కాచిగూడ సాయంత్రం 5.20/30, మహబూబ్‌నగర్ 7.18/20,గద్వాల 8.13/15,కర్నూలు రాత్రి 9.28/30,డోన్ 10.55/11.00,అనంతపురం 1.38/40,ధర్మవరం 2.50/55,హిందూపురం 4.18/20,యలహంక 5.20/22, బెంగళూరుకు ఆదివారం ఉదయం 7.35 గంటలకు చేరుకుంటుంది.

# మీకు నచ్చిన ప్లేస్ కాదు... మేము ఇచ్చిన ప్లేస్ తీసుకోండి

## - వెల్ఫేర్ అసిస్టెంట్లకు డిడి రామాంజనేయులు హుకుం

## - కౌన్సెలింగ్‌ను బాయికాట్ చేసిన వెల్ఫేర్ అసిస్టెంట్లు

**అనంతపురం న్యూటౌన్, జూన్ 28 ప్రభాతవార్త** జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ (ఎస్‌డబ్ల్యు) రామాంజనేయులు , శ్రీ సత్యసాయి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి శివరంగ ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని అంబేద్కర్ భవనంలో మధ్యాహ్నం 2 గంటల నుండి వెల్ఫేర్ అసిస్టెంట్ల బదిలీల ప్రక్రియను ప్రారంభించారు. సీనియార్టీ జాబితాలో 3వ నెంబర్ లో ఉన్న అనంతపురం రూరల్ మండలం ఏ. నారాయణపురం సచివాలయంలో పనిచేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ షణ్ముఖ రెడ్డి స్పౌజ్ ( భార్య అక్కంపల్లి సచివాలయంలో పనిచేస్తుంది) పాయింట్ల కింద అనంతపురం రూరల్ మండలం నరసనాయని కుంట, సోములదొడ్డి, కురుగుంట సచివాలయం కు బదిలీ చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఆయన ఇచ్చిన ఆప్షన్ల ఖాళీలు లేవని, గార్లదిన్నె మండలంలో ప్లేస్ తీసుకోవాలని డీడీ రామాంజనేయులు చెప్పడం జరిగింది. అందుకు ఆ వెల్ఫేర్ అసిస్టెంట్ తాను స్పౌజ్ పాయింట్ల ద్వారా మూడు స్థానాలు బదిలీ చేయాలని ఆప్షన్ ఇచ్చానని, ఆ మూడు స్థానాలు ఖాళీలు లేవని చెప్పడం సరైనది కాదని, తనకు అనంతపురం మండలంలోని మరో రెండు స్థానాల్లో ఏదో ఒకటి కేటాయించాలని డిమాండ్ చేశారు. స్పౌజ్ కు అర్థం 20 కిలోమీటర్ల దూరంలో ప్లేస్ తీసుకోవాలని, అప్షన్ మేము ఇచ్చిన ప్లేస్ తీసుకోవాలని డీడీ హుకుం జారీ చేశారు. అప్పుడు వెల్ఫేర్ అసిస్టెంట్లు కౌన్సిలింగ్ ప్రక్రియను బాయికాట్ చేశారు. మధ్యాహ్నం 2:40 గంటల నుండి కౌన్సిలింగ్ ప్రక్రియను బాయికాట్ చేసి సాయంత్రం 6 గంటల వరకు ఆందోళన చేపట్టారు. ఆ తర్వాత అక్కడ నుండి కలెక్టరేట్ కు ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. సిఫారసు లేఖల కే ప్రాధాన్యత : ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరగాల్సిన వెల్ఫేర్ అసిస్టెంట్ల బదిలీల ప్రక్రియలో కొందరు ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలకు అధికారులు ప్రాధాన్యత ఇస్తున్నారని, అందువల్ల తమకు మంచి స్థానాలు రాకుండా నష్టపోతున్నామని పలువురు వెల్ఫేర్ అసిస్టెంట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటప్పుడు ఇక బదిలీ కౌన్సిలింగ్ ఎందుకు నిర్వహిస్తారని ప్రశ్నిస్తున్నారు.



డిడితో వాగ్వివాదం చేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్లు

ఉత్తర్వులు ఇష్టం వచ్చిన వారికి సరిపోతుండడంతో అని అధికారులు తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. డీడీపై కలెక్టర్ కు ఫిర్యాదు : ఇతర శాఖల్లో సచివాలయ ఉద్యోగుల బదిలీల ప్రక్రియను ప్రభుత్వ నిబంధనలను ప్రకారం, పారదర్శకంగా, పవర్ పాయింట్ స్క్రీన్ ద్వారా నిర్వహిస్తున్నారని, అయితే సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామాంజనేయులు వెల్ఫేర్ అసిస్టెంట్ల బదిలీల కౌన్సిలింగ్ ప్రక్రియలో చాలా మండలాల్లో ఖాళీగా ఉన్న దగ్గర ప్లేసులను బ్లాక్ చేశారని, ఆఖరికి తమకు బదిలీ దరఖాస్తుల్లో ఇచ్చిన ప్లేసులు కేటా యించకుండా, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, సిఫారసు లేఖలకు ప్రాధాన్యత ఇస్తూ కౌన్సిలింగ్ ప్రక్రియను ఇష్టానుసారంగా , అర్హులకు మంచి స్థానాలు రాకుండా అన్యాయం చేస్తున్న డీడీ పై చర్యలు తీసుకోని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం బదిలీల కౌన్సిలింగ్ నిర్వహించాలని, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా బదిలీలను పారదర్శకంగా నిర్వహించాలని వెల్ఫేర్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షులు సాయినాథ్ రెడ్డి కలెక్టర్ ను కోరారు. ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందించి వెల్ఫేర్ అసిస్టెంట్ల కౌన్సిలింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం , పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నేటికి కౌన్సిలింగ్ వాయిదా : వెల్ఫేర్ అసిస్టెంట్లు కౌన్సిలింగ్ ప్రక్రియను ఆదివారానికి వాయిదా వేశామని, ఉదయం 8 గంటల నుండి ఎక్కడి నుండి ఆగిందో అక్కడి నుండి కౌన్సిలింగ్ ప్రారంభిస్తామని డీడీ రామాంజనేయులు తెలిపారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా కౌన్సిలింగ్ ప్రక్రియను నిర్వహిస్తే మళ్లీ కూడా కౌన్సిలింగ్‌ను బాయికాట్ చేస్తామని వెల్ఫేర్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షులు సాయినాథ్ రెడ్డి తెలిపారు.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఖరగ్‌పూర్
ప్రకటన నం.: R/05/2025 తేదీ జూన్ 12, 2025
పోస్ట్ డాక్టరల్ ఫెలో (PDF) యొక్క
స్థానానికి పై ఇన్‌స్టిట్యూట్ ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.
విద్యార్హత, వయస్సు సంబంధిత వివరాలు మరియు అప్‌డేట్స్ కు http://www.iitkgp.ac.in వీక్షించండి.
ఆన్‌లైన్ దరఖాస్తు యొక్క చివరి తేదీ : 31.07.2025
రిజిస్ట్రార్
CBC 21255/12/0007/2526

tifr HBCSE
హోమీ భాభా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్
టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్
ఇండియన్ ఒలింపియాడ్ క్వాలిఫైర్ ఇన్ మేథమేటిక్స్ (IOQM) 2025-26
ఇండియన్ నేషనల్ మేథమేటికల్ ఒలింపియాడ్ (INMO) 2026 లో పాల్గొనే కోర్సులో విద్యార్థులందరూ సెప్టెంబర్ 7, 2025న సంబంధిత ఇండియన్ ఒలింపియాడ్ క్వాలిఫైర్ గణిత పరీక్షకు (IOQM) తప్పక హాజరుకావాలెను. అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్ (IMO) 2026 మరియు యూరోపియన్ బాలికల గణిత ఒలింపియాడ్ (EGMO) 2027 లో ఇండియన్ టీమ్ యొక్క అధికారయుత సభ్యునిగా పాల్గొనడానికి IOQM లో అర్హత పొందగలగడం మొదటి మెట్టు.
మరిన్ని ఎక్కువ వివరాలు మరియు ఎన్‌రోల్‌మెంట్ లింక్ : https://olympiads.hbcse.tifr.res.in & https://www.mtai.org.in/
సంబంధిత కేంద్రాలలో డైరెక్ట్‌గా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ప్రత్యామ్నాయంగా రిజిస్ట్రేషన్ 1వ జూలై 2025 ను పై https://ioqmexam.in/ వద్ద ఆన్‌లైన్‌లో చేసుకోవచ్చు. చివరి తేదీ: 26వ జూలై 2025.
CBC 48143/12/0003/2526

నిపుణులు చెబుతున్న దాని ప్రకారం 80 శాతం వరకు కేసులు కోర్టుల్లో నిలవడం లేదంటే పోలీసుల దర్యాప్తు ఎంత అపసవ్యంగా వుందో ఊహించుకోవచ్చు. ఈతరహా నేరాలకు పాల్పడేవారిని పోలీసులు అరెస్టు చేస్తున్నా నిందితులను పొరుగురాష్ట్రాలలోముఖ్యంగా కర్ణాటకసహా పలు రాష్ట్రాల్లో వున్నట్లుగా కనీసం ఏడాది నుంచి ఏడాదిన్నరపాటు జైల్లో నిర్బంధించలేకపోవడం ఇక్కడి పోలీసు వైఫల్యంగా నిపుణులు చెబుతున్నారు. ఒకరకంగా ఇది చట్టాలలో వున్నలోపాలుగా వారంటున్నారు. హత్యలకు పాల్పడ్డ వారిపై కొంతకాలం పోలీసులు నిఘావుంచి ఆ తరువాత తమ పనుల్లో బిజీగా వుండడం వల్లవీరి గురించి మరచిపోతున్నారు. హత్యకేసులతోపాటుహత్యకు ప్రయత్నించిన కేసుల్లో నిందితులుగావున్న వారిపై పోలీసులు వెంటనే రౌడీషీట్ తెరుస్తూ వారంతా కొన్నిరోజులపాటు ప్రతిరోజు, మూడు నెలల తరువాత వారానికి ఒకసారి, చివరగా ఇంకొంతకాలం తరువాత నెలకోసారి పోలీసు స్టేషన్లకు వచ్చితమ వివరాలు ఇవ్వాల్సి వుంది. అయితే చాలాచోట్ల ఈ ప్రక్రియ సవ్యంగా అమలవడం లేదనే ఆరోపణలున్నాయి. నిందితుల తరపున కొందరు బడా నేతలు పోలీసులకు నజరానాలు ఇస్తూ హత్యకేసుల్లో నిందితులు స్టేషన్లకు రాకుండా చూస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇక చాలా కేసులో కిరాయి హత్యలకు పాల్పడే నిందితులు బడానేతలతో కలిసి పోలీసులకు ఆమ్యామ్యాలు ఇస్తూ దర్జాగా తిరుగుతూ మళ్లీమళ్లీ నేరాలు చేస్తున్నారనే అభియోగాలు కూడా వున్నాయి. ఇక చాలా కేసులుకోర్టులో వీగిపోవడానికి పోలీసుల విచారణ సరిగ్గాసాగడం లేదనే ఆరోపణలువునా ౹ కోర్టుల్లో దాఖలు చేస్తున ౹ ఛార్జిషీట్లు సవ్యంగా వుండడం లేదని న్యాయనిపుణులంటున్నారు. నిందితులుగా వున్న వారిపై పోలీసులు కోర్టులకు సమర్పించే ఛార్జిషీట్లు సరిగ్గాలేకపోవడం వల్ల నిందితులు సులభంగా తప్పించుకుంటున్నారని హైకోర్టు సీనియర్ న్యాయవాదులు

# పోలీసులకు సవాల్‌గా మారుతున్న కిరాతక హత్యలు

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న కిరాతక హత్యలు పోలీసులకు సవాల్‌గా మారుతున్నాయి. ఒకప్పుడు ప్రత్యర్థులను దారుణంగా వేటాడి చంపే విష సంస్కృతి వుండగా నేడు దీనికి భిన్నంగా అక్రమ సంబంధాల హత్యలు, క్షణికావేశంలో అయిన వారిని కడదేరుస్తున్న ఉదంతాలు ఎక్కువవుతున్నాయి. ఈ తరహా హత్యల్లో కొన్ని సుపారీ హత్యలు కూడా వుంటున్నాయి. హత్యలతోపాటు హత్యాయత్నం వంటి తీవ్రమైన కేసుల్లో నిందితులకు సులభంగా బెయిలు లభిస్తుండడం ఒక ఎత్తయితే చాలా కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు వేయించడంలో పోలీసులు విఫలమవుతుండడం కూడా ఈ తరహా నేరాల పెరుగుదలకు దోహదం చేస్తుందని నిపుణులు అంటున్నారు. దేశవ్యాప్తంగా ఇటీవల సంచలనంరేపిన మేఘాలయలో రఘువంశీ అనే వ్యాపారిని అతని భార్య సోనం అక్రమ సంబంధం కారణంగా హనీమూన్‌కు వచ్చి కిరాయి హంతకులతో హత్య చేయించగా తాజాగా గద్వాల్ జిల్లాలో తేజేశ్వర్ అనే ప్రైవేటు సర్వేయర్‌ను అతని భార్య ఐశ్వర్య ఇదే తరహాలో సుపారీ కిలర్స్‌తో చంపింది. రెండు ఘటనల్లో వారం రోజుల్లోనే నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఇక జీడిమెట్ల పరిధిలో 15ఏళ్ల ఒ మైనర్ బాలిక, 18 ఏళ్ల తన ప్రియుడు, 16 ఏళ్ల అతని తమ్ముడితో కలిసి కన్న తల్లిని ప్రేమకారణంగా చంపిన ఉదంతం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. ఇటువంటి ఉదంతాలు తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కాలంలో అనేకం వెలుగు చూశాయి. తెలుగు రాష్ట్రాల్లో గత ఏడాది 1900 వరకు హత్యలు జరిగినట్లు పోలీసు గణాంకాలు చెబుతుండగా ఇందులో హత్యలతో కూడిన బందిపోటు దోపిడీల సంఖ్య 150 వరకు వున్నాయి. మిగతా హత్యల్లో అక్రమ సంబంధాల హత్యలు, అయిన వారిని కడతేర్చిన ఉదంతాలు, చిన్నతాగాదాల వల్ల జరిగిన ఘటనలు ఎక్కువగా వున్నాయి. కిరాతక హత్యల వరకు వస్తే గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాలలోనే ఎక్కువగా జరుగుతున్నాయి. క్షణికావేశంలో జరిగే హత్యలతో పోలిస్తే పక్కా పథకంతో జరుగుతున్న కిరాత హత్యలు ఇటీవల కాలంలో పెరిగిపోవడం ఆందోళనకరమైన అంశంగా చెప్పాలి. ఒక రకంగా చెప్పాలంటే ఒకరిని చూసి మరొకరు ఇటువంటి దారుణాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. గద్వాల్‌లో తేజేశ్వర్ హత్యకు మేఘాలయలో రఘువంశి హత్య ప్రేరణగా మారిందని పోలీసులు తెలిపారు. ఈతరహా హత్యల్లో కొన్నింటిని మినహాయించి మెజారిటీ కేసుల్లో దోషులకు శిక్షలు పడడం లేదనే వాదనవుంది. తెలంగాణవరకు వస్తే ఇటీవల కాలంలో సంచలనం రేపిన హత్యల్లో మొదటగా వరంగల్ జిల్లా హనుమకొండలో ఫిబ్రవరి నెలలో జరిగిన యువ వైద్యుడు సుమంత్ రెడ్డి హత్య రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది.



ఆసుపత్రి నుంచి కారులో వస్తున్న అతన్ని గుర్తు తెలియని దుండగులు దాడిచేసి తలపై సుత్తితో కొట్టారు. ఈదాడిలో తీవ్రంగా గాయపడ్డ అతను ఎనిమిది రోజులపాటు మృత్యువుతో పోరాడి మరణించాడు. దీనిపై విచారణ చేబట్టిన పోలీసులు ఈ దారుణానికి వైద్యుడి భార్య ఫ్లోరా మారియా, ఆమె ప్రియుడు శామ్యూల్, వారి సహచరుడు సైబరాబాద్‌లో ఏఆర్ కానిస్టేబుల్‌గా వున్న రాజ్‌కుమార్‌లు కారణమని తేలింది. వైద్యుడి భార్య శామ్యూల్‌తో వున్న అక్రమ సంబంధం కారణంగా వైద్యుడు హత్యకు గురయ్యాడు. ఈ కేసులో నిందితులు అరెస్టయ్యారు. దీని తరువాత మహబూబాబాద్ జిల్లా శనిపురంలో హెల్త్ సూపర్ వైజర్ పార్థసారథి హత్య ఇదే తరహాలో జరిగింది. ఇతని భార్య స్వప్న తన ప్రియుడు టీచర్‌గా వున్న విద్యాసాగర్‌తో కలిసి మరో ఇద్దరు కిరాయి హంతకులను నియమించుకుని భర్తను చంపేసి ఏమీ ఎరగనట్లు నటించగా పోలీసుల విచారణలో బండారంరట్టయ్యింది. ఈ ఘటనలో ఐదేళ్లలోపు వున్న ఈ దంపతుల ఇద్దరు పిల్లలు అనాథలయ్యారు. దీని తరువాత నిజామాబాద్ జిల్లా బాన్సువాడలో విఠల్‌రెడ్డి అనే రైతును అతని భార్య కాశవ్వ ప్రియుడితో కలిసి హత్యచేసింది. ఈ దంపతులకు ముగ్గురు అమ్మాయిలు కాగా ఒకరికి వివాహం జరిగింది, మరో ఇద్దరిరి వివాహం కుదిరిన దశలో తల్లి ఇలాంటి నీచానికి దిగింది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో రచితఅనే మహిళ ప్రియుడి మోజులో 12, 10, ఎనిమిదేళ్ల ముగ్గురు పిల్లలను గొంతు నులిమి చంపేసింది. ఈ కేసులో ట్విస్ట్ ఏమిటంటే రజిత కంటే ఆమె భర్త 20ఏళ్ల పెద్దవాడు. మొదటి భార్య చనిపోవడంతో రజితను రెండవ వివాహం చేసుకున్నాడు. వీరికి పెళ్లయి 14 ఏళ్లయ్యింది. 15ఏళ్ల క్రితం పదవ తరగతి చదివిన వారు గెట్‌టు గెదర్ పార్టీ చేసుకుంటే నాటి స్నేహితుడు కలవగానే అతనితో గతంలో వున్న పాత జ్ఞాపకాలను నెమరువేసుకుని అతనితోనే కలిసి జీవించాలని అనుకుని భర్తను కడతేర్చేందుకు నిర్ణయించి అన్నంలో విషం కలిపింది. అయితే అన్నాన్ని భర్త తినక పోగా పిల్లలు తిని అపస్మారకస్థితిలో చేరుకోగానేగొంతు నులిమి చంపేసింది. ఇక వీటికి భిన్నంగా ఏడాదిక్రితంవెలుగు చూసిన ఘటన హయత్‌నగర్‌లో రట్టయిన కీర్తి ఉదంతం. 19 ఏళ్ల ఈ యువతి మైనర్‌గా వున్నపుడే బాల్‌రెడ్డి అనే యువకుడితో రంకు నడిపి, ఆనక గర్భందాల్చి శశికుమార్ అనే యువకుడితో కలిసి అబార్షన్ చేయించుకుంది. ఈక్రమంలో శశికుమార్‌కు లొంగిపోయి అతడితోనూ జల్సా చేసింది. చివరకు శశికుమార్ బ్లాక్ మెయిలింగ్‌కు లొంగిపోయి అతనికి భారీగా డబ్బులు ఇవ్వడంతో పాటు కన్నతల్లి రజితను చంపేసి ఆమె శవాన్ని మూడు రోజులపాటు ఇంట్లో వుంచి వాసనరావడంతో రైలు పట్టాలపై పడవేసింది. ఈ కేసులో పోలీసులు తమదైన శైలిలో విచారణ చేసి రజిత హత్య కేసును చేధించడంతో పాటు ఆమె హత్యకు కారకులైన కీర్తితో పాటు ప్రియుడు శశికుమార్‌ను అరెస్టు చేశారు. ఇకతాజా విషయానికి వస్తే జీడిమెట్లలో 15ఏళ్ల ఓ బాలిక ఇన్‌స్టాగ్రాంలో పరిచయమైన 18ఏళ్ల యువకుడితో ప్రేమలోపడి ఇంట్లోంచి పారిపోయి అతడితో జల్సా చేసింది. దీనిపై తల్లి అంజలి కూతురును మందలించింది. దీంతో తల్లిపై రగిలిపోయిన కూతురు ప్రియుడితో పాటు అతని సోదరుడితో కలిసి తల్లిని దారుణంగా హత్య చేసింది. ఈ కేసులో ముగ్గురు అరెస్ట య్యారు. 15ఏళ్ల వయస్సు గల మైనర్ బాలిక ప్రొఫెషనల్ హంతకురాలిగా మారడం, పోలీసుల విచారణలో ఏమాత్రం భయపడకపోవ డం మానసిక వైద్యులను సైతం ఆశ్చర్యపరిచింది. రాష్ట్రంలో ఇటీవల వెలుగు చూసిన సంచలన హత్యల విషయానికి వస్తే భూపాలపల్లిలో మేడిగట్ట ప్రాజెక్టు సవ్యంగా లేదని మొదటగా ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త రాజలింగ మూర్తిని ప్రత్యర్థులు నడిరోడ్డుపై కిరాతకంగా కత్తులతో పొడిచి హత్య చేశారు. భూ వివాదం కారణంగా ఈ హత్య జరిగినట్లు చెబుతున్నా దీని వెనుక రాజకీయ కారణాలున్నాయని వార్తలు వస్తున్నాయి.

**బెయిల్ ఇవ్వకుండా జీవిత ఖైదు శిక్షలు వుండాలంటున్న నిపుణులు** : ఇదిలావుండగా తీవ్రమైన హత్య లకు సంబంధించిన కేసులను ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారణ చేబట్టి నిందితులకు బెయిల్ రాకుండా చూసి ఏడాదిలోపే జీవిత ఖైదు వంటి కఠినశిక్షలు పడితేనే ఇటువంటి దారుణాలు సమాజంలో ఆగుతాయని న్యాయ నిపుణులు అంటున్నారు. ఒకరిని చూసి మరొకరు ఇలా అనేక మంది వరుస హత్యలు చేస్తుండడం వల్ల సమాజంలో చెడు ప్రభావం చూపుతుందని వారంటున్నారు. ఈ తరహా కేసుల్లో నిందితులకు ఎట్టి పరిస్థి తుల్లో బెయిల్ ఇవ్వకూడదని, ఏడాదిలోపే విచారణ పూర్తి చేసి కనీసం పెరోల్ కూడా వీల్లేని జీవిత ఖైదు శిక్షలుపడాలని న్యాయ నిపుణులు చెబుతున్నారు. దీంతో పాటు విట్‌నెస్ ప్రొటెక్షన్ సిస్టం వుండాలని వారంటున్నారు. నిందితులకు శిక్షలు పడాలంటే ఇది ఎంతో ముఖ్యమని, అనేక దేశాల్లో సాక్షులను కాపాడుకునే వ్యవస్థ వుందని, ఇండియాలో ఇది లేకపోవడం నిందితులకు కలిసి వస్తోందని న్యాయ నిపుణులు అంటున్నారు. ఈ వ్యవస్థను వెంటనే ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. ●

# మరో ముందడుగు

**ఎ.వి.వి ప్రసాద్**

ఉత్తరప్రదేశ్

మెదడన్నది మనకున్నది.. అది సరిగా పనిచేస్తే విశ్వరహఃపేటికా విపాటనం తప్పదు.. అన్నాడో కవి. మన శుభాంశు శుక్లా ఇప్పుడు చేస్తున్నది అదే. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లోకి అడుగిడిన తొలి భారతీయుడు అతడు. విశ్వ రహస్యాలను ఛేదించడం కోసం అతడిని ఇస్రో అంతరిక్షంలోకి పంపించింది. ఇదొక సాహస వైజ్ఞానిక ప్రయోగం. ఆకాశానికి నిచ్చెనలు వేసే ప్రయోగం. ఆ నిచ్చెనను మనిషి అధిరోహించే ప్రయత్నం. రోదసిలోకి మనిషిని పంపించే ప్రయోగాలు చాలా దశాబ్దాలనుంచే జరుగుతున్నాయి. 40 సంవత్సరాల క్రితమే రాకేశ్‌శర్మ అనే వ్యోమగామిని రోదసిలోకి పంపిన చరిత్ర మనకుఉంది. అయితే అది సోవియట్ రష్యా ప్రయోగం. మన అంతరిక్ష పరిశోధనలకు అది తొలిఅడుగు. అన్నీ అనుకొన్నట్లు జరిగితే మరో పదేళ్లలోపునే భారత్‌సొంత అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసే ప్రయత్నం కూడా ఫలిస్తుంది. దానికి ముందుగా పడిన అడుగే శుక్లా అంతరిక్షయానం. 1984లో రాకేశ్ శర్మ సూయిజ్ టి 11ద్వారా అంతరిక్ష యానం చేసిన నాటికి,నేటికి వైజ్ఞానిక పరిశోధనలు చాలా ముందడుగు వేశాయి. అప్పట్లో రాకేశ్ శర్మ రష్యా రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి వెళ్లారు. ఆ రోజుల్లో ఏదో ఒక ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపడమే అద్భుతంగా ఉండేది. ఇప్పుడు మానవ సహిత ఉపగ్రహాలను పంపేఏర్పాట్లు ఊపందుకున్నాయి. తర్వాత మరో గ్రహంలో (ముందుగా చందమామ) నివసించే అవకాశం కూడా అందవచ్చు. మన గగన్‌యాన్ దారి అదే. దానికి శుక్లా అంతరిక్ష యానం ఒక శుభసూచకం. గత బుధవారం ( 26, జూన్) అమెరికాలోని కెనడీ అంతరిక్ష కేంద్రం నుంచి రోదసీ యానం మొదలు పెట్టిన శుక్లా, మరో ముగ్గురు గురువారం సాయంత్రానికి ఐఎస్ఎస్‌లోకి ప్రవేశించారు. నిజంగానే అదొక అద్భుత విజయం. మన వైజ్ఞానిక పురోగతికి అదొక మెచ్చు తునక. అమెరిన్ వ్యోమగామి, నాసాకు చెందిన పెగ్గీ విట్సన్ కమాండర్‌గా ఉన్న ఈ మిషన్‌లో శుభాంశు శుక్లా పైలట్‌గా వ్యవహరిస్తున్నారు. వారితో పాటు పోలండ్ కు చెందిన స్లావోష్ ఉజ్ నైన్‌స్కీ, హంగరీకి చెందిన టిబోర్ కాపూ ఈ బృందంలో ఉన్నారు. వీరిలో పెగ్గీ విట్సన్ జీవ రసాయన శాస్త్ర పరిశోధకురాలు. ఐఎస్ఎస్ కు చేరుకున్న ఈనలుగురు వ్యోమగాములు 14రోజులు అక్కడే ఉండి దాదాపు 60 ప్రయోగాలు చేస్తారు. వాటిలో ఏడు మనదేశం ఎంపిక చేసినవి కావడం విశేషం. భార రహిత వాతావరణంలో, గురుత్వాకర్షణ లేనిపరిస్థితిలో రోదసిలో మనగలగడమంటే అది నిజంగానే అద్భుతమనే చెప్పాలి.



శుభాంశు శుక్లా

సూక్ష్మ గురుత్వాకర్షణ స్థితిలో కండరాలు పని చేయగలిగే పరిస్థితిని పరిశోధించడం కూడా వారి జాబితాలో ఉంది. అది త్వరలో చేపట్టే గగన్‌యాన్ ప్రయోగానికి కూడా ఎంతో ఉపయోగపడుతుంది. ఇలాంటి కీలకమైన పరిశోధనలు వారు ఈ 14 రోజుల్లో చేస్తారని ఇస్రో చెబుతోంది. రాకేశ్ శర్మ తరహాలోనే శుభాంశు శుక్లా ట్రాక్ రికార్డ్ కూడా ఎంతో స్ఫూర్తిదాయకంగా కనిపిస్తుంది. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఫాల్కన్-9 రాకెట్ ద్వారా ఐఎస్ఎస్‌లోకి ప్రవేశించిన శుక్లా ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో 1985లో జన్మించారు. అందుకేనేమో! శుక్లా ఆకాశయానం రోజున లక్నో అంతా పూలపందిరిలా మారిపోయింది. ప్రతి అడుగు అతడి కటౌట్లతో నిండిపోయింది. అతడు చదివిన సిటీ మాంటిస్సోరి స్కూలులో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒక పెద్ద పండుగలా జరుపుకున్నారు. శుక్లా ప్రయాణించిన వ్యోమనౌక భూ కక్ష్యలోకి ప్రవేశించగానే 'జై హింద్, జై భారత్' అంటూ అతడు చేసిన నినాదాలు లక్నో ప్రజలనేకాదు, మొత్తం భారతీయులందరినీ మహదానందంలో ముంచెత్తాయి. అతడి వ్యోమనౌక అంతరిక్షంలో వెళ్తున్నంతసేపు లక్నోలోని పాఠశాలలో అంతా సంబరాలు చేసుకున్నారు. శుభాంశు తల్లిదండ్రులు, భార్యతో పాటు కొన్నివేలమంది ఈ పాఠశాలలో జరిగిన సంబరాల్లో పాల్గొనడం మరోవిశేషం. భాంగ్రా నృత్యాలతోపాటు 'భారత్ మాతా కీ జై' నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగిపోయింది. ఒక మెగా స్క్రీన్‌పై ఆ అంతరిక్షయానం ప్రదర్శిస్తుంటే ఎంతో భావోద్వేగంతో, సంభ్రమా శ్చర్యాలతో అంతా తిలకించారు. శుభాంశు తల్లి ఆశా శుక్లా మెగా స్క్రీన్‌పై రెప్పవాల్చకుండా చూస్తూ రెండు చేతులు జోడించి ప్రార్థనలు చేయడం దేశంలో అందరిని భావోద్వేగానికి గురి చేసింది. అక్కడ చేరిన వారికే కాదు..మొత్తం 140కోట్ల భారతీయులందరికి కూడా అదొక జగదానంద సమయం. 'ఇది నా ఒక్కడి అంతరిక్ష యాత్ర కాదు, భారతీయులందరు సగర్వంగా చెప్పుకునే సందర్భం' అని శుక్లా పంపిన సందేశాన్ని భగవద్గీత శ్లోకంలా అందరూ మళ్లీమళ్లీ మననం చేసుకున్నారు. ఫైటర్ పైలట్ అయిన శుక్లాకు జాగ్వార్, సుఖోయ్, మిగ్ వంటి యుద్ధ విమానాలను ఇప్పటిదాకా రెండువేల గంటలు పైగా నడిపిన అనుభవంఉంది. మాంటిస్సోరి లోని విద్యార్థులు ఆ విశేషాలన్నీ నెమరు వేసుకుం టూ శుక్లా సాహస యాత్రను వేనోళ్ల కొనియాడారు. 'నా భుజాలపై ఉన్న ఈ త్రివర్ణ పతాకం.. నేను మీఅంద రితో ఉన్నానని చెబుతోంది. ఇది ఐఎస్ఎస్‌కు నాజర్నీ ప్రారంభం మాత్రమేకాదు, భారత్ మానవసహిత అంతరిక్ష యాత్రకు కూడా ప్రారంభమే' అన్న శుక్లా మాటలే గత నాలుగు రోజులుగా అందరి చెవుల్లో ప్రతిధ్వనిస్తున్నాయి. నాలుగు దశాబ్దాల క్రితం రాకేశ్ శర్మ ఎనిమిది రోజులపాటు రోదసిలో గడిపివచ్చిన చరిత్ర కంటె శుక్లా ఐఎస్ఎస్‌లో చేస్తున్న పరిశోధనల ఘట్టం భారత్ అంతరిక్ష చరిత్రలో గొప్ప మైలు రాయి అనే చెప్పాలి. అంతరిక్షంలో శుక్లా వేసే అడుగులన్నీ గగన్‌యాన్ విజయానికి నిచ్చెన మెట్లవుతాయి. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ 'ఇప్పుడు అంతరిక్షంలో మీకెలా ఉంది' అని ప్రశ్నిస్తే 'సారే జహాసె అచ్ఛా 'అని రాకేశ్ శర్మ సమాధానమిచ్చారు. శుక్లా జవాబు కూడా అదే. ●

# జెఫ్‌బెజోస్ పెళ్లా..మజాకా!

**గన్ని మోహన్**

ఇటలీ

ప్రపంచంలోనే అత్యంత అట్టహాసంగా జరిగిన వివాహాల్లో ఈ వారం వెనిస్‌లో జరిగిన వివాహం ప్రపంచ రికార్డులకెక్కింది. దాదాపు 15 ఏళ్లక్రితం ఇదే నగరంలో ఒక ఆడంబరమైన వివాహ వేడుక జరిగింది. వెనిస్ యాక్టర్ జార్జ్ క్లూనీ, మానవ హక్కుల న్యాయవాది అమల్ అలా ముద్దీన్‌ల వివాహం అప్పట్లో అత్యంత వైభవంగా జరిగింది. ఇప్పుడు అంతకు రెట్టింపు స్థాయిలో జరిగిన వివాహం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. అదే అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్, విశ్వవిఖ్యాత జర్నలిస్టు లారెన్ సాంచెజ్ వివాహ వేడుక. హాలివుడ్ ప్రముఖులే కాకుండా ప్రపంచదేశాల నుంచి విశిష్ట ప్రముఖులు మొత్తం హాజరయిన పెళ్లితో వెనిస్ నగరం మొత్తం పెళ్లి సందడితో నిండిపోయింది. 2019 నుంచి డేటింగ్‌లో కొనసాగుతున్న వీరిద్దరూ చివరికి పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకోవడంతో 2023లో వీరి నిశ్చితార్థం జరిగింది. ఈవారాంతంలోనే వెనిస్‌లో జరిగిన వీరి పెళ్లి ప్రపంచంలో ఇంతకుముందు ఎన్నడూ లేనంత ఆడంబరంగా జరిగిందనే చెప్పాలి. అందుకు కారణం అపరకుబేరుడు ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద బిలియనీర్ అయిన జెఫ్‌బెజోస్ వరుడు కావడమే. ప్రస్తుతం 61ఏళ్ల బెజోస్ 55 ఏళ్ల లారెన్‌తో డేటింగ్ చేసిన అనంతరం వివాహ బంధంలోకి వచ్చాడు. సాక్షాత్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కుమార్తె ఇవాంక ట్రంప్, ఆమె భర్త జారెడ్‌కుష్నర్‌లతోపాటు కిమ్‌కర్దాషియన్, కోలే కర్దాషియన్, జోర్డాన్ రాణి రనియా ఇతర ప్రముఖులు మొత్తం ఈ పెళ్లికి క్యూకట్టారు. సుమారు 48 మిలియన్ యూరోలు అంటే డాలర్లలో 56 మిలియన్ డాలర్లను ఈ వివాహ వేడుకకు ఖర్చుచేసారు. సహజంగా అమెరికన్ జంటలు పెళ్లిచేసుకుంటే మహాఅయితే 36 వేల డాలర్ల ఖర్చు ఉంటుంది. అయితే బెజోస్ పెళ్లికి మాత్రం 1000 రెట్లు అధికంగా ఖర్చు చేసారు. కేవలం 10 గంటలు నిలిచే గ్లాస్ టెంట్ కోసమే రెండు మిలియన్ డాలర్లు ఖర్చు చేసారు. మూడునాలుగు రోజుల కార్యక్రమానికి 48 మిలియన్ డాలర్లేమిటని అందరూ ముక్కున వేలేసుకున్నా తన ఆడంబరత్వం లగ్జరీ జీవితం ప్రపంచానికి మరోసారి చాటిచెప్పే లక్ష్యంతోనే వెనిస్‌ను వేదిక చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పెళ్లిలో సాంచెజ్ ధరించిన గౌను కుట్టేందుకే 900 గంటలు పట్టింది. 1958లో వచ్చిన సినిమా హౌస్‌బోట్ హీరోయిన్ సోఫియా లారెన్ ధరించిన గౌన్ స్ఫూర్తితో సాంచెజ్ పెళ్లి దుస్తులను రూపొందించారు. వాటర్ ట్యాక్సీలు, ప్రైవేటు విమానాలతో వెనిస్ నగరం మొత్తం నిండిపోయింది. డజన్ల కొద్దీ జెట్ విమానాలు, వెనిస్ వాటర్‌వేస్‌లోకి లెక్కలేనన్ని వాటర్ ట్యాక్సీలు ఒక్కసారిగా పుట్టుకొచ్చాయి. శృంగార పర్యాటక చారిత్రక నగరంగా పేరుపొందిన వెనిస్‌లోనే తమ పెళ్లి జరగాలన్న లక్ష్యంతోనే బెజోస్,సాంచెజ్‌లు ఇక్కడ వైవాహిక బంధంలోకి ప్రవేశించారు.



బెజోస్ సాంచెజ్

2019లో అప్పటివరకూ ఉన్న భార్య మెకంజీ స్కాట్‌తో 25 ఏళ్ల బంధానికి స్వస్తి చెప్పి విడాకులు తీసుకున్నారు. న్యూ మెక్సికోలో 1964 జనవరి 12న జన్మించిన జెఫ్‌బెజోస్ సెకండ్‌హ్యాండ్ పుస్తకాలు విక్రయించే ఆన్‌లైన్ స్టోర్‌ను ప్రారంభించారు. అమెజాన్ పేరుతో ఇప్పుడు అదే అతిపెద్ద ఈ కామర్స్ సంస్థగా మారింది. ఆ తర్వాత బ్లూ ఆరిజన్ అనే అంతరిక్ష సంస్థను కూడా స్థాపించి తానే స్వయంగా రోదసిలోకి వెళ్లి వచ్చారు. అంతటితో ఆగకుండా ప్రింట్,ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలోకి ప్రవేశించారు. వాషింగ్టన్‌పోస్ట్ పత్రికను కొనుగోలు చేసారు. ఐదేళ్లపాటు వరుసగా ప్రపంచంలోనే అత్యంత కుబేరునిగా ఫోర్బ్స్ జాబితాలో నిలిచారు. 1993లో మెకెంజీ స్కాట్‌తో జరిగిన వివాహం 2019లో విడాకులతో ముగిసింది. స్కాట్ ప్రముఖ అమెరికన్ రచయిత్రి దాతృత్వవేత్త. అమెజాన్ ప్రారంభంలో ఆమె కీలకంగా నడిపించారు. విడాకుల సమయంలో ఆమకకు 38 బిలియన్ డాలర్ల అమెజాన్ షేర్లు వచ్చాయని ఇప్పటికీ అందరూ చెపుతారు. ఇక లారెన్ వెండీ సాంచెజఖ్ పరంగా చూస్తే 55ఏళ్ల ఆమె ఒక టివియాంకర్, జర్నలిస్టు, హెలికాప్టర్ పైలట్ కూడా. 2024లో బ్లూ ఆరిజన్ ద్వారా అంతరిక్షానికి వెళ్లిన తొలి మహిళల్లో ఒకరుగా నిలిచారు. అయితే లారెన్‌ది కూడా విడాకుల జీవితమే. గతంలో ఎన్ఎఫ్ఎల్ మాజీ ఆటగాడు టోనీ గోంజాలెజ్‌తో డేటింగ్ చేసి ఒక కొడుకును కన్నారు. ఆపై హాలివుడ్ టాలివుడ్ లెజెండ్ పాట్రిక్ వైట్‌సెల్‌ను వివాహమాడారు. వీరికి ముగ్గురు పిల్లలు. పాట్రిక్ నుంచి విడాకులు తీసుకున్నాక జెఫ్ బెజోస్‌తో డేటింగ్ చేస్తూ ఏకంగా ఇప్పుడు ఆయన జీవిత భాగస్వామిగా కొత్త జీవితాన్ని ప్రారంభించారు. హాలివుడ్ స్థాయిలో వివాహాలు చేసుకోవడం ఆపై విడాకులు తీసుకోవడం షరా మామూలుగానే జరుగుతున్నా ఒక బిలియనీర్ పారిశ్రామికవేత్త అందులోను ఫోర్బ్స్ జాబితాలో ఉన్న జెఫ్‌బెజోస్ వంటి పారిశ్రామికవేత్తలు చేసుకున్న వివాహం కావడంతోనే ప్రపంచ దేశాల్లో ఈ పెళ్లిపట్ల అన్నివర్గాలు ఆసక్తి చూపించాయి. ఈ ఘనమైన వివాహానికి నిరసనలు కూడా తప్పలేదు. వెనిస్‌లోని కొన్ని డజన్ల సంఘాలు హౌసింగ్ అడ్వకేట్స్, యాంటి క్రూయిజ్ షిప్ ప్రచారకర్తలు, విశ్వవిద్యాలయాల గ్రూపులు కూడా 'నోస్పేస్ ఫర్ బెజోస్' అంటూ నిరసనలు తెలిపినా వాటిని ప్రభుత్వం కొట్టిపారేసింది. వెనిస్ మేయర్ ఈవిమర్శలను కొట్టిపారేసారు. ఈ వివాహంతో పర్యాటకపరంగా వెనిస్‌కు ఆర్థిక వనరులు మరింతగా పెరుగుతాయని, అట్టహాసంగా జరిగే ఈ పెళ్ళిళ్లే వెనిస్‌కు ప్రపంచ గుర్తింపును తెస్తాయని చెపుతూ నిరసనలు సహజమేనని తేలిగ్గా తీసుకున్నారు. 234 బిలియన్ డాలర్ల వాణిజ్య సామ్రాజ్యానికి అధినేతగా ఉన్న జెఫ్ బెజోస్ వివాహం పుణ్యమా అని వెనిస్ నగరం మాత్రం మరోసారి అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించిందనే చెప్పుకోవాలి. ●

# 'మీడియం' అమలులో అస్పష్టత తొలగించాలి

**విశ్వ జంపాల**

గత రెండు దశాబ్దాలుగా తెలుగు మీడియానికి ఆదరణ తగ్గుతూ ఇంగ్లీష్ మీడియానికి పెరుగుతుంది. ఏమాత్రం అవకాశమున్న ఇంగ్లీష్ మీడియం స్కూళ్లకు పంపించాలన్న కోరిక, ఆసక్తి తల్లిదండ్రుల్లో పెరిగిపోయింది. దీన్ని గమనించిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తెలుగు మీడియం స్థానంలో ఇంగ్లీష్ మీడియంను ఎల్.కె.జి. నుండి అమలు పరుస్తున్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మాతృభాషపేరుతో తెలుగును బోధన భాష (మాధ్యమం)గా నిర్వహిస్తున్నారు. గత 10 సం॥లుగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో క్రమక్రమంగా విద్యార్థుల సంఖ్య తగ్గుతూ ప్రైవేట్ విద్యాసంస్థల్లో పెరుగుతూ వచ్చింది. వాడవాడల ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియంస్కూళ్ల పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. ఎలాంటి విద్యా ప్రమాణాలు పాటించకుండానే ప్రైవేట్ యాజమాన్యాలు ఇంగ్లీష్ మీడియం స్కూళ్లను నడపడం మూలంగా విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. అయినప్పటికి గ్రామీణ ప్రాంత తల్లిదండ్రులు తమ పిల్లలను ఎన్ని వ్యయ ప్రయాసాలకైనా ఓర్చి ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం స్కూళ్ళల్లో చేర్పిస్తున్నారు. దీనికి ఇంగ్లీష్ మీడియమే ప్రధాన కారణమైనప్పటికి ఇతర కారణాలు లేకపోలేదు. చదువు ఎంత వస్తుందో, రావట్లేదన్న దానికన్నా ప్రభుత్వ విద్యాసంస్థలపై వున్న అపనమ్మకం తల్లిదండ్రులను ప్రైవేట్ స్కూళ్లవైపు నడిపిస్తుంది. తెలిసో తెలియకనో లేక ఇంగ్లీష్‌పై విపరీతమైన మోజుతోనో తల్లిదండ్రులు ఇంగ్లీషు మీడియాన్ని ఎంపిక చేసుకుంటున్నారు. దీన్ని మేధావులు తప్పక స్వాగతించాలి. ప్రాథమిక స్థాయి నుండి ఇంగ్లీషు మీడియాన్ని ఎంపిక చేసుకోవడం సరైందే. "మొక్కై వంగనిది మ్రానై వంగునా" అనే సామేతను అంగీకరించే ప్రతి ఒక్కరు ప్రాథమిక దశ నుండే ఇంగ్లీషు మీడియం పద్ధతిని కూడ అంగీకరించాల్సి వుంది. మాతృ భాషగా తెలుగు (స్థానిక భాష)ను, రాజ్య భాషగా హింది (జాతీయ భాష)ను, అంతర్జాతీయ భాషగా ఇంగ్లీషును నేర్పించాలన్న ఉద్దేశ్యంతో త్రిభాషా సూత్రాన్ని అమలు చేస్తున్నారు. దీని ప్రకారం 10వ, తరగతి పూర్తిఅయ్యే నాటికి తెలుగు,హిందీ, ఇంగ్లీషు భాషల్లో విద్యార్థులకు పూర్తి ప్రావీణ్యం రావాలి. వాస్తవానికి 90శాతం మంది విద్యార్థులకు ఇంగ్లీష్‌చదవడం, రాయడం రావటం లేదు. తెలుగు మీడియంలో డిగ్రీలు పూర్తి చేసిన వారికి సైతం ఇంగ్లీషులో చదవడం రాయటం మాట్లాడటం సంపూర్ణంగా రాదనేది వాస్తవం. మాతృభాషగా తెలుగుభాషను ఆదరించి గౌరవించాల్సిందే, కానిప్రస్తుత పరిస్థితులకనుగుణంగా ఇంగ్లీష్ మీడియంను ఒప్పుకోవాల్సిందే. ఈ మాటలంటున్నది మాతృభాషపై మమకారం తగ్గి కాదు. పరాయి భాషపై వ్యామోహంతో అంటున్న మాటలు అంతకన్నకాదు. ఈ సందర్భంగా కొన్ని యదార్థాలను తప్పక చర్చించాల్సిందే. మారుతున్న పరిస్థితులను అర్థం చేసుకుంటూ వాస్తవాల వెంట పరుగెత్తకున్న కనీసం అంగీకరించాల్సి వుంది. అక్షరజ్ఞానం లేని తల్లిదండ్రులు సైతం ఆంగ్లం వైపు దృష్టి సారించడం పట్ల కొందరు మేధావులు కలవరపడుతున్నారు. ప్రాథమిక దశనుండే ఆంగ్ల మీడియంలో చదివించడం వలన పిల్లల మానసికస్థితి పెరగదని, ఆలోచనాశక్తి ఉండదని, అంశాలను సరిగా అర్థం చేసుకోలేరని, వివరణాత్మకంగా చెప్పలేరని గగ్గోలు పెడుతున్నారు. ప్రాథమిక దశ నుండి ఆంగ్ల మీడియంలో విద్యాబోధన వుండొద్దని గంటాపథంగా వాదిస్తున్నారు. వాస్తవానికి ఈ మేధావుల పిల్లలు, వారి పిల్లల ఏరకమైన స్కూల్లో, ఏ మీడియంలో చదువుతున్నారో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకొని ప్రజలకు తెలియపర్చాలి. చాలామంది ఈ రోజుఉన్నత స్థితిలో వున్నవారు ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియంలో చదివారన్నది కాదనలేని నిజం. వీరు చెబుతున్న నిజం వెనక మరొక అబద్ధం కూడా వున్నది నిజమే. ఈ రోజు ఉన్నత స్థితిలో వున్న ఏవ్యక్తి తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో లేదా తెలుగు మీడియంలో చదివిస్తున్నారో బహిర్గతం చేయాలి. తమ చదువుల గురించి ప్రస్తావన చేస్తున్న పలువురు ఉన్నత వ్యక్తులు తమ పిల్లల చదువుల గురించి కనీస ప్రస్తావన కూడా చేయటం లేదు. ఈ మధ్య కొంతమంది మంత్రులు, మేధావులు, కలెక్టర్ స్థాయి ఉన్నతాధికారులు ఎక్కడ చదివారో పదేపదే చెబుతు



న్నారు కానీ, ప్రస్తుతం తమ పిల్లలు ఎక్కడ చదువుతున్నారో మాత్రం చెప్పడం లేదు. బహుశా చెప్పే ధైర్యం కూడా వారు చేయడం లేదు. వాళ్లు చదువుకున్న నాటి పరిస్థితులకు నేటి కాలమాన పరిస్థితులకు చాలావ్యత్యాసాలు ఉన్నాయన్నది గమనించాలి. ఈ విషయంలో పాలకులు, ఉన్నత వ్యక్తులు నటిస్తున్నారు, ప్రజలు జీవిస్తున్నారు. కాబట్టే నేటి కాలమాన పరిస్థితుల కనుగుణంగా ప్రజలు వారి స్థితిగతులను బట్టి ఆలోచిస్తూ నిర్ణయాలు తీసుకుంటూ కష్టమైన, నష్టమైన ఇంగ్లీష్ మీడియంలో ప్రైవేట్ స్కూళ్లలో చదివించడానికి సిద్ధపడుతున్నారు. ఇప్పటికి జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిల్లో జరుగుతున్న అనేక రకాల పోటీ పరీక్షలను ప్రభుత్వం ఇంగ్లీషు మీడియంలోనే నిర్వహిస్తుంది. యుపిఎస్సీ, స్టాఫ్ సెలక్షన్ కమీషన్ (ఎస్సెస్సీ)కొన్నిరకాల ఎంట్రన్స్ పరీక్షలు, ఉద్యోగపరీక్షలు ఇంగ్లీషులోనే నిర్వహిస్తున్నారు. తెలుగు మీడియం విద్యార్థులు హిందీలోనో, ఇంగ్లీష్ మీడియంలోనో పరీక్షలు రాయడం, ఉన్నత విద్యావకాశాలు, ఉద్యోగాలు సాధించడం చాలా కష్టతరమవుతుంది. తెలుగు మీడియం చదివిన విద్యార్థులకు ఇదొక శాపంగా మారింది. ఇంగ్లీషు మీడియం విద్యార్థులు కళ్లముందే విద్యాఉద్యోగ అవకాశాలను కొల్ల గొట్టుకుపోతుంటే చెమటోడ్చిన తెలుగు మీడియం విద్యార్థులు చేసేదేమీ లేక ఇంటిదారి పడుతున్నారు. వివిధ స్థాయిలలో జరిగే జాతీయ రాష్ట్ర స్థాయిలల్లో విద్య ఉద్యోగ పోటీ పరీక్షలు తెలుగు మీడియంలో పెట్టకుండా ఇంగ్లీష్ మీడియంలో నిర్వహించడం మూలంగా గ్రామీణ ప్రాంతాలలో ఉంటూ, తెలుగు మీడియం చదివిన పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఆ నష్టాన్ని ఎలా పూడ్చాలో ఇంతవరకు ఎవరు, ఎప్పుడు కూడా ఆలోచించలేదు. గ్రామీణ ప్రాంత తెలుగు మీడియం విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం లేదు. ఇంగ్లీషు భాష ఒక సమస్యగా వుంది. అదేవారి అభివృద్ధికి అవరోధంగా మారింది. ఉన్నత వర్గాలు,ఆర్థిక స్తోమత గల వారిపిల్లలు ఇంగ్లీష్ మీడియంలో ప్రైవేట్ కార్పోరేట్ స్కూళ్ళులో, పట్టణాలలో చదువుతుండగా, పేదరికంలో ఉన్న ఆర్థిక స్తోమత లేని వారి పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో, తెలుగు మీడియంలో, గ్రామాలలో చదువుతున్నారు.వారిమధ్య తీవ్ర అసమానతలు, వ్యత్యాసాలు వున్నాయి. వైద్య విద్యా,న్యాయ విద్యా, ఇంజనీరింగ్ విద్యా, శాస్త్రసాంకేతిక విద్యా మొదలైనఉన్నత విద్యలు, పి.జి., పి.హెచ్.డి. కోర్సులు ఆంగ్ల మీడియంలోనే ఉంటున్నాయి. తెలుగు మీడియం విద్యార్థులకు వాటిని అభ్యసించడం కత్తిమీద సాము లాంటిదే. గతంలో ప్రభుత్వం ఆదర్శపాఠశాలలు ఏర్పాటు చేసి ఉపాధ్యాయుల నియామకానికి ప్రకటన విడుదల చేసింది. మొదట ఇంగ్లీషు మీడియం అభ్యర్థులకేనని ఆ తర్వాత తెలుగు మీడియం వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని ప్రకటించింది. ఆ తర్వాత వెంటనే తన ప్రకటను సవరించుకొని కేవలం ఇంగ్లీషు మీడియం వారికేనని ప్రకటించింది. ఈ రెండు ప్రకటనల మధ్యకాలంలో సమయం తక్కువగా ఉండటంతో అతికొద్ది మంది మాత్రమే తెలుగు మీడియం అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోగా వారికి మాత్రమే ఇంగ్లీషు మీడియం అభ్యర్థులతో పాటు నియామక పరీక్షరాసే అవకాశం లభించింది. తెలుగు మీడియంలో చదివి ఉపాధ్యాయ శిక్షణ పొందిన లక్షలాది మంది నిరుద్యోగులు ఈ అవకాశాన్ని కోల్పోయారు. పరీక్ష రాసి అర్హతసాధించిన తెలుగు మీడియం అభ్యర్థులు సుప్రీం కోర్టు ఆదేశాలతో నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ప్రభుత్వాలే త్రిభాషా సూత్రాన్ని, రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నాయి. దేశం లోపల ఏ మీడియంలో చదివిన వారికైనా సమాన విద్యా,ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. ఏ మీడియంలో చదివిన వారికి అదే మీడియంలో విద్యా ఉద్యోగ పోటీ పరీక్షలు రాసుకోవడానికి,చదవడానికి అవకాశం కల్పించాలి. కానీ ప్రభుత్వం ఆ నియమాలను ఏమాత్రం పాటించడం లేదు. ఈరకమైన అస్పష్టమైన, అన్యాయమైన ప్రభుత్వ విధానాల మూలంగా మాతృభాషలో విద్యాభ్యాసం కొనసాగించిన గ్రామీణ, పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. రాబోయే విద్యా సంవత్సరం నుండైన దేశ వ్యాప్తంగా ఇంగ్లీషు మీడియాన్ని అధికారికంగా ప్రవేశపె ట్టాలి. ఇప్పటి వరకు తెలుగు మీడియంలో చదివిన విద్యా ర్థులకు, ఇంగ్లీషు మీడియంలో ప్రాథమిక స్థాయి నుండి డిగ్రీచదివిన విద్యార్థులకున్న ప్రావీణ్యానికి సరిపడా సిలబస్ ను రూపొందించి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని అమలు చెయ్యాలి. ●

# కెనడా, అమెరికా మధ్య వాణిజ్యం బంద్!

## డిజిటల్ సేవల పన్నుపై ట్రంప్ ఆగ్రహం

### కెనడాతో అన్ని రకాల వాణిజ్యచర్చలు నిలిపివేస్తున్నామని వెల్లడి




**వాషింగ్టన్,జూన్ 28:** అమెరికా, కెనడా దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు మరోసారి ఉద్రిక్తతకు దారితీశాయి. కెనడా ప్రభుత్వం తీసుకువచ్చిన డిజిటల్ సేవల పన్ను (డీఎస్టీ)పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆ దేశంతో అన్ని రకాల వాణిజ్య చర్చలను తక్షణమే నిలిపివేస్తున్నట్టు ప్రకటించారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్ వేదికగా ఆయన ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. జూన్ 30 నుంచి ఈ కొత్త పన్నుల విధానం అమల్లోకి రానున్న నేపథ్యంలో ట్రంప్ ఈ కఠిన నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. కెనడా ప్రభుత్వం గతేడాది ఈ డిజిటల్ సేవల పన్ను చట్టాన్ని రూపొందించింది. దీని ప్రకారం కెనడాలో ఆన్‌లైన్ ద్వారా గణనీయమైన ఆదాయం ఆర్జించే పెద్ద డిజిటల్ కంపెనీలు తమ ఆదాయంపై 3 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్ సేవలు, ఆన్‌లైన్ ప్రకటనలు, సోషల్ మీడియా సేవలు, వినియోగదారుల డేటా అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం ఈ పన్ను పరిధిలోకి వస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఏటా 750 మిలియన్ యూరోలు సుమారు రూ.6,700 కోట్లు, కెనడాలో 20 మిలియన్ కెనడియన్ డాలర్ల సుమారు రూ.120 కోట్లు కంటే ఎక్కువ డిజిటల్ సేవల ద్వారా ఆదాయం ఉన్న కంపెనీలకు ఈ పన్ను వర్తిస్తుంది. ఈ పన్నును 1 జనవరి 2022 నుంచే పునరాలోకన ప్రభావంతో (రెట్రోయాక్టివ్) అమలు చేయనున్నారు. కంపెనీలు 30వ తేదీ నుంచి ఈ పన్ను చెల్లింపులు ప్రారంభించాలి. గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్ వంటి అమెరికన్ టెక్ దిగ్గజాలపై ఈ పన్ను ప్రభావం అధికంగా ఉండనుంది. తమ దేశ వినియోగదారుల ద్వారా విదేశీ కంపెనీలు భారీగా ఆర్జిస్తున్నప్పుడు, ఆ ఆదాయంలో కొంత భాగాన్ని పన్ను రూపంలో పొందే హక్కు తమకు ఉందని కెనడా వాదిస్తోంది. ఈ పన్ను ద్వారా కెనడా ప్రభుత్వానికి ఏటా 875 మిలియన్ డాలర్ల ఆదాయం వస్తుందని అమెరికా వాణిజ్య ప్రతినిధి గతంలో అంచనా వేశారు. ఐదేళ్లలో ఈ పన్ను ద్వారా కెనడా ప్రభుత్వ ఖజానాకు 7.2 బిలియన్ కెనడియన్ డాలర్లు సమకూరుతాయని ఆ దేశ పార్లమెంటరీ బడ్జెట్ కార్యాలయం తెలిపింది. అయితే, ఈ పన్ను వివక్షాపూరితంగా ఉందని, ఇది కేవలం అమెరికా కంపెనీలనే లక్ష్యంగా చేసుకుని రూపొందించారని అమెరికా ఆరోపిస్తోంది. ఈ పన్ను వల్ల అమెరికన్ కంపెనీలు కెనడాకు 3 బిలియన్ డాలర్ల వరకు పన్నులు చెల్లించాల్సి వస్తుందని, దీనివల్ల అమెరికాలో 3,000 ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని అక్కడి కంప్యూటర్ అండ్ కమ్యూనికేషన్స్ ఇండస్ట్రీ అసోసియేషన్ (సీసీఐఏ) ఆందోళన వ్యక్తం చేసింది. ఈ పన్ను అమెరికా మెక్సికోకెనడా ఒప్పందం (యూఎస్ఎంసీఏ), ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో) నిబంధనలకు విరుద్ధమని యూఎస్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ పేర్కొంది. గతంలోనూ హెచ్చరించిన అమెరికా ఈ వివాదంపై అమెరికా గతంలోనూ పలుమార్లు కెనడాను హెచ్చరించింది. 2024 ఆగస్టులో, యూఎస్‌టీఆర్ కేథరిన్ తాయ్ ఈ విషయంపై యూఎస్ఎంసీఏ కింద వివాద పరిష్కార సంప్రదింపులకతతు పిలుపునిచ్చారు. ఈ పన్ను అమెరికన్ కంపెనీల పట్ల వివక్ష చూపడమేనని, ఇది ఒప్పంద ఉల్లంఘన కిందకు వస్తుందని ఆమె ఆరోపించారు. అయినప్పటికీ, కెనడా ప్రభుత్వం వెనక్కి తగ్గలేదు.

**వెనకడుగు వేయని కెనడా:** అంతర్జాతీయంగా డిజిటల్ పన్నుల విధానంపై ఏకాభిప్రాయం ఆలస్యం అవుతున్నందునే తాము సొంతంగా ఈ చట్టాన్ని తీసుకురావాల్సి వచ్చిందని కెనడా వాదిస్తోంది. ఈ పన్ను పార్లమెంటులో ఆమోదం పొందిందని, దీని అమలు విషయంలో వెనక్కి తగ్గేది లేదని ఆ దేశ ఆర్థిక మంత్రి ఫ్రాంకోయిస్ ఫిలిప్ షాంపేన్ ఇటీవలే స్పష్టం చేశారు. ఇప్పటికే అల్యూమినియం, ఉక్కు వంటి ఉత్పత్తులపై ట్రంప్ ప్రభుత్వం విధించిన ఏకపక్ష సుంకాలతో ఇబ్బందులు పడుతున్న కెనడా, ఈ డిజిటల్ పన్నును అమెరికాతో బేరసారాలకు ఒక అస్త్రంగా వాడుకునే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## వజీరిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి

# 16 మంది సైనికులు దుర్మరణం

**వజీరిస్థాన్(పాకిస్థాన్),జూన్ 28:** పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో మరోసారి నెత్తురు చిందింది. ఉత్తర వజీరిస్థాన్ జిల్లాలో సైనిక కాన్వాయ్‌ను లక్ష్యంగా చేసుకుని పాకిస్థానీ తాలిబన్లు జరిపిన ఆత్మాహుతి దాడిలో 16 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో పౌరులతో సహా మరో 24 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. శనివారం జరిగిన ఈ సంఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. స్థానిక ప్రభుత్వ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఒక ఆత్మాహుతి దళ సభ్యుడు పేలుడు పదార్థాలతో నింపిన వాహనాన్ని వేగంగా నడుపుకుంటూ వచ్చి సైనిక కాన్వాయ్‌ను ఢీకొట్టాడు. దీంతో భారీ పేలుడు సంభవించి సైనికులు ప్రయాణిస్తున్న వాహనాలు ధ్వంసమయ్యాయి. పేలుడు తీవ్రతకు సమీపంలోని రెండు ఇళ్ల పైకప్పులు కూలిపోయాయని, ఫలితంగా ఆరుగురు చిన్నారులు గాయపడ్డారని జిల్లాలోని ఒక పోలీస్ అధికారి వెల్లడించారు. మొదట మృతుల సంఖ్య 13గా ఉన్నప్పటికీ, ఆ తర్వాత 16కి పెరిగినట్టు అధికారులు ధ్రువీకరించారు. ఈ ఆత్మాహుతి దాడికి తామే బాధ్యత వహిస్తున్నట్టు పాకిస్థానీ తాలిబన్‌కు చెందిన హఫీజ్ గుల్ బహదూర్ గ్రూప్ ప్రకటించుకుంది. 2021లో ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్లు తిరిగి అధికారం చేపట్టినప్పటి నుంచి పాక్ సరిహద్దు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు గణనీయంగా పెరిగాయి. తమ భూభాగం నుంచి ఉగ్రవాదులు దాడులకు పాల్పడుతున్నారని పాకిస్థాన్ పదేపదే ఆఫ్ఘనిస్థాన్‌పై ఆరోపణలు చేస్తోంది. అయితే, ఈ ఆరోపణలను కాబూల్‌లోని తాలిబన్ ప్రభుత్వం ఖండిస్తూ వస్తోంది.

ఈ ఏడాది ప్రారంభంనుంచి ఖైబర్ పఖ్తుంఖ్వా,బలూచిస్థాన్ ప్రావిన్సులలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాయుధ గ్రూపులు జరిపిన దాడుల్లో సుమారు 290 మంది మరణించారని, వీరిలో అత్యధికులు భద్రతా సిబ్బందేనని గణాంకాలు చెబుతున్నాయి.



# అధ్యక్షుడిగా పనిచేయడం ఆషామాషీ కాదు..

## ట్రంప్ కీలక వ్యాఖ్యలు

**వాషింగ్టన్, జూన్ 28:** అధ్యక్ష పదవిని ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ పదవిలో ఉండటం చాలా ప్రమాదకరమని ఆయన తెలిపారు. శుక్రవారం వైట్‌హౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా గతేడాది పెన్సిల్వేనియాలో అధ్యక్ష ఎన్నికల ప్రచార ర్యాలీలో జరిగిన హత్యాయత్నాన్ని ట్రంప్ గుర్తు చేసుకున్నారు. అధ్యక్ష పదవి ప్రమాదకరమైనది, ఎన్నో సవాళ్లతో కూడుకొని ఉంటుందని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడి బాధ్యతలను ఇతర ప్రమాదకరమైన వృత్తులతో ఆయన పోల్చారు. కారు రేసింగ్, బుల్ రైడింగ్‌లాగే ఇక్కడ కూడా చావు ఎప్పుడు ఎదురవుతుందో చెప్పలేమన్నారు. ఈ విషయం తనకు ఎవరైనా ముందే చెప్పిఉంటే తాను ఈ రేసులో ఉండేవాడిని కాదన్నారు. ఇది చాలా ప్రమాదకరమైన వృత్తి అని ఆయన ఉద్ఘాటించారు. గతంలో ట్రంప్‌పై పలుమార్లు హత్యాయత్నాలు జరిగిన సంగతి తెలిసిందే. గతేడాది అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచార సమయంలో ట్రంప్‌పై హత్యాయత్నం జరిగింది. పెన్సిల్వేనియాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతుండగా ఓ భవనంపై నక్కిన దుండగుడు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ట్రంప్ కుడిచెవికి గాయమైంది. ఆ తర్వాత ఫ్లోరిడాలోని వెస్ట్‌పామ్‌బీచ్‌లో ట్రంప్ గోల్ఫ్ ఆడుతుండగా ఒక వ్యక్తిఫెన్సింగ్ వద్దకు తుపాకీతో రావడాన్ని భద్రతాబలగాలు గుర్తించాయి.అనంతరం కాల్పులు జరిపి అతడిని అరెస్టు చేశారు. కొన్నిరోజుల అనంతరం ట్రంప్ పాల్గొన్న సమావేశం సమీపంలో ఉన్న నేషనల్ కన్వెన్షన్ సమీ పంలో మాస్క్ ధరించి ఓ సాయుధ వ్యక్తిని పోలీ సులు అరెస్టు చేసినట్లు సమాచారం.ఆ వ్యక్తి తన వీపున తగిలించుకున్న బ్యాగులో ఎకె-47 తుపాకీని మోసుకెళ్లినట్లు ఫాక్స్ న్యూస్ పేర్కొంది.

# మహారాష్ట్ర ఎంపి కారుడ్రైవర్‌కు రూ.150 కోట్ల భూమి గిఫ్ట్‌డీడ్

## ఆర్థికనేరాల విభాగం దర్యాప్తు షురూ

**ముంబయి,జూన్ 28:** శివసేన ఎంపీ వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్న వ్యక్తికి దాదాపు రూ. 150 కోట్ల విలువైన భూమి బహుమతిగా రావడం మహారాష్ట్రలో తీవ్ర చర్చనీయాంశమైంది. హైదరా బాద్ నిజాం కాలంలో దివాన్‌లుగా పనిచేసిన సాలార్ జంగ్ కుటుంబ వారసులు ఈ భారీ కానుకను ఇవ్వడం, దీనిపై ఓ న్యాయవాది ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగంలోకి దిగారు. ఛత్రపతి శంభాజీ నగర్ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం ఈ వ్యవహారంపై ప్రాథమిక విచారణ ప్రారంభించింది. శివసేన ఎంపీ సందీపన్ భుమ్రే, ఆయన కుమారుడు, పైఠాన్ ఎమ్మెల్యే విలాస్ భుమ్రే వద్ద గత 13 ఏళ్లుగా జావేద్ రసూల్ షేక్ అనే వ్యక్తి డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇటీవల ఛత్రపతి శంభాజీ నగర్‌లోని అత్యంత విలువైన 3 ఎకరాల భూమిని జావేద్ షేక్ పేరిట బదిలీ చేశారు. ఈ భూమిని సాలార్ జంగ్ కుటుంబానికి చెందిన మీర్ మహమూద్ అలీ మజార్ అలీ ఖాన్ మరో ఐదుగురు వారసులు కలిసి బహుమతి దస్తావేజు ద్వారా షేక్‌కు అప్పగించారు. ప్రస్తుతం ఆ భూమికి సంబంధించి షేక్‌ను యజమానిగా పేర్కొంటూ బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. ఈ భూ బదిలీపై అడ్వకేట్ ముజాహిద్ ఖాన్ అనుమానాలు వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సాలార్ జంగ్ వారసులు ఈ భూమి కోసం చాలాకాలం న్యాయపోరాటం చేసి, 2022లో తమకు అనుకూలంగా తీర్పు పొందారని ఆయన గుర్తుచేశారు. ఏళ్ల తరబడి న్యాయపోరాటం చేసి గెలుచుకున్న భూమిని, ఎలాంటి రక్త సంబంధం లేని షేక్‌కు సాలార్ జంగ్ కుటుంబం ఎందుకు బహుమతిగా ఇస్తుందని ఆయన తన ఫిర్యాదులో ప్రశ్నించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా ఈవోడబ్ల్యూ అధికారులు దర్యాప్తు మొదలుపెట్టారు. ఈ విషయంపై పోలీసులు తనను సంప్రదించినట్లు ఎమ్మెల్యే విలాస్ భుమ్రే అంగీకరించారు. షేక్ మా కుటుంబంతో ఎన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నాడని



పోలీసులు ఫోన్ చేసి అడిగారని తెలిపారు. కుటుంబం నుంచి భూమి బదిలీ గురించి ప్రశ్నించగా దాని గురించి నాకు పూర్తి వివరాలు తెలియవని ఆయన బదులిచ్చారు. మరోవైపు, సాలార్ జంగ్ కుటుంబ సభ్యులతో తనకు మంచి పరిచయం ఉండటం వల్లే వారు భూమిని బహుమతిగా ఇచ్చారని షేక్ పోలీసులకు చెప్పినట్టు సమాచారం. ఈ వ్యవహారంపై ప్రాథమిక విచారణ కొనసాగుతోందని ఛత్రపతి శంభాజీ నగర్ సీనియర్ పోలీస్ అధికారులు ధ్రువీకరించారు. హిబానామాపై సంతకాలు చేసిన సాలార్ జంగ్ కుటుంబ సభ్యులతో సహా సంబంధిత పార్టీలకు సమన్లు జారీచేసినట్లు వారు తెలిపారు.భూబదిలీ పత్రాలను, డ్రైవర్‌కు, రాజకుటుంబ వారసులకు మధ్య ఉన్న సంబంధంపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

# అణుఒప్పందం కావాలనుకుంటే.. ఖమేనీని ట్రంప్ మర్యాదగా సంబోధించాలి: ఇరాన్



**టెహ్రాన్, జూన్ 28:** ఇరాన్ సుప్రీంలీడర్ అయతుల్లా అలీ ఖమేనీని ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను టెహ్రాన్ ఖండించింది. తమతో నిజంగా అణు ఒప్పందం కావాలనుకుంటే ఖమేనీని మర్యాదగా సంబోధించాలని ట్రంప్‌నకు ఆ దేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ సూచించారు. ఖమేనీ హత్యకు గురికాకుండా రక్షించామని ఆయన కృతజ్ఞత లేనివాడని ఆరోపిస్తూ ట్రంప్ ట్రూత్ సోషల్‌లో ఓ పోస్టు పెట్టారు. 'ఖమేనీ ఎక్కడ ఆశ్రయం పొందారో నాకు కచ్చితంగా తెలుసు. ప్రపంచంలో అత్యంత శక్తిమంతమైన అమెరికా, ఇజ్రాయెల్ దళాల చేతుల్లో ఆయన జీవితాన్ని ముగించనివ్వలేదు. నేను అతనిని అతి ఘోరమైన చావు నుంచి రక్షించాను. అయినా, నాకు ధన్యవాదాలు తెలపలేదు' అని ట్రంప్ రాసుకొచ్చారు. ఈ సందర్భంగా ఇరాన్‌పై ఉన్న ఆంక్షలను సడలించే విషయాన్ని తాను ఇటీవల పరిశీలించానని తెలిపారు. అయినా, తనపై కోపం, ద్వేషంతో కూడా ప్రకటనలు వస్తూనే ఉన్నాయని, అందుకే ఆంక్షల నుంచి ఉపశమనం కలిగించే విషయాన్ని విరమించుకున్నానని వెల్లడించారు.

ఖమేనీని ఉద్దేశిస్తూ ట్రంప్ చేసిన పోస్టుపై ఇరాన్ విదేశాంగ మంత్రి అరాఘ్చీ స్పందిస్తూ.. ఖమేనీని అగౌరవంగా సంబోధించడాన్ని ఆయన ఖండించారు. ట్రంప్ నిజంగా తమతో ఒప్పందం జరగాలని భావిస్తుంటే తమ సుప్రీం లీడర్‌ను మర్యాదగా సంబోధించాలని సూచించారు. లక్షల మంది ఖమేనీ మద్దతుదారుల మనోభావాలను దెబ్బతీయొద్దంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇరాన్ ప్రజలు తమ ధైర్యాన్ని ప్రపంచానికి చూపారన్నారు. ఇజ్రాయెల్‌కు మరో దారి లేక ట్రంప్ వద్దకు పరుగెత్తుకెళ్లిందన్నారు.

**ఖమేని హత్యకు బెదిరింపులు..**

ఇదిలా ఉండగా.. ఖమేనీని హత్య చేస్తామంటూ అమెరికా, ఇజ్రాయెల్‌లు బహిరంగంగా బెదిరింపులకు పాల్పడటంపై ఇరాన్ తీవ్రంగా మండిపడింది. ఇది ఉగ్రవాదానికి స్పష్టమైన ఉదాహరణ అని ఐక్యరాజ్య సమితిలోని ఇరాన్ శాశ్వత ప్రతినిధి ఆరోపించారు. ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్న వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఐరాసలో కోరారు.

# దెబ్బతిన్న అణు కేంద్రాలకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు

## సత్వర పునరుద్ధరణకు ఇరాన్ సన్నాహాలు

**టెహ్రాన్,జూన్ 28:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా జరిపిన భారీ వైమానిక దాడుల నుంచి ఇరాన్ వేగంగా కోలుకునే ప్రయత్నాలు ప్రారంభించింది. తమ అణు కేంద్రంపై బాంబుల వర్షం కురిపించిన వారం తిరగకముందే, దెబ్బతిన్న ఫోర్డో ఇంధన శుద్ధి కర్మాగారం (ఎఫ్ఎఫ్ఈపీ) వద్ద మరమ్మతు పనులను ముమ్మరం చేసింది. మాక్సర్ టెక్నాలజీస్ విడుదల చేసిన తాజా శాటిలైట్ చిత్రాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఫోర్డో అణు కేంద్రం ఉన్న పర్వత ప్రాంతంలో నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నట్టు శాటిలైట్ చిత్రాలు చూపిస్తున్నాయి. అమెరికా దాడులతో ఏర్పడిన శిథిలాలను తొలగించేందుకు ఎక్స్‌కవేటర్లు, బుల్డోజర్లను పెద్ద ఎత్తున వినియోగిస్తున్నారు. ముఖ్యంగా, అమెరికాకు చెందిన




శక్తివంతమైన జీబీయూ57 'బంకర్ బస్టర్' బాంబులు లక్ష్యంగా చేసుకున్న సొరంగ మార్గాల వద్ద ఈ పనులు కేంద్రీకృతమయ్యాయి. భూగర్భంలో ఉన్న అణు కేంద్రానికి ఈ మార్గాలు అత్యంత కీలకమైనవి. ఇంతేకాకుండా, పర్వతం పైకి కొత్తగా యాక్సెస్ రోడ్లను నిర్మిస్తున్న ఆనవాళ్లు కూడా కనిపిస్తున్నాయి. దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను పునరుద్ధరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఈ చిత్రాల ద్వారా స్పష్టమవుతోంది. దాడుల వల్ల లోపల జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి, పునరుద్ధరణ పనులు చేపట్టడానికి ఇరాన్ అధికారులు ప్రయత్నిస్తున్నట్టు విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, ఈ మరమ్మతు పనులపై ఇరాన్ ప్రభుత్వం ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటనా చేయలేదు. ఇరాన్ చర్యలను రాయల్ యునైటెడ్ సర్వీసెస్ ఇనిస్టిట్యూట్ (ఆర్‌యూఎస్ఐ) అనే సంస్థ తన మార్చి నివేదికలోనే అంచనా వేసింది. ఇరాన్‌పై దాడులు జరిగితే, ఆ దేశం పునర్నిర్మాణ ప్రయత్నాలను వెంటనే ప్రారంభిస్తుందని ఆ నివేదికలో పేర్కొంది. దాడుల తర్వాత సరఫరాలను, రాకపోకలను పునరుద్ధరించడానికి ఇరాన్ తక్షణమే రంగంలోకి దిగుతుందని తెలిపింది. ప్రస్తుతం ఫోర్డోలో జరుగుతున్న పరిణామాలు ఆ నివేదిక అంచనాలకు అద్దం పడుతున్నాయి. గత వారాంతంలో పశ్చిమాసియాలో ఘర్షణలను తీవ్రతరం చేస్తూ అమెరికా.. ఇరాన్‌లోని ఫోర్డో, నతాంజ్, ఇస్ఫహాన్ అనే మూడు కీలక అణు కేంద్రాలపై వైమానిక దాడులు జరిపిన విషయం తెలిసిందే. ఈ దాడుల తర్వాత ఇరాన్ ఇంత వేగంగా స్పందించడం అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది.

# నార్వే రాజకుటుంబ వారసుడిపై అత్యాచారం, లైంగిక వేధింపుల కేసులు



**ఓస్లో (నార్వే), జూన్ 28:** నార్వే రాజకుటుంబ వారసుడు, యువరాణి మారిట్ పెద్ద కుమారుడైన మారియోస్ బోర్గ్ హేబి (28)ఐ అత్యాచారం, లైంగిక వేధింపులు, గాయపరచడం వంటి పలు అభియోగాలతో కేసులు నమోదు చేసినట్లు ఓస్లో పోలీసులు శుక్రవారం వెల్లడించారు. బాధితుల సంఖ్య రెండంకెలకుపైగా ఉన్న ఈ కేసుల్లో నెలల తరబడి విచారణ అనంతరం అభియోగాల నమోదుకు నిర్ణయించారు. పై ఆరోపణలతో మారియోస్‌ను గతేడాది పలుమార్లు అరెస్టు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నార్వేలో కలకలం రేపుతున్న ఈ ఉదంతంపై రాజభవనం నుంచి తక్షణం ఎటువంటి స్పందన వెలువడలేదు. మారియోస్ ఇప్పుడు రాజ కుటుంబం నుంచి విడిగా ఉంటున్నాడు. నార్వేకు కాబోయే రాణి అయిన మెత్తె మారిట్ 2001లో హాకోన్‌ను వివాహమాడి వార్తల్లో నిలిచారు. అంతకుముందు ఒంటరి తల్లి అయిన ఈమె మాదకద్రవ్యాల కేసులో దోషిగా తేలిన సహచరుడితో స్వేచ్ఛాజీవితం గడిపారు.



## చట్టాలు ఉల్లంఘిస్తే

# గ్రీన్‌కార్డులు కూడా రద్దుచేస్తాం

### అమెరికా ఇమ్మిగ్రేషన్‌శాఖ

**వాషింగ్టన్,జూన్ 28:** అమెరికాలో నివసిస్తున్న వలసదారులకు, ముఖ్యంగా గ్రీన్‌కార్డు హోల్డర్లకు ఆ దేశ పౌరసత్వ, ఇమిగ్రేషన్ సేవల విభాగం (యూఎస్‌సీఐఎస్) తాజాగా కీలక హెచ్చరికలు జారీ చేసింది. దేశ చట్టాలను, నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తప్పవని, వారి గ్రీన్‌కార్డులు, వీసాలు రద్దు చేయడానికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేసింది. ఈ మేరకు యూఎస్‌సీఐఎస్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. అమెరికా చట్టాలను ఉల్లంఘించడం, ముఖ్యంగా ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతు ఇవ్వడం లేదా హింసను ప్రోత్సహించడం వంటి తీవ్రమైన నేరాలకు పాల్పడితే, వారి శాశ్వత నివాస హోదాను తక్షణమే రద్దు చేస్తామని తేల్చిచెప్పింది. గ్రీన్‌కార్డు ద్వారా అమెరికాలో శాశ్వత నివాసం పొందడం అనేది ఒక హక్కు కాదని, అది కేవలం ప్రభుత్వం కల్పించే షరతులతో కూడిన సౌలభ్యం మాత్రమేనని యూఎస్‌సీఐఎస్ తన ప్రకటనలో పేర్కొంది.

# హెచ్-1బికి ప్రత్యామ్నాయంగా ఓ-1 వీసా!

## అమెరికా వెళ్లేందుకు వీసా వ్యవహారంలో అగ్రరాజ్యం కఠిన వైఖరి

**న్యూఢిల్లీ, జూన్28:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న కఠిన వైఖరితో అగ్రరాజ్యానికి వెళ్లేందుకు అనేక సవాళ్లు ఎదురవుతున్నవేళ ఒక్క వీసా మాత్రం తెగ పాపులర్ అవు తోంది. అదే ఓ-1 వీసా. అమెరికా వెళ్లాలనుకునే వృత్తి నిపుణులను ఈ మధ్య తెగ ఆకర్షిస్తోన్న వీసా ఇది. ముఖ్యంగా హెచ్ 1 బికి ప్రత్యామ్నాయంగా మారిన ఓ-1 వీసా కోసం భారతీయులు ప్రయత్నిస్తున్నారు. యూఎస్ ఇమిగ్రేషన్ యాక్ట్ 1990 కింద ఈ ఓ 1 వీసాను ప్రవేశపెట్టారు. సైన్స్, టెక్నాలజీ, విద్య, వ్యాపారం, అథ్లెటిక్స్, ఆర్ట్స్ అండ్ ఫిల్మ్ అసాధారణ ప్రతిభ, నైపుణ్యాలు కలిగిన వారికి, అద్భుత విజయాలు సాధించినవారికి ఈ వీసాలను మంజూరుచేస్తున్నారు. ఈ వీసా కోసం దరఖాస్తు చేసుకునేవారు నిర్ణయించిన ఎనిమిది కఠిన ప్రమాణాల్లో కనీసం మూడైనా కలిగి ఉండాలి. అవార్డులు, స్కాలర్లీ పబ్లికేషన్లు పొందడం లేదా ప్రతిష్టాత్మక సంస్థల్లో సభ్యత్వం కలిగిఉండటం, మీడియా కవరేజీ వంటివి ప్రమాణాలుగా ఉన్నాయి. ఈ వీసాకు పలు ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా లాటరీ విధానంగానీ, పరిమితులు గానీ లేకపోవడంతో వీసా రాదన్న భయం ఉండదు. ఏటా దరఖాస్తుదారుల్లో 93 శాతం మందికి వీసాలు మంజూరుచేస్తుంటారు. అదే హెచ్ -1 బి అయితే ఆమోదిత రేటు కేవలం 37 శాతమే. ఓ -1 వీసాను తొలుత మూడేళ్ల కాలపరిమితితో జారీ చేస్తారు. ఆ తర్వాత ఎన్నిరసార్లయినా పొడిగించుకోవచ్చు. దీన్ని లాటరీ లేని హెచ్-1 బి వీసాగా అభివర్ణిస్తారు. అమెరికా విదేశాంగ శాఖ గణాంకాల ప్రకారం ఏటా ఈ వీసాల జారీ సంఖ్య క్రమక్రమంగా పెరుగుతోంది.

2020 ఆర్థిక సంవత్సరంలో 8,838 ఓ -1 వీసాలను జారీ చేయగా 2023 ఆర్థిక సంవత్సరంలో ఆ సంఖ్య 18,994కు పెరిగింది. అయితే దీని దరఖాస్తు రుసుము మాత్రం 10వేల డాలర్ల నుంచి 30వేల డాలర్లుగా ఉంది. సాధారణంగా హెచ్-1బి దరఖాస్తుకు అయ్యే ఖర్చు 970 డాలర్ల నుంచి 7,775 డాలర్లుగా ఉంటుంది. ఈ వీసాలను అత్యధికంగా పొందుతున్న వారిలో బ్రిటన్, బ్రెజిల్ తర్వాత భారత్ మూడో స్థానంలో ఉంది. 2020లో 487 మంది భారతీయులకు ఓ-1 వీసా రాగా 2023 నాటికి ఆ సంఖ్య 1418కి పెరిగింది.

ప్రస్తుతం హెచ్1బి వీసాను పొందడం కష్టతరమవుతున్న సమయంలో భారత సైబర్ నిపుణులు, ఎఐ రిసెర్చర్లు, అథ్లెట్లు, డిజిటల్ కంటెంట్ క్రియేటర్లు ఈ ఓ-1 వీసాను అమెరికాకు వెళ్లేందుకు దగ్గరి దారిగా భావిస్తున్నారు. అటు గూగుల్, టెస్లా, ఓపెన్ ఎఐ వంటి దిగ్గజ సంస్థలు కూడా ఓ -1 వీసా రూట్‌లో నియామకాలు చేపట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. హార్వర్డ్, కొలంబియా వంటి విశ్వవిద్యాలయాల్లో ఫ్యాకల్టీ, రీసెర్చర్ల కోసం ఓ -1వీసాతో నైపుణ్యం గల వారిని నియమించుకుంటున్నారు. లాటరీ సమస్య లేకపోవడం, వీసా జారీ రేటు అత్యధికంగా ఉండటంతో భారత వృత్తి నిపుణులు ఎక్కువగా ఈ వీసాను ఆశ్రయిస్తున్నారు.

# కోల్‌కతా లా కళాశాల అత్యాచార ఘటనలో సెక్యూరిటీ గార్డు అరెస్టు



**కోల్‌కతా, జూన్ 28:** దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్న దక్షిణ కోల్‌కతా లా కాలేజీ సామూహిక అత్యాచార ఘటనలో పోలీసులు తాజాగా సెక్యూరిటీ గార్డును అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి ఇది నాలుగో అరెస్టు. అంతకుముందు, ప్రధాన నిందితుడితోపాటు మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసు వర్గాల కథనం ప్రకారం.. విద్యార్థినిపై లైంగిక దాడి జరిగిన సమయంలో సెక్యూరిటీ గార్డు ఆ పరిసరాల్లోనే ఉన్నాడు. నిందితుడి సూచనల మేరకు అతడు గార్డు రూమ్‌లో బాధితురాలిని ఒంటరిగా వదిలి వెళ్లిపోయాడు. సహాయం కోసం ఆమె పలుమార్లు వేడుకున్నా అతడు జోక్యం చేసుకోలేదు. ఈ ఘటన గురించి కాలేజీ అధికారులకు లేదా పోలీసులకు ఫిర్యాదు చేయడం సెక్యూరిటీ గార్డు బాధ్యత. కానీ అతడు ఇవేవీ చేయలేదని పోలీసులు చెబుతున్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన విషయం సెక్యూరిటీ గార్డును ప్రశ్నించినప్పుడు స్పష్టమైందని అన్నారు. ఈ నేపథ్యంలో అతడిని అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. ఈ నెల 25న సెక్యూరిటీ గార్డు గదిలో బాధితురాలిపై కొన్ని గంటలపాటు లైంగిక దాడి జరిగింది. కాలేజీకి చెందిన తృణమూల్ కాంగ్రెస్ ఛాత్ర పరిషత్ విభాగం మాజీ ప్రెసిడెంట్ మోనోజిత్ మిశ్రా ఈ దారుణానికి పాల్పడగా మిగతా ఇద్దరు అతడికి సహకరించారు. శుక్రవారం ఈ ఘటన వెలుగులోకి రావడంతో కలకలం రేగింది. కాలేజీ మెయిన్ గేట్‌ను లాక్ చేశాక, సెక్యూరిటీ గార్డును గది బయట కూర్చోబెట్టి తనపై దారుణానికి ఒడిగట్టారని బాధితురాలు పేర్కొన్నారు. సెక్యూరిటీ గార్డు అక్కడే ఉన్నా సాయం చేయలేదని తెలిపారు. ప్రధాన నిందితుడైన మోనోజిత్ మిశ్రాను బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. సహ నిందితులు జైబ్ అహ్మద్ (19), ప్రమిత్ ముఖర్జీని పోలీసులు గురువారం అరెస్టు చేశారు.

# వెనిస్‌లో వేడుకగా జెఫ్ బెజోస్, లారెన్ శాంచెజ్ పెళ్లి వేడుక!

**వెనిస్, జూన్ 28:** ప్రపంచ కుబేరుల్లో ఒకరు, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. 61 యేళ్ల వయసులో తన ప్రియురాలు లారెన్ శాంచెజ్‌ను పెళ్లి చేసుకున్నారు. ఇటలీలోని సుందరనగరమైన వెనిస్‌లోగల లాగూన్ ఐలాండ్‌లో అట్టహాసంగా ఈ వేడుక జరిగింది. పెళ్లి ఫొటోను లారెన్(55) తన ఇన్‌స్టా ఖాతాలో పంచుకున్నారు. అంతేకాదు వివాహం తర్వాత ఈ ఇన్‌స్టా పేజీకి తన పేరును లారెన్ శాంచెజ్‌బెజోస్‌గా మార్చుకున్న ఆమె గతంలో తాను చేసిన పోస్టులన్నింటినీ డిలీట్ చేశారు. కేవలం పెళ్లి వేడుకకు సంబంధించిన రెండు పోస్టులను షేర్ చేశారు. ఈ వివాహ వేడుకకు పలువురు ప్రముఖులు హాజరై కొత్త జంటకు శుభాకాంక్షలు తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె ఇవాంకా, ఆమె భర్త జారెడ్ కుష్నెర్, ప్రముఖ జర్నలిస్ట్ ఓప్రా విన్‌ఫ్రే, కిమ్ కర్దాషియన్, జోర్డాన్ రాణి రనియా తదితరులు ఈ వేడుకకు హాజరయ్యారు. ఈ సందర్భంగా



2.5 మిలియన్ డాలర్ల విలువైన వజ్రాల ఉంగరాన్ని అమెజాన్ అధిపతి ఆమెకు ఇచ్చినట్లు కథనాలు వెలువడ్డాయి.

29-6Pg6exHMNWJQE.qxd:29-6Pg6exHMNWJQE.qxd 1/1/02 7:06 AM Page 1



# ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆలయాలు, చర్చిలు మసీదుల్లో సురక్ష డివైన్ ఏర్పాటు

## హోంమంత్రి అనిత

**విజయవాడ, జూన్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** సురక్షా 360 అనేది పోలిసింగ్ లో ఒక నూతన అధ్యాయం కొత్త ఒరవడి అని ఏపీ హోంశాఖా మంత్రి వంగలపూడి అన్నారు. శనివారం మాచవరం పోలీసు స్టేషన్ పరిదిలో సుజన ధి వెన్యూ ఫంక్షన్ హాల్‌లో ఆద్వర్యంలో ఎన్.టి.ఆర్.పోలీస్ కమీషనర్ రేట్ పరిధిలో ప్రజల భద్రత కోసం నిరంతర పర్యవేక్షణ కోసం 321 గ్రామాలు, 20 మండలాలు, 4 మునిసిపాలిటీలు, ఒక నగరపాలక సంస్థ, 64 వార్డులు మొత్తం 1211 చ.కిలోమీటర్లు నగరాల నుండి గ్రామాల వరకు 100 శాతం సి.సి.కెమెరాల ద్వారా కవర్ అయ్యే విధంగా ఏర్పాటు చేసిన సురక్షా 360 ప్రారంబించడం అనిత ప్రారంభిం చారు.. ఈ సందర్బంగా వంగల పూడి



అనిత మాట్లాడుతూ.... సీసీ కెమెరాల ద్వారా రాష్ట్రంలో నేరాల సంఖ్య తగ్గింది, ఎన్.టి.ఆర్. జిల్లా కమీషనరేట్ టెక్నాలజీ వినియోగంలో ముందంజలో ఉంది. ఎక్కడ నేరం జరిగినా, ట్రాఫిక్ స్తంభించినా.. అసాంఘిక శక్తుల అడ్డాలను టెక్నాలజీ ద్వారా గుర్తించి చర్యలు తీసుకుంటున్నారు, అస్త్రం యాప్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా చేస్తున్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడూ చెపుతుంటారు మొబైల్ మన చేతిలో ఉంటే... ప్రపంచం మన చేతిలోనే ఉంధని, అదే మొబైల్ ను మనకు రక్షణగా, అస్త్రంగా వినిగించుకోవాలి, మహిళల రక్షణకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది, నేడు శక్తి యాప్ ద్వారా మహిళలకు భద్రత, భరోసా ఇస్తున్నాం, వాట్సప్ నెంబర్ కు ఒక్క మెసేజ్ చేస్తే పోలీసులు అప్రమత్తం అవుతారు, నేడు పోలీసింగ్ అనేది ప్రజలకు చాలా చేరువ అవుతుంది, మోడల్ పోలీస్టేషన్ల జిల్లా మొత్తం విస్తరించాలి, సరక్ష యాప్, సురక్ష డివైన్ వల్ల ప్రజలకు ఎంతో మంచి జరుగుతుంది, ఇటీవల ఆన్ లైన్ మోసాలు కూడా బాగా పెరిగాయి, ప్రజలు కూడా అజ్ఞాత వ్యక్తుల నుంచి వచ్చే మెసేజ్ లకు స్పందించకండి, ఇటువంటి మోసాలను కూడా అరికట్టేందుకు టెక్నాలజీ ద్వారా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు, ఏపీలో నేరాలకు చోటు లేదు, ప్రజల భద్రత కోసం ఏపీ పోలిసు శాఖ ,ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తుంది. స్మార్ట్ పోలీసింగ్ ఇన్విజిబుల్ పోలీసింగ్ తో నేరాలకు అడ్డుకట్ట వేస్తున్నాం. వీఐపీ,వివిఐపిలు ఎక్కువగా ఉండే భద్రత చాలా అవసరం. డ్రోన్లు,సీసీ కెమెరాలతో ఎక్కడ అసాంఘిక కార్యక్రమాలు జరిగిన అడ్డుకట్ట వేస్తున్నాం అని తెలియజేశారు. నగర పోలీస్ కమీషనర్ రాజశేఖర్ మాట్లాడుతూ. ప్రజల పట్ల పూర్తి బాధ్యత తో పోలీసు శాఖ పని చేస్తుంది, ప్రజలకు ఎటువంటి కష్టం, ఇబ్బంది ఉన్నా స్పందించి ముందుకు వస్తాం, మనం చేసే పని దానిని రాష్ట్రం మొత్తం అమలుకావాలనే అంధరికి ఆధార్శంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది, ఏపీని గంజాయి రహిత రాష్ట్రంగా చేసేందుకు అందరూ సహకరించాలి, మన రాష్ట్రంలో గంజాయి, మత్తు పదార్థాల రవాణాను చాలా వరకు నియంత్రించాం, పక్క రాష్ట్రాల నుంచి తీసుకు వస్తున్న గంజాయి రవాణాను అరికడతాం, టెక్నాలజీ ద్వారా వారి పై నిఘా పెట్టాం, అస్త్రం యాప్ ద్వారా యన్టీఆర్ జిల్లా పరిధిలో ట్రాఫిక్ కష్టాలు లేకుండా చేయగలిగాం, ఎక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా ముందుగానే గుర్తించి.. పోలీసులు అక్కడ చర్యలు తీసుకుంటున్నారు, హెల్మెట్, సీటు బెల్టు వాడకం ద్వారా చాలా వరకు మరణాలు తగ్గాయి, ప్రమాదాలు జరిగినప్పుడు.. ఇవి లేకపోవడం వల్లే గతంలో మరణాలు ఉన్నాయి, ప్రజలకు చలానాలు కూడా నామామాత్రం గా వేసి, వారిలో చైతన్యం తీసుకు వస్తున్నాం, సీసీ కెమెరాల ద్వారా నేరాలను చాలా వరకు తగ్గించగలిగాం, ఎక్కడైనా దొంగతనం, చైన్ స్నాచింగ్ జరిగినా.. వెంటనే గుర్తించి నిందితులను పట్టుకున్నాం, యన్టీఆర్ జిల్లాలో నేడు ప్రతి గ్రామంలో మినిమం నాలుగు కెమెరాలు ఉండేలా చర్యలు తీసుకున్నాం, కాలనీల్లో దాతలు కూడా ముందుకు వచ్చి సిసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

# నకిలీ ఇ - స్టాంపుల కుంభకోణాన్ని ఛేధించిన పోలీసులు

## - మీ సేవ బాబు సహా ముగ్గురు అరెస్టు

### - దర్యాప్తు ఇంకా కొనసాగుతుందని ఎస్పీ డి.జగదీష్



అరెస్టుకు గురైన నిందితులను చూపుతున్న పోలీసులు

**అనంతపురం, జూన్ 28 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో బహిర్గతమైన నకిలీ ఈ స్టాంపుల కుంభకోణాన్ని పోలీసులు ఛేదించారు. ఎర్రప్ప అలియాజ్ మీ సేవ బాబుతోపాటు ముగ్గురుని అరెస్టు చేసినట్లు అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ వెల్లడించారు. నకిలీ ఈ స్టాంపుల కేసును మొదట అనంతపురం టూ టౌన్ స్టేషన్‌లో నమోదైందని, ఆ కేసును కళ్యాణదుర్గానికి బదిలీ చేశామని, ఈ కేసును ఇంకా దర్యాప్తు కొనసాగుతుందని జిల్లా ఎస్పీ వెల్లడించారు. ఈ కేసు వెనుక ఇంకా ఎవరైనా పెద్దలు ఉన్నారా, అని విలేకర్లు అడగగా కేసుదర్యాప్తు ఇంకా కొనసాగుతుందని వెల్లడించారు. ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ ఇతర సంస్థలు ఫిర్యాదు చేయడం వల్లనే నకిలీ ఈ స్టాంపుల బాగోతాన్ని పోలీసులు వెలికి తీసినట్లు ఆయన వెల్లడించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో శనివారం విలేకర్ల సమావేశంలో జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ.. ఎర్రప్ప అలియాజ్ మీ సేవా బాబు భార్య పేరుతో ఏజెన్సీ ఉందని, ఆ ఏజెన్సీ వారు 15వేల నకిలీ ఈ స్టాంపులు విక్రయించారని అందులో టీడీపీ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు చెందిన ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థకు 410 నకిలీ ఈ స్టాంపులు ఎర్రప్ప అలియాజ్ మీసేవ బాబు విక్రయించారన్నారు. ఆ సంస్థ అనుబంధ సంస్థలకు మరో 28 ఈ స్టాంపులను విక్రయించారన్నారు. నకిలీ ఈ స్టాంపులకు పాల్పడిన ఎర్రప్ప మరో నలుగురి నుంచి కంప్యూటర్లు, ప్రింటర్లు స్వాధీనం చేసుకున్నట్లు, ఈ స్టాంపుల కుంభకోణం నింధితులు నలుగురు దాదాపు రూ.2కోట్ల వరకు లావాదేవీలు చేసినట్లు పోలీసులు గుర్తించినట్లు ఎస్పీ తెలియజేశారు. ఇంకా 15,414 ఈస్టాంపు పేపర్లు తనిఖీ చేయాల్సి ఉందని, వాటిలో నకిలీ స్టాంపులు ఏవైనా ఉన్నాయా అని చూడాల్సి ఉందని, మొత్తం ఈ స్టాంపుల దర్యాప్తు చేసేందుకు బ్యాంకర్లు, ఇతర సంస్థలు కూడా భాగస్వామ్యం కావాల్సి ఉందన్నారు. నకిలీ ఈ స్టాంపుల విషయంలో ఇంకా ఎవరైనా బాధితులు ఉంటే ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఎర్రప్ప కేవలం ఆరు లక్షల స్టాంప్ డ్యూటీ ప్రభుత్వానికి చెల్లించారన్నారు. దాదాపు 25,48,000 రూపాయల స్టాంప్ డ్యూటీని ఎర్రప్పకు చెందిన ఏజెన్సీ ప్రభుత్వానికి కట్టకుండా వాడుకున్నట్లు ఆయన వెల్లడించారు. నకిలీ ఈ స్టాంపులు అమ్మి సొమ్ము చేసుకున్న డబ్బును ఎర్రప్ప తన అకౌంట్ నుంచే విత్‌డ్రా చేసుకున్నాడని, ప్రస్తుతం ఎర్రప్ప అకౌంట్‌లో లక్ష రూపాయలు కూడా లేదని జిల్లా ఎస్పీ వెల్లడించారు. ఎవరైనా ఎర్రప్ప భార్య పేరుతో ఉన్న ఏజెన్సీ వద్ద ఈ స్టాంపులు కొనుగోలు చేసి మోసపోతే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన వెల్లడించారు. ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్, దాని అనుబంధ సంస్థలు సూరద్ ఇన్‌ఫ్రా, అమిలినేని, నియోకన్‌స్ట్రక్షన్స్ కొనుగోలు చేసిన ఈ స్టాంపులకు మొత్తం అమౌంట్‌ను ఎర్రప్పకు చెందిన అకౌంట్‌కు ఆన్‌లైన్ ట్రాన్స్ ఫర్ చేశారని అందుకు తగ్గ బ్యాంకు రిపోర్టులు ఉన్నట్లు ఆయన వెల్లడించారు. అయితే ఆ డబ్బుకు పక్కాగా ఈస్టాపులను ఇవ్వకుండా 100 ఈ స్టాంపులను లక్ష రూపాయలుగా ట్యాంపరింగ్ చేసి ఎర్రప్ప తదితరులు మోసానికి పాల్పడినట్లు జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ కేసులో బోయ ఎర్రప్ప, కురుబ మోహన్‌బాబు, భువనేశ్వర, కట్టా భార్గవిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ నలుగురు ముద్దాయిలకు కళ్యాణదుర్గం టౌన్‌లో ఎలాంటి లాకర్లు ఉన్నట్లు తేలలేదన్నారు. ఈ స్టాంపుల విషయంలో ఎస్ఆర్‌సి, దాని అనుబంధ సంస్థలు దాదాపు 32 లక్షల రూపాయలు స్టాంప్ డ్యూటీ కింద మీ సేవ బాబు అకౌంట్‌లో జమా చేయగా అందుకు ప్రతిగా మీసేవా నిర్వాహకులు 6,52,000 రూపాయలు మాత్రమే ప్రభుత్వానికి చెల్లించారని, 25,48,000 రూపాయలు ప్రభుత్వానికి కట్టకుండా మోసం చేసినట్లు ఆయన వెల్లడించారు.

# దగదర్తి విమానాశ్రయ పనులు త్వరలో ప్రారంభం

### కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి

**కావలిరూరల్, జూన్28 ప్రభాతవార్త** దగదర్తి మండలం దామవరంలోని విమానాశ్రయానికి సంబంధించిన భూసమస్యలు పరిష్కారమై త్వరలోనే విమానాశ్రయ పనులు ప్రారభమవుతాయని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలియచేశారు. కావలి ఆర్డీఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అద్యక్షతన కావలి ఆర్డీఓ వంశీకృష్ణలతో కలిసి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి శనివారం రైతులతో సమీక్షాసమావేశం నిర్వహించడం జరిగింది. భూసమస్యలు ఉన్న రైతులతో మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడారు. దామవరంలో సుమారు 700 ఎకరాలు భూసేకరణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రప్రభుత్వం 100 రోజులు పూర్తిచేసుకున్నపుడే 96కోట్ల రూపాయల నిధులను దామవరం ఎయిర్‌పోర్టు భూసేకరణకు వెచ్చించడం జరిగిందన్నారు. వీటికి సంబంధించి ఇప్పటికే 30 కోట్లరూపాయలు ఆర్డీఓ అకౌంట్లో డిపాజిట్ చేసిఉన్నారని తెలిపారు. ఇప్పుడు మిగులు నిధులను కూడా ఏర్పాటుచేస్తున్నారని తెలిపారు. త్వరలో దామవరం ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన చేయాలని మన రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయు ఎక్కువగా కృషిచేయడం జరిగిందన్నారు. రాబోయే కొద్ది నెలల్లోనే దామవరం ఎయిర్‌పోర్టుకు కూడా శంకుస్థాపన చేసేదానికి ఈ సమావేశం సుగమమం చేసిందన్నారు. రాబోయే 2029 ఎన్నికలనాటికి దామవరం ఎయిర్‌పోర్టులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దిగే విధంగా దామవరం ఎయిర్‌పోర్టు పూర్తిఅవుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

# కావలి గడ్డపై స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి జెండా ఎగురవేద్దాం

### ఎమ్మెల్యే వెంకటకృష్ణారెడ్డి

**కావలిరూరల్ (నెల్లూరు), జూన్ 28, ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీకి చేసిన సేవలను మెచ్చి కార్యకర్తల కష్టాన్ని చూసి పదవులు ఇచ్చానని, ప్రతి కార్యకర్తకు పదవులు ఉన్నా లేకున్నా టిడిపి పార్టీకోసం శ్రమించి రానున్న స్థానికసంస్థల ఎన్నికల్లో కావలి గడ్డపై టిడిపి జెండాను ఎగురవేద్దామని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. కావలి టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులు, కార్యకర్తల సమావేశం, కమిటీల ఎంపిక ఎమ్మెల్యే దగుమాటి ఆధ్వర్యంలో పార్టీ అబ్జర్వర్ల సమక్షంలో శనివారం నిర్వహించడం జరిగింది. పట్టణ, మండల అద్యక్షులను, కార్యదర్శులను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. ప్రతి కార్యకర్త ప్రభుత్వం విడుదల చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలకు అందచేసి పార్టీ బలోపేతానికి సమన్వయంతో పనిచేస్తారని పదవులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పదువులు ఉన్నా లేకున్నా అందరికి సముచిత స్థానాన్ని కల్పిస్తానని తెలిపారు. మనందరం కలిసి మనపార్టీ బలోపేతానికి కృషిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు నేటినుంచే కష్టపడి పనిచేయాలన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75 సంవత్సరాల వయసులో కూడా మన రాష్ట్రఅభివృద్ధికోసం, రాష్ట్రప్రజలకోసం ఎంతో శ్రమను దానం చేస్తున్నారన్నారు. అలాంటి గొప్ప వ్యక్తికోసం మన జీవితంలో మనం కూడా కొంత సమయం, శ్రమను దానం చేయలేమా అని తెలిపారు. ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు చేసిన శ్రమవల్లే ఎవరికి రాని మెజారిటి నాకు వచ్చిందన్నారు. ఇంతటి మెజారిటీతో నన్ను గెలిపించిన ప్రతి కార్యకర్తకు రుణపడి ఉన్నానన్నారు.

# ఉత్తరాంధ్ర ద్రోహి 'బొత్స'

### టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు కళావెంకట్రావు విమర్శ



**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూన్ 28:** సొంత లాభమే అజెండాగా రాజకీయాలు చేసే మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ 'కూటమి' ప్రభుత్వ ప్రజా రంజక పాలనపై విమర్శలు చేయడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనమని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు కిమిడి కళావెంకట్రావు ఆరోపించారు. పేరుకే ఆయన ఉత్తరాంధ్ర నాయకుడని, వైసీపీ ఐదేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమను కూడా ఉత్తరాంధ్ర జిల్లాలకు తీసుకొచ్చిన దాఖలాలు లేవన్నారు. 'కూటమి' ప్రభుత్వంలో టీసీఎస్, కాగ్నిజాంట్ వంటి ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలను సీఎం చంద్రబాబు ఉత్తరాంధ్రకు తీసుకొస్తే... వైకాపా ప్రభుత్వం భూ కబ్జా రాయుళ్లను, దోపిడీ దారులను ఉత్తరాంధ్రకు తీసుకొచ్చారని దుయ్యబట్టారు. బొత్స సత్యనారాయణ రాజకీయ జీవితంలో ఒక్క మంచి కూడా ఉత్తరాంధ్ర ప్రజల కోసం చేయలేదని. పైగా గత టీడీపీ హయాంలో వచ్చిన అనేక పరిశ్రమలను అధికారంలోకి వచ్చిన వెంటనే తరిమేశారని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో వాటాలు వేసుకొని వైసీపీ నేతలు భూ దోపిడీ చేశారని, ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని అటకెక్కించారని ఆరోపించారు.. భోగాపురం ఎయిర్ పోర్ట్ ను అడ్డుకున్నారని, రుషికొండను బోడిగుండు చేశారన్నారు. ఇవన్ని బొత్స సత్యనారాయణ మరిచిపోయినట్టు ఉన్నారని, కేవలం కుల, మత, ప్రాంతీయ విద్వేశాలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవడమే వైసీపీకి, జగన్ రెడ్డికి వచ్చిన విద్య అన్నారు.

అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 'కూటమి' ప్రభుత్వం 'సూపర్ సిక్స్' పథకాలు అమలు చేసిందని, 80 శాతం భోగాపురం ఎయిర్ పోర్టు పనులు పూర్తి చేశామన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను, విశాఖ రైల్వే జోన్ ను సాధించామని,. కుల, మత, ప్రాంతాలనే తారతమ్యం లేకుండా సీఎం చంద్రబాబు పాలన అందిస్తున్నారని తెలిపారు.

సీఎం చంద్రబాబు చొరవతో రాజధాని అమరావతిలో రూ.లక్ష కోట్ల విలువైన పనులు వేగంగా జరుగుతున్నాయని, రాయలసీమను పారిశ్రామిక హబ్‌గా, ఉత్తరాంధ్రను ఐటీ సెజ్ గా మార్చేందుకు సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు.. పరామర్శల పేరుతో విధ్వంసాలు సృష్టిస్తున్న జగన్ రెడ్డికి అధికారం పోయినా ఇంకా బుద్ధి రాలేదని, ప్రతిపక్ష హోదా కూడా కోల్పోయిన వైసీపీ నాయకులు రాజకీయ ఉనికి కోసం దిక్కుమాలిన కార్యక్రమానికి పిలుపునిచ్చారని, వైకాపా నేతలు ఎన్ని జిమ్మిక్కులు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితి లేదని గుర్తుపెట్టుకోవాలని కళా వెంకట్రావు పేర్కొన్నారు.

# జాకీ స్థానంలో రేమండ్ సంస్థ..

### - ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే పరిటాల సునీత



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం, జూన్ 28 ప్రభాతవార్త బ్యూరో** రాప్తాడు నియోజకవర్గానికి ప్రఖ్యాత గార్మెంట్స్ పరిశ్రమ రేమండ్ సంస్థ రాబోతోంది. గతంలో జాకీ పరిశ్రమ వచ్చిన ప్రాంతంలోనే ఈ పరిశ్రమ రానుందని అనంతపురం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో రాప్తాడు సమీపంలో జాకీ పరిశ్రమ స్థాపనకు ఆ సంస్థ ముందుకొచ్చిందని గుర్తు చేశారు. ఇందుకు సంబంధించిన పనులు కూడా జరుగుతున్న సమయంలో అధికారం మారడంతో ఆ పనులు అక్కడితో ఆగిపోయాయన్నారు. తమకు కమీషన్లు ఇవ్వాలంటూ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అతని సోదరులు జాకీ సంస్థను బెదిరించడంతో వారు హైదరాబాద్ కు వెళ్లి యూనిట్‌ను ఏర్పాటు చేశారన్నారు. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో మేము మరో గార్మెంట్స్ సంస్థను తీసుకొస్తామంటూ ఐదేళ్ల పాటు కాలం గడిపారన్నారు. కానీ తాము ఎన్నికల ముందు చెప్పినట్టుగా జాకీ పరిశ్రమను తిరిగి రప్పించడం లేదా అదే స్థానంలో ఆ స్థాయికి తగ్గ పరిశ్రమను తీసుకొస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో ప్రఖ్యాత రేమండ్ సంస్థ తమ యూనిట్‌ను జాకీ స్థానంలో ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందన్నారు. రాప్తాడు దగ్గర 26.87 ఎకరాలను ఎకరా రూ.20 లక్షల చొప్పున కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్టు చెప్పారు. ఈ ప్రాజెక్టు కోసం స్థిర మూలధన పెట్టుబడి (ఎఫ్సీఐ) కింద రూ.330 కోట్లను పరిగణనలోకి తీసుకుని.. దానిపై ప్రోత్సాహకాలు చెల్లించేందుకు అనుమతించిందన్నారు. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా 3వేల మందికి పరోక్షంగా మరికొన్ని వేల మందికి ఉపాధి లభించే అవకాశం ఉందన్నారు. రేమండ్ సంస్థ రాప్తాడుకు వచ్చేలా చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాప్తాడు నియోజకవర్గ ప్రజల తరుఫున కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు. దీంతో పాటు ఇటీవల దాదులూరు వద్ద ఎంఎస్ఎంఈ పార్కును ప్రారంభించామని, ఇక్కడికి కూడా అనేక కంపెనీలను ఆహ్వానిస్తున్నట్టు చెప్పారు. అలాగే చెన్నేకొత్తపల్లి ప్రాంతంలో కూడా 4వేల ఎకరాలు ఉందని.. ఇక్కడ రైతులను ఒప్పించి పరిశ్రమలు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు చెప్పారు. ఓవైపు హంద్రీనీవా ద్వారా నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడంతో పాటు ఇంకో వైపు పారిశ్రామికీకరణ దిశగా అడుగులు వేస్తున్నట్టు చెప్పారు.

త్వరలోనే పేరూరు ప్రాజెక్టుకు హంద్రీనీవా నీరు అందించే పనులు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం చెబుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న నాలుగేళ్లలో ఇవన్నీ పూర్తి చేసే విధంగా పని చేస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

# కలెక్టరేట్‌లో బదలీ అయిన అధికారులకు ఆత్మీయ వీడ్కోలు

### - పలువురు అధికారుల సేవలను ప్రత్యేకంగా కొనియాడిన కలెక్టర్



బదలీ అయిన అధికారులతో కలెక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, జూన్ 28 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో శనివారం సాయంత్రం బాధ్యతాయుత సేవలు అందించి అనంతపురం జిల్లా నుంచి బదిలీపై వెళుతున్న జిల్లా అధికారులకు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పలువురి అధికారుల సేవలను ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ ప్రస్తావించి వారు చేసిన సేవలను వారితో తనకున్న అనుభవాన్ని జిల్లా కలెక్టర్ పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, డిఆర్ఓ ఏ.మాలోల, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా నుంచి బదిలీపై వెళుతున్న జిల్లా అధికారుల సేవలు స్ఫూర్తిదాయకమైనవని, ఉత్తమమైనవని పేర్కొన్నారు. బదిలీ అయిన జిల్లా అధికారులను సన్మానించడమనే ఒక ఒరవడి, ఒక సాంస్కృతి జిల్లా పరిపాలనలో ఉండాలని తాను భావిస్తానన్నారు. జిల్లాకు నూతనంగా వచ్చినప్పుడు ఎలా అయితే వస్తారో బదిలీ అయి వెళ్ళేటప్పుడు అలానే వెళతారని, వెళ్లిపోయేటప్పుడు జిల్లా అధికారులకు ఒక రిలేషన్ షిప్ ఉంటుందన్నారు. బదిలీ అయినప్పుడు కూడా ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించాలని అనుకుని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. జిల్లా అధికారి అంటే సంపూర్ణమైన బాధ్యతని, జిల్లా యంత్రాంగంలో పని చేయాలంటే మీలో ఆ నాణ్యత ఉంటుందన్నారు. ఇక్కడ వచ్చాక రకరకాల అనుభవాలు ఉంటాయని, మెమోరీలు ఉంటాయన్నారు. జిల్లా యంత్రాంగంలో ప్రతి అధికారి ముఖ్యమైనవారన్నారు. జిల్లా నుంచి 17 మంది బదిలీ అయిపోతున్నారని, కొంతమంది ఉత్తమ అధికారులు ఉన్నారని, వారి సేవలను కొనియాడారు. ఎక్కడ పని చేసినా సంతోషంగా పని చేయాలని, పైఅధికారులు కింది స్థాయి అధికారుల గురించి నమ్మకంతో ఉండాలన్నారు. బదిలీపై వెళ్లిన జిల్లా అధికారులు బాగా పనిచేశారని, వారందరికీ అభినందలు తెలిపారు. బదిలీపై వెళ్లిన జిల్లా అధికారులు ఒక్కొక్కరి గురించి, వారి సేవలు గురించి జిల్లా కలెక్టర్ గుర్తు చేసుకుని కొనియాడారు.

# వక్ఫ్ ఆస్తుల పరిరక్షణతో పాటు ఆదాయాన్ని ఆర్జించాలి

### - రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్



**నెల్లూరు, జూన్ 28, ప్రభాతవార్త -వైద్యం** వక్ఫ్ ఆస్తులను కాపాడుకోవడం ఎంత ముఖ్యమో ఆయా ఆస్తుల నుండి ఆదాయాన్ని ఆర్జించడం అతే ముఖ్యమని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర వక్ఫ్‌బోర్డు సమావేశం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో నిర్వహించారు. సాధారణంగా బోర్డు సమావేశాలు విజయవాడ కేంద్రంగా నిర్వహిస్తుండగా మొదటి సారిగా రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో నిర్వహించాలనే నిర్ణయంలో భాగంగా మొదటి సారిగా నెల్లూరులో నిర్వహించారు. ఈ సమావేశంలో బోర్డు సభ్యులైన శాసనమండలి సభ్యులు రహుల్లా, గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు నసీర్ అహ్మద్, ఖాజా, అక్రం, ముక్రం, ఇస్మాయిల్ బేగ్, ఆఫియా, బేపారి జాకీర్ అహమద్, దావూద్ భాషా బఖావి పాల్గొన్నారు. సమావేశ వివరాలను బోర్డు చైర్మన్ మీడియాకు వివరిస్తూ వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడుకుంటూనే వాటి ద్వారా ఆదాయం పొందే ం ద ం క ం మార్గాలు అన్వేషిస్తున్నామన్నారు. ముఖ్యంగా రాష్ట్ర స్థాయిలో రెంట్ రివ్యూ కమిటీని ఏర్పాటు చేసి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో బోర్డు ప్రత్యేక నిర్వహణలో ఉన్న 1300 షాపుల అద్దెలను పరిశీలిసూఉన్నామన్నారు. ఇరువైపులా ఎవరికి ఇబ్బంది లేకుండా ఉభయకుశలోపరిగా ఆయా షాపుల వారితో మాట్లాడి ఆదాయాన్ని పెంచేందుకు, తద్వారా పేద ముస్లింల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో వక్ఫ్‌బోర్డు సమావేశాలు జరపడం ద్వారా ఆయా జిల్లాల్లో ఉన్న సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని భావించి నిర్ణయించామన్నారు.

గత ప్రభుత్వంలో వక్ఫ్‌బోర్డు ద్వారా అభివృద్ధి పనులు చేయకపోవడమే కాకుండా కేంద్రం మంజూరు చేసిన రూ.386 కోట్ల నిధులకు యుటిలైజేషన్ సర్టిఫికేట్ పంపకపోవడంతో కేంద్రం కొత్తగా నిధులు మంజూరు చేయడం లేదన్నారు. మైనార్టీల అభివృద్ధికి అడ్డంకిగా మారిన ఈ విషయంలో ముఖ్యమంత్రి స్థాయిలో మాట్లాడి త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

అలాగే వక్ఫ్‌భూములను అమ్మినటువంటి ముతవల్లీలు(ధర్మకర్తలు) పై విచారించి క్రిమినల్ కేసులుప ఎడతామన్నారు.

అదే విధంగా గుంటూరు జిల్లా మల్లయపాలెంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేసేందుకు ఏపీఐఐసీ నుండి దరఖాస్తు వచ్చిందని, టైటిల్, ఓనర్ షిప్పు మారకుండా లాంగ్ టర్మ్‌లో లీజుకు ఇచ్చేందుకు నిర్ణయించామన్నారు.

# దుర్గమ్మకు భాగ్యనగర్ మహంకాళీ అమ్మవారి బంగారు బోనాలు

**ఇంద్రకీలాద్రి, జూన్ 28, పభాతవార్త :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో ఆషాడమాసం మూడవరోజు శనివారం ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలు సోదర భావముతో అభివృద్ధి బాటలో సాగాలని భూలోకంలో సకాలంలో వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు రైతులు సంతోషంగా ఉండాలనే సంకల్పముతో ప్రతి సంవత్సరం మహంకాళీ జాతర అమ్మవారి బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ హైదరాబాద్ వారిచే ఆదివారం ఉదయం బంగారు బోనము సమర్పించడం జరుగుతుంది. - శనివార సారె సమర్పణ : కనకదుర్గమ్మను ఇంటి ఇలవేల్పుగా ఆడపడచుగా భావించి ఆషాఢ సారె సమర్పణ చేయడానికి వివిధ ప్రాంతాల నుండి 46 భక్త బృందాలు పాల్గొనగా, వారికి 6వ అంతస్తులో సామూహిక ఆశీర్వచనం ఉచిత ప్రసాదం అందచేశారు. ఆ క్రమంలో ఈవో వికె శీనా నాయక్ మాట్లాడుతూ 18004259099 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించి పేరు నమోదు చేసుకుంటే ఏర్పాట్లు సులభమవుతాయని తెలిపారు. - అక్రమ ఆక్రమణల తొలగింపు : ఆలయ ఈవో వికె శీనా నాయక్ ఆలయ రికార్డులను పరిశీలించి దేవస్థానం సేవాకేంద్రం ఏర్పాటు చేయడానికి నిర్ణయించిన సుమారు 2కోట్లు వెచ్చించి కొనుగోలు చేసిన దేవస్థానం స్వంత స్థలం గురించి ఆలయ సిబ్బందిని విచారణ చేసి సుధాకర్ హోటల్ స్థలం కొనుగోలు విషయం 2019 నుండి ఆక్రమణ విషయం బయటకు రాగా, దేవస్థానం టోల్‌గేట్ నుండి రథమ్ సెంటర్ వరకు ఉన్న ఆక్రమణలు తొలగింపు గురించి శనివారం ఉదయం ఆలయ ఈవో వికె శీనా నాయక్ ఆర్డీవో, తహశీల్దార్, ఏసిపి మున్సిపల్ టౌన్ ప్లానర్లతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం ఆక్రమణలు తొలగించాలని కోరగా అందులో భాగంగా కొన్ని దుకాణాలను సంబందిత అధికారులు తొలగించడమైనది. - అన్న ప్రసాద విరాళ దాతలు : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే నిరతాన్న పథకమునకు విజయవాడ సంతోష్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత చుక్కపల్లి జగన్మోహన్‌రావు, వారి కుమారులు చుక్కపల్లి శ్రీకాంత్, చుక్కపల్లి కృష్ణ ప్రసాద్ రూ.5,00,000/-లు విరాళాన్ని, హైదరాబాద్‌కు చెందిన పి.వేణుగోపాల్ రూ.1,16,116/-లు విరాళాన్ని ఆలయ ఈవో వికె శీనా నాయక్‌కు అందచేశారు. దాతలకు శ్రీ స్వామిఅమ్మవార్ల దర్శనం, అనంతరం ఆశీర్వచనం అందచేయడం జరిగింది. - నూతన యాగశాలను వినియోగంలోకి తీసుకురండి : ఇంద్రకీలాద్రిపై హోమాది క్రతువులు నిమిత్తం దాత శ్రీ సంగా నరసింహారావు నిర్మించిన సువిశాల యాగశాల త్వరగా భక్తులకు అందుబాటులో తీసుకురావాలని చెప్పారు.



బంగారు బోనాల సమర్పణ



# నర్సీపట్నం అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

## స్పీకర్ అయ్యన్నపాత్రుడు

విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 28, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తామని, రాబోయే ఐదేళ్లలో మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నిలబెడతామని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. నర్సీపట్నం తహశీల్దారు కార్యాలయం వద్ద రూ.82 లక్షలతో కొనుగోలు చేసిన ఆధునిక చెత్త వాహనం, ట్రాక్టర్లను స్పీకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనకాపల్లి జిల్లాలో నర్సీపట్నం మున్సిపాలిటీ 65 వేల జనాభాతో రెండో స్థానంలో ఉందని చెప్పారు. పంచాయతీ నుంచి మున్సిపాల్టీగా 8వ పేజీలో

# 'పవర్'ఫుల్ ఆంధ్రప్రదేశ్‌గా అడుగులు

## ప్రభుత్వ విప్ గణబాబు -రూ.1033 కోట్లతో జిల్లాలో భూగర్భ విద్యుత్ లైన్ పనులు



గోపాలపట్నం, జూన్ 28, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపుతో విద్యుత్ రంగంలో ఆంధ్రప్రదేశ్ పవర్ ఫుల్‌గా మారే దిశగా అడుగులు వేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. ఈ కోవలో భాగంగా విశాఖ జిల్లాలో రూ.1033 కోట్లతో భూగర్భ విద్యుత్ లైన్ల ఏర్పాటు చేపట్టడం జరుగుతుందన్నారు. శనివారం ఆయన స్థానిక కుమారి కళ్యాణ మండపం నుంచి ఇందిరానగర్, లక్ష్మీ నగర్, సుసర్ల కాలనీ మీదుగా ఎన్ఎస్‌టిఎల్ జాతీయ రహదారిని అనుసంధానం చేస్తూ సుమారు నాలుగు కిలోమీటర్ల మేర ఏర్పాటు చేయనున్న పార్లర్ రోడ్డుకు భూగర్భ విద్యుత్ లైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో సుమారు 59 కిలోమీటర్ల మేర 33 కెవి, 11 కెవి విద్యుత్ లైన్లను భూగర్భంలో ఏర్పాటు చేసేలా సుమారుగా 120 కోట్ల రూపాయలతో పనులు చేపడుతున్నట్టు తెలిపారు. నాణ్యమైన విద్యుత్ సరఫరాకు, పనులను సులభతరం చేసేందుకు ఈ తరహా పనులు ఉపయోగపడతాయని, అలాగే స్థానికంగా రహదారుల అభివృద్ధి కారణంగా రాకపోకలతో పాటు వాణిజ్యపరంగా కూడా అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. విద్యుత్ శాఖలో అనేక సంస్కరణలను తీసుకొచ్చి, శాఖల వర్గీకరణను చేపట్టి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ను విద్యుత్ పరంగా ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. భూగర్భ పనులు పూర్తయిన వెంటనే రహదారులు కూడా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. అలాగే ఎల్టి లైన్ల వ్యవస్థను కూడా వీలైనంత మేరకు భూగర్భంలో ఏర్పాటు చేసేలా చర్యలు చేపడతామన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నప్పటికీ 8వ పేజీలో

# పాలనపై కనీస పరిజ్ఞానం లేని వ్యక్తి జగన్

## రాష్ట్ర ప్రజలకు జగన్ క్షమాపణ చెప్పాలి : మంత్రి పార్థసారథి



8లో

# జనసేనలో చేరిన వైసీపీ నాయకులు



8లో

ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆధ్వర్యంలో 300 మంది ముస్లిం సోదరులు చేరిక

### బృహత్ ప్రణాళికపై సలహాలు,

# సూచనల స్వీకరణ గడువు పెంపు

## వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్



విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 28, ప్రభాతవార్త

వీఎంవిడిఎ మాస్టర్ ప్లాన్‌పై సలహాలు సూచనలు, స్వీకరణకు జూలై 17 వరకు అవకాశం కల్పించడం జరిగిందని వీఎంఆర్డీయే చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ తెలిపారు. అనకాపల్లి, పాయకరావు పేట ప్రాంత సామాన్య ప్రజానీకం కోసం జూన్ 30, జూలై 1 తేదీల్లో అనకాపల్లి ఆర్‌డిఓ కార్యాలయంలో మాస్టర్ ప్లాన్‌పై సలహాలు, సూచనలు స్వీకరణ జరుగుతుందని తెలిపారు. విజయనగరం, ఎస్.కోట, నెల్లిమర్ల, గజపతి నగరంకు చెందిన సామాన్య ప్రజానీకం కోసం జూలై 14, 15 తేదీల్లో విజయనగరం కలెక్టరేట్‌లో మాస్టర్ ప్లాన్ పై సలహాలు, సూచనలు 8వ పేజీలో

### విద్యా వ్యవస్థ బలోపేతానికి

# ప్రభుత్వ ప్రాధాన్యం

## డిగ్రీ కాలేజీ భవనానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే గంటా



విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 28, ప్రభాతవార్త

విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆనందపురంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి శనివారం భూమి పూజ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. 2014-19 మధ్యలో తాను విద్యా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం నుంచి పీఎం ఉషా పథకం కింద రూ.4.5 కోట్లు మంజూరు చేయించానని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయంలో కాలేజీ నిర్మాణం దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. డిగ్రీ కాలేజీ భవన నిర్మాణం ఏడాదిలోగా పూర్తి చేసుకుని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి అందులో తరగతులు జరగాలని ఆకాంక్షించారు. రాజకీయాలకు అతీతంగా ఆనందపురం ప్రజలు కాలేజీని నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టాలన్నారు. కాలేజీ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని సూచిస్తూ.. నిర్మాణంలో అదనపు నిధులు అవసరమైతే దాతలు, పరిశ్రమల సి.ఎస్.ఆర్. నుంచి సమకూర్చుతానని హామీ ఇచ్చారు. విద్యా శాఖ మంత్రిగా నారా లోకేష్ చేపడుతున్న విద్యా సంస్కరణలను మేధావులు సైతం ప్రశంసిస్తున్నారని తెలిపారు. కేజీ నుంచి పీజీ వరకూ విద్యా సంవత్సర క్యాలెండర్ ముందుగానే ఇవ్వడం వల్ల విద్యార్థులు, టీచర్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవడానికి వీలుగా ఉంటుందన్నారు. టీచింగ్ వ్యవస్థను పటిష్టం చేయడానికి మెగా డీఎస్సీ ద్వారా 16,437 పోస్టులు భర్తీ చేస్తున్నామని 8వ పేజీలో

# జగన్నాథ స్వామికి పట్టువస్త్రాలు సమర్పణ



విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 28, ప్రభాతవార్త

శ్రీ సంపత్ వినయగర్ దేవాలయం వారు శనివారం స్వామి వారి తరుపున టర్నర్ చౌల్ట్రీ కల్యాణ మండపంలో వేంచేసి యున్న శ్రీ సుదర్శన, సుభద్ర, బలరామ సమేత శ్రీ జగన్నాథ స్వామి వారికీ మత్యావతారం సందర్భంగా పసుపు కుంకుమలు, కొబ్బరికాయ, అరటిపండ్లు, తులసీ మాల, పూలదండలు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబెర్ టి. ఆర్. చోళన్ మరియు ఆలయ సహాయ కమిషనర్ అండ్ కార్యనిర్వాహణాధికారి డి.వి.వి ప్రసాద్ రావు, సిబ్బంది డి ఎస్ ప్రసాద్, జి. గోవింద రెడ్డి తో కలసి సమర్పించుట జరిగింది.

# అవినీతికి పాల్పడితే కఠిన చర్యలే

పారదర్శకంగా విధులు నిర్వర్తించండి -శాంతి భద్రతలు పూర్తిగా అదుపులో ఉండాలి -ఉమెన్ సేఫ్టీకు ప్రధమ ప్రాధాన్యత ఇవ్వాలి -అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా నివారించండి -క్రైమ్ రేటు తగ్గించేందుకు నిఘా మరింత పటిష్టం కావాలి -విజిబుల్ పోలీసింగ్, పీకేట్, అవసరం మేరకు డికొయ్ టీంలను ఏర్పాటు చేయాలి -ఈవ్ టీజింగ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ లపై దృష్టి పెట్టి చర్యలు చేపట్టండి -గంజాయి కార్యకలాపాలు లేకుండా చూడండి -రివ్యూ మీటింగ్‌లో విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి





8లో

## నర్సీపట్నం అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

7వ తరువాయి ..



మారిసిపట్టికి చెత్త నిర్మూలనకు అవసర మైన సదుపాయాలు ఇప్పటి వరకు అందు బాటులోకి రాలేదని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో నిధులను అనవసర పనులకు వాడుతూ, అవినీతికి పాల్పడిన విషయాలను స్పీకర్ వివరించారు. తహ శీల్దారు కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాల యం వరకు చేపట్టిన కాలువ పనుల్లో జరి గిన అవినీతిపై విజిలెన్స్ విచారణ కోరగా, కోటి రూపాయల అవినీతి బయటపడిందని, సంబంధిత కాంట్రాక్టర్ వద్ద నుంచి రికవరీ చేయాలని ఆదేశించగా ఇంకా పూర్తవలసి ఉందన్నారు. ప్రస్తుతం పెద్దాపురం మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన జంపా సురేంద్రను నర్సీపట్నానికి తీసుకువచ్చి ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. ఉత్తరవాహినిలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేసి చెత్తను తరలించే చర్యలు తీసుకున్నట్లు వివరించారు. జిందాల్ సంస్థకు ఇప్పటివరకు 400 టన్నుల చెత్తను తరలించామని, ఆ సంస్థ విద్యుత్ తయారీలో దీనిని వినియోగిస్తుందని తెలిపారు. తాజాగా రూ.52 లక్షలతో కొత్త చెత్త వాహనం, రూ.30 లక్షలతో రెండు ట్రాక్టర్లు, రూ.8 లక్షలతో తోపుడు బండ్లు, డస్ట్‌బిన్‌లు కొనుగోలు చేసినట్లు తెలిపారు. కాలువల్లో చెత్త తొలగింపుకు జేసీబీ కొనుగోలు చేయనున్నట్లు చెప్పారు. టీడీపీ అధికారంలోకి వచ్చినప్పుడు 60 శాతం వీధి లైట్లు పనిచేయని స్థితిలో ఉండగా, ఇప్పటి వరకు 1,750 వీధి లైట్లు ఏర్పాటు చేశామని వివరించారు. ప్రస్తుతం డంపింగ్ యార్డులో ఉన్న 6,300 టన్నుల చెత్తను జిందాల్‌కు పంపించే ప్రక్రియ కొనసాగు తోందన్నారు. తాగునీటి సమస్యపై స్పందించిన స్పీకర్ గతంలో మంజూరు అయిన 142 కోట్ల ప్రాజెక్టు నిర్వహణ చెందిన నేపథ్యంలో సీఎం చంద్రబాబు సహకారంతో రూ.166 కోట్లతో ప్రాజెక్టును కొనసాగిం చేందుకు ప్రతిపాదనలు మంజూరు చేయించామని తెలిపారు. రెండు సంవత్సరాల్లో ఈ పనులు పూర్తవుతా యన్నట్లు చెప్పారు. మినరల్ గ్రాంట్, 15వ ఆర్థిక సంఘం నిధులు, పుడా నిధులతో కలిపి ఏడాదిలో రూ. 14.11 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఇదే సమయంలో గత వైసీపీ పాలకులు మున్సిపాలిటీకి ఎంత నిధులు తీసుకువచ్చారో ప్రజలకు సమాధానం చెప్పాలని స్పష్టంచేశారు. విద్యుత్ లేని సమయంలో 20 సెంటర్లలో సోలార్ లైట్లు ఏర్పాటు చేసేందుకు, నర్సీపట్నం మున్సిపాలిటీలో ఉన్న ఏడు స్మశానాలు అభివృద్ధి చేశామని, మిగిలినవాటిని త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, మున్సిపల్ చైర్మన్ బోడపాటి సుబ్బలక్ష్మి, ఆర్డీవో వివి రమణ, ఎమ్మార్వో రామారావు, మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర, వార్డ్ కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాలనపై కనీస పరిజ్ఞానం లేని వ్యక్తి జగన్

విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 28, ప్రభాతవార్త

పరిపాలనపై కనీస పరిజ్ఞానం లేని జగన్ ముఖ్యమంత్రి కావడం రాష్ట్ర ప్రజల దురదృష్టం అని మంత్రి పార్థసారథి అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్, వైసీపీ నాయకులు వ్యవరిస్తున్న తీరు చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. వైసీపీ వలన రాష్ట్రం ఎంత నష్టపోయిందో అందరికి తెలుసునని, గత ఐదేళ్లలో వైసీపీ ఎంత విధ్వంసం చేసిందో ప్రజలు చూసా రని అన్నారు. సీఎం చంద్రబాబు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి కృషి చేస్తున్నారని విశాఖకు త్రాగునీరు సమస్య ఉందని అంటున్నారని, దీనికి కారణం జగన్ కాదా అని ప్రశ్నించారు. పోలవరం పూర్తి అయితే విశాఖకు పుష్కలంగా త్రాగునీరు అందేదని, జగన్, వైసీపీ నాయకులు విశాఖలో ఇంటింటికి వెళ్లి క్షేమాపణ కోరాలని అన్నారు. గతంలో చంద్రబాబు ప్రారంభించిన ఇరిగేషన్ ప్రాజెక్టులను జగన్ ఆపేశారని గుర్తు చేశారు. టిడ్కో ఇల్లు లబ్దిదారులకు ఇవ్వకుండా చేశారని, మూడు రాజధానులు పేరుతో నాటకం ఆడారని అన్నారు. విశాఖలో విలువైన భూములను కొల్లగొట్టారని, రుషికొండలో విధ్వంసం చేశారని విమర్శించారు. పరిపాలన పై కనీస పరిజ్ఞానం లేని వ్యక్తి జగన్ అని, 80 ప్రభుత్వ పథకాలను జగన్ ఆపేశారని అన్నారు. రాష్ట్ర ప్రజలకు జగన్ ఏం చేశారో చెప్పాలని, జగన్ ప్రజాస్వామ్యం డెఫినిషియన్ ను మార్చేశారని, జగన్‌ను ప్రజలు నిలదీయాలని, వైసీపీ రీకాల్ బాబు అంటున్నారని, జగన్‌ను రీకాల్ చెయ్యాలని అన్నారు. పంచాయతీ నిధులను సర్పంచ్ లకు తెలియకుండా జగన్ వాడుకున్నారని, సీఎం చంద్రబాబు రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పుతుంటే వైసీపీ నాయకులు రెచ్చగొట్టే విధంగా వ్యవరిస్తున్నారని, జగన్ లాంటి వ్యక్తులు సమాజంలో ఉండటం దురదృష్టకరమని అన్నారు. అసెంబ్లీకి రాని జగన్ ప్రజాస్వామ్యంలో ఎలా అవుతారని ప్రశ్నించారు. అందరి అభిప్రాయం మేరకు ఋషికొండ భవనాలు పై నిర్ణయం తీసుకుంటామని, పర్యాటక పరంగా ఋషికొండ భవనాలను వినియోగించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందని చెప్పారు.

### జగన్ రాజకీయాలలో ఉండడానికి అనర్హుడు - ఎమ్మెల్యే గంటా

జగన్ రాజకీయాలలో ఉండడానికి అనర్హుడని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. జగన్ 175 నియోజకవర్గాల ఇంఛార్జిలు సమావేశంలో అన్ని అవాస్తవాలే మాట్లాడారని అన్నారు. వైసీపీ రీకాల్ బాబు అని ఓ కార్యక్రమానికి తెరలేపారని, అన్యాయానికి, అక్రమాలకు బ్రాండ్ అంబాసిడర్ జగన్ అని, జగన్ రాజకీయాలలో ఉండటానికి అనర్హుడని అన్నారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలలో 80 శాతం అమలు చేశారని, జగన్‌కు, వైసీపీ నాయకులకు దమ్ము ఉంటే కూటమి హామీలు అమలు, గతంలో మీరు ఇచ్చిన హామీలు అమలు పై మేము చర్చకు సిద్ధం అని సవాల్ విసిరారు. నాసిరకం మద్యం సరఫరా చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారని, జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను మోసం చేశారని అన్నారు. జగన్ ఇచ్చిన ఏ హామీని వంద శాతం అమలు చేయలేదని, ఎన్నికలకు ముందు కూటమి ఇచ్చిన హామీలను నెర వేర్చుతున్నామని తెలిపారు. జగన్ రీకాల్ బాబు అంటే ప్రజలు నవ్వుతున్నారని, క్విట్ పాలిటిక్స్ జగన్ అనే నినాదాన్ని మేము ఇస్తున్నామని అన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జీ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జనసేనలో చేరిన వైసీపీ నాయకులు

విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 28, ప్రభాతవార్త



దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం జనసేన పార్టీలో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో చేరారు. 35 వ వార్డుకు చెందిన స్క్రాప్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జాంగీర్ 300 మంది ముస్లిం నాయకులతో భారీ బైక్ ర్యాలీగా పార్టీ కార్యాలయం తరలివచ్చారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ జనసేన పార్టీ కండువా వేసి వారిని సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిజాయితీ, నిబద్ధత పార్టీలోకి చేరడానికి ఆకర్షితులైనామని ముస్లిం నేతలు తెలిపారు. జనసేన పార్టీ నగర అధ్యక్షులు సి.హెచ్.వంశీ కృష్ణ శ్రీనివాస్ సమక్షంలో జనసేన నాయకులు హీరా ఆధ్వర్యంలో 35వ వార్డ్‌కు చెందిన వైసీపీ నాయకులు జాంగీర్ (స్క్రాప్ డీలర్స్ అసోసియేషన్ ప్రసిడెంట్) తన అనుచరులతో బాషా సాహెబ్, బాషు బాయ్, సమీద్ ఖాన్, దాదా షబ్, కుదుష్ భాయ్, సలమా, సీతార, గౌస్య, అయేషా, మొదలగు 300 మంది వైసీపీ నాయ కులు సీతంపేటలో గల జనసేనపార్టీ నగర కార్యాలయం నందు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనం తరం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. భవిష్యత్తులో దక్షిణ నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి పనులు, సేవ కార్యక్రమాలకు చెపడతామని అన్నారు. భవిష్యత్తులో సౌత్ నియోజక వర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. 39వ వార్డ్ కార్పొరేటర్ షాదిక్ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ చేసే అభివృద్ధి పనులకు, సేవ కార్యక్రమాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా ఈ జనసేనపార్టీలో చేరుతున్నారని తెలిపారు. 35వ వార్డ్ జనసేన నాయకులు బొగ్గ శ్యామ్, మాజీ కార్పొరేటర్ గుల్లిపల్లి ఆనంద్, వార్డ్ ఇంచార్జి కోసూరి శ్రీనివాస్, రఘు, సతీష్, గుణ, రూపా, అశోక్, శ్రీను, సంజీవ, షన్ను, ముజీబ్ ఖాన్, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## 'పవర్'ఫుల్ ఆంధ్రప్రదేశ్‌గా అడుగులు

7వ తరువాయి ..

కూడా పవర్ కట్ లేకుండా విద్యుత్ సరఫరా చేయడం వెనక ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి కారణమని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్ఈ శ్యాం బాబు, డిఈ పోలాక్ శ్రీనివాస్, ఏడిఈ రామ నాయుడు, ఏఈ నాగేశ్వరరావు, కార్పొరేటర్లు డివి రమేష్, బి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## టీడీఆర్‌ల మంజూరుకు కమిటీ నియామకం కాలయాపనకే..

విశాఖపట్నం, జూన్ 28, ప్రభాతవార్త

జీవీఎంసీ లో 2012 నుంచి2017వరకు రోడ్ల విస్తరణలో తమ భూములను ఆస్తులను కోల్పోయిన భూ నిర్వాసిత యజమానులకు జీవో 168 ప్రకారం 293 టీడీఆర్‌లను మంజూరు చేసినట్లు ప్రభుత్వం తెలిపింది. బిఆర్ టిఎస్ రోడ్డు విస్తరణలో భాగంగా 2012లో నాయుడు తోట జంక్షన్‌లో 6, వేపగుంట జంక్షన్ నుంచి గోసాల జంక్షన్ వరకు 2017లో 69, గోసాల జంక్షన్ నుంచి హనుమంతువాక జంక్షన్ వరకు 2017లో 218 మందికి టీడీఆర్‌లు మంజూరు చేశారు. తాజాగా కమిటి నియమించడంపై లబ్ధిదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. టిడిఆర్లు మంజూరు చేయడానికి కమిటీ నియమకం కాలయాపనే జరుగుతుందన్నారు. గతంలో మాదిరిగా టీడీఆర్లు వెంటనే జారీ చేయాలని వారంతా డిమాండ్ చేస్తున్నారు. 168 జీవో ప్రకరాం గతంలో ఇచ్చిన విధంగా తమ కదా 4రెట్లు టిడిఆర్ బాండ్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం కొత్తగా కమిటీలు పేరుతో లబ్దిదారులను ఇబ్బందులకు గురి చేసేలా చేస్తుందన్నారు. సింహాచలం రోడ్డు విస్తరణలో స్థలాల పోయిన యాజమానులకు టిడిఆర్ సర్టిఫికెట్లు మంజూరు చేసేందుకు రాష్ట్ర పట్టణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి పలువురు ప్రజాప్రతినిధులు విజ్ఞప్తులు మేరకు నూతన కమిటీని ఈనెల 17న నియమిస్తూ మెమెఅను విడుదల చేశారు. సింహాచలం బిఆర్ టిఎస్ కారిడార్‌లో దీర్ఘకాలికంగా రోడ్లు విస్తరణలో పెండిరగ్లో ఉన్న అభ్యన్స్‌లో ఉన్న 289 టిడిఆర్ బాండ్లను మంజూరు చేసేందుకు పలువురు అధికారులతో కమిటీని ప్రభుత్వం నియమించింది. సిడిఎంఈ కమిషనర్ దేవదాయ శాఖ కమిషనర్, జీవీఎంసీ కమిషనర్, న్యాయశాఖ అదనపు కార్యదర్శి, టౌన్‌ప్లానింగ్ డ్కెరెక్టర్, జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ తో కూడిన కమిటిని ప్రభుత్వం నియమించిన విషయం విధితమే

## అవినీతికి పాల్పడితే కఠిన చర్యలే

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

పారదర్శకంగా విధులు నిర్వర్తించాలనీ, అవినీతికి పాల్పడితే ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు చేపడతామని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి పోలీస్ అధికారులకు హెచ్చరించారు. శనివారం కాన్ఫరెన్స్ హాల్లో ఆయన పోలీసు ఉన్నతాధికారులతో కలిసి ఏడీసీపీలు నుండి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రతి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ల పనితీరును పరిశీలించారు. విశాఖ నగరంలో శాంతిభద్రతలు పూర్తి అదుపులో ఉండాలే పనిచేయాలని సూచించారు. యాక్టీవ్‌గా ఉన్న రౌడీ షీటర్లు,వారిపై పెడుతున్న నిఘా చర్యలను ఆరా తీశారు, నమోదు చేసిన ఎన్డిపిఎస్ కేసు వివరాలను సమీక్షించారు. విశాఖ నగరం మీదుగా ఎన్డిపిఎస్ రవాణా జరగకుండా పూర్తిగా నిరోధించాలని తెలిపారు. అలాగే ట్రాఫిక్, క్రైమ్, లా అండ్ ఆర్డర్ లకు నిర్వహించిన రివ్యూ మీటింగ్‌లో ఆయా విభాగాల పనితీరును సీపీ పూర్తిగా సమీక్షించారు. లాంగ్ పెండింగ్ కేసుల వివరాలను,అలా ఉండడానికి గల గల కారణాలు తెలుసుకొని ప సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు, కోర్టు తీర్పు వెలువరించిన కేసుల వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు తాను ఇచ్చిన ఫోన్ నంబరు కు వచ్చిన ఫిర్యాదులు ఆదర్శంగా పలు సమస్యాత్మక ప్రాంతాలను తెలియజేసి, ఆయా ప్రాంతాలకు సంబంధించిన స్టేషన్ ఎస్.హెచ్.ఓలతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతీ స్టేషన్ పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా పూర్తిగా నివారించాలన్నారు. నిర్మానుష్యప్రాంతాలను, సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలిస్తూ విజిబుల్ పోలీసింగ్, పికేట్, అవసరం మేరకు డికొయ్ టీంలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శాంతి భద్రతలు పూర్తి అదుపులో ఉండాలన్నారు. గంజాయి ఎక్కడా ఉండరాదని, ఈవ్ టీజింగ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ వంటి ఏ స్టేషన్ పరిధిలోనూ చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు అదనంగా వెహికల్, మెన్ ఇతర అవసరాలు ఏమైనా ఉన్నచో తనకు తెలియజేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్న తీరును తెలుసుకున్నారు.. అధికారులు ఫిర్యాదుదారులతో ప్రవర్తిస్తున్న తీరుపై ఆరా తీశారు. పోక్సో కేసుల పైన ఆరా తీశారు. క్రైమ్ రేటు తగ్గు ముఖం పట్టేలా రాత్రి పూట నిఘా మరింత పటిష్టం చేయాలనీ తెలిపారు. విఎంఎస్(విజిటర్స్ మానిటరింగ్ సిస్టమ్) ను పూర్తిగా లా అండ్ ఆర్డర్, క్రైమ్ సిబ్బంది వినియోగిస్తూ నిందితులను మరింత వేగముగా గుర్తించాలని తెలిపారు. సైబర్ క్రైమ్ పై మరింత బలోపేతం చేసే చర్యలపై చర్చించారు. ప్రజలకు పూర్తి అవగాహన అయ్యేలా మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. పలు కొత్త సాఫ్ట్ వేర్‌లను తీసుకొని వినియోగించాలని సూచించారు. ఉమెన్ సేఫ్టీకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మహిళల పైన వేదింపులు, మహిళ మిస్సింగ్ సంబంధిత కేసులలో జాప్యం లేకుండా తక్షణమే స్పందించి ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో వారితో వ్యవహరించాలన్నారు. పోక్సో కేసుల పైన ఆరా తీశారు. కోర్టు కేసులలో ఎటువంటి జాప్యం లేకుండా, కన్విక్షన్ పడే కేసులు సంఖ్య పెరిగే విధంగా చేయుటకు, అధికారులు, సిబ్బంది సందేహాలను నివృత్తి చేసేందుకు కృషి చేయాలి అన్నారు. లోక్ అధాలత్ నందు గతంలో కంటే మరిన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఆహ్వానించి పలు న్యాయ సంబంధిత అంశాలపై పరస్పరం చర్చించి, పోలీసు అధికారులు పలు న్యాయ సంబంధిత అంశాలలో తమ సందేహాలను పబ్లిక్ ప్రాసిక్యూటర్లను అడిగి నివృత్తి చేసుకున్నారు. వచ్చే నెల నిర్వహించబోవు రివ్యూ మీటింగ్ నందు ప్రతి పోలీస్ స్టేషన్ గత నెల కంటే మెరుగ్గా, క్రైమ్ తగ్గు ముఖం పట్టే విధముగా పోలీసింగ్ ఉండాలని తెలిపారు. నగర పోలీసు అధికారులు, సిబ్బంది పూర్తి పారదర్శకముగా తమ విధులు నిర్వర్తించాలని, విధులలో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, అధికార దుర్వినియోగానికి పాల్పడినా, అవినీతికి పాల్పడినా తక్షణమే వారిపై కఠిన చర్యలు ఉంటాయనీ తెలిపారు. ఈ సమావేశంలో డి.సి.పి-1(ఎల్ అండ్ ఓ) అజితా వేజెండ్ల, డి.సి.పి(క్రైమ్స్) కే.లతా మాధురి, నగర ఏ.డి.సి.పిలు, ఏ.సి.పిలు, స్టేషన్ ఎస్.హెచ్.ఓలు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బృహత్ ప్రణాళికపై సలహాలు,

7వ తరువాయి ..

స్వీకరణ జరుగుతుందని తెలిపారు. మిగిలిన రోజుల్లో విశాఖ విఎం ఆర్‌డిఎ కార్యాలయంలోని 3వ అంతస్తులో మాస్టర్ ప్లాన్‌పై సలహాలు, సూచనలు అందించాలని కోరారు. విఎంఆర్‌డిఎ పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మాస్టర్ ప్లాన్‌పై సలహాలు, సూచనలు ఆన్లైన్, ఆఫ్లైన్‌లో అందించవచ్చని తెలిపారు.

## విశాఖ నగరంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి : కె.కె.రాజు



విశాఖపట్నం, జూన్ 28, ప్రభాతవార్త

జి.వి.ఎం.సి తాగునీటి విభాగంలో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాలు పెంపు అమలు చేయాలంటూ కార్మికులు ఎప్పటికప్పుడు సమ్మెబాట పడుతున్నారు. దీంతో విశాఖ నగరంలో తాగునీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది విశాఖ నగరంలో ప్రజలు తాగు నీటి కోసం చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఇలా ధర్నాలు చేస్తున్న ప్రతిసారి కొన్ని ప్రాంతాల్లో పర్మినెంట్ ఉద్యోగులతో కొంతమేర నీటి సరఫరా జరుగుతున్నప్పటికీ, అది అరకొరగానే ఉండటంతో అనేక ప్రాంతాల్లో ప్రజలు తాగునీటి కోసం రోడ్ల మీదకు వచ్చి నిరసనలు, ఆందోళనలు చేస్తున్నారు. ముఖ్యంగా కొండవాలు ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. జీవీఎంసీ తాగునీటి విభాగంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలకు శాశ్వత పరిష్కారం అయ్యే విధముగా పూర్తి స్థాయిలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అదే విధంగా నగర ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుచున్నాను.

## రూ.8కోట్లతో ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ, రోబోటిక్ ల్యాబ్స్

### 25వేల మంది విద్యార్థులకు ప్రయోగాత్మక శిక్షణ -భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, జూన్ 28, ప్రభాతవార్త



సెయింట్ సాఫ్ట్ వేర్ కంపెనీ చెందిన సైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రోబోటిక్&్స ల్యాబ్స్ ఏర్పాటు చేయనున్నటు&్ల భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. సైల్ ఫౌండేషన్ ఏఐ ల్యాబ్స్ నిర్వహణ భాగస్వామి గణ్రష్, సిఎస్ఆర్ ఫౌండేషన్ ఫైనాన్నస మేనేజర్ పివిఎస్ శర్మలతో కలిసి శనివారం ఎంవిపి కాలనీలోని ఆయననివాసంలో మీడియా తో మాట్లాడారు. రూ.8కోట్ల ఖర్చుతో జిల్లాలో 50 ప్రభుత్వ పాఠశాలల్లో 25వేల మంది 7నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఏఐ, రోబోటిక్స్‌లో ప్రయెఆగాత్మకంగా శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. భీమిలి నియెఆజకవర్గంలో 28 పాఠశాలల్లో వచ్చే నెల రెండవ వారంలో ఈకార్యక్రమాన్ని ప్రారంభించనున్నామని పేర్కొన్నారు. శిక్షణ ఫలితాలు చూసి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని సెయింట్ చైర్మన్ మెఆహన్‌రెడ్డి ఆలోచనచేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు జాతీయ స్దాయిలో పోటీ పడే విధంగా విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకువస్తున్నారని చెప్పారు. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేసి, 67 లక్షల మంది విద్యార్థులకు రూ.10వేల కోట్లు ఇచ్చామన్నారు. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుకునేలా అకడమిక్ క్యాలెండర్ ప్రకటించామని తెలిపారు.



## రేంజ్‌లో ఎఎస్సైలకు ఎస్సైలుగా పదోన్నతి

### విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి ఉత్తర్వులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖపట్నం రేంజ్ పరిధిలో నలుగురు ఎఎస్సైలకు ఎస్సైలుగా ప్రమోషన్స్ కల్పిస్తూ విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రమోషన్స్ పొందిన వారిలో బి.సురేష్‌ను పార్వతీపురం మన్యం జిల్లాకు కేటాయించగా డి.సత్యారావును శ్రీకాకుళం జిల్లాకు కేటాయించారు. కి.శ్రీనివాసరావు, సర్దార్ ఖాన్‌లను విజయనగరం జిల్లాకు కేటాయిస్తూ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రమోషన్స్ పొందిన ఏఎస్సైల ను రేంజ్ డిసీజీ అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సైగా ఉద్యోగౌన్నతి వారిలో భోగాపురం పోలీసు స్టేషన్ నందు ఏఎస్సైగా పని చేస్తున్న సర్దార్ ఖాన్ కూడా ఉన్నారు. ప్రమోషన్ పొందిన సర్దార్ ఖాన్ జూన్ 28న రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి రేంజ్ పోలీసు కార్యాలయంలో కలవగా, ఆయన అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఐ సర్దార్ ఖాన్ ఈ నెల 30న ఉద్యోగ విరమణ చేయనుండడంతో విజయనగరం జిల్లాకు కేటాయిస్తూ, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ వద్ద రిపోర్టు చేయాల్సిందిగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 1982 సం.లో పోలీసుశాఖలో కానిస్టేబుల్‌గా విధుల్లో చేరిన సర్దార్ ఖాన్, 2009 సం.లో ఏఎస్సై గాను, 2025 సం.లో ఎస్సైగా ప్రమోషన్స్ పొందారు.

## కూర్మావతారంలో దర్శనమిచ్చిన జగన్నాధుడు

అనకాపల్లి, జూన్ 28, ప్రభాతవార్త



గవరపాలెం అగ్రిమరిచెట్టు వద్ద కొలువైన శ్రీ సుభద్రా బలభద్ర సమేత జగన్నాథ్ స్వామివారి రథయాత్ర మహెూత్సవ భాగంగా గూడ్స్ రోడ్ వద్ద ఉన్న ఇంద్రజమ్మ హాలు వద్ద కొలువైన సుభద్రా బరభద్ర జగన్నాథ స్వామి వారు శనివారం భక్తులకు కూర్మావతారంలో దర్శనమిచ్చారు. ఆలయ మండపంలో బొండ ప్రమీల ఆధ్వర్యంలో సుందరా కాండ పారాయణం జరిగింది. ఈ కార్యక్రమం ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ దాడి బుజ్జి, ఆలయ కార్య నిర్వ హణ అధికారి బి మురళీ, ఆలయ కమిటీ ధర్మకర్తలు. బుద్ధ ఆదిలక్ష్మి, యల్లబిల్లి ధనలక్ష్మి, కాంద్రేగుల మహాలక్ష్మి, పేకేటి తులసి, భుగాతా కోటేశ్వరరావు, యండపల్లి చంద్రశేఖర్, మంగళపల్లి వివి సుబ్రహ్మణ్యం, బోడ్డేడ వెంకట చలపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థ బలోపేతానికి..

7వ తరువాయి ..

చెప్పారు. యోగాంధ్ర గిన్నిస్ రికార్డుతో విశాఖపట్నం ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని.. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పాఠ్యాంశాల్లో యోగాను ఒక సబ్జెక్టుగా ప్రవేశపెట్టాలని భావిస్తున్నామని వెల్లడించారు. డిగ్రీ కాలేజీ నిధులు మురిగిపోయే ప్రమాదముందని చెప్పిన వెంటనే ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పందించి జిల్లా కలెక్టర్, రెవిన్యూ అధికారులతో మాట్లాడి కేవలం రెండు నెలల్లో 5 ఎకరాల భూమిని మంజూరు చేయించారని డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి.శ్రీవాణి కృతజ్ఞతలు తెలియజేశారు. గంటా నారాయణమ్మ పేరిట డిగ్రీ కాలేజీలో లైబ్రెరీ భవనాన్ని నిర్మిస్తానని స్థానిక నాయకుడు ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ ప్రకటించారు. కార్యక్రమంలో తర్లువాడ సర్పంచ్ బి.ఆర్.బి. నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు తాత్రాజు అప్పారావు, ఎంపీపీ మజ్జి శారద, మీసాల సత్యనారాయణ, గాడు వెంకటప్పడు, కోరాడ రమణ, కాళ్ల నగేష్ కుమార్, డి.ఎ.ఎన్. రాజు, లొడగల అప్పారావు, గంటా నూకరాజు, బమ్మిడి ఉమ, మొల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.


వార్త CLASSIFIEDS

CHANGE OF NAME

★ నేను, అంబవరం శివకేశవ రెడ్డి S/o. దివంగత అంబవరం పిచ్చిరెడ్డి, R/o ప్లాట్ 302, యక్ష స్క్వేర్, బోయపాలెం, VSKP, A.P., 531163 నా జీవిత భాగస్వామి పేరు అంబవరం సుబ్బరత్నం కాని సుబ్బరాణమ్మ అంబవరం అని తప్పుగా పేర్కొనబడిందని ఇందుమూలంగా తెలియజేస్తూ ఇక నుండి నా జీవిత భాగస్వామిని అంబవరం సుబ్బరత్నం అని పిలవబడును.
(Ro.No.12048)

MISSING

★ వన్నె కోటేశ్వరరావు, S/o. V. చంద్రరావు ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం. 1748/1999 AU అవుట్ గేట్ నుండి NAD కి ప్రయాణిస్తున్నప్పుడు పోయింది. ఎవరైనా దొరికితే దయచేసి ఫోన్ నెం.: 9908856767కు క్రింద తెలియజేయండి.
(Ro.No.12056)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank (భారత ప్రభుత్వరంగ సంస్థ)
అసెట్ రికవరీ మానిటరింగ్ బ్రాంచ్, డి.నెం.30-15-169, 1వ అంతస్తు, కె.ఎస్.టవర్, సరస్వతి పార్క్ దగ్గర, విశాఖపట్నం-530020 (ఏపీ). ఇ-మెయిల్ : CS8333@pnb.co.in

ఉద్దేశించిన అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8 (6)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4) ప్రకారం నోటీసు)

వీరికి :
1. M/s కమల్ కాఫీ వర్క్స్, డి నెం.30-11-11/1D, కమల్ నివాస్, లక్ష్మీ స్ట్రీట్, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020.
2. శ్రీ ఎస్. కమల్ కుమార్, తండ్రి : శ్రీ సుదియా రామారావు, ఇందు ఎన్‌క్లేవ్, డి నెం.45-58-17, నరసింహనగర్, విశాఖపట్నం-530024.
3. శ్రీ ఎస్. రామారావు, ఇందు ఎన్‌క్లేవ్, డి నెం.45-58-17, నరసింహనగర్, విశాఖపట్నం-530024.
4. శ్రీమతి ఎస్. హరిణి, భర్త : శ్రీ సుదియా కమల్ కుమార్, ఇందు ఎన్‌క్లేవ్, డి నెం.45-58-17, నరసింహనగర్, విశాఖపట్నం-530024.

డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూర్డు ఆస్తుల అమ్మకం గురించి

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువసంతకందారు/సర్కిల్ ఆఫీస్ విశాఖపట్నం - జారీ చేసిన 01.10.2024 నాటి నోటీసు మరియు తేది. 03.02.2025 & 06.02.2025 న దిగువ తెలిపిన ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు దిగువ సంతకందారు జారీ చేసిన తేది. 03.02.2025 & 06.02.2025 నాటి స్వాధీనత నోటీసును కూడా చూడుము.

1. (ఎ) విశాఖపట్నం, లంకెలపాలెం, పరవాడ మండలం, రావాడ గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.18 భాగం వద్ద విస్తీర్ణం ఎకరా 0-60.8 సెంట్లులోని భూమి శ్రీ ఎస్. కమల్ కుమార్ గారికి చెందినది. సేల్ డీడ్ నెం.948/2016, తేది.28.03.2016 ప్రకారం హద్దులు : తూర్పు : ఎల్లపు రఘురామ్ (విక్రేత) ఈరోజు సుదియా కమల్ కుమార్ (వెండీ) కి భూమిని విక్రయించారు, దక్షిణం : ఇతరులకు చెందిన భూమి, పడమర : ఇతరులకు చెందిన భూమి, ఉత్తరం : గెడ్డ.

(బి) విశాఖపట్నం, లంకెలపాలెం, పరవాడ మండలం, రావాడ గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.18 భాగం వద్ద విస్తీర్ణం ఎకరా 0-39.2 సెంట్లులోని భూమి శ్రీ ఎస్. కమల్ కుమార్ గారికి చెందినది. సేల్ డీడ్ నెం.949/2016, తేది.28.03.2016 ప్రకారం హద్దులు : తూర్పు : రోడ్డు, దక్షిణం : ఇతరులకు చెందిన భూమి, పడమర : ఎల్లపు రఘురామ్ (విక్రేత) ఈరోజు సుదియా కమల్ కుమార్ (వెండీ) కి భూమిని విక్రయించారు, ఉత్తరం : గెడ్డ.

2. శ్రీకాకుళం జిల్లా, పలాస మండలం, కాశీబుగ్గ యస్ఆర్ఓ, చినంచల పంచాయితీ, గోదావరిపురం గ్రామం, సర్వే నెం.87 భాగం వద్ద విస్తీర్ణం ఎ. 4.00 సెంట్లు స్థలంతో అందులోని ఫ్యాక్టరీ షెడ్, శ్రీ ఎస్. కమల్ కుమార్ గారికి చెందినది. సేల్ డీడ్ నెం.1776/2017 ప్రకారం హద్దులు : తూర్పు : సుదియా ఇందిరకు ఈ రోజు అమ్మిన భూమి, దక్షిణం : తమ్మినాన ముకుందరావు, సీతన్న & పైడి విశ్వనాథం తదితరుల యొక్క భూమి (మానవారి), పడమర : రోడ్డు, ఉత్తరం : కాశి దండాసి, బమ్మిడి పుందరీరావు, గోవిందరావు, చిన్నారావు మొదలగు వారి యొక్క భూమి (మానవారి).

దీనికి సంబంధించి, పైన పేర్కొన్న నోటీసులలో తెలిపిన విధంగా రూ.74,53,226.36 (అక్షరాల డెబ్బై నాలుగు లక్షల యాభై మూడు వేల రెండు వందల ఇరవై ఆరు రూపాయల ముప్పై ఆరు పైసలు మాత్రమే) బకాయిలను తాజా వడ్డీ మరియు ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు మరియు ఆ తర్వాత వాటిని సంరక్షించడానికి దిగువ సంతకందారు చేసిన ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు చెల్లించి, దిగువ సంతకందారు నుండి పైన పేర్కొన్న ఆస్తులను విడిపించుకోమని ఇందుమూలముగా మిమ్మల్ని కోరుతున్నాము. ఒక వేళ మీరు పైన పేర్కొన్న మొత్తాలను నిర్దిష్ట సమయంలోపు చెల్లించకపోతే, బకాయిలను వసూలు చేయడానికి పైన పేర్కొన్న ఆస్తులను విక్రయించడానికి మరియు పైన పేర్కొన్న చట్టం మరియు నియమ నిబంధనల ప్రకారం తగినట్లుగా భావించే ఇతర చర్యలు తీసుకోవడానికి దిగువ సంతకందారు హక్కు కలిగి ఉన్నారు.

తేది : 17.06.2025 — సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: విశాఖపట్నం — పంజాబ్ నేషనల్ బ్యాంక్



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RACPC-1, పరిపాలన కార్యాలయం,బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003. Email : sbi.05251@sbi.co.in

స్వాధీనత ప్రకటన U/S 13(4)

(రూల్-8(1) ప్రకారం) (చర/స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారము స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC - 1, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత: శ్రీ గాదెల్లి రమేష్, తండ్రి : శ్రీ బాబురావు, డి.నెం.8-45-7/17, ఎఫ్ఎఫ్-4, ఇందు రెసిడెన్సీ, విద్యా నగర్ కాలనీ, పాత సిబిఐ దగ్గర, చిన వాల్తేరు రోడ్డు, విశాఖపట్నం - 530003. (Home Loan A/c No.35249343672, Suraksha Loan A/c No.35276437231, Home Top up Loan A/c No. 40865190282) వారు తేది. 15-04-2025 నాటికి రూ.56,52,887/- (అక్షరాల యాభై ఆరు లక్షల యాభై రెండు వేల ఎనిమిది వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే) + తేది.16-04-2025 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.15-04-2025న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది మరియు తేది.26.04.2025న వార్త మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినపత్రికలలో సంక్షిప్త డిమాండ్ నోటీసు ప్రచురించబడినది.

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని తేది. 27-06-2025న స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీతకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తుల విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా తేది.15-04-2025 నాటికి రూ.56,52,887/- (అక్షరాల యాభై ఆరు లక్షల యాభై రెండు వేల ఎనిమిది వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే) + తేది.16-04-2025 నుండి భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC - 1, విశాఖపట్నం వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతల తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మరియు విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలో, వాల్తేరు వార్డు, బ్లాక్ నెం.13, చిన వాల్తేరు లే అవుట్, టి.ఎస్. నెం.లు 92 & 93, ప్లాటు నెం.78ఎ వద్ద 508 చు.గ.లు లేదా 424.75 చ.మీ.ల ఏరియా మొత్తం విస్తీర్ణంలో 403 చ.గ.లు లేదా 336.960 చ.మీ.ల మొత్తంలో 35 చ.గ.లు లేదా 29.26 చ.మీ.ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల "ఇందు రెసిడెన్సీ" అను పేరు గల అపార్ట్‌మెంట్ నాల్గవ అంతస్తు నందు 1080 చ.అ.లు (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో సహా) విస్తీర్ణంతో మరియు సెల్లార్ ఫ్లోర్ నందు 60 చ.అ.ల కార్ పార్కింగ్‌తో, ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం.112204A304243746 అసెస్మెంట్ నెం.100002/10059, డోర్ నెం.8-45-7/17తో గల నివాస యూనిట్ నెం.4 యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : పువ్వాడ సుధారాణి మరియు పువ్వాడ శాంతి గార్ల ఖాళీ భూమి, దక్షిణం : ఖాళీ భూమి, పడమర : 30 అ.ల రోడ్డు, ఉత్తరం : ప్లాటు నెం.78. కొలతలు : తూర్పు : 75.0 అ.లు లేదా 22.86 చ.మీ.లు, దక్షిణం : 58.0 అ.లు లేదా 17.68 చ.మీ.లు, పడమర : 60.0 అ.లు లేదా 18.29 చ.మీ.లు, ఉత్తరం : 77.0 అ.లు లేదా 23.47 చ.మీ.లు., నాల్గవ అంతస్తులోని నివాస యూనిట్ నెం.4కు హద్దులు: తూర్పు : నివాస యూనిట్ నెం.2, దక్షిణం : ఓపెన్ స్పేస్, పడమర : ఓపెన్ స్పేస్, ఉత్తరం : నివాస యూనిట్ నెం.3.

తేది : 27-06-2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC - 1 బ్రాంచ్

Main tab page 62_Main tab page 62.qxd 6/28/2025 11:15 PM Page 1






## కొయ్యూరు మండల టిడిపి ఎన్నికల పరిశీలకులుగా శెట్టి బాబురావు

**అరకులోయ, జూన్ 28, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు నియోజకవర్గం, కొయ్యూరు మండలం తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా అరకులోయ మండలానికి చెందిన సీనియర్ నాయకుడు, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు శెట్టి బాబురావు నియమితులయ్యారు. బాబురావు పార్టీకి అందించిన సేవలను గుర్తించిన తెలుగుదేశం అధిష్టానం కొయ్యూరు మండల స్థానిక సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా నియమిస్తూ బాధ్యతలను అప్పగించింది. ఈ సందర్భంగా శెట్టి బాబురావు విలేకరులతో మాట్లాడుతూ తనను కొయ్యూరు మండలం స్థానిక సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా నియమించడం ఆనందంగా ఉందని, తనపై బాధ్యత మరింత పెరిగిందని, వచ్చే స్థానిక సంస్థాగత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి తీవ్రంగా కృషి చేస్తానని చెప్పారు. నియోజకవర్గ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి సలహాలు, సూచనలతో, కొయ్యూరు మండలం పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తల సహకారంతో నేటి నుండి స్థానిక సంస్థాగత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించేలా కార్యక్రమాలు మొదలు పెట్టనున్నట్లు తెలిపారు. అలాగే పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని చెప్పారు. తన సేవలను గుర్తించిన తెలుగుదేశం పార్టీ అది నాయకుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐ టి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కు తన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు..

## ప్రభుత్వ పథకాలపై అవగాహన

**డుంబ్రిగూడరూరల్ 28, ప్రభాతవార్త**



కొల్లాపూటు గ్రామపంచాయతీ సచివాలయం కేంద్రంలో వై.కొల్లాపూటు రెవెన్యూకు సంబంధించి గ్రామాల గిరిజనులకు స్థానిక సర్పంచ్ పి. రామ్మూర్తి అధ్యక్షతన సెక్రటరీ గురుమూర్తి పర్యవేక్షణలోభాగంగా శనివారం దర్తి అబజన్ భగీరథి అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటరీ సర్పంచ్ పలువురు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై గిరిజనులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శ్రమ కార్డులు 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జి సుందర్రావు, పెసా కమిటీ సభ్యులు చిరంజీవి, భీమరాజు, వార్డు సభ్యులు, గ్రామ పెద్ద నూకన్న, నేచర్ సంస్థ కోఆర్డినేటర్ చలం, సచివాలయం సిబ్బంది గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## బట్టావారివీధిలో ఫీవర్ సర్వే.. దోమలు మందు పిచికారీ

**రాజవొమ్మంగి, జూన్ 28, ప్రభాతవార్త**




వాతంగి పంచాయితీ బట్టావారివీధి గ్రామంలో పి. హెచ్. సి వైద్యాధికారి డా. నాగార్జున ఆదేశాలు ఫీవర్ సర్వేని నిర్వహించారు. 57 గృహలను తిరిగి 65 కుటుంబాలు వారిని జ్వరాలకు ఎవరైనా ఉన్నారా అని మలేరియా టెక్నీకల్ సూపర్ వైజర్ పి. సోమ రాజురెడ్డి, హెల్త్ అసిస్టెంట్ కంచెం శ్యామ్యూల్, కార్యదర్శి శ్రీనివాస్ అడిగి తెలుసుకొన్నారు. దోమలు మందు పిచికారీ జరిగింది. వైద్య శిబిరాన్ని నిర్వహించి మందులను ఇచ్చారు. జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయవద్దని సోమరాజురెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, సోమరాజురెడ్డి, కంచెం శ్యామ్యూల్, ఏ.ఎన్.యం యం కుమారి, ఎస్. లీలావతి, ఆశ వర్కర్లు యం. లోవకుమారి, బి. బాలమ్మ, బి. చంద్రకళ పాల్గొన్నారు.

## 12 మంది పేకాట రాయుళ్ళు అరెస్టు

**రాజవొమ్మంగి, జూన్ 28, ప్రభాతవార్త**

తంటికొండ పంచాయితీ వట్టిగడ్డ గ్రామశివారున 27 తేదీ రాత్రి పేకాట ఆడుతున్న 12 మంది పేకాట రాయుళ్ళను పట్టుకొన్నట్లు రాజవొమ్మంగి ఎస్. ఐ ఇ. నరసింహామూర్తి తెలిపారు. 12 మంది నుండి 104 పేకముక్కలు రూ. 9,440లు పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసామన్నారు.

## జగన్మోహన్ రెడ్డికి విధేయుడని ఉంటా..

**చింతపల్లి జూన్ 28 ప్రభాతవార్త**



వైయస్సార్సీపి రాష్ట్ర గ్రీవెన్స్ విభాగం కార్యదర్శిగా నియమించి, సముచిత స్థానం కల్పించిన వైఎస్ఆర్సిపి నాయకుడు జగన్మోహన్ రెడ్డికి విధేయుడునై ఉంటానని చింతపల్లి జెడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పార్టీ అధినేత, పార్టీలో ఉండే గౌరవ పెద్దలు అతి సామాన్యమైన కార్యకర్త అయిన తనను గుర్తించి రాష్ట్రస్థాయి పదవి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. తనపై నమ్మకం ఉంచి ఇంతటి అవకాశాన్నిచ్చినందుకు కృతజ్ఞతాతో పాటు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి అందరినీ కలుపుకొని సమర్థవంతంగా పనిచేస్తానని అన్నారు కష్టపడి పనిచేసి తనలాంటి సామాన్య కార్యకర్తలను గుర్తించి ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డికి అలాగే అల్లూరు సీతారామరాజు జిల్లా అధ్యక్షులు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## గెస్ట్ లెక్చరర్స్ పోస్టుల భర్తీకై దరఖాస్తులు ఆహ్వానం

**కొయ్యూరు జూన్ 28 ప్రభాతవార్త**

మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్స్ పోస్టుల భర్తీకై అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డా. కర్రి సుధ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో మ్యాథ్స్, జువాలజీ, ఎకనామిక్స్, కంప్యూటర్ లెక్చరర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్టు వివరించారు. వీటికై ఎంఏ, ఎమ్మెస్సీ పూర్తి చేసిన అభ్యర్థుల అర్హులను వివరించారు. ఎన్ఇటి, ఎస్ఇటి, పీహెచ్డీ అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని వివరించారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ బయోడేటాలను జులై 2వ తేదీ కల్లా కళాశాలలో స్వయంగా అందించాలని ప్రిన్సిపల్ కోరారు.

## అక్రమంగా గ్రావెల్ తరలిస్తు న్నఐదు ట్రాక్టర్లు.. ఒక ప్రోక్లయిన్ సీజ్

**రాజవొమ్మంగి, జూన్ 28, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి పంచాయితీ ముర్లవానిపాలెం గ్రామసమీపంలో అనుమతులు లేకుండా గ్రావెల్ ను ప్రోక్లయిన్ తో త్రవ్వి తరలిస్తుండగా రాజవొమ్మంగి తహసీల్దారు అల్లు సత్యనారాయణ ఆదేశాలతో వీఆర్వోలు భూలక్ష్మి, సూర్యాకాంతం ఐదు ట్రాక్టర్లు, ఒక ప్రోక్లయిన్ లను శనివారం రాత్రి పట్టుకొన్నారు. వాటిని రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తహసీల్దారు వెల్లడించారు.

## గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలి: ఎంపీడీవో వివి రవికుమార్

**కసింకోట, జూన్ 28, ప్రభాతవార్త**



మండలంలోని ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉండాలని కసింకోట ఎంపీడీవో వివి రవి కుమార్ అన్నారు. శనివారం ఉదయం 6 గంటలకు మండలంలోని బయ్యవరం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీ పారిశుధ్య కార్మికులను కలిసి గ్రామంలో పారిశుధ్య పనులు ఏవిధంగా చేస్తున్నారో ఆకస్మిక తనిఖీ చేశారు. పంచాయతీ కార్మికులకు గ్రామాల్లో పారిశుధ్యం పై పలు సూచనలు చేశారు. అనంతరం ఉపాధి హామీ కూలీలను కలిసి ఉపాధి పనులు ఏ విధంగా జరుగుతున్నాయో అడిగి తెలుసుకున్నారు.

# సిఎం చంద్రబాబు పర్యటనకు స్థల పరిశీలన

*- సిఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, ఈశ్వరి తదితరులు*





**పాడేరు, జూన్ 28, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు మండలం ఉగ్గం గొయ్యి గ్రామానికి జూలై 1 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వచ్చి పెన్షన్లు పంపిణీ లో పాల్గొనడమే కాకుండా గ్రామ సమీపంలో బహిరంగ సభ నిర్వహించ నున్నట్టు వచ్చిన సమాచారంతో ఏర్పాట్లను పరిశీలించేందుకు సిఎం పర్యటన ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్,జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి,జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ,సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్,అర్ అండ్ బి ఎస్ సి బాల సుందరబాబు ఇతర జిల్లా యంత్రాంగంతో కలిసి ముందుగా హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు.హెలికాప్టర్ దిగే స్థలం అనుకూలతపై అధికారులతో చర్చించారు.లగిశపల్లి పొలాలు మీదుగా నూతనంగా నిర్మిస్తున్న రోడ్డుపై హెలిప్యాడ్ స్థలాన్ని సిఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ వెంకటేష్ పరిశీలించారు.అనంతరం సి ఏం చంద్రబాబు గిరిజనులతో నిర్వహించనున్న బహిరంగ సభ వేదిక ఏర్పాటు స్థలాన్ని పరిశీలించారు.అక్కడ నుంచి సి ఏం పంపిణీ చేయనున్న పెన్షన్లు లబ్ధిదారుల నివాసాలకు వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయనున్న ఉగ్గగొయ్యి గ్రామానికి చెందిన లబ్ధిదారులతో మాట్లాడారు. అయితే అనివార్య కారణాలతో సిఎం చంద్రబాబు పర్యటన రద్దు అయింది.హెలిప్యాడ్ స్థల ప్రదేశాన్ని,సిఎం బహిరంగ సభా ఏర్పాటు ప్రదేశాన్ని, ఉగ్గగొయ్యి గ్రామాన్ని సందర్శించిన వారిలో సి ఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్,పాడేరు మాజీ ఎమ్మెల్యేగిడ్డి ఈశ్వరి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్,జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్,మాజీ ఎమ్మెల్సీ బుద్దా నాగ జగదీష్,అర్ అండ్ బి ఈఈబాలసుంద రబాబు,పాడేరు తహసీల్దార్ వంజంగి త్రినాధనాయుడు, జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు,మాజీ జీసీసీ చైర్మన్ ఎంవివి ప్రసాద్, టిడిపి మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొర్రా విజయరాణి, అరకు పార్లమెంట్ కొన అధికారి వంతల నాగేశ్వరారావు, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు,దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, అండీభ సర్పంచ్ సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ శశి భూషణం నాయుడు, టీడీపీ నాయకులు త్రినాద్ మురళి తదితరులు పాల్గొన్నారు

# వెనుకబడిన గిరిజన పి.వి.టి.జి కోసం గ్రామసభలు..

**ఎంపిడిఓ. ఎల్. యాదగిరేశ్వరరావు.. సింగంపల్లి.. జడ్డంగి బి.టి. రహదారి పూర్తి కావాలని గిరిజనులు.. పదేళ్లుగా అంగన్వాడీ భవనం ఏది..**

**రాజవొమ్మంగి, జూన్ 28, ప్రభాతవార్త**




గిరిజనుల్లో బాగా వెనుకబడిన పి.వి.టి.జిలకు అన్ని మౌళిక సౌకర్యాలు కోసమే గ్రామసభలని రాజవొమ్మంగి ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు అన్నారు. శనివారం సింగంపల్లి గ్రామంలో సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి అధ్యక్షతన పి. వి. టి. జి. గ్రామసభ జరిగింది. ఈసందర్భంగా సర్పంచ్ సుబ్బలక్ష్మి మాట్లాడుతూ కొండపోడు పట్టాలు, గాంధీనగర్ కు త్రాగునీటి పథకం, సింగంపల్లి అంగన్వాడీ భవనం, సింగంపల్లి.. జడ్డంగి బి. టి రహదారి పూర్తి చేయాలని సమస్యలను తెలిపారు. అన్ని శాఖ అధికారులు హాజరు కాలేదని పీసా కమిటీ దేశగిరి శివ అన్నారు. త్రాగునీరు, విద్యుత్ సమస్యను వెల్లడించారు. గృహ నిర్మాణ వర్క్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్ మన్, గ్రామీణ పథకంలో 35 ఇళ్లకు 16 మాత్రమే మొదలు పెట్టారని, సకాలంలో పూర్తి చేసుకోవాలని అన్నారు. ఏ. ఓ చక్రధర్ మాట్లాడుతూ పి. యం. కిసాన్, 90 శాతం సబ్సిటీపై వరి విత్తనాలు, వ్యవసాయ యాంత్రికరణ పరికరాల పథకాలను వివరించారు. విఆర్వో సూర్యాకాంతం మాట్లాడుతూ కొత్తగా కొండ పోడు సాగు చేయవద్దని అన్నారు. ఆధాయ ధృవపత్రం కోసం అర్జీలో రేషన్ కార్డు జిరాక్స్ ను కూడా పెట్టాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు ద్వారా అందిస్తున్న సేవలను సూపర్ వైజర్ అమ్మిరాజు వివరించారు. అంగన్వాడీ భవనం లేదు. నెలాఖరు అయిన పాలు ఇవ్వలేదని గ్రామస్తులు అందరూ ముక్తకంఠంతో అన్నారు. ఐసిడిఎస్ కార్యాలయ సి. డి. పి. ఓ బదిలీపై వెళ్లిపోయారని, అంగన్వాడీ కేంద్రాలకు వస్తువులు సకాలంలో రాలేదని సూపర్ వైజర్ అమ్మిరాజు వివరించుకోవాల్సి వచ్చింది. కాచిచల్లార్చిన నీటిని త్రాగాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవానికి ఇచ్చే ప్రోత్సాహాన్ని డా సుష్మ వివరించారు. సింగంపల్లి గ్రామ మదేరు వాగుపై ఏర్పాటు చేసిన రోప్ వంతెన మరమ్మతులు చేయించాలని గ్రామస్తులు కోరారు. మహిళా సంఘ సభ్యులు సకాలంలో రుణాలు చెల్లించాలని విఓ ఏ మోడిద నాగమణి తెలిపారు. 104 వైద్య శిబిరం ద్వారా వైద్య పరీక్షలు చేసి మందులను ఇచ్చారు. అంగన్వాడీ వర్కర్స్ స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. ఐ. టి.డి.ఏ ఆధార్ ఆధార్ సెంటర్‌లో రమేష్ ఆధార్ సమస్యలను ఆన్ లైన్ ద్వారా పరిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఏ.ఓ చక్రధర్, డా. సుష్మ, పీసా కమిటీ ఈపూరి వెంకటరమణ, రెవిన్యూ ఇన్ స్పెక్టర్ చెల్లయ్యమ్మ, ఐ.సి. డి.ఎస్ సూపర్ వైజర్ అమ్మిరాజు, వార్డు మెంబర్ చిట్టిబాబు, వెలుగు సీసీ చిలకమ్మ, యం.ఎల్‌హెచ్.పి. లక్ష్మణ్, హెచ్.వి. అప్పలనర్స, 104 డి.ఇఓ శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు, పంచాయితీ కార్యదర్శి బాలురెడ్డి, సచివాలయ సిబ్బంది ఆనంద్ కుమార్, నూకరత్నం, గిరిజ, వెంకటేష్, చిన్నయ్య, దేవిరాణి,అంగన్వాడీ వర్కర్స్ సరస్వతి, రాజకుమారి, లక్ష్మి, రత్నం, ఏ.ఎన్.యంలు కమల, సన్యాసమ్మ,ఆశలు అమ్మి రాజు, దుర్గ, చెల్లయ్యమ్మ, పెద్దలు సింగిరెడ్డి నాగేశ్వరరావు, విళ్ళా గోపాలరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు. బలిజిపాడు గ్రామంలో వంచంగి సర్పంచ్ కొర్రాబు పద్మావతి అధ్యక్షతన జరిగిన పి.వి.టి.జి గ్రామసభలో అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.

# వయోవృద్ధులకు ఇంటి వద్దకే "రేషన్" పంపిణీ

**కొయ్యూరు, జూన్ 28, ప్రభాతవార్త**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటి వద్దకే నిరుపేద కుటుంబాలకు ప్రతి నెల రేషన్ బియ్యంతో పాటు ఇతర నిత్యవసర సరుకులు అందించడానికి నిర్ణయించడంలో భాగంగా. శనివారం కూటమి ప్రభుత్వం 65 సంవత్సరాలు నిండిన వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ బియ్యం తో పాటు నిత్యవసర సరుకులు పంపిణీ చేసారు. ఈ మేరకు మండలంలోని రాజేంద్రపాలెం రేషన్ డిపో పరిధిలోని గ్రామాలకు డీలర్, వీఆర్వో సత్యనారాయణ, స్థానిక సర్పంచ్ పీట సింహాచలం 65 సంవత్సరాలు నిండిన వయోవృద్ధులకు, దివ్యాంగులకు రేషన్ సరుకులు పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ పీట సింహాచలం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం శుభ పరిణామమని ఆమె అన్నారు. నెల రాక మునుపే వారికి రేషన్, నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇదిఇలా ఉండగా రేషన్ డీలర్ ఇంటి వద్దకే రేషన్, నిత్యవసర సరుకులు తెచ్చి ఇవ్వడంతో వృద్ధులు, దివ్యాంగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సిఎం చంద్రబాబు పాడేరు పర్యటన రద్దు

**- నిరాశకు గురైన గిరిజనులు: ఏర్పాట్లు వృధా**





**పాడేరు, జూన్ 28, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెన్షన్లు పంపిణీ కార్యక్రమానికి జూలై ఒకటో తేదీ అల్లూరి జిల్లా పాడేరు మండలం ఉగ్గం గొయ్యి గ్రామానికి వచ్చి స్వయంగా గిరిజనులకు పెన్షన్లు పంపిణీ చేస్తారని అనధికారికంగా సమాచారం జిల్లా యంత్రాంగానికి అందడంతో యుద్ధ ప్రాతిపదికన సీఎం పర్యటన ఏర్పాట్లను చేసేందుకు జిల్లా అధికారులు సమాయత్తం అయ్యారు. ఇందులో భాగంగా సీఎం పర్యటించనున్న ఉగ్గం గొయ్యి గ్రామానికి జిల్లా కలెక్టర్, జెసి, సబ్ కలెక్టర్, ఇతర శాఖల జిల్లా అధికారులు గ్రామానికి వెళ్లి పెన్షన్ పంపిణీ కార్యక్రమాలపై చర్యలు తీసుకున్నారు. సీఎం పెన్షన్ పంపిణీ అనంతరం గ్రామ సమీపంలో గిరిజనులతో బహిరంగ సభ ఏర్పాటుకు రెండు ఎకరాల భూమిలో సభా వేదిక ప్రాంగణం ఏర్పాటు చేసేందుకు జెసిబి రోలర్ తో సభ ప్రదేశాన్ని సదువు చేసే పనులు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టారు. అంతేకాకుండా సీఎం చంద్రబాబు పర్యటనకు వచ్చే హెలికాప్టర్ దిగటానికి లగిశపల్లి పొలాల మీదుగా నూతనంగా నిర్మించనున్న హైవే ప్రదేశంలో హెలిపాడ్ను సిద్ధం చేయడానికి అధికారులు స్థలాన్ని పరిశీలించారు. అంతేకాకుండా సీఎం పర్యటనకు భారీ బందోబస్తు ఏర్పాటు చేయడానికి వివిధ ప్రాంతాల నుంచి బలగాలను కూడా రప్పిస్తున్నారు. అయితే మావోయిస్టుల ఎన్కౌంటర్ నేపథ్యంలో భద్రతా చర్యల్లో భాగంగా సీఎం పాడేరు పర్యట నరద్దయింది. దీంతో గత మూడు రోజులుగా జిల్లా అధికార యంత్రాంగం సి ఎం పర్యటన ఏర్పాట్లు వృధా అయినట్టు అయింది. అసలు సీఎం పాడేరు పర్యటన ఉందని ఎవరు సమాచారం ఇచ్చారు? సి ఎం పాడేరు పర్యటన రద్దు అయిందని ఎవరు సమాచారం ఇచ్చారో? ఏ అధికారికి స్పష్టత లేదు. అయినా ఉగ్గం గొయ్యి గ్రామానికి అధికారుల తాకిడితో సీఎం చంద్రబాబు మా గ్రామానికి వస్తున్నారని మా సమస్యలు చెప్పుకోవచ్చని ఆశగా ఉన్న ఉగ్గం గొయ్యి గ్రామానికి చెందిన గిరిజనుల్లో నిరాశ ఎదురైంది. సీఎం సభావేదిక కు కావలసిన టెన్త్ సామాగ్రి వాహనాల్లో తరలిస్తున్న సమయంలో సీఎం పర్యటన రద్దయి జగ్గంపేట సీఎం పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని మార్చినట్టు సమాచారం అందుకోవడంతో వాహనాలన్నీ అలాగే పోలీసు అలాగే పోలీసు పోలీసు బలగాలు మైదాన ప్రాంతానికి వెనుదిరిగాయి. పెన్షన్లు పంపిణీకి సిఏం చంద్రబాబు వస్తున్నారని గత నెల.. అలాగే ఈనెల పాడేరు వస్తున్నారని ప్రచారం తప్ప పర్యటన మాత్రం జరగటం లేదు. దీంతో గిరిజనులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. మన్యంలో వాతావరణం అనుకూలించక పోవడం ఒకటైతే మావోయిస్టుల ఎన్కౌంటర్ నేపథ్యంలో సీఎం పాడేరు పర్యట నవాయిదాల పర్వాగా మారింది. ప్రతి నెల పెన్షన్లు పంపిణీకి సీఎం చంద్రబాబు వస్తారని ప్రచారం జరుగుతూ ఉంది. దీంతో సీఎం చంద్రబాబు పర్యటన రద్దు కావడంతో గిరిజనులు నిరాశ చెందుతున్నారు.పాడేరు కు సీఎం వస్తే జీవో నెంబర్ 3 బదులు ప్రత్యామ్నాయ జీవో ప్రకటిస్తారని ఆదివాసి స్పెషల్ డిఎస్సి ప్రకటిస్తారని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న గిరిజనులకు సీఎం పర్యట రద్దుతో నిరాశకు గురయ్యారు.

## పాడేరు ఐ.టి.డి.ఎ ఇంచార్జీ డి.డి రజనిని వెంటనే రిలీవ్ చేయాలి

*- డి.ఎల్.ఓ జిల్లా అధ్యక్షులు కిముడు కొత్తయ్య*

**పాడేరు, జూన్ 28, ప్రభాతవార్త**



పాడేరు ఐ.టీ.డి.ఏ పరిధిలో పాడేరు ఏ.టీ.డబ్లు.ఓగా ఎనిమిది సంవత్సరాలు పూర్తిచేసుకొని ఇటీవల సాధారణ బదిలీల్లో పాడేరు నుండి ఉమ్మడి విజయనగరం జిల్లా గుమ్మలక్ష్మీపురం ఏ.టీ.డబ్లు.ఓ గా బదిలీ అయిన ప్రస్తుత పాడేరు ఇంచార్జి డి.డి రజనిని తక్షణమే రిలీవ్ చెయ్యాలని దండకారణ్య లిబరేషన్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు కిముడు కొత్తయ్య డిమాండ్ చేసారు. మే 31 న ప్రభుత్వం బదిలీ ఉత్తర్వులివ్వగా జూన్ 11న రజని బదిలీ అయ్యినట్టు పత్రికల్లో విడుదలవ్వడం నేటికీ సుమారు నెలరోజులు ఆవుతున్న ఈమెను రిలీవ్ చెయ్యకపోవడం దేనికి సంకేతమని వెంటనే ఏజెన్సీ నుండి రజినిని రిలీవ్ చెయ్యాలని సంబంధిత అధికారులకు డీఎల్ఓ డిమాండ్ చేస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన బదిలీ ఉత్తర్వులు పాడేరు ఐ.టి.డి.ఏ ఇంచార్జి డి.డి రజనికి వర్తించదా..! ఈమే స్థానంలో విశాఖపట్నం నుండి మరో ఏ.టి.డబ్ల్యూ ఓ ను ప్రభుత్వం నియమించినా ఆమెను కాదని జిల్లా యంత్రాంగం రజనినే వెనికేసుకు రావడం దేనికి నిదర్శనమని ఆయన విమర్శించారు. ఇన్చార్జి డిడి ఎల్.రజనిపై అకృత్యలపై దండకారణ్య లిబరేషన్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కమిటీ గత మూడు నెలల క్రితం కరపత్రం విడుదల చేశామని, అయినా సరే ఆమెనే కలెక్టర్ స్థాయి అధికారులు సహితం నిబంధనలకు వ్యతిరేఖంగా ఆమెకు వత్తాసు పలుకుతున్నారని దీన్ని ప్రజలు తీవ్రంగా పరిగనిస్తున్నారని ఈ విషయాన్ని సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని డీఎల్ఓ స్పష్టం చేశారు. వాస్తవాలను తొక్కిపెట్టి మొండిగా కొమ్ముకాస్తున్న అధికారుల తీరును సాటి ఉద్యోగులు,మేధావులు, ప్రజలు గమనిస్తున్నారని ఫలితం ప్రత్యక్షంగా కొమ్ముకాసే అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. విశాఖపట్నం నుండి పాడేరు బదిలీపై వచ్చిన సహాయ గిరిజన సంక్షేమ అధికారిని జ్వాయినింగ్ చేసుకోకుండా కొద్దిరోజుల పాటు ఆగమని జిల్లా అధికారే చెప్పడం దేనికి సంకేతమని అయన ప్రశ్నించారు. అంతేకాకుండా డిప్యూటేషన్లు, డిప్యూటీ వార్డెన్లా ఆర్డర్లు ఆఫీస్ లో కాకుండా ఓ రిటైర్డ్ ఉద్యోగి చేత బయట చేయిస్తున్నారని ఇకనైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని 24 గంటల్లో పాడేరు ఐ.టి.డి.ఏ ఇంచార్జి డిడి రజనిని వెంటనే రిలీవ్ చేయాలని డీ ఎల్ ఓ జిల్లా అద్యక్షులు కిముడు కొత్తయ్య డిమాండ్ చేసారు.

## పీజీ సెట్ పరీక్షల్లో 186వ ర్యాంక్ మన్యం ఆణిముత్యం కొర్ర సంజనా

**వడుంబ్రిగుడరూరల్, జూన్ 28, ప్రభాతవార్త**



మండలంలోని అరకు సంత బయలు గ్రామానికి చెందిన కొర్ర. భూపాల్, అన్నపూర్ణ దంపతుల కుమార్తె కొర్ర. సంజనా విద్యార్థిని పీజీ సెట్ పరీక్షల్లో సైకాలజీ సబ్జెక్టులో 186వ ర్యాంక్ సాధించడంతో తల్లిదండ్రులతో పాటు కుటుంబీకులు విద్యార్థినికు అభినందించారు. దీంతో పలువురు మాట్లాడుతూ మన్య ప్రాంతంలో మట్టిలో మాణిక్యం లాంటి అనేకమంది విద్యార్థులు ఉన్నారని ఇటువంటి విద్యార్థులను ప్రభుత్వం సహకరిస్తే వారి విద్యను మరింత మెరుగు పరుస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# మెప్మా సిఆర్పిలకు టాబ్స్ పంపిణీ ఎమ్మెల్యే విజయకుమార్

- కొత్త కొత్త ఆలోచనలతో ముందుకు రావాలి.. మీకు అండగా నేను ఉంటా ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి, జూన్ 28, (ప్రభాతవార్త**





మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్ లకు టాబ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి మహిళ ఒక పారిశ్రామిక వేత్తగా ఎదగాలని ఆర్పీలు పనిచేసే విధానంలో మార్పు రావాలని సంఘ సభ్యులు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలంటే వారు చేసే జీవన విధానాలపై అవగాహన పెరగాలని, బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన మహిళలు జీవనోపాధి మెరుగుపరుచుకోవాలని, ప్రతి మహిళా నైపుణ్యాలు పెంపొందించుకునే అవకాశం దానికి అనుగుణంగా ఎటువంటి శిక్షణ కావలసి ఉన్న దానికి నేను కృషి చేస్తానని, ప్రతి మహిళ నిరంతరంగా తమ పరిశ్రమలు ఏర్పాటు విధానం ఎస్ హెచ్ జి మహిళలను పరిశ్రమల్లో భాగస్వాములుగా ఎదుగుదల చూడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి మాట్లాడుతూ ఆర్పీలుగా ఉన్న ప్రతి ఆర్పిలకు ట్యాబులు తీసుకుని ఆన్లైన్ వర్క్ మెరుగుపరచు కోవాలని, గతం కంటే అప్పుడు పని విధానం మారాలని ప్రతి ఆన్లైన్లో చూపిన ద్వారా ఎస్‌హెచ్‌జి మహిళలకు ఆర్థికంగా తోడ్పాటు ఎక్కువగా చేయడానికి అవకాశం ఉంటుందని డిజీ లక్ష్మి 38 మంది ఆర్పీలు 45 మంది కూడా ప్రభుత్వ పథకాలు మరింత వేగంగా సభ్యులకు అందినట్లు కృషి చేయాలని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం మీకు ఎల్లవేళలా తోడుగా ఉంటుందని తెలియ జేశారు. ఈ సందర్భంగా 49 మందికి టాబ్స్ పంపిణీ చేశారు. వీరిలో 45 మంది ఆర్పీలు, టౌన్ లెవెల్ అధికారి ఒకరు, సిబ్బంది ముగ్గురు కి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీఎం ఎం పద్మావతి, బిఎంసి వరలక్ష్మి, సీఆర్పీలు సత్య, కృష్ణవేణి, ధర్మవరం కౌన్సిలర్ కొండబాబు మేనేజర్ విజయకుమార్, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, కూటమి నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, కర్రి ఝాన్సీ, లాలం సోమనాయుడు, గంధం శివ, మాణిక్యాలరావు, ఆర్పీలు పాల్గొన్నారు.




## మత్స్య అవతారంలో దర్శనమిచ్చిన జగన్నాథుడు

**చోడవరం, జూన్ 28, (ప్రభాతవార్త**



చోడవరంలో ప్రారంభమైన శ్రీ జగన్నాథ స్వామి వారి రథోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారు మత్స్య అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనేకమంది భక్తులు మత్స్య జగన్నాథుని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. జూలై 7వ తేదీ వరకు జరిగే ఈ ఉత్సవాలలో భాగంగా స్వామివారు రోజుకు అవతారంలో భక్తులకు దర్శనమిస్తారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాలను జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## ప్రజా ప్రతినిధుల చొరవతోనే పాఠశాలల పురోగతి

**మాకవరపాలెం జూన్ 28 (ప్రభాతవార్త**



ప్రభుత్వ పాఠశాలలు పురోగతి సాధించి, పూర్వవైభవం రావాలంటే ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమని డిప్యూటీ డిఈఓ (ఎలమంచిలి) పెన్నాడ అప్పారావు అన్నారు. ఈ మేరకు శనివారం మాకవరపాలెం మండలం శెట్టిపాలెం యు.పి.స్కూల్ సందర్శించిన ఆయన పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న సర్పంచ్ ను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన విద్యార్థులు తల్లిదండ్రుల సమావేశాన్ని ఉద్దేశించి డిప్యూటీ డిఈఓ మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థులు లేక వెలవెలబోతున్న సమయంలో సర్పంచ్ రామునాయుడు తనదైన సరళిలో విద్యార్థుల హాజరు పెంచడంలో కీలక బాధ్యత తీసుకున్నందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. సర్పంచ్ ముందుగా తన కుమారైను పాఠశాలలో చేర్పించి, ప్రభుత్వ పాఠశాల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించారన్నారు. పది నుంచి 15 మంది విద్యార్థులు ఉండే పాఠశాలలో ఈ ఏడాది సుమారు 65 మంది విద్యార్థులను చేర్పించడం పట్ల దీటుగా సర్పంచ్ రామునాయుడు, గ్రామ పెద్దలను ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ రామునాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల పురోగతికి ప్రభుత్వం కోట్లాది రూపా యల ఖర్చు చేసి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందిస్తుందన్నారు. ప్రైవేటు పాఠశాల మోజులో పడి తల్లిదండ్రులు మోయలేని భారాన్ని తలపై పెట్టుకుంటున్నారని నాయుడు హితవు పలికారు. నర్సీపట్నం ఎమ్మెల్యే అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆశీస్సులతో పాఠశాలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన జరుగుతుందన్నారు. 202526 విద్యా సంవత్సరానికి శెట్టిపాలెం పంచాయతీలో బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా గ్రామస్తులు పెద్ద సహకారంతో కృషి చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో డిప్యూటీ డీఈవో అప్పారావు, మండల ప్రత్యేక అధికారి మోహన్ రావు తదితరులు చేతుల మీదుగా కొబ్బరి మొక్కలను నాటారు. కార్యక్రమంలో శెట్టిపాలెం పాఠశాలకు అవసరమైన మరిన్ని సౌకర్యాలు కల్పించాలని డిప్యూటీ డిఈఓ కి సర్పంచ్ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి2 మూర్తి గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైభవంగా మహా మట్టి వినాయక విగ్రహ శంకుస్థాపన

**చోడవరం, జూన్ 28, (ప్రభాతవార్త**



వినాయక చవితి పురస్కరించుకొని చోడవరం కేంద్రంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సిడిఎం ఫౌండేషన్ సద్భావ టీం చేపడుతున్న మహా మట్టి గణపతి ఉత్సవాలకు సంబంధించి శనివారం భూమి పూజ రాటవేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక హార్టికల్చర్ రెస్ట్ హౌస్ ప్రాంగణంలో సద్భావ టీం 108 మంది కమిటీ సభ్యులు, విఘ్నేశ్వర దేవస్థానం వారి సహకారం తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పి సాంబమూర్తి భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే సద్భావ సభ్యులు కొప్పాక జానకి రామయ్య దంపతులు పుస్తకాలు ప్రారంభించారు. ఈ ఏడాది వినాయక చవితి సందర్భంగా 63 అడుగుల మహా మట్టి వినాయక విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందుకు స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు అనుమతి కూడా పొందారు. శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా పోడవరం నగరాన్ని కూడా కాలుష్య రహిత ప్రదేశంగా మార్చడానికి తెలిపారు. కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు ఆలయ అభివృద్ధికి ముందుకు రావాలని ... ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది కండర్ప రమేష్, మాజీ చైర్మన్ జి మల్లు నాయుడు, మాజీ ఎంపీపీ జీవి సత్యనారాయణ, కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ కలగర్ల శేషగిరిరావు, గూనూరు సురేష్, కె మచ్చిరాజు, డాక్టర్ శకుంతల రావు, ప్రాత రాజశేఖర్, సబ్ రిజిస్ట్రార్ గీతాలక్ష్మి, గనిరెడ్డి, పిఎసిఎస్ మూర్తి, కుమార్, అవర్ల, ఉప్పల రజని, పి శ్రీను, కే చలపతి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, నార్ల లక్ష్మణ్, పువ్వల బాబు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**గొలుగొండ జూన్ 28, (ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ ఐ రామారావు తెలిపారు. పప్పుశెట్టి పాలెం పాత జంక్షన్ దాటి అడవికి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బైక్‌పై వెళుతున్న శేఖ్ జాన్ బాషా అనే వ్యక్తి ప్రమాదంలో మృతి చెందారన్నారు. మృతుడు కాకినాడ జిల్లా పెద్దాపురం గ్రామానికి చెందినవాడుగా గుర్తించామన్నారు. ప్రస్తుతం నర్సీపట్నం, అయ్యన్న కాలనీలో నివాసం ఉంటున్నారని అన్నారు. శనివారం ఉదయం కృష్ణదేవిపేట నుండి నర్సీపట్నం వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకున్న అన్నారు. తలకు బలమైన గాయం కావడంతో నర్సీపట్నం ఏరియా హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందారన్నారు. ఈ దుర్ఘటనపై కేసు నమోదు చేసి, పోస్టుమార్టం జరిపించామని అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామని ఎస్సై తెలిపారు.

## విత్తనాల పంపిణీ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని ఉన్న రైతు భరోసా కేంద్ర వద్ద గురువారం టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కోప్పిశెట్టి వెంకటేష్ చేతుల మీదుగా రైతు నున్న నరసింహ మూర్తి గుప్తాతో పాటు పలువురు రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వీసం రాజు, బిజెపి నాయకులు కోసూరి శ్రీనివాసరావు, బిజెపి మండల శాఖ అధ్యక్షులు పోలునాటి నానాజీ, పార్టీ సీనియర్ నాయకులు కర్రీ వెంకట సత్యనారాయణ( కె.వి), నక్కపల్లి పట్టణ అధ్యక్షులు అడ్డూరి లోవరాజు, కొప్పిశెట్టి వీరబాబు, అడ్డూరి శ్రీను, అడ్డురి నాగభూషణం, మీగడ సత్తిబాబు నడిగట్ల రమణ, నరేష్, ధర్మయ్య పాల్గొన్నారు.

## గంజాయి కేసులో మాజీ ముద్దాయి అరెస్ట్

**గొలుగొండ, జూన్ 28, (ప్రభాతవార్త**



గంజాయి కేసులో గత నాలుగు పరారీలో ఉన్న మాజీ ముద్దాయి ని అదుపులకు తీసుకున్నట్టు కృష్ణాదేవిపేట ఎస్ఐ తారకేశ్వర రావు తెలిపారు. తమిళనాడుకు చెందిన విగ్నేష్ మదురై పరారీలో ఉన్నాడని ముద్దాయిని ఈరోజు అదుపులోకి తీసుకున్నామన్నారు. కోర్టులో హాజరు రిమాండ్ విధించారు.

## భూములు సర్వే చేస్తే అడ్డు కుంటాం: రైతులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని డిఎల్‌పురం గ్రామం లో ప్రభుత్వం అదనంగా మరల భూములు సర్వే చేయడానికి అధికారులు వస్తే అడ్డుకుంటామని శనివారం డి ఎల్ పురం లో రైతులతో జరిగిన సమావేశంలో గ్రామ సర్పంచ్ కిల్లాడ రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు తెలిపారు. ప్రభుత్వం మండలంలో ఇప్పటికే వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో సేకరించినటువంటి భూములను పూర్తిగా వినియోగములకు తీసుకు రాకుండానే మరలా వేంపాడు, నెల్లిపూడి, డి ఎల్ పురం గ్రామాల్లో మీ సర్వే చేసి అనంతరం భూములు సేకరించాలని ప్రయత్నం చేస్తుందని దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి అంటే ఒక పరిశ్రమలు నెలకొల్పడం ఒక్కటే కాదని వ్యవసాయ రంగం కూడా అభివృద్ధి చెందాలని జిల్లాలోనే హార్టీ కల్చర్ డిపార్ట్మెంట్ లెక్కల ప్రకారం కొబ్బరి, జీడి మామిడి, మామిడి తోటలు పెంపకంలో నక్కపల్లి మండలం మొదటి స్థానంలో ఉందని అంతేకాకుండా మినీ కోనసీమగా పేరుగాంచిన ఈ ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పి రైతుల దగ్గర భూములు తీసుకొని వ్యవసాయ రంగాన్ని దివాలా తీయించి రైతులు, కూలీలు పొట్టలు కొట్టాలని ప్రభుత్వం ప్రయత్నించడం అత్యంత దుర్మార్గమని తెలిపారు. అంతేకాకుండా ఈ మండలంలో ఎనిమిది గ్రామాలు లో మత్స్యకారుల నివసిస్తున్నారని సముద్రతీరంలో పరిశ్రమల నెల కొలిపి పరిశ్రమలు నుంచి వచ్చే వ్యర్ధ రసాయన జలాలను సముద్రంలోకి వదిలి మత్స్యవేట లేకుండా చేసి మత్స్యకారుల జీవితాలను చిద్రవందనం చేయడం కోసం ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తుందని. ఒకపక్క రైతుల మీద రెండో పక్క మత్స్యకారుల మీద యుద్ధం ప్రకటించినట్టుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్సెలార్ మిట్టల్, నిప్పని స్టీల్ ప్లాంట్ కు క్యాప్టివ్ పోర్టు కు అనుమతి ఇచ్చి డిఎల్ పురం నుండి తూర్పు పడమర వైపు మూడు కిలోమీటర్లు సముద్ర తీరాన్ని ఆర్సెలార్ పోర్టుకు అప్పగించి పోర్ట్ నెలకొల్పితే ఈ మండలంలో మత్స్యకారులు వేట కోల్పోయి మత్స్యకారులనేవాళ్లు పూర్తిగా మనుగుడే కోల్పోతారని, తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. పారిశ్రామిక వేత్తల, ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ రకంగా వేల ఎకరాలు పారిశ్రామికవేత్తలకు ధారాదత్తం చేసి భూ కేంద్రీకరణ చేస్తుందని ఇది భవిష్యత్ తరాలకు తీవ్రమైన అవరోధంగా ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యారావు , అప్పారావు, బొబ్బిలి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగన్నాథ స్వామి రథోత్సవం


**అగనంపూడి ప్రభాతవార్త**



అగనంపూడి జగన్నాథ స్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. మేళతాళాలతో స్వామివారిని అగనంపూడి మెయిన్ రోడ్డు నుండి ఆంజనేయ స్వామి గుడి వద్ద ఇంద్రజమన్ హాల్ వరకు అధిక సంఖ్యలో భక్తుల పాల్గొని రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్లు ఇల్లపు వరలక్ష్మి ప్రసాదు, రౌతు శ్రీనివాసరావు, జగన్, మోల్లు ముత్యాలు, స్వామివారి దర్శించుకున్నారు, 79 వ వార్ టిడిపి వారి అధ్యక్షుడు కరణం జగదీష్, స్థానిక నాయకులు 85వ వార్డు జనసేన నాయకులు సోమశేఖర్, నాయకులు మేడిశెట్టి విజయ్, స్థానిక నాయకులు మామిడి నర్సింగరావు, మామిడి శ్రీను, సమర, తలారి శ్రీను, దులచల్లారావ్, గౌరీ నాయుడు, చందు రమేష్ పలక అచ్చుతు, తలారి రమణ, కసిపల్లి శ్రీను, ముచిరాజు, తదితరులు పాల్గొన్నారు, దువ్వాడ సిఐ, మల్లేశ్వరరావు, ట్రాఫిక్ సీఐ వెంకటరావు వారు సిబ్బందితో ట్రాఫిక్ ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు.

## స్వామి వారు కూర్మ అవతారంలో దర్శనం

**అగనంపూడి ప్రభాతవార్త**



ఆలయ ప్రధాన అర్చకులు గురు సంతోష్ స్వామివారిని కూర్మ అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి దర్శించారు. అలాగే సాయంత్రం ప్రాంగణం వద్ద శిరిడి సాయి ఆలయ కమిటీ చైర్మన్ కొయ్య వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ శిరిడి సాయి భజన మండలి వారిచే భజన కార్యక్రమం కూడా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పద్మావతి గారు ఉత్సవ కమిటీ నాయకులు కరణం పైడిరాజు, మామిడి నాగేశ్వరరావు, గల్లా సాయి, నారపిన్ని నాగమణి, కుసుమంచి కుమారి సిమ్మిటి వరదరాణి మరియు స్థానిక నాయకులు కరణం జగదీష్ నారపిన్ని అప్పలరాజు విందుల వరప్రసాద్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## వైకాపా జిల్లా మహిళా కార్యదర్శిగా "తుమ్మకల్పన"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా మహిళా కార్యదర్శిగా నక్కపల్లి మాజీ సర్పంచ్ తుమ్మ కల్పన ను నియమిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నియామకపు ఉత్తర్వులు శనివారం విడుదల చేశారు. అనుభవం కలిగిన కల్పనకు ఈ పదవి రావడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ నాయకత్వంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు సూచనల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మహిళల్లో చైతన్యవంతంగా నడిపించేందుకు చేస్తానని కల్పన ఈ మేరకు తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గంలో మహిళలను చైతన్యవంతులు చేసే విధంగా పనిచేస్తామని ,తనకు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగంలో బాధ్యతలు అప్పచెప్పిన పాయకరావుపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆమెతోపాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఎల్లేటి సత్యనారాయణ ఉన్నారు.

## మహామట్టి వినాయకుని ఉత్సవాలకు గనిరెడ్డి 50 వేలు విరాళం

**చోడవరం, జూన్ 28, (ప్రభాతవార్త**



చోడవరంలో ఈ ఏడాది సి డి వి ఎం కమ్యూనిటీ ఫౌండేషన్ సద్భావ టీం ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన మహా మట్టి వినాయకుని ఉత్సవాలకు చోడవరం చెందిన ప్రముఖ వ్యాపారి ఎన్ గనిరెడ్డి 50 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. అంతేకాకుండా సద్భావ టీంలో సభ్యులుగా చేరి సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా శనివారం జరిగిన ఉత్సవాల రాటవేసే కార్యక్రమానికి హాజరై విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొప్పాక రాజేష్ అనే యువకుడి ఆధ్వర్యంలో సద్భావ టీం ఇప్పటికే చోడవరంలో అనేక కార్యక్రమాలు చేపట్టిందని తాజాగా చోడవరం ప్రాంత ప్రాముఖ్యతను చాటేందుకు మొట్టమొదటిసారిగా 63 అడుగుల మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుండడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా గనిరెడ్డిని పలువురు అభినందించారు.

## పాడేరు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులుగా బుద్ధ

**అనకాపల్లి, జూన్ 28, (ప్రభాతవార్త**



పాడేరు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులుగా మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు నియమితులయ్యారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నియమించిన సంస్థాగత ఎన్నికల నిర్వహణ కోసం శనివారం పాడేరులో ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో నాగ జగదీష్ మాట్లాడుతూ సంస్థాగత ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో కార్యకర్తలకు నాయకులకు సమాచారం ఇచ్చి సమావేశం ఏర్పాటు చేసి గ్రామ కమిటీలు ఎన్నుకోవాలని, అనంతరం మండల కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని, కస్టర్ కమిటీలు, 100 మందికి ఒకరు చొప్పున ఎన్నికల నియమావళి ప్రకారం కమిటీలలో రిజర్వేషన్ పక్కాగా పరిగణంలోకి తీసుకొని కమిటీలు నియమించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాడేరు నియోజకవర్గంలో మండలాలకు కేటాయించిన పరిశీలకులు గవిరెడ్డి వెంకటరమణ నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ దేవర సత్యనారాయణ చైర్మన్ పాయకరావుపేట మార్కెట్ కమిటీ పార్టీ నాయకులు వంతల నాగేశ్వరరావు పాడేరు రహిమాన్ జి. మాడుగుల దాసుబాబు చింతపల్లి టి సుబ్బారావు జీకే గూడెం యస్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం పాడేరు ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి నాగ జగదీష్ ను శాలువాతో సత్కరించి శ్రీ మోదికొండమ్మ అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు.

## ఎమర్జెన్సీతో నాడు దేశంలో చీకటి రోజులు

**అనకాపల్లి, జూన్ 28, (ప్రభాతవార్త**



దేశంలో ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లు పూర్తి అయిన సందర్భముగా మునగపాక నేషనల్ డిగ్రీ కళాశాలలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా బీవీకే కళాశాల పూర్వపు ప్రిన్సిపాల్ వై సత్యారావు మాస్టర్, ద్వారపరెడ్డి పరమేశ్వర రావు నాటి చీకటి రోజులకు కారణాలను వివరించారు. సత్య రావు మాస్టర్ మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలో ఎమర్జెన్సీ రోజుల్లో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, ఎమర్జెన్సీని వ్యతిరేకించిన స్టూడెంట్స్ పైన వారిపై కేసులు పెట్టి హింసలకు గురిచేసారన్నారు. పత్రికా విలేకరులను బెదిరించి ప్రింటింగ్ ప్రెస్ కి కరెంటు ఆపించి హింసకు గురి చేశారని అప్పటి పరిస్థితులను కళాశాల విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఈశ్వరరావు మాస్టారు, మల్ల కాళేశ్వరరావు, బద్దం సూర్యనారాయణ, ఎల్లపు రాజేశ్వరరావు, బొడ్డేడ భాస్కరరావు, మల్ల మల్లయ్య నాయుడు, మద్దాల నర్సింగ్ రావు, కన్నప్పరావు, పొలమరశెట్టి నాగభూషణం, గల్లా రాజేశ్వరరావు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ టౌన్ క్లస్టర్ కోకన్వీనర్‌గా కరణం రవికుమార్

**ఎలమంచిలి, జూన్ 28, (ప్రభాతవార్త**



పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, నియోజవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పట్టణ కమిటీని ప్రకటించారు. ఈ కమిటీలో టౌన్ క్లస్టర్ కో కన్వీనర్ గా కరణం రవికుమార్ ను ప్రకటించారు. ఈ సందర్భంగా రవికుమార్ పప్పల చలపతిరావు ప్రగడ నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ కోసం మరింత కష్టపడి పనిచేస్తానని అన్నారు. ఈ సందర్భంగా రవికుమార్ కు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మత్స్యకారులు సంఘటితం కావాలి

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల ముత్యాలు**

**అనకాపల్లి, జూన్ 28, (ప్రభాతవార్త**



దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి మత్స్యకారులు సంఘటితం కావాలని ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సంఘాల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల ముత్యాలు అన్నారు. శనివారం స్థానిక విజయా రెసిడెన్సీ హాలులో మత్స్యకారుల జిల్లా సమావేశం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న మత్స్యకారులు అన్నిరంగాల్లో వెనుకబడి ఉన్నారని అన్నారు. మత్స్యకారుల సమస్యలు పరిష్కారానికి అంతా ఐక్యతగా పోరాడాలని పిలుపునిచ్చారు. మత్స్యకారుల సంక్షేమానికి మంజూరైన కేంద్ర నిధులను తక్షణమే వినియోగించాలని డిమాండ్ చేశారు. మత్స్యకారుల భరోసా లో రేషన్ కార్డులో ఒకరికే పథకం అమలు చేస్తున్నారని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి అందరికీ లబ్ధి చేకూరేలా పోరాడాల్సి ఉందని అన్నారు. మత్స్యకార జీవనభృతి ని రెట్టింపు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మత్స్యకారుల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. జిల్లా అధ్యక్షుడు గురునాధరావు మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలో ఉపాధి కోల్పోయిన కుటుంబాలలో యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు నడికుదుటి అర్జున్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మత్స్యకార సంఘాలను ఏర్పాటుచేసుకుని తమ సమస్యల్ని రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకురావాలని అన్నారు. సంఘాలు ఐక్యతగా ఉన్నపుడే మన సమస్యలను పరిష్కరించుకోగలమని అన్నారు. సమావేశంలో జిల్లా మత్స్యకార సంఘ నాయకులు సిరసపల్లి ఆదిబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీకూర్మావతారంలో దర్శనమిచ్చిన జగన్నాథుడు

**కసింకోట, జూన్ 28, (ప్రభాతవార్త**



శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవ భాగంగా శనివారం శ్రీ జగన్నాథ స్వామి భక్తులకు మొదటి రోజు అవతారంలో దర్శనమిచ్చారు. శనివారం ఉదయం నుండి భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో రేజేటి చరణ్, భక్తులు పాల్గొన్నారు.

## పాపారావును పరామర్శించిన జనసేన ఇన్చార్జ్ సూర్యచంద్ర

**నర్సీపట్నం,జూన్ 28,(ప్రభాతవార్త**



నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామానికి చెందిన జనసేన సీనియర్ నాయకులు యర్రంశెట్టి పాపారావు సతీమణి యర్రంశెట్టి వరలక్ష్మీ ఈ నెల 18న మృతి చెందారు. ఈ నేపథ్యంలో పాపారావును శనివారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర, జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఇన్నం రమణ, నాయకులు పసుపులేటి అప్పలనాయుడు, సత్యప్రసాద్ తదితరులు ఉన్నారు.

# తాగునీటి సరఫరా యధావిధిగా పునరుద్ధరణ..



- చేపట్టిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు
- హెల్ప్ లైన్ మరియు కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- మేయర్, కమిషనర్‌తో యూనియన్ నాయకుల చర్చలు సఫలం
- జివిఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, జూన్ 28, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ జివిఎంసీ వాటర్ సప్లై విభాగం పౌరుల సేవల సిబ్బందిని తమ సమ్మెను విరమించుకోవాలని శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జివిఎంసీ కాంట్రాక్టర్స్ వర్కర్స్ అసోసియేషన్ మరియు లేబర్ యూనియన్ ప్రతినిధులతో చర్చల తరువాత, వాటర్ సప్లై విభాగం పౌరుల సేవల సిబ్బంది సమ్మెను విరమించుకోవాలని ఆయన కోరారు. జివిఎంసీ వాటర్ సప్లై విభాగం పౌరుల సేవల సిబ్బంది శుక్రవారం జీతాల పెంపును కోరుతూ సమ్మెలో పాల్గొనటంతో, నగరంలో తాగునీటి సరఫరా సమస్యలు తలెత్తినట్లు పేర్కొన్నారు. దీనికి పరిష్కారంగా విశాఖపట్నం మేయర్ పీలా శ్రీనివాసరావు అదే రోజు జివిఎంసీ కాంట్రాక్ట్స్ వర్కర్స్ అసోసియేషన్ మరియు లేబర్ యూనియన్ ప్రతినిధులతో చర్చలు జరిపారని తెలిపారు. జివిఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు, ప్రజలకు తాగునీటి సరఫరా నిరంతరం కొనసాగించేందుకు ప్రత్యామ్నాయ చర్యలుగా శుక్రవారం నుండే 495 వార్డ్ అమినిటీస్ సెక్రటరీలు, వార్డ్ స్పెషల్ ఆఫీసర్లు మరియు ఇంజినీరింగ్ సిబ్బందిని జోనల్ కమిషనర్లు, వార్డ్ కార్పొరేటర్లు సంయుక్త సమన్వయంతో ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తో రంగంలోకి దింపినట్లు తెలిపారు. అదేవిధంగా అదనపు కమిషనర్ పర్యవేక్షణలో జివిఎంసి ప్రధాన కార్యాలయం లో గల సిటీ ఆపరేషన్ సెంటర్ (సిఒసి) వద్ద 247 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, హెల్ప్‌లైన్ నంబర్ 0891 2507225 అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. యూనియన్ ప్రతినిధులతో చర్చల తరువాత వాటర్ సప్లై విభాగం పౌరుల సేవల సిబ్బంది సమ్మెను విరమించుకోవాలని కోరడమైనదని శనివారం మధ్యాహ్నం 12 గంటల వరకు 50 శాతం తాగునీటి సరఫరా పునరుద్ధరించబడిందని, మిగిలిన 50 శాతం సాయంత్రానికి పూర్తిగా పునరుద్ధరించబడుతుందని, దీనివల్ల ఈ శాతం తాగునీటి సరఫరా ప్రజలకు అందించినట్లువుతుందని కమిషనర్ పేర్కొన్నారు. వాటర్ సప్లై సిబ్బంది జీతాల పెంపు కోసం కౌన్సిల్ ఇప్పటికే తీర్మానం ఆమోదించిందని, సంబంధిత ఆదేశాల కోసం ప్రతిపాదన ప్రభుత్వం వద్ద సమర్పించబడిందని, అది ప్రభుత్వ స్థాయిలో ప్రక్రియ పరిశీలనలో ఉందని ఆయన తెలిపారు. తాగునీటి సరఫరా సమస్య పూర్తిగా పరిష్కారమైందని, శుక్రవారం తాగునీటి సరఫరా అంతరాయం వల్ల ప్రజలకు కలిగిన అంతరాయానికి చింతిస్తూ, ఈ అసౌకర్యానికి జివిఎంసికి సహకరించిన ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మహారాజా కళింగా చారిటబుల్ ఫౌండేషన్ రూ. లక్ష విరాళం

- ఏయూలో ఘనంగా రాజా విక్రమ్ దేవ్ జయంతి వేడుకలు

విశాఖపట్నం, ప్రభాతవార్త



ఆంధ్ర విశ్వవిద్యాలయం కి భూములు దానం చేసిన మహారాజా విక్రమ్ దేవ్ వర్మ బహదూర్ 156 వ జయంతి వేడుకలు శనివారం వర్సిటీలో ఘనంగా నిర్వహించారు. ఆ మహాసంస్థాన యువరాజు వీశ్వేశ్వర చంద్రచూడ్ దేవ్ రాజా ఈ సందర్భంగా ఆంధ్రా యూనివర్సిటీకి చెందిన జయపూర్ విక్రమ్ దేవ్ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీకి లక్ష రూపాయల వార్షిక స్కాలర్‌షిప్‌ను ప్రకటించారు. ఈ మేరకు ఆ మొత్తాన్ని చెక్కు రూపేనా ఏయూ వైస్ ఛాన్స్ లర్ ఆచార్య జిపి రాజశేఖర్ కు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో మహారాజా విక్రమ దేవ్ వర్మ పేరిట ఏటా లక్ష రూపాయలు విరాళం ఇచ్చేవారని, దాన్ని కొనసాగింపుగా ఈ ఏడాది నుంచి ప్రతి సంవత్సరం లక్ష రూపాయలు సైన్స్ అండ్ టెక్నాలజీ కాలేజీ విరాళం ఇస్తామని చెప్పారు. దాన్ని ఉత్తమ విద్యార్థులకు రిజా ఫెలోషిప్ కి వినియోగిస్తారని తెలిపారు. విద్యను ప్రజలకు అందించేందుకు, అభివృద్ధి కావడానికి గొప్ప సాధనంగా భావించిన దివంగత మహారాజా ఒక దార్శనికుడు అని చెప్పారు. మహారాజా ఒడిశా మరియు ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల లోనూ విద్యారంగ అభివృద్ధికి ఎన్నో దానాలు చేశారని, పెట్టుబడులు పెట్టారని తెలిపారు. పూర్వీకులు చూపిన గొప్ప మార్గంలో నడవడానికి తాను ప్రయత్నిస్తానని, వివిధ రంగాలలో విద్యను ప్రోత్సహించడంలో, అనేక మంది యువ ఔత్సాహికుల జీవితాలను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆంధ్ర యూనివర్సిటీ కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న వర్సిటీ రెక్టర్ ఆచార్య ఎం కిషోర్ బాబు మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయానికి మహారాజా విక్రమ్ దేవ్ వర్మ ఎంతో భూమిని త్యాగం చేశారన్నారు. ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థను నిర్మించడానికి భూమి నగదు రూపంలో మిగులు సంపదను విరాళంగా ఇచ్చిన నిస్వార్థ రాజు దివంగత రాజారికం మహారాజు విక్రమ్ దేవ్ వర్మ బహదూర్ అని కొనియాడారు. ఆయన వారసత్వాన్ని నిలబెట్టిన మహారాజా కళింగ ఛారిటబుల్ ఫౌండేషన్ ఈ స్కాలర్‌షిప్‌ను అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ రాజు, జైపూర్ సంస్థానానికి చెందిన కిషన్ రథోడ్, న్యాయవాది వజ్జిపర్తి శ్రీనివాస్, బిజెపి నాయకులు మూల వెంకట్రావు, క్రాంతి డిస్ట్రిబ్యూటర్స్ అధినేత వెంకట్ రెడ్డి, సైన్స్ కాలేజీ అధ్యాపకులు పాల్గొన్నారు.

## పోలీసుసిబ్బంది ప్రతిభకు భుజం తట్టిన సీపీ

- అత్యుత్తమ సేవలు అందించిన 121 మంది పోలీస్ సిబ్బందికి రివార్డులు

విశాఖ క్రైమ్, ప్రభాతవార్త





విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి సిబ్బంది సంక్షేమా నికి పెద్దపీట వేయడంతోపాటు సేవలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందిని ప్రోత్సహించడానికి ఎప్పటికప్పుడు రివార్డులను అంద జేస్తూ వారి భుజం తడుతున్నారు. దీంతో పోలీస్ సిబ్బందిలో ఆత్మస్థైర్యం పెంపొంది ఎంతో చక్కగా విధుల్లో ప్రతిభను కనబరుస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు.. గంజాయి, దొంగతనాల కేసుల్లో నేరస్తులను అరెస్ట్ చేసి చోరీ సొత్తు రికవరీ చేయడంలోనూ అలాగే సైబర్ క్రైమ్ కేసుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 121 మంది, హోంగార్డు నుండి సీ.ఐ వరకూ గల సిబ్బందికి సిపి శంఖబ్రత బాగ్చి రివార్డు లను అందజేశారు. శనివారం పోలీస్ సమావేశ మందిరంలో నిర్వహించిన క్రైమ్ రివ్యూ అనంతరం వారికి రివార్డ్ మంజూరు ఆర్డరును అందజేశారు. సీపీ శంఖబ్రత బాగ్చి నగర పోలీసు శాఖలో హోంగార్డు నుండి సిఐ స్థాయి అధికారుల వరకూ వారు నిర్వహిస్తున్న విధులకు తగ్గ గుర్తింపు ఇస్తున్నారు. ప్రతి నెలా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి తగు రివార్డులు అందజేస్తున్నారు. తద్వారా తోటి సిబ్బందికి ప్రేరణ కల్పిస్తున్నారు.. ఈ సందర్భంగా సిపి డా శంఖబ్రత బాగ్చికి పోలీస్ సిబ్బంది ధన్యవాదాలు తెలియజేశారు.

## మేనేజ్మెంట్ ఎడ్యుకేషన్‌లో కెరీర్ అవకాశాలపై సెమినార్

జగదాంబ, జూన్ 28, ప్రభాతవార్త



ఇంటిగ్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ మేనేజ్మెంట్ ఐఐఎఎం బిజినెస్ స్కూల్, "మేనేజ్మెంట్ ఎడ్యుకేషన్ లో కెరీర్ అవకాశాలను అన్ లాక్ చేయడం నైపుణ్యాలు, ట్రెండ్స్, మార్గాలు " అనే సెమినార్‌ను శనివారం ఎం వి పి కాలనీలో గల ఐఐఎఎం సెమినార్ హాల్‌లో విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం మాజీ వీసీ ప్రొఫెసర్ ముత్యాల నాయుడు ప్రధాన అతిథిగా, ఏ హెచ్ సీ.ఈ.ఒ రవి ఈశ్వరపు, ఆక్సిస్ బ్యాంకు ఏవిపి వరుణ్ రవిపల్లి గౌరవ అతిథులుగా ఐఐఎఎం డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ వి. కృష్ణ మోహన్ రాష్ట్ర విశ్వ విద్యాలయాల రిజిస్ట్రార్‌గా పనిచేసిన ప్రముఖ మేనేజ్మెంట్ ప్రొఫెసర్ ఎం కే కోలిస్ హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రధాన అతిథి ప్రొఫెసర్ ముత్యాల నాయుడు మాట్లాడుతూ మేనేజ్మెంట్ ఎడ్యుకేషన్ సాంప్రదాయిక హద్దులను దాటి, ఇప్పుడు గ్లోబల్ ఎకానమీలో ఇన్నోవేషన్, అడాప్టబిలిటీ, లీడర్షిప్పై దృష్టి పెట్టిందన్నారు. గౌరవ అతిథి ఏ హెచ్ సీ.ఈ.ఒ రవి ఈశ్వరపు మాట్లాడుతూ మేనేజ్మెంట్ భవిష్యత్ టెక్నాలజీ, మానవకేంద్రిత లీడర్షిప్ యొక్క కలయిక వద్ద ఉందన్నారు.

## మాజీ ప్రధాని పి.వి నరసింహారావు జయంతి వేడుకలు

జగదాంబ, జూన్ 28, ప్రభాతవార్త



మాజీ భారత దేశ ప్రధానమంత్రి పీ.వీ. నరసింహారావు జయంతి వేడుకలు రీ.జు. శర్మ ఆధ్వర్యంలో శ్రీ స్వామి వివేకానంద సంస్థ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ స్వామి వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్. సి.ఎం.ఎ.జహీర్ అహ్మద్ జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు, పేదలకు అన్నదానం, వస్త్ర దానం నిర్వహించారు. ఈ సందర్భంగా జహీర్ అహ్మద్ మాట్లాడుతూ పి.వి. నరసింహారావు భారతదేశానికి ఎనలేని సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో పీవీ నరసింహారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు రాఘవేంద్రరావు మిశ్రా, శ్రీనివాసరావు, జగన్మోహన్, కపిల్ అగర్వాల్, దేవి శర్మ, అరుణ్ భాస్కర్ పాల్గొన్నారు.

## వరి విత్తనాలు పంపిణీ

పద్మనాభం, ప్రభాతవార్త



ఖరీఫ్ లో భాగంగా శుక్రవారం గునుపూడి గ్రామంలో రైతులకు వరి విత్తనాలను సర్పంచ్ అయినుపూడి చిన్న పేరాజు (బాబు)చేతుల మీదుగా అందజేశారు. ఈ ఏడాది పంటలు బాగా పండాలని పేరాజు (బాబు) ఆకాంక్షించారు. సకాలంలో వర్షాలు పడుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఆయనతోపాటు వార్డు సభ్యులు వర్మ బాబు, రమణ, వ్యవసాయ అధికారి నాయుడు ఉన్నారు.

## పోలీసులపై ఆరోపణలు చేయడం సరికాదు

- మిరాజ్ యాజమాన్యంపై చర్యలనేవి పూర్తిగా లేబర్ డిపార్ట్మెంట్‌కి చెందినది
- ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి

విశాఖ క్రైమ్, ప్రభాతవార్త



స్థానిక దొండపర్తి లోని మిరాజ్ యాజమాన్యంపై ఇచ్చిన రిపోర్టు మీద చర్యలు తీసుకోలేదని పోలీసులపై ఆరోపణలు చేయడం సరి కాదని, ఇది పూర్తిగా లేబర్ డిపార్ట్మెంట్ కి చెందినదని ఏసీపి అన్నెపు నరసింహమూర్తి తెలిపారు. ఈ మేరకు శనివారం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల 28న మిరాజ్ థియేటర్ యాజమాన్యంపై తమకు ఫిర్యాదు చేశారని, అయితే ఫిర్యాదుపై చర్యలు వద్దని 31న ఫిర్యాదును బాధితులు వెనక్కి తీసుకున్నారని తెలిపారు. అయినా సరే తాము ఉద్యోగాల తొలగింపుపై లేబర్ కమిషనర్ కు తెలియజేశామన్నారు. కులం పేరుతో దూషించారని పోలీసులు చర్యలు తీసుకోలేదని ఆరోపణలు చేస్తున్నారని, అయితే ఆరోపణలు ఎదుర్కొంటున్న మహిళ కూడా ఎస్సీ యువతి అని చెప్పారు. చర్యలు ఎందుకు తీసుకోలేదని తమను అడుగుతే చెప్తామని, అదేమీ లేకుండా మీడియాలో తప్పుడు కథనాలు రాసి, ప్రజల్లో అపోహాలు సృష్టించడం సరికాదన్నారు. వాస్తవానికి ఇది లేబర్ డిపార్ట్మెంట్ పరిష్కరించాలని, ఇందులో కులం ప్రసక్తి లేదని, అనవసరంగా తమపై ఆరోపణలు చేయడం సరికాదని ఎసిపి చెప్పారు. ఉద్యోగాలు తొలగించారని ఫిర్యాదు, లేబర్ డిపార్ట్మెంట్ కి సంబంధించిందని ఏసిపి వివరణ ఇచ్చారు. పదిమంది సంతకాలు పెట్టి తమకు ఇచ్చిన ఫిర్యాదును వెనక్కి తీసుకున్నారని సంతకాలతో ఉన్న ఫిర్యాదు కాపీని ఎసిపి మీడియాకు చూపించారు. ఇరువురు ఎస్సీ ఎస్టీకి చెందిన వారు కాబట్టి అట్రాసిటీ కేసు వర్తించదని వివరణ ఇచ్చారు. వాలంటీర్ గా ఉద్యోగం ఇస్తామని మిరాజ్ యాజమాన్యం చెప్తుందని, చేరడానికి వారు అయిష్టత చూపిస్తున్నారని ఏసీపీ చెప్పారు. తమపై అపవాదులు అబండాలు వేయడం సరికాదని మీడియా ప్రతినిధులకు సూచన చేశారు. సమావేశంలో నాలుగో పట్టణ సిఐ ఏ శ్రీనివాసరావు కూడా పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో విశిష్ట సేవలు- క్రమ శిక్షణకు మారు పేరు

గాజువాక, జూన్ 28, ప్రభాతవార్త



స్టీల్ వైఎస్ఆర్‌టీయూసి ఆధ్వర్యంలో యూనియన్ సీనియర్ నాయకులు బసా రమణారెడ్డి,బి వి రామయ్య,కె సోమేశ్వరరావులను ఈ నెల 30వ తేదిన ఉద్యోగా పదవీవిరమణ చేస్తున్నా సందర్భంగా శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మార్డుపూడి పరదేశి.పిట్టా రెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో సుమారుగా 35,36 సంవత్సరాలుగా విశిష్టమైన సేవలందించి క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచారని కొనియాడారు. వై వరలక్ష్మి మాట్లాడుతూ స్వర్గీ యులు వైఎస్ఆర్, మస్తానప్ప ఆశయ సాధనకోసం ఎంతో కృషిచేసిన రమణారెడ్డి, రామయ్య, సోమేశ్వరరావు రిటైర్మెంట్ జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ టి యు సి నాయకులు గోందేశీ అప్పలరెడ్డి,బోరా శశిభూషన రావు తదితరులు పాల్గొన్నారు.

## మైక్రో సర్జరీతో అధునాతన శస్త్ర చికిత్స

జగదాంబ, జూన్ 28, ప్రభాతవార్త



కర్మాగారంలో యంత్ర పగుళ్ల వల్ల తీవ్రంగా గాయపడి బొటనవేలు పూర్తిగా విడిపోవడానికి దగ్గరైన 30 ఏళ్ళ సుభాష్ చంద్రకు మైక్రో సర్జరీ ద్వారా విజయవంతంగా బొటనవేలు రక్షించబడింది. ఈ ఘటనలో ఆయన ఎడమ చేతి బొటనవేలు చిన్న చర్మపు తుంటి ద్వారా మాత్రమే జతబడి ఉండగా, మొదటికీ వైద్యులు దానిని తొలగించడం మంచిదని సూచించారు. రోగి 18 గంటల ఆలస్యంగా వచ్చినప్పటికీ, అతి క్లిష్టమైన పరిస్థితిలో కూడా సర్జరీ విజయవంతంగా జరిగింది. సీనియర్ ప్లాస్టిక్ సర్జన్ డా అంజలి సాప్లే నేతృత్వంలో రెండు సర్జరీల తర్వాత బొటనవేలు రక్షించడంలో విజయవంతం అయ్యారు. "చేతి కార్యకలాపాల్లో బొటనవేలు 40 వరకు భాగస్వామ్యం ఉంటుంది. ఎంత ఆలస్యమైనా దానిని రక్షించేందుకు యత్నించాలి." అని డా. అంజలి సాప్లే తెలిపారు. విలేఖరుల సమావేశంలో సీనియర్ ప్లాస్టిక్ సర్జన్ డా అంజలి సాప్లే, డా. సుమిత్ర, డీజీఎం కార్పొరేట్ అశోక్ పట్నాయక్, డీజీఎం ట్రేడ్ వై రమేష్, ఏజీఎమ్ ఆపరేషన్స్ ఎ. సైలజా పాల్గొన్నారు.

## అబ్బురపరిచిన చిన్నారుల నాట్య ప్రదర్శనలు

విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త



ముద్దు ముద్దులాడే చిన్నారులంతా తమ నాట్యాలతో ఆహుతులందరిని మైమరిపింప జేశారు. కుర్చీలలో ఆశీనులైన వారంతా చిన్నారుల నాట్యానికి మంత్రముగ్ధులయ్యారు. వివిధ దేవతా మూర్తులకు సంబంధించిన పాటలకు చిన్నారులు నాట్య రూపంలో ప్రద ర్శించి అందరిని విశేషంగా ఆకట్టుకు న్నారు. సాయి సురేఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకా డమి 12వ వార్షికోత్సవంలో భాగంగా మద్దిల పాలెం కళాభారతి ఆడిటోరియంలో శనివారం సాయంత్రం నిర్వహించిన "నాట్యపుష్కరాలు" కార్యక్రమం లో చిన్నారులు చేసిన నృత్యాలు అతిధుల సైతం ఆధ్యంతం కట్టిపడేసాయి. తొలుత భరత కళ గ్రామ ఫౌండర్ అండ్ డైరెక్టర్ వసంత కిరణ్ రాయసం, వాడా ఫౌండర్ కన్నాం వెంకట రమణారావు, ఇతర అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జనసేన పార్టీ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే సిహెచ్. వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో నాట్య కళలకు విశేష ఆదరణ ఉందన్నారు. చిన్నారులు నిర్వహించిన నృత్యాలు మైమరింపజేసాయని, చిన్నారులను ఇంత అద్భుతంగా తీర్చిదిద్దిన సాయి సురేఖ మ్యూజిక్ అండ్ అకా డమికి అభినందనలు తెలిపారు. తాము నేర్చుకున్న కళను బావి తరాలకు తీసుకు వెళ్లడానికి అంకిత భావంతో ఉన్న సాయి సురేఖ, భాను రేఖలను ఎంత పొగిడినా తక్కువేనన్నారు. ఈ సందర్భంగా అకాడమి నిర్వాహకులు సాయి సురేఖ, భాను రేఖ ల గురువులు నాట్యాచార్య డాక్టర్ అరుణ్ సాయి కుమార్, నాట్యాచార్య డాక్టర్ వసంత్ కిరణ్ రయాసం లతో పాటు పలువురు ప్రముఖ కళాకారులకు అతిధుల చేతుల మీదుగా సత్కారం చేశారు. తొలుత వక్తలు మాట్లాడుతూ 12 ఏళ్ల క్రితం సోదరీ మణు లు సాయి సురేఖ, భాను రేఖ అట్టాడలు 2013లో విశాఖలో, తర్వాత 2022లో హైదారాబాద్ లో నాట్యాచార్య డాక్టర్ అరుణ్ సాయికుమార్, నాట్యాచార్య డాక్టర్ వసంత్ కిరణ్ రయాసంల ఆధ్వర్యంలో గురు వెంపటి చినసత్యం వారి బాణిలచే వైజాగ్, బెంగుళూరులో శిక్షణ పొందారు. గడిచిన పుష్కరకాలం లో వారు నేర్చుకున్న కళనుతమతోనే అంతమవ్వకుండా బావితరాల చిన్నారులకు శిక్షణ ఇస్తూ, సుమారు 250 మందికి పైగా విద్యార్థులకు విశాఖ, హైదరాబాద్లలో శిక్షణ ఇస్తూ జాతీయ, అంతర్జాతీయ ప్రదర్శ నలలో పాల్గొనే విధంగా తీర్చిదిద్దడం పట్ల వారి చాతుర్యం బయటపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజనల్ డైరెక్టర్ వర రవీంద్ర, కార్పొరేటర్ బీశెట్టి వసంత లక్ష్మీ, డాక్టర్ పసుమర్తి వెంకటరమణ, ఎన్. ఎన్. వి.సత్యభాను, కన్నాం వెంకట రమణారావు, ఫెస్టివల్ డైరెక్టర్ బి. ఆర్. విక్రమ్కుమార్ గౌడ్, డాక్టర్ తాళ్లపాకసందీప్ కుమార్, నూకాల శేషగిరిరావు పాల్గొన్నారు.

## ఘనంగా వారాహి అమ్మవారి పూజలు

విశాఖపట్నం, జూన్ 28, ప్రభాతవార్త



అల్లిపురం విద్యాదయ పాఠశాల ప్రక్కనగల సాయి శ్రీమేరు సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ వారాహి అమ్మవారి పూజలు నిర్వహిస్తున్నారు. పూజాది కార్యక్రమాల్లో భాగంగా అర్చకులు వేదమంత్రాలతో తొలుత విఘ్నేశ్వరుని పూజను ఆచరించి అనంతరం శ్రీ వారాహి అమ్మవారి సన్నిధిలో కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు, చండీ హోమం నిర్వహించారు. సామూహికంగా నిర్వహిస్తున్న పూజా



కార్యక్రమాలలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని కుంకుమార్చనలు చేశారు. వేడుక నిర్వహించిన ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పి ప్రసన్న, కార్యదర్శి పి శ్రీనివాస సుబ్రహ్మణ్య శాస్త్రి, వైస్ చైర్మన్ గ్రంధి రాజేష్, ట్రస్టీలు ఏ రామరాజు, ఎన్ ఈశ్వర్ ప్రసాద్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథుడి రథయాత్రలో పోలీసుల పటిష్ట బందోబస్తు

విశాఖ క్రైమ్, ప్రభాతవార్త



సాగర్ నగర్ ఇస్కాన్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ జగన్నాథ రథయాత్ర భక్తిశ్రద్ధలతో వైభవంగా సాగింది. ఈ మేరకు విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు డీసీపీ1 అజిత పర్యవేక్షణలో ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి ఆధ్వర్యంలో టూటౌన్ సీఐ వివిసీఎం ఎర్రం నాయుడు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం సెంట్రల్ పార్క్ నుంచి ప్రారంభమైన రథం ఎల్ఐసీ బిల్డింగ్, డాబాగార్డెన్స్ తదితర ప్రాంతాల మీదుగా రథయాత్ర గురజాడ కళాక్షేత్రం చేరుకుంది. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, ట్రాఫిక్ ను నియంత్రించుకుంటూ బందోబస్తు నిర్వహించారు. వీఐపిలను దృష్టిలో పెట్టుకొని వారికి ప్రత్యేక బందోబస్తును కూడా ఏర్పాటు చేశారు. అలాగే అల్లిపురం నేరెళ్ల కోనేరు సమీపంలో ఉత్కలా యువ సేవా సమాజ్ ఆధ్వర్యంలో జరిగిన రథయాత్రకు సీఐ ఎర్రం నాయుడు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ ఎర్రం నాయుడు మాట్లాడుతూ జగన్నాథుడి రథయాత్ర భక్తిశ్రద్ధలతో సాగిందని, ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాల న్నారు. దైవచింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. రథయాత్ర బందోబస్తులో భాగంగా పోలీసులకు సహకరించిన నిర్వాహకులకు, భక్తులకు సీఐ కృతజ్ఞతలు తెలిపారు.

## ఇండోర్ స్టేడియంలో క్రీడా సౌకర్యాలు

గాజువాక, జూన్ 28, ప్రభాతవార్త



జీవీఎంసీ 65వ వార్డు, వికాస్ నగర్ రాజీవ్ ఇండోర్ స్టేడియంలో ఇటీవల రూ.9కోట్లతో ఆధునీకరించిన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. స్టేడియంలో షటిల్ కోర్టులు, వ్యాయమ శాల,ఈత కొలను,యోగా కేంద్ర క్రీడాకారులతో సందడిగా కనిపించింది. తాజాగా అక్కడ ఏర్పాటు చేసిన శాంతి యోగ శిక్షణ తరగతులను వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు శనివారం ప్రారంభించారు.జాతీయ యోగాసన రిఫరీ సీహెచ్ శ్రీనివాస్ పర్యవేక్షణలో ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా నరసింహ పాత్రుడు మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గ క్రీడాకారుల కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఈ విషయంలో ఎమ్మెల్యే, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మేయర్ పీలా శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ దల్లి గోవింద అందించిన సహకారం క్రీడాకారుల్లో చైతన్యాన్ని నింపింది అన్నారు. క్రీడాకారులకు అవసరమైన అన్ని సదుపాయాలు ఇక్కడ సమకూర్చినట్లు తెలిపారు. ఈత కొలనును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మరో కార్పొరేటర్లు పల్లా శ్రీనివాస్, ఉరుకూటి చందు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయులు మహారాజా విక్రమ్ దేవ్ వర్మ

- ఉపకులపతి ఆచార్య రాజశేఖర్

విశాఖపట్నం జూన్ 28 ప్రభాతవార్త




ఆంధ్ర విశ్వ కళాపరిషత్ కెమిస్ట్రీ విభాగం ప్రాంగణంలో గల మహారాజ విక్రం దేవ్ వర్మ విగ్రహం వద్ద వారి 156 జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్ర విశ్వకళా పరిషత్ ఉపకులపతి ఆచార్య జిపి రాజశేఖర్ ముందుగా రాజావారి విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ ఆంధ్ర విశ్వ కళాపరిషత్ ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయడంలో మహారాజా విక్రమ్ దేవ్ వర్మ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. అదేవిధంగా జైపూర్ రాజాగా ఒడిస్సా లో కూడా ఉత్కల్ యూనివర్సిటీని స్థాపించి ఆదర్శమూర్తిగా ఎందరికో నిలిచారని పేర్కొన్నారు. విక్రమ్ దేవ్ వర్మ వారి జీవితంలో ప్రజల కోసం చేసిన సేవలను ఎన్నటికీ మర్చిపోలేమన్నారు. ఈ కార్యక్రమంలో రాజావారి వంశీయరాలు రాజమాత మయాంక్ కుమారి దేవ్, కుమారి లతికా దేవ్, జి వివేక్ మరియు సిహెచ్ గిరిధర్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్, టిడిపి నాయకులు పి అమరేందర్, విజయనగరం రాజవంశీయులు మునీష్ గజపతి రాజు, పొన్ను స్వామి, వెంకట్రావు, సాయి, మూర్తి, ఉత్కల్ సమాజ్ ప్రతినిధి ఆర్ సాహూ, రెల్లి కుల రాష్ట్ర నాయకులు ఐ వెంకటేశ్వరరావు, చెన్నా తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## లఘు ఉద్యోగ్ భారతి సమావేశం

గాజువాక, జూన్ 28, ప్రభాతవార్త



లఘు ఉద్యోగ్ భారతి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. లఘు ఉద్యోగ్ భారతి జిల్లా చాప్టర్ మాజీ అధ్యక్షులు అట్లూరి రమేష్ ఆధ్వర్యంలో ఆటోనగర్ ప్రైవేటు హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పలువురు ఐపి నిపుణులు పాల్గొ న్నారు. పారిశ్రామికవేత్తలు ఖాయిలపడే పరిస్థితిల్లో ఉన్నప్పుడు ఐ పి పెట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఐ పి నిపుణులు విశ్వనాధ శర్మ, నరేందర్ రెడ్డి, సుజాతలు వివరించారు. ఐ పి పెట్టకుండా పలు మార్గాలను వారు పారిశ్రామికవేత్తలకు సూచించారు. ప్రభుత్వం బ్యాంకులకు మధ్యవర్తిత్వం చేసి పరిస్థితుల నుండి బయటపడేలా సహకరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం లఘు ఉద్యోగ్ భారతి జిల్లాకమిటీకి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జగపతి రాజు, కార్యదర్శిగా పవన్ జైస్వాల్, కోశాధికారిగా వరుణ్, ఉపాధ్యక్షులుగా సత్య, సంయుక్త కార్యదర్శిగా నాగిరెడ్డి ఎంపికయ్యారు. పారిశ్రామికవేత్తల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.

## డీపీ పార్టీ భీమిలి నియోజకవర్గం పరిశీలకుడిగా కర్రి సాయికృష్ణ

విశాఖపట్నం, జూన్ 28, ప్రభాతవార్త



టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్రా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ ఆదేశానుసారం టీడీపీ పార్టీ రాష్ట్రా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టీడీపీ భీమిలి నియెఆజకవర్గం పరిశీలకునిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్రా కార్యనిర్వహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి భీమిలి నియెఆజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ని మర్యాదపూర్వకంగా కలిసారు. భీమిలి నియెజకవర్గం పరిశీలకుడిగా నియమిత్కులెన సాయకృష్ణకు రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి విశాఖజిల్లా టీడీపీ అధ్యక్షులు గండి బాబ్జి, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు హౌసింగ్ కార్పొరేషన్ ౨చెర్మన్ బత్తుల తాతయ్య బాబు శుభాకాంక్షలు తెలిపారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త

# ప్రజల గొంతుకను విన్పిస్తూనే ..మీ మెడలు వంచుతాం: 'బొత్స'



**చీపురుపల్లి, జూన్ 28, ప్రభాతవార్త:** గడిచిన ఎన్నికలలో కూటమి పాలకులంతా గజకర్ణ గోకర్ణ విద్యలతో ప్రజలను మోసం చేసి గెలిచారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. శనివారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా ప్రజల తరఫున పోరాటం చేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన బెదిరింపులకు పాల్పడడం సబబు కాదన్నారు. మీరు బెదిరిస్తే బెదిరిపోవడానికి ఇక్కడ మేము సిద్ధంగా లేమని చంద్రబాబు, పవన్‌పై బొత్స ఘాటుగా సమాధానం తెలిపారు. ఎన్నికల్లో మీరంతా గజకర్ణ గోకర్ణ విద్యలు ప్రదర్శించి మోసంతో గెలిచారు. గెలిచాక మీరిచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత మీపై ఉంది, మిమ్మల్ని నిలదీసే బాధ్యత ప్రతిపక్షంగా మాపై ఉంది అని బొత్స అన్నారు. మా నాయకుడు వైఎస్ జగన్ ఇచ్చిన ఆదేశం మేరకు ప్రజల తరఫున మేము పోరాడతాం, మిమ్మల్ని ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. మీరిచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ప్రజల్లోకి వెళతాం ప్రజలే న్యాయ నిర్ణేతలు. వ్యవహరించి వారే మీకు తాట తీస్తారు అని బొత్స హెచ్చరించారు. ప్రజలే మీ తోకలు కత్తిరించే రోజు దగ్గర పడిందని ఆయన అన్నారు. ఎవరి నాలుక మందమో అన్నది త్వరలో ప్రజలే మీకు తెలియజేస్తారన్నారు. ఎన్నికల ముందు మీరిద్దరూ సంతకాలు చేసి బాండ్లు పంపిణీ చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలను నెరవేరుస్తామని ప్రగల్భాలు పలికారు. అధికారం చేపట్టి ఏడాది గడిచినా హామీలను అమలు చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్‌కు తెర లేపారని బొత్స అన్నారు. హామీలపై నిలదీసిన వారిని అక్రమ కేసులతో వేధిస్తున్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని విచ్చలవిడిగా చెలరేగిపోవడం ప్రజలు గమనిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మీరు బెదిరిస్తే బెదిరిపోవడానికి ఇక్కడ మేము సిద్ధంగా లేము ప్రతిపక్షంగా ప్రజల తరఫున, ప్రజల గొంతుకను వినిపిస్తూనే ఉంటాం, మీ మెడలు వంచుతాం అని బొత్స స్పష్టం చేశారు.

## జూలై 3న 'బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ' కార్యక్రమం

**చీపురుపల్లి, జూన్ 28, ప్రభాతవార్త:** విజయనగరం జిల్లా విస్తృతస్థాయి సమావేశం జూలై 3న జరపబోయే "బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ" కార్యక్రమం ఏర్పాటుకు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) సూచనలు మేరకు జగన్నాథ్ కన్వెన్షన్ వద్ద శనివారం నాడు స్థలపరిశీలన జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇప్పిలి అనంత్, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస్ నాయుడు, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ పట్టి నరసింహమూర్తి, జిల్లా ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు పి. జైహింద్ కుమార్, చీపురుపల్లి మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరహాలు నాయుడు, వలిరెడ్డి లక్ష్మణరావు ఒమ్మి శ్రీను, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు వై. వాసు నాయుడు, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ కెల్ల సురేష్, విజయ కుమార్ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి భారీ స్థాయిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## విత్తనశుద్ధి విధిగా జరపాలి: సూర్య కుమారి

**చీపురుపల్లి, జూన్ 28, ప్రభాతవార్త:** ప్రస్తుత వ్యవసాయ సీజనకు సంబంధించి వరి నారుమడులను సిద్ధం చేస్తున్న రైతులు విత్తన శుద్ధి విధిగా జరపాలని చీపురుపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారిని ఎస్ఎస్ సూర్యకుమారి తెలిపారు.



శనివారం నాడు చీపురుపల్లిలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయ శాఖ వారు సరఫరా చేస్తున్న వరి విత్తనాలతో పాటు 50 సబ్సిడీ పైన అందజేస్తున్న సూడోమోనాస్ అనే విత్తన శుద్ధి మందుతో విత్తన శుద్ధి జరపాలని సూచించారు. ఒక కేజీ విత్తనాలకు ఎనిమిది గ్రాముల మందుని నారుమడిలో వేసే ముందు రోజున విత్తనాలను మందును పట్టించి తరువాత నారుమడిలో వేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ విధముగా చేయడం వలన వరి నారుకు సోకే అగ్గి తెగులు పొడతెగుల సోకకుండా నివారించగలమని ఆమె వివరించారు. రైతులకు అవసరమైన సూచనలు సలహాలు అందజేయుటకు తమ సిబ్బంది గ్రామాల వారీగా సిద్ధంగా ఉంటారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

## మేజర్ పంచాయతీల్లో మెరుగ్గా పారిశుద్ధ్య పనులు

**చీపురుపల్లి, జూన్ 28, ప్రభాతవార్త:** జిల్లా పంచాయతీ అధికారి వారి ఆదేశాల మేరకు చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, ఉపసర్పంచ్ బెల్లాన శ్రీదేవి ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని శనివారం నాడు చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా ఇంచార్జ్ మండల అభివృద్ధి అధికారి సురేష్ పర్యవేక్షణలో చీపురుపల్లి మేజర్ పంచాయతీ ఏరియా వంగపల్లి పేట, జి అగ్రహారం, మెట్ట కాలనీ ,పిల్ల పేట, కుమ్మరి కాలనీ ,కొత్త అగ్రహారం ,విజయ కాలనీ ,రెళ్ళవీధి కాలనీ, రామాంజనేయ కాలనీ ఆంజనేయపురం విజయనగరం రోడ్డు నుండి రాజాం రోడ్ వరకు మెయిన్ రోడ్డు రోడ్డు ఇరువైపులా ఉన్న పెంట కుప్పలు జెసిబి యంత్రంతో ఐదు ట్రాక్టర్లతో చెత్తను తొలగించారు. చీపురుపల్లి గ్రామపంచాయతీ ఏరియాలో ఉన్న అన్ని ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంకర్లలో బ్లీచింగ్ క్లోరినేషన్ జరిపారు. అదేవిధంగా వీధులలో కాలువ పూడికలు తీయించి ఇంటింటికి చెత్తను సేకరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వై రూన్స్ రాజు, సానిటరి ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, జూనియర్ అసిస్టెంట్ రామ్మోహన్‌రావు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

**నెల్లిమర్ల, జూన్ 28, ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న నెల్లిమర్ల మండలం జోగిరాజుపేట గ్రామానికి చెందిన గొంప సత్యవతికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 1,18,380 రూపాయల చెక్కును బాధితు రాలి కుటుంబీకులకు



పోలిపల్లి గ్రామంలో ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పిడుగు వెంకట సత్యం,మత్స సత్యం,నీలాపు అప్పలరామి రెడ్డి, పోతల రాజప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యురాలిగా శ్రీదేవి

**గరివిడి జూన్,28, ప్రభాతవార్త:** జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యులు గా గరివిడి లక్ష్మిబాయి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు బోగాపురపు శ్రీదేవి నియామకం అయ్యారు. ఈ మేరకు కలెక్టర్ నుండి నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఎన్ జి ఓ విభాగంలో శ్రీదేవి నియామకం అయ్యారు. జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా,ఎంపీ,ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలు సభ్యులుగా ఉండే విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీలో శ్రీదేవికి సభ్యులుగా నియమించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. కాగా జూలై 3 న విజయనగరంలో నిర్వహించే సమావేశానికి హాజరవ్వాలని ఆమెకు కలెక్టర్ కార్యాలయం నుండి ఆహ్వానం అందింది.

## ఆశ వర్కర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

**బలిజిపేట, జూన్ 28, ప్రభాతవార్త :** బలిజిపేట మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు మండలములో వివిధ ఆరోగ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గల మూడు ఆశా వర్కర్ల పోస్టులు నోటిఫికేషన్ విడుదలైనట్లు బలిజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారిని డాక్టర్ కిరణ్మయి విలేకరుల సమావేశంలో తెలిపారు. అరచాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అరసాడ ఒకటి బలిజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోగల చిలకలపల్లి 1 జనార్ధనపురం 1 చొప్పున పోస్టులకు నోటిఫికేషన్ విడుదల అయినట్లు తెలిపారు జూలై 5 తేదీ లోపు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు నిబంధనలు గ్రామీణ వాసులై ఉండాలి. స్త్రీలకు మాత్రమే, అర్హులు వయస్సు 25 45 సంవత్సరాల వయసులో వారు మాత్రమే అప్లై చేసుకోవచ్చు కనీసం 10వ తరగతి పాస్ అయి ఉండాలి చదవడం రాయడం క్షుణ్ణంగా ఉండాలి వివాహితులు వితంతువులు విడాకులు తీసుకున్న వారు మాత్రమే అర్హులు.

## మండల ఇన్‌చార్జి విద్యాశాఖాధికారిగా రాజశేఖర్‌రావు

**పాచిపెంట, జూన్ 28. ప్రభాతవార్త:** పాచిపెంట మండలం ఇన్చార్జి మండల విద్యాశాఖ అధికారిగా ఎం.రాజశేఖర్‌రావు పదవి బాధ్యతలు స్వీకరించారు. మండల విద్యా శాఖగారిగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎం.రాజశేఖర్ రావు సాలూరు మున్సిపాలిటీ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తు న్నారని



ఈయనకు పాచిపెంట మండల విద్యాశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు తీసుకోవాలని ఉన్నతాధి కారులు ఆదేశాలు జారీ చేశారు. ఆ మేరకు మండల విద్యాశాఖ అధికారిగా 1గా శనివారం ఆయన బాధ్యతలు చేపట్టినట్టు మండల విద్యాశాఖ అధికారి2 సతీష్ కుమార్ తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మండల విద్యాశాఖ అధికారికి రాజశేఖర్ రావుకు మండల విద్యాశాఖ అధికారి 2 పి.సతీష్ కుమార్ మరియు సిబ్బంది స్వాగతం పలికారు.

## న్యూస్‌ఛానల్‌పై దాడి అమానుషం : జనసేన నేత గురాన అయ్యలు ఖండన



**విజయనగరం,జూన్ 28. ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని మహాన్యూస్ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై చోటు చేసుకున్న దాడి అమానుషమని జనసేన నేత గురాన అయ్యలు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జరిగిన దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. మీడియాలో ప్రసారమయ్యే, ప్రచురితమయ్యే వార్తలు, కథనాలపై అభ్యంతరాలు ఉంటే చట్టప్రకారం పోరాటం చేయాలన్నారు. ఇలా దాడులకు పాల్పడటం సమంజసం కాదన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు.

# కోటబొమ్మాళికి పూర్వవైభవం

## -మంత్రి అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, జూన్ 28, ప్రభాతవార్త:** కోటబొమ్మాళిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి పూర్వపువైభవం తీసుకువస్తానని రాష్ట్ర వ్యవసాయ, మత్యకార, పాడిపరిశ్రమ, పశుసంవర్ధకశాఖామంత్రి కిజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన శనివారం మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను శంఖుస్థాపన, ప్రారంబోత్సవం చేశారు. రూ. 1.8 కోట్లుతో నిర్మించిన ఉప ఖజాన భవనాన్ని, రూ. 1.94.21లక్షలు నిర్మించిన జిల్లా పరిషత్ బాలికల అనుబంధ వసతి గృహాన్ని, రూ. 9లక్షలతో నిర్మించి సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. అలాగే తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా రూ. 61 లక్షలతో నిర్మాణం చేపడుతున్న అన్నాక్యాంటీన్ భవనానికి, ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుర గా 60 లక్షలతో నిర్మించబోతున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిణానికి, పాత పిష్ మార్కెట్ దగ్గర రూ. 20లక్షలతో నిర్మించనున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిణానికి, పాత పట్నం అవ కమ్మవారి గుడి పక్కనుంచి ఊరమ్మతల్లి ఆలయం వరకు రూ. 30లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త పేటకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు వెళ్ళిపోవడంతో కోటబొమ్మాళి బోసిపోయిందని, అందుకే డిసిసిబి బ్యాంకు, సబ్ రిజిష్టర్ కార్యాలయం నిర్మించి, షాపులను నిర్మించి, టెక్కలి నుంచి శ్రీకాకుళం వెళ్ళే బస్సులను కోటబొమ్మాళి మీదుగా వెళ్ళేవిధంగా చేసి కోటబొమ్మాళికి పూర్వపు వైభవం తీసుకువస్తానన్నారు. అలాగే రూ. 80లక్షల వ్యయంతో కొత్త పేట నుంచి కోటబొమ్మాళి పెద్ద చెరువు వరకు రోడ్డుకు మధ్యలో సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయటం జరుగుతుందని, కోటబొమ్మాళి మండల కేంద్రంలో గల అన్ని వీధులకు సీసీరోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో కోటబొమ్మాళికి డిగ్రీ కళాశాల మంజూరు చేసినా ప అవసరం లేదని గత వైసీపీ రిపోర్టు ఇవ్వడంతో అది రద్దు అయిందని, మళ్ళీ డిగ్రీ కళాశాల మంజూరుకు చర్యలు చేపడుతున్నానని త్వరలో మంజూరు అవుతుందని మంత్రి తెలిపారు. కోటబొమ్మాళిలో బాలికల పాఠశాలకు నేనే అనుమంతులు తీసుకువచ్చి భవనాలు నిర్మించి ప్రారంభించానని, బాలికల పాఠశాలకు కాంపౌడ్ వాల్ నిర్మాణానికి, దానిపైన పించింగు నిధులు మంజూరు చేయటం జరిగిందని అవి త్వరలో నిర్మాణం జరుగుతుందన్నారు. అలాగే జిల్లా విద్యాశాఖ అధికారితో ఫోన్లో మాట్లాడి బాలికలంతా బాలికల పాఠశాలలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుబంధ వసతి గృహానికి వార్డెన్ను నియమించాలని, బాలికలు వసతి గృహంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహనరావు, సంచాలకులు ఖజాన, లెక్కలు, జిల్లా ట్రెజరి అధికారి సీహెచ్. రవికుమార్, టెక్కలి ఆర్‌డీవో క్రిష్ణమూర్తి, స్థానిక తహసీల్దార్‌అప్పలరాజు, ఎంపీడీవో ఫణీంద్రకుమార్, కింజరాపు హరివరప్రసాద్, బోయిన గోవిందరాజులు, రమేష్ పాల్గొన్నారు.

## 'జాబ్‌మేళా'తో యువతకు ఉద్యోగావకాశాలు : మంత్రి సంధ్యారాణి



**సాలూరు, జూన్ 28, ప్రభాతవార్త :** సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు విద్యార్థులు నిరుద్యోగులుగా ఉండకుండా ఉద్యోగ,ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు. అందులో భాగంగా శనివారం పట్టణ శ్రీ సత్యసాయి డిగ్రీ కాలేజ్ లో మెగా జాబ్ మేళా నిర్వ హించగా సంధ్యారాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అక్కడకు చేరుకున్న మంత్రికి కాలేజీ యాజమాన్యం ఘనంగా స్వాగతం పలికారు.ఆమె చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన గావించి జాబ్ మేళాను ప్రారంభించారు. అలాగే ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సంధ్యారాణి సందర్శించి యజమానులతో పాటుగా అభ్యర్థులతో మాట్లాడారు. అంతేకాకుండా ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో అర్హత ఉన్న విద్యార్థులకు, నిరుద్యోగులకు వెంటనే ఉద్యోగ వస్తుందని ఇదే విధంగా ప్రతీ జిల్లాలో జాబ్ మేళాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.టిడిపి టౌన్ ప్రెసిడెంట్ చిట్టి, పరమేశు, ము ఖి.సూర్యనారాయణ, హర్ష వర్ధన్,రంభ రజనీకాంత్ కాలేజీ మాస్టార్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణంపై విజిలెన్స్ మెరుపు దాడులు

**మక్కువ, జూన్ 28, ప్రభాతవార్త:** ప్రాంతీయ నిఘా మరియు అమలు అధికారి బి. ప్రసాదరావు ఆదేశాల మేరకు విజిలెన్స్ అధికారులకు ఎరువులు అధిక ధరలకు అమ్మకం చేస్తున్నారని వచ్చిన సమాచారంపై పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం, శంబర గ్రామం కొత్త వీధిలో గల శ్రీ సత్య సాయి ట్రేడర్ ను విజిలెన్స్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులతో కలసి తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలలో శ్రీ సత్య సాయి ట్రేడర్ రైతులకు అధిక ధరలకు ఎరువులు అమ్మకం



'వార్త' ప్రభావం

చేసినట్లు అధికారులు గుర్తించారు. అంతట శ్రీ సత్య సాయి ట్రేడర్ యాజమాని గ్రంధి సురేష్ కుమార్ షాప్ యొక్క రికార్డ్స్‌ను పరిశీలించగా ఎరువుల భౌతిక నిల్వలకు స్టాక్ రిజిస్టర్‌నకు వ్యత్యాసంను గుర్తించారు. అధికారులు ఎరువులు అధిక ధరలకు అమ్మకం నేరమని తెలియజేసి అందుకుగాను ఎఫ్ సి ఓ 1985 మరియు 6(ఏ) ఈసీ ఆక్ట్, 1955 ప్రకారం కేసు నమోదు చేస్తూ తదుపరి చర్యల నిమిత్తం 28,77,422 రూపాయల విలువ గల 119.925 టన్నుల కల్గిన 2399 బస్తాల ఎరువులను సీజ్ చేయడం జరిగింది. ఈ తనిఖీలలో విజిలెన్స్ అధికారులు రామారావు, సబ్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం, పోలీస్ కానిస్టేబుల్ మరియు వ్యవసాయ శాఖ అధికారిణి చింతల భారతి, అధికారులు పాల్గొన్నారు.

## తోటపల్లి దేవస్థానం అభివృద్ధి పనులపై మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష

**పార్వతీపురం,జూన్ 28, ప్రభాతవార్త:** పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు, వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తోటపల్లి దేవస్థానం అభివృద్ధి పనులు గురించి అధికారులతో సమీక్షించారు. గతంలో రెండుసార్లు తోటపల్లి టెంపుల్స్ డెవలప్‌మెంట్ సేవా ట్రస్ట్ సభ్యులు తనను కలిశారని, దేవాలయం పునఃప్రతిష్ఠకు తనను ఆహ్వానించారని, కొన్ని కారణాల వలన రాలేక పోయానని, తోటపల్లి అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. సేవా ట్రస్ట్ సభ్యులు మంత్రి వర్యులను కలసి జూలై 31 న జరుగు వానప్రస్థాశ్రమ ప్రారంభోత్యవానికి రావాలని కోరారు. మంత్రి స్పందించి తప్పకుండా వస్తాను అని హామీ ఇచ్చారు. మంత్రి గుమ్మడి సంధ్యారాణి, కురుపాం నియోజక వర్గం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మంత్రికి తోటపల్లి అభివృద్ధి పనులు గురించి చెబుతూ ట్రస్ట్ సహకారముతో, దాతల విరాళాలతో దేవాలయం సర్వాంగ సుందరంగా నిర్మాణం జరుగుతుందని అచ్చెన్నాయుడుకు వివరించారు.తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో తోటపల్లిలో కళ్యాణ మండపం తీసుకు రావడానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.టస్ట్ వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ డి.పారినాయుడు, ఎంపిటిసి మరడాన సింహాచలం, కోశాధికారి తామాడ దుర్గారావు, టెంపుల్ కాబోయే చైర్మన్ మార్కొండ పకీరునాయుడు, టెంపుల్ ట్రస్ట్ పి.ఆర్.ఓ. సంబంగి సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ సభ్యులు తవిటి నాయుడు, మార్కొండ గౌరు నాయుడు, సర్వేశ్వరరావు, సంతోషపురం సర్పంచ్ అంబటి రాంబాబు, ఎంపిటిసి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## 'సంక్షేమ హాస్టల్‌లో ఏఎన్ఎంలను నియమించాలి'

**కురుపాం, జూన్28, ప్రభాతవార్త:** సంక్షేమ వసతి గృహాలలో ఏఎన్ఎంలను వెంటనే నియమించి, మౌళిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న డిమాండ్ చేశారు.శనివారం సిపిఐ ఆధ్వర్యంలో జిల్లాలో సంక్షేమ వసతి గృహాలను సందర్శనలో భాగంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్యలతో బాటుగా పార్వతీపురం మన్యం జిల్లాలో గల వివిధ హాస్టల్లను విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి సంక్షేమ హాస్టల్‌ను పరిశీలించారు, కూటమి అధికారంలోకి వచ్చి సంవత్సరంన్నర అవుతుంది గాని ఇంతవరకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదు.ఏ ఎన్ ఎమ్ లను నియమించాలని కోరారు.

## రెడ్డి సురేష్ కుటుంబానికి చిన్న శ్రీను పరామర్శ

**సాలూరు, జూన్ 28, ప్రభాతవార్త:** సాలూరు మండలం వైస్ఎంపిపి రెడ్డి సురేష్ తండ్రి మాజీ జడ్పిటీసి రెడ్డి తిరుపతినాయుడు బాగువలసలో ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా శనివారం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), మాజీ డిప్యూటీ సీఎం పీడిక.రాజన్నదొర బాగువలస గ్రామానికి వెళ్లి రెడ్డి సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ధైర్యం చెప్పి మనో ధైర్యాన్ని కల్పించారు. జడ్పిటీసి మావుడి శ్రీనివాసనాయుడు, వంగపండు అప్పలనాయుడు, గిరి, రఘు, గొర్లె జగన్, దండి శ్రీనువాసరావు, కౌన్సిలర్లు, సర్పంచులు, వైసీపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన అవసరం: ఎస్ఐ నారాయణరావు

**కురుపాం, జూన్ 28, ప్రభాతవార్త :** గ్రామాల్లో సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయని దీనిపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పి.నారాయణరావు అన్నారు. శనివారం మండలంలో గుజ్జుపాడు గ్రామంలో గిరిజనులతో పలు విషయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అధికంగా సైబర్ నేరాలు జరుగుతున్నాయిని, వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు భద్రతలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ సారూ... భూనిర్వాసితులను ఆదుకోండి: ఎమ్మెల్సీ రఘురాజు వినతి

**శృంగవరపుకోట, జూన్ 28, ప్రభాతవార్త:** భూనిర్వాసితుల సమస్యలను ముందు పరిష్కరించి వారిని ఆదుకోవాలని అంటూ ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.శనివారం మండంలోని బొడ్డవర గ్రామంలో ఎమ్మెల్సీ నివాసంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా జిందాల్ భూనిర్వాసితుల తరుపున ఆయన మాట్లాడుతూ 2007లో జిందాల్ యాజమాన్యం అల్యూమినియం పరిశ్రమ ఏర్పాటు చేస్తామని గత కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో సుమారు1,166ఎకరాలను తీసుకుందని నేటికీ 18ఏళ్ళు గడుస్తున్నా పరిశ్రమ నిర్మించలేదన్నారు.ఇక అప్పటి నుంచి పరిశ్రమ ఏర్పాటుకు ఆటంకాలు ఉన్నప్పటికీ భూనిర్వాసితులకు తగిన న్యాయం చేస్తామని జిందాల్ యాజమాన్యం పలు రకరకాలుగా హామీలు ఇచ్చిందన్నారు.ఉద్యోగ బద్రత,షేర్లు,సాగు భూములకు పరిహారం పరిశ్రమ ఏర్పాటు చేయకపోయినా కంపెనీలో షేర్లు వాటా ఉంటాయని జీతభత్యాలు ఎక్కువగా కల్పిస్తామని పలు హామీలిచ్చాచారని తెలిపారు.మరి భూనిర్వాసితులు సమస్యలు పరిష్కరించకుండా మాభూములలో ఎంఎస్ఎంఇ పార్కులు ఎలా ఏర్పాటు చేస్తారని ఆయన ప్రశ్నించారు.కలెక్టర్ గారు అభివృద్ధికి మేము ఆటంకం కలిగించమని ముందు మాసమస్యలను పరిష్కారిస్తే ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటుకు భూనిర్వాసితులే ముందుంటారని తెలిపారు.భూనిర్వాసితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకపోతే ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్,ఎస్టీ కమిషన్ దృష్టికి ఈవిషయాన్ని తీసుకెళతామని ఆయన తెలిపారు.కలెక్టర్ గారు భూనిర్వాసితుల సమస్యలను ముందుగా పరిష్కారించాలని భూనిర్వాసితులకు అన్యాయం జరగకుండా కాపాడాలని రఘురాజు కలెక్టర్ ను కోరారు. భూనిర్వాసితుల ఆవేదనను అర్థం చేసుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో భూనిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంగణం ఎంపికల్లో 112 మందికి నియామక పత్రాలు

**బొబ్బిలి, జూన్28 ప్రభాతవార్త:** స్థానిక ఇందిరా డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో వివిధ కంపెనీల్లో పదవ తరగతి నుంచి బీటెక్ వరకు చదివిన విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. శనివారం స్థానిక ఇందిరాగాంధీ డిగ్రీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు ప్రిన్సిపాల్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ



కార్యక్రమం వివిధ కంపెనీ నుంచి వచ్చిన ప్రతినిధులు పదో తరగతి నుంచి డిగ్రీ బీటెక్‌కు తదితర చదువులతో కూడుకున్న విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలపై పరీక్ష నిర్వహించారు ఈ పరీక్షకు 198 మంది హాజరవుగా 112 మంది నియామక పత్రాలు అందుకున్నారు. దీనిపై కళాశాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. అందరికీ వివిధ కంపెనీల్లో జాబ్ చేసే విధంగా తీర్చిదిద్దామని పంపిణీ ప్రతినిధులు తెలియజేశారు

## పార్టీకి కార్యకర్త వెన్నెముక: ప్రభుత్వ విప్ జగదేశ్వరి

**కురుపాం,జూన్ 28, ప్రభాతవార్త:** పార్టీ అభివృద్ధికి కార్యకర్త వెన్నుముక అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదేశ్వరి అన్నారు. శనివారం కురుపాం నియోజకవర్గం గుమ్మలక్ష్మీపురం మండలం గుమ్మలక్ష్మీపురంలో తెలుగుదేశం పార్టీ సమావేశం జరిగింది. గుమ్మలక్ష్మీపురం మండలం తెలుగుదేశం పార్టీ ఆడహక్ కన్వీనర్ పాడి సుదర్శన్ రావు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలు సమావేశం జరిగింది. సమావేశంనకు ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పరిశీలకులుగా, కేంద్ర కార్యాలయం నియామకం చేసిన మాజీ శాసన సభ్యులు బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గండి రామినాయుడు పాల్గొన్నారు. గుమ్మలక్ష్మీపురం మండల పార్టీ అధ్యక్షులుగా అడ్డాకుల నరేష్ పేరును పాడి సుదర్శన్ రావు బలపరచగా ఏకగ్రీవంగా మండల నాయకులు, కార్యకర్తలు అందరూ ఆమోదం తెలపగా ఏకగ్రీవంగా అడ్డాకుల నరేష్ మండల పార్టీ అధ్యక్షులుగా ఎంపిక చేశారు. సమావేశంలో ఏఎంసి చైర్‌పర్సన్ కడ్రక కళావతి, బిడ్డిక పద్మావతి, మండంగి భూషణ్, వివిధ హోదాల్లో ఉన్న పలువురు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'శ్రీగురుదేవ చారిటబుల్ ట్రస్టు సేవలు అభినందనీయం'

**కొత్తవలస, జూన్ 28, ప్రభాతవార్త:** మంగళపాలెం గ్రామంలోని శ్రీ గురుదేవ్ చార్టుబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అద్భుతమని టి.ప్రవీణ్ అన్నారు. శనివారం ఫౌండేషన్ వారి సహకారం తో దివ్యాంగులకు ఉచిత కృత్రిమ అవయవాలు పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా టి. ప్రవీణ్ విచ్చేసారు. కార్యక్రమం అనంతరం అతిధులు మాట్లాడుతూ శ్రీ గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చేస్తున్న సేవలను అభినందించారు. అనంతరం ట్రస్ట్ ద్వారా 200 మందికి పైగా దివ్యాంగులకు ఉచిత కృత్రిమ అవయవాలు,చంక కర్రలు, వాకర్స్,చెవిటి మెషిన్‌లు, వీల్ ఛైర్స్ మరియు ఆంధులకు పెన్షన్స్ ఇవ్వటం జరిగింది. ఈ సేవ కార్యక్రమం లో శ్రీ గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ హాస్పిటల్ చైర్మన్ రాపర్తి జగదీశ్ కుమార్, ట్రస్ట్ హాస్పిటల్ వైస్ చైర్మన్ ధ్రీ. ఫణీంద్ర. వైద్యులు ట్రస్ట్ హాస్పిటల్ బృందం పాల్గొన్నారు

## రంగప్పవలస సమీపంలో వాహనాల తనిఖీ



**తెర్లాం జూన్ 28, ప్రభాతవార్త:** మండలంలో రంగప్పవలస గ్రామ సమీపంలో ఎస్ఐ సాగర్‌బాబు ఆదేశాల మేరకు ఏఎస్ఐ బి.భాస్కర్ రావు శనివారం ద్విచక్ర వాహనాలను తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన సుమారు 30 మందిపై అపరాద రుసుములు వేశారు. మైనర్లు వాహనం నడిపితే చట్టరీత్యా నేరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సిబ్బంది ఉన్నారు.

## 'బోయిన' కుటుంబానికి డాక్టర్ 'కెల్లి' పరామర్శ



**కోటబొమ్మాళి, జూన్ 28, ప్రభాతవార్త:** టిడిపి రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర కళింగ కోమటి సంఘం అధ్యక్షుడు బోయిన గోవిందరాజులు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ మాతృమూర్తి ప్రేమకుమారి ఇటీవల మృతి చెందడంతో శనివారం డాక్టర్ కెల్లి రామోహనరావు, టెంకాల గుర్తలు పరామర్శించి ఓదార్చారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాడ సంతాపం వ్యక్తం చేశారు. అలాగే పలువురు నాయకుడు బోయిన కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు.

# సమసమాజానికి పునాదులు వేసిన సంఘసంస్కర్త పివి



## భూభారతితో పేదల భూహక్కులను కాపాడతాం

## పివి మార్గాన్ని ప్రభుత్వం అనుసరిస్తోంది: డి.సిఎం భట్టి

**హైదరాబాద్ (బేగంపేట), జూన్ 28, ప్రభాతవార్త:** సమ సమాజానికి పునాదులు వేసిన సంఘ సంస్కర్త, దివంగత మాజీ ప్రధాని పివి నరసింహారావు అని, ఆర్థిక సంస్కరణల పితామహుడని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శనివారం పివి నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నెక్లెస్ రోడ్డులోని పివి ఘాట్ వద్ద ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతోపాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ పార్టీల నేతలు నివాళులు అర్పించారు. అనంతరం భట్టివిక్రమార్క మాట్లాడుతూ ప్రధాని ఇందిరాగాంధీ తీసుకువచ్చిన భూసంస్కరణలను ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో అమలుచేసి సమ సమాజానికి పునాదులు వేసిన గొప్ప సంస్కర్త అని ఆయన కొనియాడారు. పివి తెలంగాణలో జన్మించడం అందరికీ గర్వకారణమన్నారు. ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, ప్రధానిగా ఆయన తీసుకు వచ్చిన అనేక సంస్కరణలు సమాజానికి గొప్పమేలు చేసాయని అన్నారు. కాంగ్రెస్ పాలన కాలంలో 24 లక్షల ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేసామన్నారు. పివి మార్గాన్ని ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ తూచా తప్పకుండా అమలు చేస్తుందని, వారికి జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. అనంతరం మంత్రులతో కలిసి పివి పోస్టర్‌ను ఆవిష్కరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పుకు పివి శ్రీకారం చుట్టారని, ఈ సందర్భంగా ఆయనను స్మరించుకోవడం బాధ్యత అన్నారు. వంగరలో ఆయన జ్ఞాపకార్థం మెమో రియల్ గార్డును త్వరలో ప్రారంభిస్తామని మంత్రి స్పష్టం చేసారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ బహు భాషావేత్త, ఆర్థిక మేధావి పివి గల్లీ నుంచి ఢిల్లీ పీఠానికి ఎదిగిన గొప్ప రాజకీయ ఎవరెస్ట్ శిఖరం తెలంగాణ ముద్దు బిడ్డ అన్నారు.

మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ కేవలం 3 వారాల విదేశీ మారక ద్రవ్యనిల్వలు ఉన్న భారత దేశాన్ని గౌరవ నష్టానికి గురికాకుండా కాపాడిన వారు పివి అని అన్నారు.

**నివాళులర్పించిన ఎంపి ఈటల రాజేందర్**

దివంగత మాజీ ప్రధాని పివి నర్సింహారావు మా హుజూరాబాద్ వాసి అని, ఆయన అంచెలంచెలుగా ఎదిగి ప్రధాని అయ్యారని, శనివారం ఆయన 104వ జయంతి ఉత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా జరుపుకుంటున్నామని అన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మంచి రెసిడెన్షియల్ స్కూళ్లను పెట్టి ఆణిముత్యాల్లాంటి ఐఎఎస్, ఐపిఎస్ అధికారులను తయారు చేసారన్నారు. విదేశీ విధానాన్ని ప్రపంచ పటం మీద మహోన్నతంగా నిలబెట్టిన వ్యక్తి అంటూ నివాళులర్పించారు.



# స్టేషన్ హౌస్ఆఫీసర్లు నిబద్ధతతో పనిచేస్తేనే అగ్రస్థానం నిలబెట్టుకోగలం

## సమావేశంలో డిజిపి జితేందర్ వెల్లడి

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా వున్న స్టేషన్‌హౌస్ ఆఫీసర్లు నిబద్ధతో పనిచేస్తేనే తెలంగాణ పోలీసు శాఖ దేశంలో అగ్రస్థానం నిలబెట్టు కోగలుగుతుందని డిజిపి జితేందర్ అన్నారు. పోలీసులంటే ప్రజలకు గౌరవం పెరిగేలా చూడాలని డిజిపి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా డిజిపి కార్యాలయంలో ఎంపిక చేసిన కొందరు ఎస్‌హెచ్‌ఓలతో శనివారం జరిగిన భేటీలో డిజిపి మాట్లాడుతూ అనేక దేశాల్లో పోలీసులు ప్రజలను మిత్రులుగా చూసేవిధంగా మసలు కోవాలని కోరారు. డిజిపి కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో డిజిపి మాట్లాడుతూ న్యాయం కోసం పోలీసు స్టేషన్లకు వచ్చే వారితో పోలీసులు సహృదయంతో మెలగాలని, ఇలా చేయడం వల్ల ప్రజల మనస్సులను గెలుచుకునే అవకాశం వుంటుందని ఆయన తెలిపారు. ఈ విషయంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్లు కీలకంగా వ్యవహరించాలని ఆయన కోరారు. ఏదో కారణంగా పోలీసులు విధుల్లో పక్షపాత దోరణితో వ్యవహరిస్తే దాని ప్రభావం మొత్తం పోలీసు శాఖపై పడుతుందని ఆయన అన్నారు. పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనూ పక్షపాత దోరణికి దూరంగా వుండాలని ఆయన కోరారు. ఇలా చేయడం వల్ల తెలంగాణ పోలీసు విభాగం దే శంలోనే అగ్రస్థానంలో కొనసాగే వీలుంటుందని ఆయన తెలిపారు. ఎస్‌హెచ్‌ఓలు నిజాయితీతో పనిచేస్త చాలావరకు సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన అన్నారు. పోలీసు శాఖకు అవసరమైన అన్ని సదుపాయాలను ప్రభుత్వం సమకూరుస్తుందని డిజిపి తెలిపారు. శాంతి భద్రతల నిర్వహణలో ఎస్‌హెచ్‌ఓలు కీలక ంగా వుండాలని ఆయన కోరారు. ఇదే సమయంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని ఆయన కోరారు. ఇందుకోసం అందరు సమిష్టిగా కృషి చే యాలని ఆయన కోరారు. అక్రమార్కుల భరతం పట్టాలని డిజిపి ఆదేశించారు. ప్రజల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని ఆయన కోరారు. క్యూఆర్ కోడ్‌లో ప్రజల నుంచి వంద శాతం సంతృప్తి రావాలని డిజిపి కోరారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్‌తో పాటు ఏఐజి రమణ కుమా ర్, డిఎస్‌పి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# డిజిపి కార్యాలయంలో ఘనంగా పివి జయంతి వేడుకలు

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** దివంగత ప్రధాని పి.వి.నరసింహారావు 104 జయంతి వేడుకలు శనివారం డిజిపి కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శాంతిభద్రతల అదనపు డిజి మహేష్‌భగవత్ పి.వి నరసింహారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి పివి చేసిన సేవలను ఆయన కొనియాడారు. ముఖ్యంగా ఆర్థిక రంగంలో పివి చేపట్టిన సంస్కరణలు దేశానికి అప్పట్లో ఎంతో మేలు చేశాయని ఆయన పేర్కొన్నారు. విద్యారంగంతోపాటు భాష, సాంస్కృతిక రంగాలకు కూడా ఆయన ఎనలేని సేవలందించారని మహేష్‌భగవత్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎఐజి రమణకుమార్, డిజిపి కార్యాలయ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ యోగేశ్వరరావు, డిఎస్‌పిలు వేణుగోపాల్, ఉదయ్ భాస్కర్‌సహా డిజిపి కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక సంస్కరణ రూపశిల్పి పివి

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** దేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి పివి నర్సింహారావు అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం భారత మాజీ ప్రధాని పివి నర్సింహారావు 104వ జయంతి సందర్భంగా దేశానికి ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, భారత ప్రధానిగా క్లిష్టసమయాల్లో బాధ్యతలు స్వీకరించిన పివి ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన భారతదేశాన్ని భారత ప్రధానిగా తన శక్తియుక్తులతో గట్టెక్కించారని అన్నారు.

రాజకీయాల్లో పివి అపరచాణక్యుడని, ఆయన ఏ పదవి చేపట్టినా అది ప్రజల పక్షంగానే నడిచిందన్నారు. ముఖ్యమంత్రి నుంచి దేశ ప్రధాని వరకు ఆయన ప్రజల మనిషిగానే పనిచేశారని, కవి, రచయిత, అనువాదకుడు, కథకుడు, పాత్రికేయుడిగా ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. తనకు వారసత్వంగా వచ్చిన భూమిని పేదలకు పంచిన త్యాగశీలి పివి అన్నారు. ఇంతటి గొప్ప వ్యక్తి సేవలను కాంగ్రెస్ విస్మరించినా మోడీ సర్కారు భారత రత్న పురస్కారంతో గౌరవించిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గుర్తు చేశారు.



# పురాతన భారతీయ హిందూస్థానీ శాస్త్రీయ సంగీతం ధ్రుపద్

## ప్రఖ్యాత సంగీతకారుడు మనీష్‌కుమార్

## కళాత్మకంగా ధ్రువ్‌పద్ గురుకులం ఫౌండేషన్ ఆరో స్థాపక దినోత్సవం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జూన్ 28, ప్రభాతవార్త :** శతాబ్దాల క్రితం దేవాలయాల నుండి ఉద్భవించిన పురాతన భారతీయ హిందూస్థానీ శాస్త్రీయ సంగీత రూపమైన ధ్రువ్‌పద్‌ను సంరక్షించడం, ప్రోత్సహించడం, ప్రచారం చేయడం ధ్రువ్‌పద్ గురుకులం ఫౌండేషన్ లక్ష్యమని ప్రఖ్యాత ధ్రుపద్ సంగీత కారుడు, ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మనీష్‌కుమార్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో ధ్రువ్‌పద్ గురుకులం ఫౌండే షన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో శనివారంరాత్రి జ్యోతి ప్రకానంచేసి ఫౌండేషన్ ఆరో వార్షికోత్సవాలను లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. 2019లో కళాభిమాని విజయరామంతో కలిసి ఈ ఫౌండేషన్‌ను స్థాపించి ఆరేళ్లుగా దేశంలోని వివిధ నగరాలతోపాటు విదేశాల్లో అనేక సంగీత కార్య క్రమాలు,

ఉపన్యాసాల ప్రదర్శనలు, దేవాలయాల్లో ధ్రువ్‌పద్ ప్రదర్శనలు నిర్వహిస్తూ యువతరానికి ధ్రుపద్ సంగీతాన్ని పరిచయం, ప్రచారం చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఫౌండేషన్ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ముందుగా సంస్థ విద్యార్థులు బృందంగా రాగభూషణంలో గణేశ వందనంతో ప్రారంభించారు.

# మహాన్యూస్ ఛానల్ ఆఫీస్‌పై బిఆర్ఎస్ దాడిని ఖండిస్తున్నాం

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం నడిబొడ్డులో కొనసాగుతున్న మహాన్యూస్ ఛానల్ ప్రధాన కార్యాలయంపై బిఆర్ఎస్ కార్యకర్తలు చేసిన దాడిని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులు పనిచేస్తున్న సమయంలోనే బిఆర్ఎస్ నాయకులు రాళ్లతో విధ్వంసానికి పాల్పడడం, బీభత్సం సృష్టించడం దుర్మార్గమన్నారు. ఇది ముమ్మాటికీ మీడియా స్వేచ్ఛపై తీవ్రమైన దాడి అని వ్యాఖ్యానించారు. దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కూనంనేని డిమాండ్ చేశారు.

**జర్నలిస్టు స్వేచ్ఛ మృతికి సంతాపం**

జర్నలిస్టు, కవయిత్రి స్వేచ్ఛ విషాద మరణం పట్ల సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు సంతాపం వ్యక్తం చేశారు. స్వేచ్ఛ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.



**కవితను కలవడం మర్యాదపూర్వకమే : సందోష్‌కుమార్**

బిఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను తాను కలవడంలో ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని, తన ఆహ్వానం మేరకే మర్యాదపూర్వకంగా కలిసినట్లు సిపిఐ రాజ్యసభ సభ్యుడు పి సంతోష్‌కుమార్ తెలిపారు. వ్యక్తిగత పర్యటనలో భాగంగా హైదరాబాద్‌కు వచ్చానని.. ఈ సందర్భంగా కవిత ఆహ్వానం మేరకు మర్యాదపూర్వకంగా వారి ఇంటికి వెళ్లినట్లు ఎంపి సందోష్ కుమార్ స్పష్టం చేశారు.

# అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్చడం హాస్యాస్పదం: కెటిఆర్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జూన్ 28:** అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్చడం హాస్యాస్పదం, సిగ్గుచేటు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. శనివారం ఎక్స్ వేదికగా ట్విట్టర్‌లో సిఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు చేశారు. రూ.5 భోజనం అన్నపూర్ణ పథకం పేరు మార్చడంపై మండిపడ్డారు. ఢిల్లీ బాసులకు విధేయత కోసం వాళ్ల పేరును మార్చుకోవచ్చు కదా? అని ఎద్దేవా చేశారు. వాళ్ల పేరును రాజీవ్ లేదా జవహర్ గా ఎందుకు మార్చుకోకూడదు? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చాక ఈ అర్థరహిత చర్యలన్నింటినీ రద్దు చేస్తాం అని కెటిఆర్ పేర్కొన్నారు.

# డిగ్రీలో చేరబోయే విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

## రేపు ఉన్నత విద్యామండలి, టి-శాట్ అధ్వర్యంలో స్పెషల్ లైవ్ కార్యక్రమం

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరబోయే విద్యార్థులకు వివిధ కోర్సులు, వాటి ద్వారా లభించబోయే ఉపాధి అవకాశాలపై విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించనున్నారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి, టి-శాట్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. రేపు (సోమవారం) ప్రత్యేక లైవ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు టి- శాట్ సిఇఒ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులు ఉన్నత విద్య కోసం అండర్ గ్రాడ్యుయేట్ (యూజీ)లో వివిధ కోర్సులలోకి వెళ్లే వారి కోసం రేపు(సోమవారం) ప్రత్యేక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు వేణుగోపాల్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్‌విద్య పూర్తి చేసుకుని 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి ఉన్నత చదువుల కోసం ఇంజినీరింగ్, డిగ్రీ, పీజీ తదితర కోర్సుల ఎంపికలో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు స్పెషల్ లైవ్ ప్రోగ్రామ్ నిర్వ హిస్తున్నామని సిఇఒ తెలిపారు. ప్రత్యేక ప్రత్యక్ష ప్రసారకార్యక్రమం సోమ వారం ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు టి-శాట్ నిపుణ ఛానల్‌లో 2 గంటలపాటు కొనసాగుతుందన్నారు. ఈ ప్రత్యక్ష ప్రసారానికి ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకృష్టారెడ్డి సలహాలు, సూచ నలు ఇస్తారని.. ఆయనతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు నేరుగా లైవ్‌లో మాట్లాడవచ్చని తెలిపారు. ప్రత్యేక ప్రసార కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్‌లు ప్రొఫెసర్ ఇ పురుషోత్తం, ప్రొఫెసర్ ఎస్‌కె మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాంవెంకటేష్ తమ సబ్జెక్టులపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తారని వేణు గోపాల్‌రెడ్డి తెలిపారు. ఉన్నత చదువుల కోసం వెళ్లే విద్యార్థులు లైవ్ కార్య క్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సలహాలు, సూచనల కోసం 040-23540326/726 టోల్‌ఫ్రీ నంబర్ 1800 425 4039 నంబర్లకు ఫోన్ చేయాలని బోధనపల్లి వేణుగోపాల్‌రెడ్డి సూచించారు.

# జన్యు మార్పిడి విత్తన బాధితులకు పరిహారం

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలో జన్యు మార్పిడి విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు రిలీఫ్ దక్కబోతోంది. వ్యవసాయ శాఖ అదేశాలతో జన్యు మార్పిడి మొక్కజొన్న విత్తనాలు నాటి తీవ్రంగా నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చేందుకు విత్తన కంపెనలు ముందుకొచ్చాయి. ప్రధానంగా రాష్ట్రంలోని ములుగు తదితర జిల్లాల్లో రైతులతో జన్యు మార్పిడి విత్తనాలను వివిధ కంపెనీలు నాటించాయి. అయితే అవి కాస్తా దిగుబడులు రాకపోవడంతో పెట్టుబడి ఖర్చులు సైతం రాకపోవడంతో పెద్ద ఎత్తున రైతులు నష్టపోయారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి రావడంతో వ్యవసాయ శాఖ స్పందించింది. అంతే కాకుండా వ్యవసాయ కమిషన్ కూడా ములుగు ప్రాంతంలో పర్యటించింది. జన్యు మార్పిడి విత్తనాల వల్లే నష్టం వాటిల్లినట్లు అధికారులు నివేదిక ఇచ్చారు. అలాగే ఈ విత్తనాలను సరఫరా చేసిన కంపెనీలను కూడా గుర్తించారు.

# ఉద్యోగాల భర్తీపై మాజీ మంత్రి హరీశ్‌రావు బహిరంగ చర్చకు రావాలి

## ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** ఉద్యోగాల భర్తీ విషయంలో దమ్ముంటే మాజీ మంత్రి హరీశ్‌రావు బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరు వెంకట్ సవాల్ విసిరారు. ఈమేరకు శనివారం ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలోనే ప్రజా ప్రభుత్వం భర్తీ చేసిన ఉద్యోగాలపై మేము చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. మీరు యేడాదికి రెండు లక్షల ఉద్యోగాలని చెప్పి, కనీసం 10 ఏండ్ల కాలంలో కూడా 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయలేదన్నారు. జాబ్స్ నోటిఫికేషన్స్ వేసి పరీక్షలు నిర్వహించలేక భర్తీ చేయకుండా వదిలేసిన చరిత్ర గత పాలకులదని అన్నారు. 18 నెలల కాలంలోనే ప్రజా ప్రభుత్వం 58,868 వేలపైగా ఉద్యోగాలు భర్తీ చేసి, వారికి నియామక పత్రాలు అందజేసిందన్నారు. నోటిఫికేషన్స్ వారీగా నియామల విషయంలో అనుమానాలు ఉంటే ఎవరైనా పరిశీలించుకోవచ్చు అన్నారు. నిరుద్యోగుల అండతో అధికారులలోకి ప్రజా ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా నిలుస్తుందన్నారు. వారికి ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ



చేపడుతుందన్నారు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగ భృతి విషయంలో 10 ఏళ్ళ ఎదురు చూడాల్సివచ్చిందని, అధికారంలో ఉన్నప్పుడు హరీశ్ రావు, నిరుద్యోగులను కలిసేందుకు కూడా అవకాశం లేదన్నారు. వందకు వంద శాతం అన్ని శాఖల్లోని ఖాళీలను గుర్తించి భర్తీ చేస్తామన్నారు.

**నిరుద్యోగులు రెచ్చగొట్టాలని చూస్తున్నారు: పిసిసి జనరల్ సెక్రటరీ చనగానీ దయాకర్**

రాష్ట్రాన్ని పది సంవత్సరాలు పాలించి ఉద్యోగాలు భర్తీ చేయకుండా యువ తను మోసం చేసిందని టిపిసిసి జనరల్ సెక్రటరీ చనగానీ దయాకర్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులు హరీష్‌రావు మొదట క్షమాపణ చెప్పాలని, నిరుద్యోగ యువతను మళ్లీ రెచ్చగొట్టి, ఓట్లు పొందాలని బిఆర్ఎస్ పార్టీ చూస్తుందన్నారు. హరీశ్‌రావు చిల్లర రాజకీయాలు మానుకోవాలన్నారు.

యేడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ కాలేదని హరీష్ రావు నిరూపించగలరా?ఈ విషయంలో తాము బహిరంగ చర్చకు సిద్ధం అన్నారు. నిరుద్యోగుల గురించి కానీ, ఉద్యోగాల భర్తీ గురించి బిఆర్ఎస్ నేతలకు మాట్లాడే అర్హత లేదు అన్నారు. ఉద్యోగాల కల్పనలో తెలంగాణ రాష్ట్రం సాధించిన గొప్ప విజయం అన్నారు. పది సంవత్సరాలు పాలించిన మంత్రిగా ఉండి హరీష్ రావు ఫీజు రీయింబర్స్ ఎందుకు చెల్లించలేదు అని ప్రశ్నించారు. తెలంగాణ యువతతో, నిరుద్యోగ యువతతో బిఆర్ఎస్ పార్టీ చెలగాటం మాడిందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారని గుర్తు చేశారు. జాబ్ క్యా లెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని బాధ్యతతో ప్రభుత్వం గొప్ప నిర్ణయం అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కుట్రలను తెలంగాణ యువత తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

# దోస్త్ మూడో విడతలో 85,680 మందికి సీట్ల కేటాయింపు

**30 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి**

**జూలై 1లోపు కాలేజీల్లో చేరాలి**

**ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి**

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్ లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2025 మూడో విడతలో 85,680 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేశారు. సీట్లు పొందిన విద్యా ర్థులు ఈ నెల 30 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. దోస్త్ మూడో విడత సీట్ల కేటాయింపును శనివారం విడుదల చేశారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, కళాశాల విద్య కమిషనర్ శ్రీదేవసేన దోస్త్ సీట్ల కేటాయింపు వివరాలను ప్రకటించారు. దోస్త్ మూడో విడత రిజిస్ట్రేషన్‌లో భాగంగా 82,770 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మూడో విడతలో 96,015 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 85,680 మందికి సీట్ల కేటాయింపు చేపట్టారు. తక్కువ ఆప్షన్లు ఇచ్చిన కారణంగా 10,335 మందికి మొదటి విడతలో సీట్ల కేటాయింపు చేయలేదు.

మొదటి ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 64,181 మం దికి.. ద్వితీయ ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 21,499 మందికి సీట్ల కేటా యింపు చేసినట్టు బాలకిష్టారెడ్డి తెలిపారు. మూడో విడత సీట్ల కేటాయింపులో కామర్స్ విద్యార్థులు 35,402 మందికి కేటాయించారు. లైఫ్ సైన్సెస్ 16,099 మందికి, ఫిజికల్ సైన్స్‌లో 20,890 మంది ఉన్నారు. మూడో విడతలో సీటు పొందిన వారు రూ. 500 ..రూ. 1000 ఫీజు చెల్లించి ఈ నెల 30 లోగా సీటు రిజర్వు చేసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు మూడు విడతల్లోనూ సీట్లు పొంది సెల్ఫ్ రిపోర్టింగ్ చేసిన వారు జులై 1వ తేదిలోగా కాలేజీల్లో చేరాలని .. అలా కాలేజీల్లో జులై 1 వరకు చేరక పోతే వారి సీట్లు రద్దవుతుందని ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి ప్రకటనలో తెలిపారు.

# 42శాతం రిజర్వేషన్లు అమలుచేయకపోతే 'స్థానిక' ఎన్నికలు జరగనివ్వం

## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్(నాంపల్లి), జూన్ 28, ప్రభాతవార్త :** బిసిలకు రాజ్యాంగబద్ధంగా హామీనిచ్చిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరగనివ్వమని రాజ్యసభ సభ్యుడు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర బిసి కమిషన్ మాజీ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు సభాధ్యక్షతన జరిగిన బిసి అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్.కృష్ణయ్య బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే గ్రామ-నగర స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలన్న డిమాండుకు మాజీమంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, సామాజిక శాస్త్ర వేత్త నారగోని, బిసి నాయకులు నీలం వెంకటేష్, అనంతయ్య, అంజి, గొరిగ మల్లేష్, వి.రామ కృష్ణ తదితరులు, 90 బిసి కులసంఘాల ప్రతినిధులు తీర్మానాల రూపంలో ఏకగ్రీవంగా సమర్థించారని కృష్ణయ్య తెలిపారు. ప్రభుత్వం ఆమోదించిన బిల్లులు ప్రస్తుతం రాష్ట్ర పతి వద్ద పెండింగ్‌లో ఉన్నప్పటికీ ఇప్పటివరకు రాష్ట్రపతిని కలిసేందుకు ఒక్క అఖిలపక్ష ప్రతినిధి బృందాన్ని పంపలేదని వాపోయారు. ఈ దశలో గవర్నర్ కార్యాలయం తక్షణం స్పందించి రాష్ట్రపతికి బిల్లుల సమాచారాన్ని వివరిం చడంతోపాటు ప్రజల అభిప్రాయాన్ని చేర వేయాలని కోరారు. ప్రభుత్వం మోసం చేస్తే మండల కార్యాలయాల వద్ద పెద్దయెత్తున నిరస నలు చేస్తామని హెచ్చరించారు. వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బిసి జనాభా రాష్ట్రంలో 50 శాతం మించినా తగిన ప్రాతినిధ్యం లేకుండా కొనసాగుతున్న తీరును ఎదుర్కోవాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. డా. వకుళాభరణం కృష్ణ మోహన్ అధ్యక్షోపన్యాసంలో హైకోర్టు తీర్పు ప్రకారం కమిషన్ నివేదికలు, గణాంకాల ఆధారాలు లేకుండా బిసి రిజర్వేషన్ల అమలు సాధ్యపడదు... ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టత చూపలేదు.. బిల్లులను రాష్ట్రపతికి పంపినట్లు చెప్పి ఎన్నికల ప్రక్రియ ఆలస్యం చేస్తోందన్నారు. ఈ పరిస్థితుల్లో బిసి సంఘాల ప్రతినిధులతో కూడిన బృందం గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించనుంది. అలాగే రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు లిఖితపూర్వకంగా వినతిని అందించి రిజర్వేషన్ల అమలుపై తక్షణ నిర్ణయం కోరతామన్నారు. రాష్ట్రపతిని కలిసేందుకు అఖిలపక్ష బృందాన్ని ఏర్పాటు చేయాలన్న తీర్మానాన్ని కూడా ఈ సమావేశంలో ఏకగ్రీతంగా ఆమోదించినట్లు వకుళాభరణం స్పష్టం చేశారు.



సభలో ప్రసంగిస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, పాల్గొన్న వకుళాభరణం, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్ తదితర బిసి నాయకులు

# ర్యాపిడ్ రాగి పేరుతో సరికొత్త వంగడం

## విడుదల చేసిన మెట్ట పంటల పరిశోధన సంస్థ

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** రాగులపై పరిశోధనలు చేసి, ర్యాపిడ్ రాగి పేరుతో ఓ సరికొత్త వంగడాన్ని ఇక్రిశాట్ (అంతర్జాతీయ మెట్ట ప్రాంతాల పంటల పరిశోధన సంస్థ) అభివృద్ధి చేసింది. శనగలు, కందుల తర్వాత స్పీడ్ బ్రీడింగ్ విధానంలో సైంటిస్ట్‌లు నాలుగేళ్ల వ్యవధిలోనే దీన్ని తయారు చేశారు. సాంప్రదాయిక రకాల కంటే ఎన్నో రెట్లు మేలైనదిగా గుర్తింపు పొందిన ఈ రకాన్ని ఇక్రిశాట్ విడుదల చేసింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వంగడాలతో పంట కాలం 135 రోజులుగా ఉండటంతో ఏడాదికి 2 పంటలు మాత్రమే సాధ్యమవుతున్నాయి.

పండిస్తున్నటు వంటి రాగి పంటకు సగటున 26 29 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత అవసరం. కానీ అంతకంటే తక్కువ టెంపరేచర్ ఉన్నప్పటికీ ఈ కొత్త వంగడం ర్యాపిడ్ రకం పంట అధిక దిగుబడినిస్తుంది. ప్రస్తుతం ఎకరానికి పదిహేను టన్నుల నుంచి ఇరవై టన్నుల దిగుబడి మాత్రమే వస్తుండగా, ఈ ర్యాపిడ్ రాగి సాగుతో ఏడాదికి 75 నుంచి 100 టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నారు.

# రెండు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంలో మరో కీలకఅడుగు

## రక్షణ శాఖ భూముల బదలీపై పురపాలక శాఖ, రక్షణ శాఖ ఒప్పందం

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ పరిధిలో నిర్మించనున్న రెండు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంలో మరో కీలక అడుగు పడింది. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి సంబంధించిన రక్షణ శాఖ భూముల బదిలీపై పురపాలక శాఖ, రక్షణ శాఖలు ఒప్పందం కుదుర్చుకున్నారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండిఎ), తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం తరపున చీఫ్ ఇంజనీర్ రవీందర్, భారత సైన్యం తరపున హెడ్‌క్వార్టర్స్ తెలంగాణ ఆంధ్ర సబ్ ఏరియా, బ్రిగేడియర్ ఎస్. రాజీవ్, స్టేషన్ కమాండర్‌లు ఎంఒయుపై సంతకాలు చేశారు. సికింద్రాబాద్ ప్రాంతంలో రెండు ఎలివేటెడ్ కారిడార్‌ల నిర్మాణానికి అవసరమైన ఏ1 రక్షణ భూముల బదిలీ కోసం సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ సెక్రటరీ డా.కె ఇలంబర్తి, మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సలహాదారు బ్రిగేడియర్ కె. సోమశంకర్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్, జిఓసి హెక్యూ టిఎఎస్ఎ అజయ్‌మిశ్రాలు పాల్గొన్నారు. బిబీలీది, మేజర్ జనరల్ అజయ్ మిశ్రా, బీవీది బీశీ గితిశీతి మరియు ఇతర సైనిక అధికారులు హాజరయ్యారు. రక్షణ మంత్రిత్వ శాఖ ఎలివేటెడ్ కారిడార్‌ల నిర్మాణానికి గత యేడాది మార్చి 1, అనుమతి మంజూరు చేశారు. ఈ ఒప్పందంలో రక్షణ భూమి బదిలీ, భారత సైన్య ఆస్తుల నిర్మాణం, ఎలివేటెడ్ కారిడార్‌ల నిర్మాణ సమయంలో కీలక స్థాపనల భద్రతకు సంబంధించిన విధానాలు.

# ప్రకృతితో పోరాడుతూ.. సరిహద్దుల్లో ..



త్రివిధ దళాల్లో మహిళా సైనికుల ప్రాధాన్యత, ప్రారంభంలో పెరుగుతోంది. పురుషులకు ధీటుగా వాళ్ల భద్రతా విధులు నిర్వర్తిస్తున్నారు. వాళ్లలో రాజస్థాన్ ఏడారిలో శత్రువులు, ధూళి తుపానుల్ని తట్టుకొని కదలికలపై నిరంతరం నిఘా ఉంచు తున్న బీఎస్ఎఫ్ సిబ్బంది. మరీ ప్రత్యేకం!

రాజస్థాన్‌లోని జైసల్మేర్... పాకిస్థాన్‌లో సరిహద్దు ప్రాంతం, సైనికులకు వాతావరణమే ఇక్కడ మొదటి శత్రువు పగలు అధిక ఉష్ణోగ్రతలు ఉంటే, రాత్రి వణికించే చలి. ఈ ఇతరకీ తోడు. తిరిగి మారే గాలి దిశ కారణంగా ఇసుక తిన్నెలు ఇవన్నీ భద్రతా విధులకు సవాలుగా నిలుస్తాయి. అయినా బీఎస్ఎఫ్‌కు చెందిన మహిళా సైనికులు మాత్రం స్థిరంగా తట్టుకొని విధులు నిర్వహిస్తున్నారు. వేసవిలో ఒక్కోసారి ఉష్ణోగ్రతలు 50 డిగ్రీల సెల్సియస్ దాటినా వెరవకుండా సహారా కాస్తున్నారు. ఈ ప్రాంతంలో వేసవిలో ఉష్ణోగ్రతలు సెల్సియస్. వాటిన రోజులూ ఉన్నాయి. దానికితోడు ధూళి తుఫాను సమయంలో పహారా కాయడం కష్టంగా ఉంటుంది. ఇసుక తిన్నెలు మరొక సమస్య గాలి దిశ మారే కొద్దీ అవి మారుతూ ఉంటాయి. కొన్నిసార్లు ఫెన్సింగ్నో కప్పేస్తే ఇంకొన్నిసార్లు దాని కింది ఇసుకను తొలగిస్తాయి. వేసవిలో ఇక్కడ విధులు నిర్వహించడం ఎవరికైనా కష్టంగానే ఉంటుంది. కానీ, యూనిఫాం ధరిస్తే మరో ఆలోచనేదీ మాకు రాదు. దేశ సరిహద్దుల రక్షణ కోసం ప్రాణం పెడతాం అంటారు అసిస్టెంట్ కమాండెంట్ అనితా కుమారి. గాలి దిశలో మార్పులతో ఇసుక ఒక చోట నుంచి మరొక చోట చేరి మేట వేస్తుంది. కొన్నిసార్లు పెన్సింగ్ కింద ఖాళీలు ఏర్పడతాయి. వాటిని పూడ్చేందుకు ప్రొకైనర్లను తెప్పిస్తాం. ప్రతికూల పరిస్థితులను ఆసరా చేసుకొని శత్రువులు చొరబాటుకు యత్నిస్తారు. అయితే మేము నిరంతరం అప్రమత్తంగా ఉంటాం అంటారు సబ్ ఇన్స్పెక్టర్ హన్నా పింగోలియా. ఏడారి ఒడగా పిలిచే ఒంటె రవాణా సాధనాలుగా వినియోగించుకుంటారు సైనికులు, అధిక ఉష్ణోగ్రతలు నమోదైనప్పుడు అవి ఇబ్బంది పడతాయి. ఇసుక తిన్నెలు ఏర్పడినప్పుడు ఎత్తుపల్లాల్లో ముందుకు సాగడానికి ఇబ్బంది పడతాయి. అలాంటిది సైనికుల పరిస్థితి ఎలా ఉంటుందో మీరే ఊహించుకోవచ్చు. అయితే సైనికుల క్షేమం కోసం కొన్ని రక్షణ చర్యలు తీసుకుంటారు. డ్యూటీ పాయింట్‌లో వీరు అక్కడ ఉంచుతారు. అయినా అవసరార్థం తమ వెంట ఉల్లి, నిమ్మ కాయలు ఉంచుకుంటారు. అత్యవసరమైతే మెడికల్ ఇన్స్పెక్షన్ రూమ్ కూడా అందుబాటులో ఉంటుంది. ఎవరి సరిహద్దుల్లో ప్రతి రోజూ ప్రతి క్షణం పని చేయడం కష్టసాధ్యమైనా ధీర వనితలు మాత్రం వెనకడుగు వేయ కుండా శత్రువుపై నిత్యం కన్నేసి ఉంచుతారు. మేం సరిహద్దుల్లో ఉన్నంత వరకు పౌరులెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ధైర్యం చెబుతారు. ★

# గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సదుపాయాలు కల్పిస్తూ..

**పచ్చని చెట్లు, ఎత్తైన కొండలు, లోతైన లోయలతో చూడడానికి ఎంతో ఆహ్లాదంగా ఉంటుంది. మిజోరాం. ఇదంతా నాణేనికి ఓ వైపే! మరో వైపు ప్రకృతి వైపరీత్యాలకు నెలవు కూడా. ఎడతెరిపిలేని వర్షాలు, వరదలు, కరెంటు కోతలవల్ల సమయానికి వైద్యసేవలు అందక ఎంతోమంది ప్రాణాల్ని కోల్పోయారు. అలాంటి సంఘటనలే మల్సామ్ డాంగ్లియాని కలచివేశాయి.** సల్సామ్ డాంగ్లియానిది మిజోరాం హనాహలన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 30 సంవత్సరాలుగా సేవందిస్తున్నారీమె. ఆరు సంవత్సరాల క్రితం జరిగిన ఓ సంఘటన ఆమెను ఎంతో బాధించిందట. ఏడురోజుల పాటు ఎడతెరిపి లేని వర్షాల వల్ల కొండచరియలు భారీగా విరిగి పడ్డాయి. మేము ఉండే ప్రాంతం పూర్తిగా నీటమునిగింది విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఓ పాపకి ఆరేళ్లుంటాయి. న్యుమోనియాతో శ్వాస తీసుకోలేకపోతోంది. ఆక్సిజన్ అందించాలి. కానీ, ఎలక్ట్రిసిటీ లేక ఆక్సిజన్ పెట్టలేకపోయాం తన ఊపిరి నా కళ్ల ముందే ఆగిపోవడం నేను ఇప్పటికీ మర్చిపోలేను. ఏమీ చేయలేని నిస్సహాయ స్థితి కోసం, ఆసుపత్రిలోని చిన్న పిల్లల టీకాలన్నీ పాడయ్యాయి. దాంతో టైమ్‌కి అందాల్సిన టీకాలు రెండు వారాలు ఆలస్యం అయ్యాయి అని గుర్తు చేసుకుంది మల్సామ్.


మల్సామ్





అయితే, ఈ సమస్య మిజోరంతోపాటు ఏడు ఈశాన్య రాష్ట్రాల్లోనూ ఉంది. ఈ ఘటన తర్వాత ఏ ఒక్కరూ వైద్యసేవలు అందక చని పోకూడదు అనుకుందాం. సౌరశక్తితోనే ... పీహెచ్‌సీలు సౌరశక్తితో నడవాలంటే అప్పట్లో వ్యయంతో కూడుకున్నదే. ప్రభుత్వ సాయం లేనిదే అమలు చేయడం కష్టం. కానీ, మల్సామ్ ముందడుగు వేసింది. రాష్ట్రంలోని అన్ని ఆరోగ్య కేంద్రాలు పూర్తిగా సౌరశక్తితోనే నడవాలను కుంది. వీటికోసమే ఏడు ఈశాన్య రాష్ట్రాల్లో సెల్కో ఫౌండేషన్ పని చేస్తోందని తెలుసుకుంది. ఇది లాభాన్ని ఆశించకుండా సౌరవిద్యుత్తు అందించే సంస్థ. వారిని సంప్రదించి సోలార్ ప్యానల్స్ ఏర్పాటుచేసింది. దాదాపు 11 జిల్లాల్లోని 98 ఆరోగ్య కేంద్రాలకు ఈ సహకారం చేరుకుంది. అధిక వర్షాలు, తేమ, మేఘావృతమై ఉన్న ప్రదేశాల్లో కూడా పనిచేసేలా వీటిని తయారు చేశారు. ఆరు రోజులు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్తు అందించేలా బ్యాటరీలను రూపొందించారు. ఇది తెలుసుకున్న మిజోరాం ప్రభుత్వం ఆరోగ్య కేంద్రాలకు సౌర విద్యుత్ అందించాలని 'ఎనర్జీ ఫర్ హెల్త్'ని తీసుకొచ్చింది. అంతేకాదు, ఆమె కృషికి నచ్చిన గ్రామీణ ప్రాంతాల్లోనూ ఆరోగ్య సదుపాయాలు వందశాతం అందరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ ఖర్చు అంతా ప్రభుత్వం మీదే వేయకుండా డాక్టర్లు, టీచర్లు, నర్సులు, రైతులు, గ్రామపెద్దలు అందరూ వీటి ఏర్పాటుకు సాయం అందించారు. బేబీ వార్మర్లు. ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు, ఫ్రీజర్లు ఈ సోలార్ ప్యానల్‌లో పనిచేసేలా వాటిని పీహెచ్‌సీల్లో అమర్చింది మల్సామ్. ఒకవేళ నిర్వహించడంలో సమస్యలు వస్తే సూర్య మిత్ర యాప్' ద్వారా పరిష్కరించుకోవడంలోనూ ఆసుపత్రి సిబ్బందికి శిక్షణ ఇస్తోందీమె. ★

# పెద్దమ్మాయికి బాధ్యత ఎక్కువ..



చిన్నదానికి దెబ్బ తగిలింది, కూడా ఉన్నావుగా.. చూసుకోలేదా.. అంటూ ఇంట్లో పెద్ద పిల్లలను అజమాయిషీ చేస్తారంతా. తీరా చెల్లెలికన్నా పెద్దమ్మాయిది రెండేళ్లు ఎక్కువ ఉంటుంది.

సతమతుల్యంగా ఉంటారు. తమకంటూఐ గుర్తింపు పొందడానికి కృషి చేస్తూ, నైపుణ్యాలను పెంచుకుంటారు. తమకన్నా పెద్దవారికి, చిన్నవారికి సహకారానినన అందిస్తూ, వాళ్ల మధ్య వచ్చే విభేదాలకు మధ్యవర్తిత్వం వహిస్తారు. ఇక, చివరి

అయినా చిన్నవాళ్ల బాధ్యత పెద్దవాళ్లదే అంటారంతా. దీంతోపాటు పుట్టిన క్రమం పిల్లల వ్యక్తిత్వాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తుందంటున్నాయి పలు పరిశోధనలు. సంతానంలో పిల్లలు పుట్టే క్రమం వారి స్వభావం, ప్రవర్తనను ప్రభావితం చేస్తాయంటున్నాయి అధ్యయనాలు. అందరికన్నా పెద్దవాళ్లు కుటుంబం లో బాధ్యతగా, నాయకత్వ స్థానంలో ఉంటాయి. తల్లి దండ్రుల ఏకాగ్రత, అడిగిందల్లా పొందడం వంటివన్నీ ముందుగా వీరికే దక్కుతాయి. దీంతో అందరి ప్రేమ దక్కి తాము కూడా స్నేహభావంతో ఉంటారు. తన తర్వాత పుట్టిన పిల్లల బాధ్యత రావడంతో బాధ్యతాయుతంగా మారతారు. తమ్ముడు అల్లరి చేస్తే తప్పు అని చెప్పాలి కదా అనే తల్లిదండ్రుల మాటలతో తనకన్నా చిన్న వారికి తాను రోల్‌మోడల్‌గా ఉండాలనే వ్యక్తిత్వం వస్తుంది. మధ్యవాళ్లు.. తనకన్నా పెద్దవాళ్లు, చిన్నవాళ్లకు మధ్య

పిల్లలు పుట్టే సమయానికి తల్లిదండ్రులకు పెంపకంలో అనుభవం వస్తుంది. ఒత్తిడికి గురికాకుండా పెంచడంవల్ల ఈ పిల్లల్లో ఆందోళన ఉండదట. అందరి ప్రేమ పొంది గారంగా పెరుగుతారు. నిర్లక్ష్యం వైఖరి వస్తుంది. నియమాలు, నిబంధనలు సడలి సాహసోపేతంగా ఉంటారు.

**ఒకే ఒక్కరైతే...** తల్లిదండ్రుల నుంచి ఎక్కువ ప్రేమ దొరుకుతుంది. పోటీ లేకుండా పెరుగుతారు. మనసుకు నచ్చింది చేస్తారు. అమ్మానాన్నతో ఎక్కువ గడుపుతారు. అయితే అనుకున్నది అందకపోతే తీవ్రమైన ఒత్తిడికి గురవుతారు. ఉన్నతవిద్యను అభ్యసించడంలో, సామాజిక నైపుణ్యాలను పెంపొందించు కోవడంలో ముందుంటారట. పిల్లల వరుసక్రమం ప్రకారం కాకుండా, ప్రతి సంతానం వ్యక్తిగత జలాలను పెంపొందించేలా తల్లిదండ్రులు మద్దతు అందించగలిగితే వాళ్ల వ్యక్తిత్వాన్ని సరైన రీతిలో మలచొచ్చు అంటున్నారు నిపుణులు. ★

# ఆకుకూరలతో నాన్‌వెజ్ రుచులు

ఒట్టి ఆకుకూరలంటే కష్టమేమో కానీ.. వాటికి సరైన నాన్‌వెజ్ జోడీ దొరికితే అదిరిపోదూ! గోంగూర పచ్చిరొయ్యలు, గోంగూర మటన్ అలాంటి రుచులే. అవేకాదు మరికాస్త భిన్నంగా ఆకుకూర నాన్‌వెజ్ రుచులు ప్రయత్నిద్దాం..

## గోంగూర బోటీ

**కావాల్సినవి :** శుభ్రం చేసిన బోటీ-300గ్రా, గోంగూర కట్టలు-రెండు, నూనె-మూడున్నర చెంచాలు, ఉల్లిపాయలు-రెండు, పచ్చిమిర్చి-నాలుగు, టొమాటోలు-రెండు, అల్లంవెల్లులి పేస్ట్-చెంచా, ధనియాలపొడి-చెంచా, కారం-రెండు చెంచాలు, పసుపు-పావుచెంచా, గరంమసాలాపొడి-చెంచా, ఉప్పు-తగినంత.



**తయారీ :** కుక్కర్‌లో తగినన్ని నీళ్లు, ఉప్పు, పసుపు వేసి బోటీని మెత్తగా ఉడికించుకోవాలి. స్టౌపై కడాయి పెట్టి వేడెక్కాక కొద్దిగా నూనె వేసి అందులో గోంగూరని మెత్తగా మగ్గించుకోవాలి. మరొక కడాయి తీసుకుని అందులో మిగిలిన నూనె పోసి వేడెక్కాకి. ఉల్లిపాయముక్కలు వేసి బాగా వేయించుకోవాలి. తర్వాత టొమాటో ముక్కలు కూడా వేసి మగ్గాక, ఇందులో అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చివాసన పోయేంతవరకూ వేగనివ్వాలి. ధనియాలపొడి,గరంమసాలా, ఉప్పు, పసుపు, కారం వేసుకోవాలి. కాసేపటికి నూనె వేరవుతుంది. అప్పుడు ఉడికించిన బోటీని నీళ్లతో సహా వేసుకోవాలి. ఓ పది నిమిషాలకు కూర దగ్గరవుతున్నప్పుడు ఉడికించిన గోంగూర వేసి కలపాలి. మరో ఐదు నిమిషాలకు వేడివేడి గోంగూర బోటీ కూర సిద్ధం.

## మెంతికూర మటన్..

**కావాల్సినవి :** బోన్‌లెస్ మటన్-500గ్రా,



ఉల్లిపాయముక్కలు-ఒకటిన్నర కప్పు, టొమాటోలు-మూడు, మెంతాకు-ఒకటిన్నర కప్పు, దాల్చినచెక్క-చిన్నముక్క, లవంగాలు- మూడు, యాలకులు-రెండు, షాజీర-పావుచెంచా, ధనియాలపొడి-అరచెంచా, గరంమసాలా-చెంచా, ఉప్పు-తగినంత, నూనె-మూడు చెంచాలు, కారం-ఒకటిన్నర చెంచా, పసుపు-తగినంత, పచ్చిమిర్చి-నాలుగు అల్లంవెల్లుల్లి పేస్ట్-చెంచాన్నర.

**తయారీ :...** మటన్‌కి ఉప్పు, పసుపు, కారం పట్టించి ఓ అరగంటపాటు పక్కన పెట్టేయాలి. స్టౌ వెలిగించి కడాయి పెట్టి నూనె పోసి దాల్చినచెక్క, యాలకులు, షాజీర, లవంగాలు వేసి తక్కువ మంట మీద వేడిచేశాక ఉల్లిపాయముక్కలు, మిర్చి, ఉప్పు వేసుకుని దోరగా వేయించుకోవాలి. తర్వాత అల్లంవెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చిన వాసన పోయాక మెంతాకు వేసుకోవాలి. దానిలో నీరు పోయిదగ్గరకు వచ్చేతవరకూ ఆగి. తర్వాత మారినేట్ చేసి పెట్టుకున్న మటన్ వేసి మూతపెట్టి పదినిమిషాలు ఉడికించుకోవాలి. కూరలోని నీరంతాపోయి పొడిగా అయ్యాక కప్పు నీళ్ల పోసుకుని మెత్తగా ఉడకనివ్వాలి. చివరిగా గరంమసాలా, ధనియాలపొడి వేసుకుంటే రుచకరమైన మేతి మటన్ రెడీ.

## చుక్కకూర చికెన్..

**కావాల్సినవి :** చికెన్-అరకేజీ, చుక్కకూ-నాలుగు కప్పులు, పచ్చిమిర్చి-మూడు, నూనె-ఐదు చిన్నచెంచాలు, కారం-ఒకటిన్నర చెంచా, ఉప్పు-తగినంత, పసుపు- పావుచెంచా, ఉల్లిపాయ-ఒకటి, ధనియాపొడి-ఒకటిన్నర చెంచా, గరంమసాలా-చెంచా, కొత్తిమీర తరుగు-రెండు చెంచాలు, అల్లంవెల్లుల్లి పేస్ట్-రెండు చెంచాలు.



**తయారీ :** చికెన్‌కి అల్లంవెల్లుల్లి పేస్ట్, కారం, పసుపు, ఉప్పు పట్టించి అరగంటపాటు పక్కన పెట్టేయాలి. స్టౌపై కడాయి పెట్టి వేడెక్కాక నూనెపోసుకుని ఉల్లిపాయ ముక్కలు, పచినచమర్చిలను బాగా వేయించుకోవాలి. తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి, వేగాక మారినేట్ చేసి పెట్టుకున్న చికెన్‌ని వేసి అందులోని నీరంతా పోయేతవరకూ ఉడికించుకోవాలి. అప్పుడు కప్పున్నర నీళ్లపోసి, ఉడుకుతున్నప్పుడు చుక్కకూర ధనియాలపొడి, గరంమసాలా, ఉప్పు వేసుకోవాలి. చివరిగా కొత్తిమీర వేసుకొని దించుకోవాలి.

## సోయకూర లివర్ ఫ్రై ..

**కావాల్సినవి :** తరిగిన సోయకూళ-కప్పు, మటన్ లివర్-150నరగా, ఉల్లిపాయ-ఒకటి, పచ్చిమిరపకాయలు-మూడు, టొమాటో-1, జీలకర్రపొడి-చెంచా, ధనియాలపొడి-చెంచా, గరంమసాలా-చెంచా, కొత్తిమీర-కొద్దిగా, నూనె మూడు చెంచాలు, ఉప్పు, కారం-తగినంత అల్లం వెల్లుల్లి పేస్ట్-చెంచా, కారం-చెంచా,



**తయారీ :** స్టౌపై కడాయి పెట్టి, వేడెక్కాక అందులో నూనె పోసుకోవాలి. ఉల్లిపాయ ముక్కలు, ఉప్పు వేసి వాటిని బాగా మగ్గనివ్వాలి. ఆ తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్, పచ్చిమిరపకాయలు వేసుకుని పచ్చి వాసన పోనివ్వాలి. అప్పుడు కాసిని నీళ్ల పోసుకుని దానిలో లివర్ మటన్ వేసుకోవాలి. దాన్ని గరిటెతో కలుపుతూ కారం, ధనియాలపొడి, జీలకర్రపొడి, పసుపు, గరంమసాలా వేసికాసేపు మగ్గనివ్వాలి. అవి కూడా ఉడికాక కొద్దిగా నీళ్ల పోసి, సోయకూరని సన్ననగా తరిగి కూరలో వేసి మూతపట్టేయాలి. మరో ఐదునిమిషాలకు కూర దగ్గరకు వచ్చి సోయకూర లివర్ ఫ్రై రెడీ అవుతుంది.

## తోటకూర కాడలు-రొయ్యల పులుసు ..

**కావాల్సినవి :** తోటకూర కాడలు-రెండు కప్పులు, రొయ్యలు-కప్పు, ఉల్లిపాయలు-రెండు, అల్లం-చిన్నముక్క, వెల్లుల్లి రెబ్బలు- ఎనిమిది, పచ్చిమర్చి- మూడు, కరివేపాకు-రెబ్బ, నూనె-తగినంత, ఉప్పు-తగినంత, ఎండుమిర్చి-రెండు జీలకర్రపొడి-చెంచా, ధనియాలపొడి-చెంచా, గరుంమసాలా-చెంచా, కారం-చెంచా.



**తయారీ :** స్టౌ వెలిగించి కడాయి పెట్టి వేడెక్కాక నూనె పోసి, కరివేపాకు, ఎండుమిర్చిని తుంచి వేసి బాగా వేగనివ్వాలి. అందులో తరిగిన తోట కూర కాడల్ని వేసి మూత పెట్టి బాగా మగ్గనివ్వాలి ఇప్పుడు మిక్సీ.ఆర్‌లో ఉల్లిపాయ ముక్కలు, వెల్లుల్లి రెబ్బలు, అల్లం, గరంమసాలా, జీలకర్రపొడి, ధనియాలపొడి వేసి మెత్తగా మిక్సీ పట్టాలి. ఈ మసాలాని ఉడికిన తోటకూర కాడల్లో వేసుకోవాలి. అవి ఉడకుతున్నప్పుడే ఉప్పు, కారం, పసుపు వేసి బాగా మగ్గనివ్వాలి. ఇందులోనే రొయ్యల్ని వేసుకుని గరిటెతో తిప్పుతూ ఉంటే రొయ్యల నుంచి నీరు వస్తుంది. అది కూడా ఇగిరిపోయేంతవరకూ ఉంచి తర్వాత కొద్దిగా పోసి మూత పెట్టేయాలి. ఐదుపది నిమిషాలకు కూర సిద్ధమవుతుంది. ★

# కత్తెర ఒక్కటే కానీ..



పరికరాలతో పని తేలికయ్యే మాట నిజమే.. కానీ ప్రతి పనికీ ఒక పరికరాన్ని కొనలేం కదా! ఇదిగో ఈ మల్టీ ఫంక్షనల్ కత్తెర ఒకటి మీ దగ్గర ఉంటే ఐదారు పనులు సులభంగా చేసుకోవచ్చు. రెండు వైపులా పదును ఉండే ఈ కత్తెరతో చికెన్‌ని కావాల్సిన పరిమాణంలో ముక్కలు చేసుకోవచ్చు. చేపపొలుసులు తీసుకోవచ్చు.కాయగూర తొక్కలని వలిచే పీలర్‌గానూ ఉపయోగప˘డుతుంది. వాల్‌నట్స్ వంటి కఠినమైన గింజలని పగలకొట్టడం తేలిక. వెనుక భాగాన్ని బాటిల్ ఓపెనర్‌గా మలుచు కోవచ్చు. ఎక్కడ పెట్టాం అని వెతుక్కోవాల్సిన అవసరం లేకుండా ఫ్రిజ్‌కి తగిలించుకోవచ్చు. ★



# యాకోబు దేవుడు మనకు తోడై ఉన్నాడు..

'సైన్యములకధిపతియగు యెహోవా మనకు తోడై యున్నాడు. యాకోబుయొక్క దేవుడు మనకు ఆశ్రయమైయున్నాడు' (కీర్తనలు 46:7) యాకోబు దేవుడు అని దేవుడు ఎందుకు పిలిపించుకునేందుకు ఇష్టపడుతున్నాడు? అంటే కొంత చరిత్రలోకి వెళ్లాలి. యాకోబు సహోదరుడైన ఏశావు తనను చంపేస్తాడని యాకోబు మిక్కిలి భయపడ్డాడు. అందుకే యబ్బోకు అనే రేవువద్ద రాత్రిసమయంలో యాకోబు ఒక్కడే మిగిలిపోయాడు. ఆ సమయంలో దేవుడు యాకోబును దర్శించాడు. ఒక నరుడు(దేవుడు) యాకోబుతో రాత్రంతా పోరాడాడు.

తెల్లవారుతున్నప్పుడు యాకోబు దేవుడితో పోరాడుతున్నాడే తప్ప దేవుడిని వదిలిపెట్టడం లేదు. అప్పుడు దేవుడు తనను వదలమని యాకోబును అడిగినప్పుడు యాకోబు 'నీవు నన్ను ఆశీర్వదించితేనే గాని నిన్ను పోనియ్యననెను' (ఆది 32:26). అప్పుడు దేవుడు నీ పేరు ఏమని అడిగితే యాకోబు తన పేరు 'యాకోబు'గా చెప్పాడు. యాకోబు అనే పేరుకు అర్థం మోసగాడు (ఆది 25:26). యాకోబు తాను మోసగాడినని తనకు తెలుసు. ఎందుకంటే అప్పటికే తన తండ్రిని, అన్నను మోసగించాడు. దేవుడు అడిగినప్పుడు యదార్థంగా తనపేరు యాకోబు అని చెప్పాడు. తన తప్పును ఒప్పుకునేలా చెప్పాడు. దీనితో దేవుడు నీవు దేవుడితోను, మనుష్యులతోను పోరాడి గెలిచితివి గనుక ఇకమీదట నీ పేరు ఇశ్రాయేలు (దేవుడితో పోరాడువాడు) (ఆది 32:28) అని చెప్పాడు. దేవుడితో ఒంటరిగా గడిపి, విజయాన్ని పొందిన యాకోబు పేరు ఇశ్రాయేలుగా మార్చబడింది. ఆ పేరుతో నేడు ఇశ్రాయేలు దేశం ప్రపంచపటంలో మనకు ఉంది. ఒక వ్యక్తి తన బంధం దేవుడితో పెనవేసుకుని ఉండడం వల్ల దేవుడు ఆ వ్యక్తిపేరుతో ఒక దేశాన్ని ఉంచాడు. అంతేకాదు దేవుడు తాను యాకోబు దేవుడిగా పిలుచుకున్నాడు. మనం కూడా మన బలహీనతలను, తప్పిదాలను దేవుడి సన్నిధిలో ఒప్పుకుని, వాటిని విడిచిపెట్టేందుకు ప్రయత్నించినప్పుడు యాకోబు దేవుడు మనకు కూడా తోడైఉంటాడు. అందుకే బైబిల్ లో పలుపర్యాయాలు 'యాకోబు దేవుడు' అని మనకు కనిపిస్తుంది. యాకోబు ఒకప్పుడు మోసగాడే, కానీ తన జీవితాన్ని సరిచేసుకుని, దేవుడికి నమ్మకంగా జీవించి, ప్రభువును ఆరాధిస్తూ మరణించాడు. మనం కూడా దేవుడికి నమ్మకంగా జీవిస్తే యాకోబు ఆశీర్వదించబడి నట్లుగా మనం..మన కుటుంబం కూడా ఆశీర్వదించబడుతుంది. దేవుడు మననుంచి కోరేది ఒక్కటే, అదే యదార్థత, నమ్మకం. ఆవిధంగా జీవించేందుకు దేవుడు మనకు సాయం చేయునుగాక..



-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# కేక్ సమానంగా ..

కేకు కోయడం వరకూ బాగానే ఉంటుంది. కానీ దానిని అందరికీ సమానంగా పంచాల్సి వచ్చినప్పుడే చిక్కొస్తుంది. ఒకటి పెద్దది. ఒకటి చిన్నది. ఇలా జరిగితే పిల్లలు పేచీ పెట్టినా పెడ తారు. ఆ చిక్కు రాకుండా కేక్ ముక్కలని సమానంగా కోయాలంటే ఈ ఈక్వల్ కేక్ స్లైసర్‌ని వాడి చూడండి. మీ పని ఎంత తేలిక అవుతుందో! కేక్‌పై ఈ పరికరానినన ఉంచి, నొక్కి తీయడమే చేతికి అంటు కోకుండానే సమానంగా కోసేయొచ్చు. ★




29-6-25 TERA PAGE 8.qxd:29-6-25 TERA PAGE 8.qxd 1/1/02 5:53 AM Page 1



## కిషోర్ బొయిదాపునకు ఐకానిక్ సినిమాటోగ్రాఫర్ అవార్డు

ప్రముఖ హీరోయిన్ హన్సిక మోత్వాని నటించిన 105 మినిట్స్ చిత్రానికిగాను సినిమాటోగ్రఫీ విభాగంలో ఇంటర్నేషనల్ ఐకానిక్ అవార్డ్ అదుకున్నారు టాలెంటెడ్ యువ కెమెరామెన్ కిషోర్ బొయిదాపు. పరిమిత బడ్జెట్‌లో సింగిల్ క్యార్టక్టర్‌తో.. సింగిల్ షాట్‌లో తెరకెక్కి ఉండడం 105 మినిట్స్ సినిమా ప్రత్యేకత. హైద్రాబాద్‌లో లీమెరిడియన్ హోటల్‌లో కోలాహలంగా జరిగిన వేడుకలో కిషోర్ ఈ ప్రతిష్టాత్మక పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా 105 మినిట్స్ చిత్ర దర్శకులు రాజు దుస్సా, నిర్మాత బొమ్మక్ శివలకు కిషోర్ కృతజ్ఞతలు తెలిపారు! రవిప్రసాద్ యూనిట్‌లో కెమెరా అసిస్టెంట్‌గా తన కెరీర్ ప్రారంభించిన కిషోర్..అనతికాలంలోనే అంచెలంచెలుగా కెమెరామెన్ స్థాయిని సాధించారు. స్లమ్ డాగ్ మిలియనీర్, మిషన్ ఇంపాజిబుల్4, లెటర్స్, సూటబుల్ బాయ్స్ వంటి హాలీవుడ్ ప్రోజెక్టులకు సెకండ్ యూనిట్ కెమెరామెన్‌గా తన ప్రతిభ కనబరిచిన ఈ యువ కిశోరం.. ప్రఖ్యాత సినిమాటోగ్రఫర్ అనిల్ మెహతా ప్రియ శిష్యుడిగా... సీక్రెట్ సూపర్ స్టార్, ఏ దిల్ హై ముష్కిల్, బియాండ్ ది క్లౌడ్స్, హిందీ జెర్సీ వంటి పలు చిత్రాలకు పనిచేయడంతోపాటు.. అగ్ర హీరోలు నటించిన యాడ్‌ఫిల్మ్స్ సైతంహ్యాండిల్ చేశారు. బోయ్ మీట్స్ గర్ల్‌తో కెమెరామెన్‌గా మారిన కిషోర్..కిరాక్, వశం, ఫిల్మ్ జర్నలిస్ట్ టర్నడ్ డైరెక్టర్ నాగు గవర దర్శ కత్వం వహించిన కర్త కర్మ క్రియ, 105 మినిట్స్, మై నేమ్ ఈజ్ శృతి చిత్రాలకు ఛాయాగ్రహణం చేశారు. సునీల్ నటిస్తున్న ఆన్ ది వే, ఆది సాయికుమార్ రుధిరాక్ష, బిగ్ బాస్ ఫేమ్ షణ్ముఖ, శివాజీ, భూమిక నటిస్తున్న ఇంకా పేరు పెట్టని చిత్రాలు షూటింగ్ దశలో ఉన్నాయి. జేబు శాటిసిఫేక్షన్ కంటే జాబు శాటిసిఫేక్షన్‌కి ప్రాధాన్యతగా పేర్కొనే కిషోర్, ప్రపంచవ్యాప్తంగా పలు భాషలకు చెందిన టాలెంటెడ్ సినిమాటోగ్రాఫర్స్ సినిమాలు తెరకెక్కించే తీరుతెన్నులను నిశితంగా పరిశీలిస్తుండడంతోపాటు వారి ఇంటర్వ్యూలు ఫాలో అవుతూ తననుతాను అప్ డేట్ చేసుకుంటూ ఉంటారు. ముంబై నుంచి హైద్రాబాద్‌కు షిఫ్ట్ అయిపోయిన కిషోర్ ఇకపై తన ఫోకస్ తెలుగు సిని మాలపై మాత్రమేనని తెలిపారు.



## 'విరాటపాలెం' సక్సెస్ మీట్

తెలుగులో విజయవంతమైన ఒరిజినల్ షోలు, చిత్రాలతో ఆకట్టుకుంటుంది. సోషల్ మీడియా సెన్సేషన్ అభిజ్ఞ వూతలూరు ప్రధాన పాత్రలో నటించిన విరాటపాలెం: పిసి మీనా రిపోర్టింగ్ సిరీస్‌కు పోలూరు కృష్ణ దర్శ కత్వం వహించారు. సౌత్ ఇండియన్ స్క్రీన్స్ బ్యానర్‌పై కెవి శ్రీరామ్ ఈ సిరీస్‌ను నిర్మిం చారు. ఈ సిరీస్ జూన్ 27 నుంచి జీ5లో టాప్ ప్లేస్‌లో ట్రెండ్ అవుతోంది. ఈ క్రమంలో శనివారం నాడు టీం సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో.. జీ5 తెలుగు బిజినెస్ హెడ్ అనురాధ మాట్లాడుతూ, నేను స్టేజ్ మీద ఎక్కువగా మాట్లాడను. జీ తెలుగు సంస్థకు ఇది 20వ వసంతం. ఈ ప్రయాణంలో మాకు మీడియా ఎంతో అండగా నిలబడింది. మా టీం సహకారం వల్లే ఇంత సక్సెస్ ఫుల్‌గా సాగుతున్నాం. మేం వంద శాతం ఒరిజినల్ కంటెంట్, షోలను తీసుకు వచ్చాం. మేం ఎన్నో ఐకానిక్ షోలను చేశాం. మేం వేసిన బాటలో ఎంతో మంది నడిచారు. మేం ఎన్నో ఒరిజినల్ ఐడియాస్‌ను క్రియేట్ చేశారు. ఆరంభం ఒక్క అడుగుతో అంటూ ఇక్కడి వరకు వచ్చాం. ఓటీటీ సంస్థల్లో మేం స్టాండర్డ్స్‌ను సెట్ చేశాం. గాలివాన, ఏటీఎం, పరువు, ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ, పులి మేక ఇలా ప్రతీ చోటా మేం ఒరిజినల్ కంటెంట్‌తోనే వచ్చాం. పులి మేక అనేదే ఫస్ట్ ఫీమేల్ కాప్ స్టోరీ. ఆ తరువాత ఎన్నో కాప్ స్టోరీలు వచ్చాయి. ఓటీటీల్లో ఎన్నో కాప్ స్టోరీలున్నాయి. ఓ కాప్ స్టోరీ కావాలని నేనే దివ్యను అడిగాను. అప్పుడే దివ్య సొంతంగా ఈ కథను రాసుకున్నారు. మేం జరిగిన వివాదం గురించి మాట్లాడం. మా కంపెనీ పాలసీని దాటి మేం మాట్లాడం. వ్యవహారం కోర్టులో ఉన్నప్పుడు మేం ఏమీ మాట్లాడకూడదు.



ఇంత నెగెటివిటీ ఉన్నా కూడా మా సిరీస్‌కు ఇంతటి రెస్పాన్స్ వచ్చింది. మేం ఎన్నో రికార్డులు క్రియేట్ చేస్తూ, హద్దుల్ని చెరిపి వేస్తూ వచ్చాం.. ఇంకా ఇలాంటి పాత్ బ్రేకింగ్ కంటెంట్‌తో వస్తూనే ఉంటాం. సత్యమేవ జయతే. మేం మా కాంపిటీటర్స్ పట్ల ఎంతో గౌరవం ఉంది. మా సంస్థను కించపర్చేలా మాట్లాడిన వారిపై పరువునష్టం దావా వేశాం. న్యాయ వ్యవస్థపై మాకు నమ్మకం ఉందని అన్నారు. నిర్మాత శ్రీరామ్ మాట్లాడుతూ, రెక్కీతో మేం సక్సెస్ సాధించాం. రెక్కీతోనే నేను వెబ్ సిరీస్‌లు నిర్మించడం ప్రారంభించాను. నాకు జీ5లో ఇంత మంచి అవకాశం ఇచ్చిన అను మేడంకు థాంక్స్. ఆమె ఇచ్చిన సహకారంతోనే ఇవన్నీ చేయగలుగుతున్నాం. రెక్కీ తరువాత ఎన్నో కథలు వింటే విరాటపాలెం పాయింట్ నన్ను హంట్ చేసింది. రెక్కీ చాలా కొత్తగా ఉంటుందని, అందరికీ నచ్చుతుందని ప్రమోషన్స్‌లో చెప్పాం. ఇప్పుడే అదే జరుగుతోంది. విరాటపాలెంను ఆదరిస్తున్న ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మేం ఇక్కడ ఎవ్వరి గురించి మాట్లాడటానికి రాలేదు. మా మాటలే కంటే మా విజయమే అన్నింటికీ సమాధానం చెబుతుంది అని అన్నారు. జీ5 తెలుగు వైస్ ప్రెసిడెంట్, కంటెంట్ హెడ్ దేశ్ రాజ్ మాట్లాడుతూ, పులి మేక, బహిష్కరణ, పరువు ఇప్పుడు విరాటపాలెం.

## 'తమ్ముడు' మూవీకి 'ఎ' సర్టిఫికెట్

సంక్రాంతికి వస్తున్నాం బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ తమ్ముడు. తాజాగా సెన్సార్ కార్యక్రమాలు ముగించుకున్న ఈ సినిమాకు నిర్మాత దిల్ రాజు ఎ సర్టిఫికెట్ ఎంచుకున్నారు. కట్స్‌తో ఈ సినిమాకు యు/ఎ సర్టిఫికెట్ లభించేది. అయితే ప్రేక్షకులకు బెస్ట్ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేందుకు నిర్మాత దిల్ రాజు ఎ సర్టిఫికెట్ తీసుకున్నారు. ఇటీవల తమ్ముడు మూవీ కోసం చేసిన ఇంటర్వ్యూస్‌లో దిల్ రాజు ఏ తరహా సినిమాలు ప్రేక్షకాదరణ పొందుతున్నాయో స్పష్టంగా చెప్పారు. సంక్రాంతికి వస్తున్నాం లాంటి కంప్లీట్ ఎంటర్ టైనర్స్ లేదా సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమాలకు మాత్రమే ప్రేక్షకులు థియేటర్స్‌కు వెళ్తున్నారని ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే "తమ్ముడు" సినిమాకు ఒక కొత్త తరహా సినిమాటిక్ అనుభవాన్ని ప్రేక్షకులకు అందించేందుకు కట్స్ లేకుండా 'ఎ' సర్టిఫికెట్ తీసుకునేందుకే దిల్ రాజు మొగ్గుచూపారు. దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శ కత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న "తమ్ముడు" సినిమా వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.





నివేత థామస్ నయా లుక్

## ప్రభాస్ లుక్ కెవ్వుకేక..

హను రాఘవ పూడితో సినిమా.. ప్రభాస్ లుక్ కెవ్వుకే! మరోవైపు, ప్రభాస్.. హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాను కూడా పూర్తి చేస్తున్నారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్న విషయం తెలిసిందే. లైనప్‌లో భారీ సినిమాలను ఇప్పటికే చేర్చిన డార్లింగ్.. ఓవైపు మారుతితో రాజా సాబ్ చేస్తున్నారు. కామెడీ హారర్ జోనర్‌లో రూపొందుతున్న ఆ సినిమా డిసెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాగా.. ఇప్పుడికే ఆడియన్స్‌లో భారీ అంచనాలు ఉన్నాయి. మరోవైపు, ప్రభాస్.. హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాను కూడా పూర్తి చేస్తున్నారు. పీరియాడికల్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఆ సినిమాలో ప్రభాస్ సైనికుడిగా కనిపించను న్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం జరిగే కథతో సినిమా ఉండనుందని తెలుస్తోంది. దీంతో ఆ మూవీపై కూడా వేరే లెవెల్ అంచనాలు ఉన్నాయి. విశాల్ చంద్రశేఖర్ మ్యూజిక్ అందిస్తుండగా.. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్ భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు. ఇప్పటికే సినిమా షూటింగ్ స్టార్ట్ అవ్వగా.. ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో షూటింగ్ ఇప్పుడు జరుగుతున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే మేకర్స్ క్రేజీ అప్డేట్ ఇవ్వనున్నట్లు కొద్ది రోజులుగా వార్తలు వస్తున్నాయి. అదే సమయంలో ఇప్పుడు సెట్స్ నుంచి స్పెషల్ పిక్ లీకై సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఫారిన్ నుంచి వచ్చిన ప్రభాస్ రీసెంట్ గా సెట్స్ కు వచ్చినట్లు తెలుస్తోంది. అందుకు సంబంధించిన పిక్ .. ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతోంది. అందులో ప్రభాస్ ఫార్మల్ ప్యాంట్, ఫార్మల్ షర్ట్ వేసుకుని ఉన్నారు. యమా క్లాసిక్ గా కనిపించారు. సెట్స్‌లో ఓ కర్ర బెంచీపై ఉన్న డార్లింగ్.. క్లీన్ షేవ్, మీసాలతో కనిపించారు. దీంతో నెటిజన్లు, ఫ్యాన్స్ రెస్పాండ్ అవుతున్నారు. ప్రభాస్ లుక్ అదిరిపోయిందని నెటిజన్లు చెబుతున్నారు. సైనికుడిగా డార్లింగ్ వేరే లెవెల్‌లో కనిపించనున్నారని అర్థమవుతుందని అంటున్నారు. సూపర్ పిక్ అని చెబుతున్నారు. సోషల్ మీడియాలో తెగ వైరల్ చేస్తున్నారు. సినిమాపై అంచనాలు పెరుగుతున్నాయని చెబుతున్నారు. మూవీ కోసం వెయిట్ చేస్తున్నామని అంతా కామెంట్లు పెడుతున్నారు. మరి ప్రభాస్ హను రాఘవపూడి చిత్రం ఎప్పుడు రిలీజ్ అవుతుందో వేచి చూడాలి.



## 'మైసా' ఫియర్స్ ఫస్ట్ లుక్

నేషనల్ క్రష్ రష్మిక మందన్న న్యూ మూవీ యాక్షన్‌ప్యాక్డ్ పోస్టర్‌తో అనౌన్స్ చేశారు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ హీరోయిన్ ఒరియెంటెడ్ సినిమా ద్వారా సక్సెస్ ఫుల్ డైరెక్టర్ హను రాఘవపూడి శిష్యుడు రవీంద్ర పుల్లె డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు. అజయ్, అనిల్ సయ్యపురెడ్డి ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో హై బడ్జెట్‌తో నిర్మించనున్నారు. సాయి గోపా సహ నిర్మాత. రష్మిక అభిమానులను, పరిశ్రమను అలరించే ఆసక్తికరమైన అనౌన్స్ మెంట్ పోస్టర్ తర్వాత, పరిశ్రమల నుంచి రష్మిక మందన్న కొలిగ్స్ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. దర్శకుడు హను రాఘవపూడి తెలుగు లుక్, పోస్టర్‌ను లాంచ్ చేశారు. కుబేర కో యాక్టర్ ధనుష్ తమిళ్ పోస్టర్, చావా కో యాక్టర్ విక్కీ కౌశల్ హిందీ పోస్టర్‌ను విడుదల చేశారు. దుల్కర్ సల్మాన్ మలయాళ పోస్టర్‌ను, శివరాజ్ కుమార్ కన్నడ పోస్టర్‌ను విడుదల చేశారు. రష్మిక, మైసా టీంకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ చిత్రానికి మైసా అనే పవర్ ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ పోస్టర్ ఇంతకు ముందు ఎప్పుడూ చూడనిది అనే పదానికి నిర్వచనంలా వుంది. రష్మిక ఫియర్స్ అండ్ ఇంటెన్స్ లుక్ కట్టిపడేసింది. సాంప్రదాయ చీరలో, ముక్కు పుడక, ఆభరణాలతో రష్మిక ఒక గోండ్ విమెన్‌గా కనిపించారు. ఆమె ఇంటెన్స్ లుక్, రక్తపు మరకలున్న రూపం, ఆమె చేతిలో గట్టిగా పట్టుకున్న వెపన్ అన్నీ ఒక పవర్ ఫుల్ మూవీని ప్రామిస్ చేస్తున్నాయి. టైటిల్, ఫస్ట్ లుక్ ప్రాజెక్ట్ క్యురియాసిటీ రేకెత్తించాయి. మైసా అనేది రెండు సంవత్సరాల కష్టం ఫలితం. కథ, ప్రపంచం, కళా దృక్పథం, పాత్రలు – ప్రతీ అంశాన్ని అద్భుతంగా తీర్చిదిద్దాం. ఇప్పుడు ఈ కథను ప్రపంచానికి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నాం అని దర్శకుడు రవీంద్ర పుల్లె తెలిపారు. ఈ సినిమా గోండు తెగల ప్రపంచాన్ని ఆధారంగా చేసుకుని రూపొందిన అద్భుతమైన ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ గా వుండబోతోంది. ఓర్పు ఆమె ఆయుధం. ఆమె గర్జన వినిపించేందుకు కాదు.. భయపడించేందుకు! రష్మిక మందన్నను మైసా పాత్రలో చూడండి, ఆమె ఫియర్స్ అవతార్ ఇదే అని నిర్మాణ సంస్థ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసింది. గత రెండు రోజులుగా సర్ ప్రైజింగ్ ఎనౌన్స్ మెంట్స్, పోస్టర్ రిలీజ్‌లు ప్రేక్షకులు, అభిమానుల్లో భారీ అంచనాలను క్రియేట్ చేసి సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. ఈ చిత్రానికి సంబంధించి కీలక సాంకేతిక నిపుణుల వివరాలు వచ్చే వారం తెలియజేయనున్నారు.



## రికార్డు వ్యూస్ సాధించిన 'ఒక పథకం ప్రకారం'

సంచలన దర్శకుడు పూరి జగన్నాథ్ సోదరుడు సాయిరామ్ శంకర్ కథానాయకుడిగా నటించిన సీట్ ఎడ్జ్ సస్పెన్స్ థ్రిల్లర్ ఒక పథకం ప్రకారం. వినోద్ విజయన్ దర్శకత్వం వహించారు. వినోద్ విజయన్ ఫిల్మ్స్ విహారి సినిమా హౌస్ ప్రై.లి. సంస్థలపై గార్లపాటి రమేష్‌తో వినోద్ కుమార్ విజయన్ నిర్మించారు. ఫిబ్రవరి 7న సినిమా థియేటర్లలోకి వచ్చింది. జూన్ 27 నుంచి సన్ నెక్స్ట్ ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. ఇంటర్వెల్ తర్వాత విలన్ ఎవరో చెబితే 10 వేలు ఇస్తామని యూనిట్ చేసిన ప్రకటనకు మంచి స్పందన వచ్చింది. థియేటర్‌కు ఒకరు చొప్పున 50 థియేటర్ల నుంచి 50 మంది విజేతలను ఎంపిక చేసి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని చిత్ర బృందం పేర్కొంది. మీడియా ప్రతినిధులకు వేసిన షోతో పాటు మిగతా థియేటర్లలో విజేతలకు డబ్బులు అందజేసింది. సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చింది. థియేటర్లలో చక్కటి విజయాన్ని అందు కున్న ఒక పథకం ప్రకారం జూన్ 27 నుంచి సన్ నెక్స్ట్ ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. ఓటీటీలో రికార్డ్ వ్యూస్ సాధిస్తూ వీక్షకుల ఆదరణ సొంతం చేసుకుంటూ దూసుకు వెళుతోంది. ఒక పథకం ప్రకారం సినిమాతో సాయిరామ్ శంకర్ చక్కటి కమ్ బ్యాక్ ఇచ్చారని ఆడియన్స్ అప్రిషియేట్ చేస్తున్నారు. ఒక పథకం ప్రకారంలో సిద్ధార్థ్ నీలకంఠ అనే పబ్లిక్ ప్రాసిక్యూటర్ పాత్రలో హీరో సాయిరామ్ శంకర్ నటించారు. విశాఖ నగరంలో జరిగిన వరుస హత్యల మీద అతని మీద పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తారు. నిజంగా ఆ హత్యలు సిద్ధార్థ్ చేశాడా? లేదంటే వాటి వెనుక వేరొకరు ఉన్నారా? అనేది సినిమా. నిర్మాతలు గార్లపాటి రమేష్, వినోద్ విజయన్ మాట్లాడుతూ, మంచి సినిమా తీస్తే ప్రేక్షకుల ఆద రణ తప్పకుండా ఉంటుందని మరోసారి రుజువైంది. థియేటర్లలో విడుదలైన తర్వాత మాత్రమే కాకుండా ఓటీటీలో విడుదలైన తర్వాత కూడా ప్రశంసలు రావడం సంతోషంగా ఉంది. ఓటీటీ రిలీజ్ ప్లానింగ్, ప్రొసీజర్స్ విషయంలో మాకు సహాయం చేసిన సన్ నెక్స్ట్ కంటెంట్ హెడ్ శశి కిరణ్ నారాయణకి చాలా థాంక్స్. ఈ సినిమా దర్శక నిర్మాణంలో నాకు అండగా నిలబడిన మా హీరో సాయిరామ్ శంకర్‌తో పాటు చిత్ర బృందం అందరికీ థాంక్స్ అని చెప్పారు. శృతి సోధి, ఆషిమా నర్వాల్, సముద్ర ఖని, రవి పచ్చముత్తు, భానుశ్రీ, గార్లపాటి కల్పలత, పల్లవి గౌడ ముఖ్య తారాగణంగా రూపొందిన ఈ చిత్రానికి.. ఛాయాగ్రహణం: రాజీవ్ రాయ్, సంగీతం: రాహుల్ రాజ్, ఆర్.ఆర్: గోపి సుందర్, ఎడిటింగ్: కార్తీక్ జోగేష్, ఆర్ట్; సంతోష్ రామన్, లిరిక్స్: రహమాన్.



## '3 బిహెచ్‌కె' ట్రైలర్ లాంచ్ ఈవెంట్

హీరో సిద్ధార్థ్ 40వ మూవీ '3 బిహెచ్‌కె'. శ్రీ గణేష్ దర్శకత్వం వహించారు. పోస్టర్లు, టీజర్లు, పాటలతో సినిమా మంచి బజ్ క్రియేట్ చేసింది. ప్రముఖ నటుడు శరత్ కుమార్ కీలక పాత్ర పోషిస్తుండగా, దేవయాని, యోగి బాబు, మీతా రఘునాథ్, చైత్ర కీలక పాత్రల్లో కనిపిం చనున్నారు. శాంతి టాకీస్ బ్యానర్‌పై అరుణ్ విశ్వ నిర్మించిన ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్ విడుదలైంది. ఇల్లు సొంతం చేసు కోవాలనే జీవితకాల కల కలిగిన మధ్యతరగతి కుటుంబ భావోద్వేగ ప్రయాణంలో ఈ ట్రైలర్ మనసుని హత్తుకుంది. జీవితంలో వైఫల్యాలు, నిరాశలను ఎదుర్కొన్న తండ్రి, కుటుంబం ఆకాంక్ష లను నెరవేర్చడానికి తన కొడుకుపై తన ఆశలన్నింటినీ ఉంచు తాడు. అయితే, చదువు పరంగా కష్టపడుతూ, అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ 34 సంవత్సరాల వయస్సులో కూడా ఉద్యోగం లేకుండా ఉన్న కొడుకు భావోద్వేగ ప్రయాణం చాలా ఎమోషనల్‌గా వుంది. ఆ కుటుంబం కల చివ రకు సాకారం అవుతుందా లేదా అనేది చాలా ఆసక్తిని పెంచిం ది. ఇల్లు కొనడం అనేది మధ్యతరగతి కుటుంబాల కల. ఈ కథ అందరికీ కనెక్ట్ అయ్యేలా వుంది. దర్శకుడు శ్రీగణేష్ భావోద్వేగపరంగా హృదయాన్ని తాకే కథనంతో తన మ్యాజిక్‌ని ప్రజెంట్ చేశాడు. సిద్ధార్థ్ తన పాత్రలో ఒదిగిపోయాడు. తన పెర్ఫార్మెన్స్ అద్భుతంగా వుంది. తన కుటుంబం ఆనందం, భద్రత గురించి మాత్రమే కలలు కనే ఒక సాధారణ మధ్య తరగతి తండ్రిపాత్రను శరత్‌కుమార్ చాలా చక్కగాపోషించారు. కథకుభావోద్వేగాన్నిజోడించే ఆకట్టుకునే నటనతో దేవయాని, మీతా రఘునాథ్, చైత్ర ఆకట్టుకున్నారు. సినిమాటోగ్రాఫర్లు దినేష్ కృష్ణన్ బి, జితిన్ స్టానిస్లాస్ విజువల్స్ మధ్య తరగతి జీవితాన్ని అందంగా చూపించాయి.



## 'జూనియర్' టీజర్ రిలీజ్

ప్రముఖ రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి, రాధా కృష్ణ దర్శకత్వం వహించిన యూత్ ఎంటర్‌టైనర్ జూనియర్‌తో హీరోగా అరంగేట్రం చేస్తున్నాడు. వారాహి చలన చిత్రం బ్యానర్‌పై రజని కొర్రపాటి నిర్మించిన ఈ చిత్ర టీజర్ విడుదలైంది. ఈ టీజర్ సినిమా టోన్, హిలేరియస్, ఫుల్‌ఆన్ ఎంటర్‌టైనింగ్ స్నాప్‌షాట్‌ను అందిస్తుంది. కిరీటి ఒక రిలాక్స్‌డ్ కాలేజీ కుర్రాడు, మార్క్స్ కంటే హ్యాపినెస్‌ని ఇష్టపడతాడు, తన చుట్టూ ఉన్న వారిని ఆకర్షించే వ్యక్తిత్వం వున్న తను శ్రీలీలాను ఇష్టపతాడు, మొదట గొడవతో మొదలైన జర్నీ మెల్లగా ఎట్రాక్టివ్ కెమిస్ట్రీగా మారుతుంది. టీజర్‌లో కిరీటి అదరగొట్టాడు. తన డ్యాన్స్ మూవ్స్, స్టంట్స్, స్పాట్‌ఆన్ కామిక్ టైమింగ్ అద్భుతంగా వున్నాయి. టీజర్‌లో కిరీటి చెప్పిన డైలాగులు అదిరిపోయాయి. అందరినీ అలరించేలా వున్నాయి. హీరోయిన్‌గా శ్రీలీల కూల్‌గా కనిపించింది. టీజర్ చివరిలో బాస్ పాత్రతో జెనీలియా డిసౌజా కనిపించడం మరింత ఆసక్తికరంగా వుంది. వైవా హర్ష పాత్ర కామిక్ రిలీఫ్‌ని ఇచ్చింది. కె.కె. సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ అద్భుతంగా ఉంది. విజువల్స్ చాలా గ్రాండ్‌గా వున్నాయి. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అదిరిపోయింది. ఆయన సంగీతం యూత్ ఎనర్జీ, సినిమాటిక్ పంచ్‌తో అలరించింది. ఈ చిత్రానికి రవీందర్ ప్రొడక్షన్ డిజైన్, పీటర్ హెయిన్ హై ఆక్టేన్ యాక్షన్ కొరియోగ్రఫీ, నిరంజన్ దేవర మనే ఎడిటర్. కళ్యాణ్ చక్రవర్తి త్రిపురనేని రాసిన డైలాగ్స్ ఆకట్టుకున్నాయి. జూనియర్ తెలుగు, కన్నడ, తమిళం, హిందీ, మలయాళ భాషలలో జూలై 18న గ్రాండ్‌గా విడుదల కానుంది. తారాగణం: కిరీటి, శ్రీలీల, జెనీలియా, డాక్టర్ రవిచంద్ర వి. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: రాధా కృష్ణ, నిర్మాత: రజనీ కొర్రపాటి, సంగీతం: దేవి శ్రీ ప్రసాద్ డీవోపీ: కేకే సెంథిల్ కుమార్, ప్రొడక్షన్ డిజైనర్: రవీందర్ స్టంట్ డైరెక్టర్: పీటర్ హెయిన్, డైలాగ్స్: కళ్యాణ్ చక్రవర్తి.



# ర్యాంకింగ్స్‌లో భారత్ నంబర్ 1గా ప్రజ్ఞానంద

## 2వ స్థానంలో గుకేష్



**న్యూఢిల్లీ:** తాజా ర్యాంకింగ్స్‌లో గ్రాండ్ మాస్టర్ ఆర్ ప్రజ్ఞానంద కొత్త భారత నంబర్ 1కు చేరుకున్నాడు. మరో గ్రాండ్ మాస్టర్ డి గుకేష్ రెండవ స్థానంలో నిలిచాడు. ఇక ప్రపంచ చెస్ రేటింగ్‌లలో, ఆర్ ప్రజ్ఞానంద ఇప్పుడు 2778.3 ఎలో రేటింగ్‌తో నాల్గవ స్థానంలో, డి గుకేష్ ఐదవ స్థానంలో ఉన్నాడు. శనివారం విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ఉజ్‌చెస్ కప్ మాస్టర్స్‌లో ప్రజ్ఞానంద టైటిల్‌తో, 19 ఏళ్ల అతను లైవ్ క్లాసికల్ చెస్ ర్యాంకింగ్స్‌లో భారతదేశానికి కొత్త నంబర్ 1 అయ్యాడు. అతను చివరి రౌండ్‌లో బ్లాక్ పావులతో ఉజ్బెక్ గ్రాండ్ మాస్టర్ నోడిర్బెక్ అబ్దుసత్తోరోవ్‌ను ఓడించి టైటిల్‌ను ఖాయం చేసుకున్నాడు. లైవ్ రేటింగ్‌లలో, ప్రజ్ఞానంద ఇప్పుడు 2778.3 ఎలో రేటింగ్‌తో నాల్గవ స్థానంలోను, గుకేష్ 1776.6 రేటింగ్‌తో ఐదవ స్థానంలో ఉన్నారు. అలాగే మరో భారత్ గ్రాండ్ మాస్టర్ ఎరిగైసి అర్జున్ (2775.7) ఆరో స్థానంలో ఉండగా, నార్వేజియన్ మాగ్నస్ కార్ల్‌సెన్ (2839.2) అగ్రస్థానంలో నిలిచాడు. తరువాత అమెరికన్ బిలీలు హికారు నకమురా (2807) మరియు ఫాబియానో కరువానా (2784.2) ఉన్నాడు. కాగా భారత్ గ్రాండ్ మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్ (2743.0) టాప్‌టెన్ ర్యాంకింగ్స్‌లో లేడు. ఈ లైవ్ ర్యాంకింగ్స్‌లో 13వ స్థానంలో ఉన్నాడు. అదే భారత్ విషయానికి వస్తే 4వ స్థానంలో ఉన్నాడు. అదే సమయంలో, అరవింద్ చిదంబరం (2724.0) లైవ్ ర్యాంకింగ్స్‌లో 24వ స్థానంలో, భారత్‌లో 5వ స్థానంలో ఉన్నాడు.

### మల్లోర్కా ఓపెన్ ఫైనల్లో భారత్ డబుల్స్ స్పెషలిస్ట్

# భాంబ్రి, గాలోవే జోడీ ఓటమి



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఎటిపి 250 మల్లోర్కా ఓపెన్-2025 ఫైనల్లో ఇండోఅమెరికన్ ద్వయం యుకీ భాంబ్రి-గాలోవే ఓటమిచెందింది. శనివారం నాడు హోరాహోరీగా జరిగిన ఫైనల్ పోటీలో గొంజాలెజ్ మరియు క్రాజిసెక్ చేతిలో స్వల్ప తేడాతో ఓడిపోయిన భారత్ డబుల్స్ స్పెషలిస్ట్ యుకీ భాంబ్రీ మరియు అమెరికన్ భాగస్వామి రాబర్ట్ గాల్లోవే 2025 మల్లోర్కా ఛాంపియన్‌షిప్స్ లో రన్నరప్‌గా నిలిచారు. నాల్గవ సీడ్ ఇండోఅమెరికన్ జంట టాప్ సీడ్లు శాంటియాగో గొంజాలెజ్ మరియు ఆస్టిన్ క్రాజిసెక్ చేతిలో 1-6, 6-1 (13-15) తేడాతో ఓడిపోయింది. దీంతో మల్లోర్కా ఓపెన్‌లో ఇండో అమెరికన్ జంట పోరు ముగిసింది. ఒక జట్టుగా తమ తొలి ఎటిపి ఫైనల్ ఆడుతున్న భాంబ్రి మరియు గాల్లోవే, తొలి సెట్‌ను కోల్పోయిన తర్వాత బలంగా కోలుకున్నారు. అయితే నిర్ణయాత్మక సూపర్ టైబ్రేక్‌లో మాత్రం ఓటమిపాలయ్యారు. వారికి మూడు మ్యాచ్ పాయింట్లు ఉన్నాయి. కానీ వాటిని గోల్స్‌గా మార్చడంలో విఫలమయ్యారు. చివరికి 13-15 తేడాతో వెనుకబడ్డారు. టోర్నమెంట్ అంతటా ఈ జంట బలమైన ప్రదర్శన కనబరిచారు. క్వార్టర్ ఫైనల్స్‌లో వారు బ్రెజిల్‌కు చెందిన రాఫెల్ మాటోస్ మరియు మార్సెలో మెలోలను 6-2, 6-3 తేడాతో ఆధిపత్య ప్రదర్శనతో ఓడించారు. ఆ తర్వాత వారు సెమీఫైనల్లో ఫ్రెంచ్‌అర్జెంటీనా జట్టు థియో అర్రిబేజ్ మరియు గైడో ఆండ్రియోజ్జీపై 6-1, 7-6(4) తేడాతో విజయం సాధించారు.




## జావెలిన్ త్రోలో ప్రపంచ నం.1గా నీరజ్ చోప్రా

**న్యూఢి ల్లీ:** టోక్యో ఒలింపిక్స్ బంగారు పతక విజేత, భారత్ అథ్లెటిక్ నీరజ్ చోప్రా జావెలిన్ త్రో ర్యాంకింగ్స్‌లో ప్రపంచ నంబర్ 1 స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ప్రపంచ అథ్లెటిక్స్ శనివారం విడుదల చేసిన తాజా జాబితాలో గత ఏడాది సెప్టెంబర్ 17న బ్రస్సెల్స్‌లో జరిగిన డైమండ్ లీగ్ ఫైనల్‌లో గ్రెనేడియన్ అథ్లెట్ విజయం సాధించిన తర్వాత నీరజ్ తన నంబర్ 1 స్థానాన్ని ఆండర్సన్ పీటర్స్ చేతిలో కోల్పోయాడు. ప్రస్తుతం జావెలిన్ త్రో ర్యాంకింగ్స్‌లో ప్రస్తుతం నీరజ్ చోప్రా 1445 పాయింట్లతో ఉండగా, పీటర్స్ 1431 పాయింట్లతో ఉన్నాడు. పోచెఫ్‌స్ట్రూమ్‌లో జరిగిన ఇన్విటేషనల్ మీట్‌తో నీరజ్ తన సీజన్‌ను ప్రారంభించాడు, అక్కడ అతను 84.52 మీటర్ల త్రోతో స్వర్ణం సాధించాడు. తరువాత దోహాలో జరిగిన డైమండ్ లీగ్ ఓపెనర్‌లో, అతను మొదటిసారిగా 90 మీటర్ల మార్కును 90.23 మీటర్ల త్రోతో అధిగమించాడు. ఈ మైలురాయి ఉన్నప్పటికీ, అతను వెబర్ తర్వాత రెండవ స్థానంతో సరిపెట్టుకోవలసి వచ్చింది. తరువాత, చోర్జోలోని జానుస్జ్ కుసోసిన్స్కి మెమోరియల్‌లో, అతను 84.14 మీటర్ల త్రోతో రెండవ స్థానంలో నిలిచాడు. అతను చివరికి పారిస్ డైమండ్ లీగ్‌లో 88.16 మీటర్ల ఓపెనింగ్ త్రోతో వెబర్‌ను ఓడించాడు. తరువాత ఆస్ట్రావా గోల్డెన్ స్పైక్‌లో 88.16 మీటర్ల త్రోతో సీజన్‌లో తన మూడవ విజయాన్ని సాధించాడు. అదే సమయంలో, జర్మన్ ఏస్ ఆండర్సన్ పీటర్స్ 1407 పాయింట్లతో మూడవ స్థానంలో, పాకిస్తాన్‌కు చెందిన అర్షద్ నదీమ్ 1370 పాయింట్లతో నాల్గవ స్థానంలో ఉన్నాడు. అతను చివరికి పారిస్ డైమండ్ లీగ్‌లో 88.16 మీటర్ల ఓపెనింగ్ త్రోతో వెబర్‌ను ఓడించాడు. తరువాత ఆస్ట్రావా గోల్డెన్ స్పైక్‌లో 88.16 మీటర్ల త్రోతో సీజన్‌లో తన మూడవ విజయాన్ని సాధించాడు.

# ఆసియా కప్‌లో హైవోల్టేజ్ మ్యాచ్!

## పాకిస్థాన్‌తో భారత్ ఢీ?




**న్యూఢిల్లీ:** భారత్‌లో ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఆసియా కప్ 2025 జరగనుంది. ఈ వరల్డ్ కప్‌కు ఇంకా మూడు నెలలు మాత్రమే సమయం ఉంది. భారత్, పాకిస్థాన్ మధ్య పెరిగిన ఉద్రిక్తతల కారణంగా ఆసియా కప్‌పై ఇప్పటికే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఆసియా కప్ గురించి ప్రభుత్వంతో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) చర్చలు జరుపుతుందని తెలుస్తోంది. పాకిస్థాన్ పాల్గొంటే, వారి మ్యాచ్‌లు శ్రీలంక లేదా దుబాయ్‌లో జరుగుతాయని అంచనా. ఈ సమయంలో ఇటీవలె ఆసియా కప్ అధికారిక ప్రసార సంస్థ ఒక పోస్టర్‌ను విడుదల చేసింది. టీమిండియా, బంగ్లాదేశ్, శ్రీలంక కెప్టెన్‌లను మాత్రమే ఆ పోస్టర్‌లో చూపించారు. పాకిస్తాన్ కెప్టెన్ ఆ పోస్టర్‌లో లేడు. దీంతో ఆసియా కప్‌లో పాకిస్థాన్ పాల్గొనడంపై గందరగోళం నెలకొంది. పాకిస్థాన్ లేకుండా ఆసియా కప్ నిర్వహిస్తారని అంతా అనుకున్నారు. కానీ, తాజాగా బీసీసీఐ ఆసియా కప్ 2025 గురించి భారత ప్రభుత్వంతో చర్చలు జరపనున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం నుండి సూచనలు వచ్చిన తర్వాత మాత్రమే ఆసియా కప్‌లో పాక్ ఆడుతుందా లేదా తెలుస్తుంది. అలాగే ఒక వేళ పాక్ పాల్గొంటే ఇండియా వర్సెస్ పాకిస్థాన్ మ్యాచ్ ఎప్పుడనేది కూడా బీసీసీఐ నిర్ణయం తీసుకుంటుంది. కాగా ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత, భారతదేశం ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించి పాకిస్తాన్‌లోని అనేక ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. దీని తర్వాత, రెండు దేశాల మధ్య ఉద్రిక్తత పెరిగింది. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఉన్నప్పటికీ, దాని ప్రభావం క్రికెట్‌పై కనిపిస్తోంది. ఈసారి భారతదేశం ఆసియా కప్ 2025ను నిర్వహించాల్సి ఉంది. ఇటువంటి పరిస్థితిలో పాకిస్తాన్ ఈ టోర్నమెంట్‌లో ఎక్కడ ఆడుతుంది? టోర్నీలో భారత్, పాక్ మ్యాచ్ ఉంటుందా? లేదా? అనేది భారత ప్రభుత్వం నుండి సూచనలు పొందిన తర్వాతే నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది. ఒకవేళ పాకిస్థాన్ ఈ టోర్నీలో పాల్గొంటే పాక్ ఆడే మ్యాచ్‌లను కొలంబో లేదా దుబాయ్‌లో నిర్వహించే అవకాశం ఉంది. పాకిస్తాన్ మ్యాచ్‌లను నిర్వహించే అవకాశంపై బీసీసీఐ ఇంకా శ్రీలంక క్రికెట్ లేదా ఎమిరేట్స్ క్రికెట్ బోర్డుతో మాట్లాడలేదు. అక్టోబర్‌లో భారత్ అక్టోబర్ 5న కొలంబోలో జరిగే ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల క్రికెట్ ప్రపంచ కప్‌లో పాకిస్తాన్‌తో తలపడనుంది. ఈ టోర్నీని కూడా భారత్ నిర్వహిస్తోంది. పాకిస్తాన్ మ్యాచ్‌లు మాత్రం శ్రీలంకలో జరుగుతాయి.

# శ్రీలంక సూపర్ విక్టరీ

## 78 రన్స్ తేడాతో బంగ్లాదేశ్ ఓటమి

**న్యూఢిల్లీ:** బంగ్లాతో జరిగిన రెండో టెస్టు ఇన్నింగ్స్‌లో 78 పరుగులు తేడాతో శ్రీలంక విక్టరీ సాధించింది. కొలంబో వేదికగా 211 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన బంగ్లాదేశ్ కేవలం 133 పరుగులకే కుప్పకూలింది. దీంతో శ్రీలంక తొలి ఇన్నింగ్స్ స్కోరుకు 78 పరుగు వెనుకబడడంతో బంగ్లాదేశ్ ఓటమిని చవిచూసింది. 115/6 ఓవర్‌నైట్ స్కోరతో నాలుగో రోజు శనివారం ఆటను ప్రారంభించిన బంగ్లాదేశ్ అదనంగా 18 పరుగులు మాత్రమే చేసి తమ ఇన్నింగ్స్‌ను ముగించింది. శ్రీలంక స్పిన్నర్ ప్రభాత్ జయసూర్య 5 వికెట్లు పడగొట్టి బంగ్లా పతనాన్ని శాసించాడు. అంతడితో పాటు, ధనుంజయ డి సిల్వా, రత్నాయకే 2 వికెట్లు సాధించారు. బంగ్లా బ్యాటర్లలో ముష్ఫికర్ రహీమ్ (26) పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, మిగిలిన ప్లేయర్లంతా దారుణంగా విఫలమయ్యారు. అంతకు ముందు ఓవర్‌నైట్ స్కోరు 290/2తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన శ్రీలంక చివరకు 116.5 ఓవర్లలో 458 పరుగులకు ఆలౌట్ అయింది. పాథుమ్ నిసాంక (254 బంతుల్లోన 158 పరుగులు, 19 ఫోర్లు) క్రితం రోజు స్కోరుకు మరో 12 పరుగులు జోడించి వెనుదిరగగా, వికెట్ కీపర్ కుశాల్ మెండీస్ (87 బంతుల్లో 84 పరుగులు, 8 ఫక్షర్లు, 2 సిక్స్‌లు) ధనాధన్ హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. కమిందు మెండిస్ (41 బంతుల్లో 33 పరుగులు, 5 ఫోర్లు) ఫర్వాలేదనిపించాడు. బంగ్లాదేశ్ బౌలర్లలో తైజుల్ ఇస్లామ్ 5 వికెట్లు పడగొట్టగా, హసన్ 3 వికెట్లు తీశాడు. తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ జట్టు 247 పరుగులు చేసింది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌లో శ్రీలంకకు ఇదే తొలి విజయం కావడం విశేషం.

# వాణిజ్యం

# ఐటిసి ఎఫ్ఎంసిజి ఉత్పత్తుల కొనుగోళ్లు రూ.34వేల కోట్లు

## పెరిగిన కన్స్యూమర్ సెంటిమెంట్...ఐటిసి

ముంబై, జూన్ 28: ఐటిసి పరిధిలో పొగాకేతర ఉత్పత్తుల కొనుగోలు అంటే ఎఫ్ఎంసిజి కేటగిరీలో 2025 ఆర్థిక సంవత్సరంలో వినియోగదారులు సుమారు 34 వేల కోట్లు వ్యయంచేసినట్లు కంపెనీ వార్షిక నివేదికలో వెల్లడించింది. మొత్తం 25 ప్రపంచ స్థాయి భారతీయ బ్రాండ్లను ప్రవేశపెట్టామని, దీనివల్ల కస్టమర్లలో కొనుగోలు ప్రక్రియ పెరిగిందని, తమ బ్రాండ్లు సుమారు 26 కోట్ల కుటుంబాలకు చేరువ అయ్యాయని తెలిపింది. ఎఫ్ఎంసిజి బిజినెస్ 2025లో 21,981.57 కోట్లుగా ఉంది. పన్నుల చెల్లింపులకు ముందు 2163.92 కోట్లుగా ఉన్నట్లు తెలిపింది. వార్షికంగా కస్టమర్లు తమ బ్రాండ్లను కొనుగోలుచేసిన విలువరూ.32,500 కోట్లుగా ఉందని కంపెనీ తెలిపింది. గత ఏడాది కంటే కస్టమర్లు కొనుగోళ్లు 4.6శాతం వృద్ధిలో ఉందని వెల్లడించింది. ఇటీవలి కాలంతో పోలిస్తే కొంత మెరుగుపడిందని తెలుస్తోంది.




ఎఫ్ఎంసిజి రంగంలో కొనుగోళ్లు మందగించిన తరుణంలో ఐటిసి ఎఫ్ఎంసిజి మెరుగుపడటం మంచి పరిణామంగా ఐటిసి చెపుతోంది. కొవిడ్ మహమ్మారి నుంచి బయటపడిన తర్వాత 2023లో 20.8శాతం ఉంటే 2024లో 12.1శాతంగా ఉంది. పట్టణ ప్రాంత మార్కెట్లలో ద్రవ్యోల్బణ ప్రభావం ఉంది. రానురాను గ్రామీణ ప్రాంతాల్లోను డిమాండ్ పికప్ అయిందని, మంచి రుతుపవనాలు రావడం పంటల దిగుబడులు పెరగడం కూడా ఇందుకుకారణమని చెపుతోంది. పట్టణప్రాంతాల డిమాండ్ కూడా ద్రవ్యోల్బణం స్థిరంగా ఉండటంతో కొంత మెరుగడుతోందని కంపెనీ వివరించింది. ఐటిసి కొత్తగా 100 కొత్త ఎఫ్ఎంసిజి ఉత్పత్తులను ఈ ఏడాది ప్రవేశపెట్టింది. హెల్త్, న్యూట్రిషన్, ఆరోగ్యం, పరిరక్షణ, ప్రయాణాలకు అవసరమైన ఉత్పత్తులు ఎక్కువ ఉన్నాయి. గడచిన నాలుగేళ్లుగా చూస్తే 22 వేల కోట్లు ఉన్న కన్స్యూమర్ కొనుగోళ్లు 2025నాటికి 34 వేల కోట్లకు పెరగడం కంపెనీపట్ల కస్టమర్లకు ఉన్న ఆదరణ అని ఐటిసి యాజమాన్యం ప్రకటించింది.

# బ్రాండ్ వాల్యూల్లో టాటా గ్రూప్ టాప్

## 13వ ర్యాంక్‌లో అదానీ

**ముంబయి, జూన్ 28:** భారత కంపెనీల్లో అత్యంత విలువలు కలిగిన బ్రాండ్‌గా అదానీగ్రూప్ నిలిచింది. బ్రాండ్ ఫైనాన్స్ విడుదల చేసిన ఇండియా 100 ర్యాంకింగ్స్‌లో అదానీగ్రూప్ బ్రాండ్ విలువలు 6.46 బిలియన్ డాలర్లుగా ఉంది. 2024లో 3.55 బిలియన్ డాలర్లనుంచి 2.91 బిలియన్ డాలర్లు వృద్ధిని నమోదు చేసింది. ఈ ర్యాంకింగ్స్‌తో గ్రూప్16వ స్థానంనుంచి 13వ స్థానానికి చేరుకుంది. అదానీగ్రూప్ భారత మార్కెట్లలోనే అత్యంత శరవేగంగా వృద్ధిచెందుతున్న బ్రాండ్‌గా నిలిచింది. బ్రాండ్ విలువలు కూడా 82శాతం పెరిగాయి. గ్రూప్ వృద్ధి కూడా సమీకృత మౌలికవనరుల కల్పనపైనే ఫోకస్ పెంచడంతో భారీ వృద్ధిని నమోదుచేసింది. హరిత ఇంధనం, బ్రాండ్ ఈక్విటీ విలువలు పెరగడమే ఇందుకు కీలకమని బ్రాండ్ ఫైనాన్స్ నివేదిక తెలిపింది. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న కన్సల్టెన్సీ సంస్థ బ్రాండ్ ఫైనాన్స్ బ్రాండ్ సూచి పటిష్టత, బ్రాండ్ ప్రభావం, రాబడుల అంచనాలు వంటి వాటిని పరిగణనలోనికి తీసుకుని ర్యాంకింగ్స్ ఇస్తుంది. మొత్తం టాప్ 100 భారత బ్రాండ్ల విలువలు ప్రస్తుతం 236.5 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు 2025 నివేదికలో తెలిపింది. టాటాగ్రూప్ ఈజాబితాలో అగ్రస్థానంలో నిలిచింది. బ్రాండ్ విలువలు 10శాతం పెరిగి 31.6 బిలియన్ డాలర్లకు చేరాయి. బహుళరంగాల్లో టాటా ఆధిపత్యం ఎలక్ట్రానిక్స్, ఈవీలు, సెమికండక్టర్లు, ఎఐ, పునరుత్పత్తి ఇంధన వనరుల్లో కేటాయింపులు వంటివి కంపెనీ వృద్ధికి దోహదం చేసాయి.




ఇన్ఫోసిస్ రెండోస్థానంలో నిలిచింది. 15శాతం బ్రాండ్ విలువలు పెరిగి 16.3 బిలియన్ డాలర్లకు చేరాయి. హెచ్‌డిఎఫ్‌సిగ్రూప్ 37శాతం పెరిగి 14.2 బిలియన్ డాలర్లుగా ఉంటే జీవితబీమా సంస్థ 35శాతం పెరిగి 13.6 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు బ్రాండ్‌ఫైనాన్స్ వెల్లడించింది.

# ఇకపై పోస్టాఫీసుల్లోనూ డిజిటల్ చెల్లింపులు

**ముంబై, జూన్ 28:** భారతదేశంలోని తపాలాసేవలు అనేక దశాబ్దాలుగా నేరుగా ప్రజల జీవితాలకు అనుసంధానమై ఉన్నాయని చెప్పాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ రంగ సంస్థలు కూడా సాంకేతికతను ఉపయోగించడం వేళ, తపాలా శాఖ ఒక నూతన దిశగా అడుగులు వేస్తోంది. దేశవ్యాప్తంగా పోస్టాఫీసుల్లో నగదు చెల్లింపుల విధానానికి స్వస్తి పలికి, యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులకు మార్గం సుగమం అవుతోంది. 2025 ఆగస్టు నాటికి భారతదేశంలోని అన్ని తపాలా కార్యాలయాల్లో యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్) ఆధారిత చెల్లింపులను ప్రవేశపెట్టేందుకు తపాలా శాఖ సన్నాహాలు చేస్తోంది. ఈ ఆధునిక మార్పుతో వినియోగ దారులు పోస్టల్ సేవలకు సులభంగా, సురక్షితంగా క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లింపులు చేయవచ్చు. పోస్టాఫీసుల్లో ప్రస్తుతం ఉన్న సాంకేతికవ్యవస్థకు యూపీఐ తో అనుసంధానం లేదు. బాగల్ కోట్ హెడ్ పోస్టాఫీసులతో పాటు ఈ సమస్యను అధిగమించేందుకు తపాలా శాఖ తమ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) వ్యవస్థను ఐటీ 2.0 పేరుతో అప్‌గ్రేడ్ చేస్తోంది. ఈ కొత్త టెక్నాలజీ ద్వారా ప్రతి లావాదేవీకి ప్రత్యేకంగా ఒక డైనమిక్ క్యూఆర్ కోడ్ జనరేట్ అవుతుంది. విని యోగదారులు తమ స్మార్ట్‌ఫోన్లతో ఈ కోడ్‌ను స్కాన్ చేసి, ఎలాంటి ఇబ్బంది లేకుండా చెల్లింపులు పూర్తి చేయవచ్చు. ఈ నూతన విధానాన్ని అమలు చేయడా నికి ముందు, కర్ణాటకలోని మైసూరు, బాగల్‌కోట్ హెడ్ పోస్టాఫీసులతో పాటు పలు చిన్న కార్యాలయా ల్లో పైలట్ ప్రాజెక్టును విజయవంతంగా నిర్వహిం చారు. ఈ ప్రయోగంలో భాగంగా మెయిల్ ప్రాడక్టుల బుకింగ్ కోసం క్యూఆర్ కోడ్ చెల్లింపులను విజయ వంతంగా పరీక్షించారు. ఈ ఫలితాల ఆధారంగా రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా అన్ని పోస్టాఫీసుల్లో ఈ సౌకర్యాన్ని అందుబాటులోకి తేనున్నారు. గతంలో స్టాటిక్ క్యూఆర్ కోడ్‌లను ఉపయోగించి డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకు తపాలా శాఖ ప్రయత్నించింది.

# పొదుపు పథకాల ఖాతాదారులకు ఆర్‌బిఐ ఝలక్

**న్యూఢిల్లీ, జూన్ 28:** కేంద్ర ప్రభుత్వం సోమవారం పీపీఎఫ్, ఎన్ఎస్‌సీ, సుకన్య సమృద్ధి యోజన, ఇతర చిన్న పొదుపు పథకాలపై వడ్డీ రేట్లను సమీక్షించనుంది. సవరించిన రేట్లు ఏవైనా ఉంటే ఆర్థిక సంవత్సరం 202526 జూలై-సెప్టెంబర్ త్రైమాసికానికి వర్తిస్తాయని నిపుణులు చెబుతున్నారు. 2025లో ఇప్పటివరకు ఆర్థిక మంత్రిత్వ శాఖ చాలా పోస్టాఫీసు పొదుపు సాధనాల్లో వడ్డీ రేట్లను మార్చలేదు. కానీ బాండ్ దిగుబడిలో గణనీయమైన తగ్గుదల, భారత రిజర్వ్ బ్యాంక్ వరుస రెపో రేటు కోతలతో రాబోయే సమీక్షలో ఈ వడ్డీ రేట్లను సవరించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆర్‌బీఐ ఇటీవల కీలక రెపో రేటును 50 బేసిస్‌పాయింట్లు తగ్గించడంతో రెపో రేటు 5.5 శాతానికి చేరింది. రెపో రేటు కోతలతో పాటు బాండ్ ఈల్డ్‌లు కూడా తగ్గాయి. జూన్ 26, 2025 నాటికి, 10 సంవ త్సరాల ప్రభుత్వ బాండ్ ఈల్డ్ 6.269 శాతం వద్ద ఉంది. చిన్న పొదుపు రేట్లు పరోక్షంగా ప్రభుత్వ బాండ్ల రాబడికి అనుసంధానించి ఉండటం వల్ల ఈ తగ్గుదల తప్పనిసరి అని నిపుణులు భావిస్తున్నారు. మార్చి 24 నుంచి ఇప్పటివరకు సగటు 10 సంవత్సరాల జీసెక్ రాబడి 6.325 శాతం వద్ద ఉంది. ప్రామాణిక 25 బీపీఎస్ స్ప్రెడ్‌ను జోడిస్తే పీపీఎఫ్ రేటు ఫార్ములా ద్వారా కచ్చితం గా సర్దుబాటు చేస్తే 6.575 శాతానికి తగ్గుతుంది. కానీ ఈ రేటు ప్రస్తుతం 7.10 శాతంగా ఉంది. ఈ లెక్కింపు ప్రకారం మార్కెట్ రేట్ల తగ్గుదలకు అనుగుణంగా చిన్న పొదుపు రేట్లను తగ్గించాలి. అయితే తుది నిర్ణయం ప్రభుత్వం చేతిలో ఉంటుంది. ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకునే ముందు ఇతర స్థూల ఆర్థిక, రాజకీయ అంశాలను పరిగణనలోకి తీసుకో వచ్చు. చిన్న పొదుపు పథకాల్లో కింది స్థాయి ప్రజలకు కీలకమైన పొదుపు సాధనంగా పనిచేస్తాయి కాబట్టి ఈ నిర్ణయం విషయంలో ప్రభు త్వాలు ఆచితూచి వ్యవహరి స్తాయి. 2026 ఆర్థిక సంవత్స రం రెండో త్రైమాసికంలో చిన్న పొదుపు వడ్డీ రేట్లలో తగ్గింపు ఉండే అవకాశం ఉందని మార్కెట్ పరిస్థితులు సూచిస్తున్నప్పటికీ తుది నిర్ణయాన్ని ఆర్థిక మంత్రిత్వ శాఖ జూన్ 30న ప్రకటిస్తుంది.



# దిగివస్తున్న పసిడి ధరలు

**న్యూఢిల్లీ, జూన్ 28:** బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. ఈ మధ్య కాలంలో బంగారం కొనుగోలు చేయాలా వద్దా అనే సందేహంలో ఉన్నవారికి తాజా పరిణామాలు శుభవార్తను అందించాయి. జూన్ 14న ఆల్‌టైమ్ గరిష్ఠానికి తాకిన తర్వాత బంగారం ధరలు భారీగా పడిపోయాయి. జూన్ 28వ తేదీ శనివారం బంగారం ధరలను మనం పరిశీలిస్తే.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.97,420 వద్ద ట్రేడ్ అవుతోంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.89,300 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 18 క్యారెట్ల బంగారం ధర రూ.73,070 వద్ద ట్రేడ్ అవుతోంది. భవిష్యత్తులో బంగారం ధరలు ఇంకా తగ్గే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. డాలర్ బలహీనపడటం, ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్న రాజకీయ పరిస్థితులు, పశ్చిమాసియా దేశాల్లో తగ్గిన ఉద్రిక్తతలు వంటి వాటితో బంగారం ధరలు ఈ సారి తగ్గే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మరొక ముఖ్య కారణం పెట్టుబడిదారులు యూఎస్ డాలర్ మీద పెట్టుబడులకు ఆసక్తి చూపడమేనని చెప్పుకోవచ్చు. హైదరాబాద్ నగరంలో నేడు బంగారం ధరలను పరిశీలించినట్లయితే 10గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.97,420 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10గ్రాముల 22 క్యారెట్ల బంగారంధర రూ.89,300 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర రూ.73,070గా నమోదైంది. విజయవాడలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంధర రూ.97,420 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. రూ.89,300 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర రూ.73,070 గా నమోదైంది. చెన్నైలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.97,420 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. రూ.89,300 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర రూ.73,600 గా నమోదైంది. ముంబైలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.97,420 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. రూ.89,300 పలుకుతోంది. ఇక ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.97,570 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,450 రూపాయలు పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 73,190 నమోదైంది. విశాఖపట్నంలో బంగారం ధరలను పరిశీలించినట్లయితే 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.97,420 దగ్గర ట్రేడ్ అవుతోంది.



# ఐపిఒకు 19 కంపెనీలు రెడీ

**ముంబై, జూన్ 28:** ప్రైమరీ మార్కెట్‌లో మళ్లీ ఐపీఓల సందడి మొదలైంది. మార్కెట్ ఒడుదొడుకుల నేపథ్యంలో కొంతకాలం పాటు స్తబ్దత నెలకొనగా.. మళ్లీ మార్కెట్‌లో పబ్లిక్‌ఇష్యూ కోసం పలు కంపెనీలు క్యూకట్టాయి. ముఖ్యంగా జులై చివరి వారంలో ఈ సందడి మరింత ఎక్కువగా కనిపించింది. వాటికి మంచి ఆదరణ కూడా దక్కింది. హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్, కల్పతరు, ఎలెన్‌బ్యారీ ఇండస్ట్రియల్ గ్యాసెస్, సంభవ్ స్టీల్ ట్యూబల్స్, గ్లోబ్ సివిల్‌ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సంస్థలు సంయుక్తంగా రూ.15,600 కోట్లు సమీకరించేందుకు సబ్‌స్క్రిప్షన్‌కు రాగా.. రూ.1.85లక్షల కోట్ల విలువైన షేర్లకు బిడ్లు దాఖలవడం బట్టి చూస్తే వీటికున్న క్రేజ్‌ను అర్థం చేసుకోవచ్చు. దీంతో వచ్చేవారం మార్కెట్‌లో కొత్త ఐపీఓల కంటే లిస్టింగుల సందడి ప్రధానంగాకనిపించనుంది. స్టాక్‌ఎక్స్చేంజీల్లో వచ్చేవారం మొత్తం 19 కంపెనీలు లిస్ట్ కానున్నాయి. ఇందులో ఆరు మెయిన్‌బోర్డువి కాగా.. 13ఎస్ఎంఈ విభాగానికి చెందినవి ఉన్నాయి. మెయిన్‌బోర్డు నుంచి వస్తున్న వాటిలో కల్పతరు (2.26 రెట్ల సబ్‌స్క్రిప్షన్), ఎలెన్‌బ్యారీ ఇండస్ట్రి యల్ గ్యాసెస్ (22.19 రెట్లు), గ్లోబల్ సివిల్ ప్రాజెక్ట్స్ (86.04 రెట్లు)సంస్థలు జులై 1న మంగళవారం లిస్ట్ కానున్నాయి. మెగా ఐపీఓగా వచ్చిన హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ (16.69 రెట్లు), సంభవ్ స్టీల్ ట్యూబ్స్ (31.82 రెట్లు) జులై 2న స్టాక్ మార్కెట్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్నాయి. ఇండో గల్ఫ్ క్రాప్ సైన్స్ షేర్లు జులై 3న లిస్ట్ కానున్నాయి. వీటితో పాటు ఏజేసీ జువెల్ మానుఫాక్చరర్స్, శ్రీ హరేకృష్ణ స్పాంజ్ ఐరన్, ఐకాన్ ఫెసిలి టేటర్స్, అబ్రమ్ ఫుడ్స్, సూపర్ టెక్ ఈవీ, సన్‌టెక్ ఇన్‌ఫ్రా వంటి 13 సంస్థలు ఎస్ఎంఈ కేటగిరీలో లిస్ట్ కానున్నాయి. వచ్చే వారంలో బీ2బీ ఎడ్యుకేషన్ ప్లాట్‌ఫామ్ క్రిజాక్, ట్రావెల్ ఫుడ్ సర్వీసెస్ ఐపీఓకు వస్తున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.